In Public domain. Digitization Muthulakshmi Research Academy

తైత్తిరీయోపనిషత్

శ్రీమచ్ఛంకర భగవత్పాద విరచిత భాష్యసమేతా

తత్త్వప్రకాశికా

మహామహోపాధ్యాయ

స్వామి తత్త్వవిదానంద సరస్వతి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రీ సీతారామ ఆదిశంకర ట్రస్టు వారి ప్రచురణలు

1. వివేక చూడామణి - మొదటి భాగము	100 రూ.
2. వివేక చూడామణి - రెండవ భాగము	125 రూ.
3. వివేక చూడామణి - మూడవ భాగము	125 రూ.
4. ప్రబోధ సుధాకరము	60 రూ.
5. తైత్తిరీయోపనిషత్	100 రూ.
6. ఐతరేయోపనిషత్	80 రూ.
7. కఠోపనిషత్	100 రూ.
8.చతుస్సూత్రీ	120 రూ.
9. ముండకోపనిషత్	110 రూ.
10. శ్రీ లలితా త్రిశతీ	80 రూ.
11. వేదాంత పరిభాషా వివరణము	120 రూ.
12. శ్వేతాశ్వతరోపనిషత్	100 రూ.
13. గాయత్రీ శంకర భాష్యము	50 రూ.
14.ఈశావాస్యోపనిషత్	75 రూ.
15. కేనోపనిషత్	150 రూ.
16. ప్రశ్నోపనిషత్	160 రూ.

శంకర విద్యా పీఠము వారి ప్రచురణలు

1.ఉపదేశ సాహస్రీ	160 రూ.
2. బృహదారణ్యకోపనిషత్	400 రూ.
3. ఛాందోగ్యోపనిషత్ (రెండు సంపుటములు)	400 రూ.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రీరస్తు - శ్రీగణేశాయ నమః

తైత్తిరీయోపనిషత్

శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య విరచిత భాష్యసమేతము

విద్యయాऽమృతమశ్నుతే

స్వామి తత్త్వవిదానంద సరస్వతి

(బ్రహ్మవిద్యా కుటీర్, సికింద్రాబాదు)

రచించిన

తత్త్వప్రకాశిక

అనే తెలుగు టీకతో కూడినది.

ప్రచురణ

శ్రీ శంకర విద్యాపీఠము ట్రస్టు

24-141/1, ఆనంద్ బాగ్, మల్కాజ్ గిరి

భాగ్యనగరము - 500 047.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఓమ్

తైత్తిరీయోపనిషత్

భాష్య సమేతము - తెలుగు టీక

ప్రథమ ముద్రణము 2019
ప్రతులు 2000
సర్వహక్కులు రచయితవి
మూల్యము రూ. 300

శ్రీ సీతారామ దివ్య పాదపద్మములకు సాష్టాంగ ప్రణామములతో
శంకర జయంతి, వైశాఖ శుక్ల పంచమి

ప్రాప్తి స్థానము :
శ్రీ శంకర విద్యాపీఠము ట్రస్టు
ఇం.నెం. 24-141/1
ఆనందబాగ్, మల్కాజ్ గిరి
భాగ్యనగరము - 500 047
ఫోను : 2724 4615/ 92901 80137

ముద్రణ :

శ్రీ వినయ్ ప్రింటర్స్
1-8-430/ఎ, ఉమా గార్డెన్
శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయము వద్ద,
చిక్కడపల్లి
హైదరాబాదు - 500 020
ఫోను: 98 48 56 40 41

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్ఫూర్తి దాత

బ్రహ్మశ్రీ మారెళ్ల కనకరాజు గారు

జననము: 24-02-1921 మరణము: 05-09-2009

* * * * * * * * * ** * ** * ** * ** * ** * ** * *

బ్రహ్మశ్రీ పి. జ్ఞానానంద శర్మ గారు, లలిత గారు

ఆర్థిక సాహాయ్యమునందించిన పుణ్యదంపతులు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ముందు మాట

తైత్తిరీయోపనిషత్తునకు మా గురుదేవులు స్వామి తత్త్వవిదానంద సరస్వతి రచించిన తత్త్వప్రకాశిక అనే తెలుగు టీక మీ ముందుకు వస్తున్నది. ఇచట ఈ గ్రంథముయొక్క కొన్ని ముఖ్యమైన అంశములు ఉదాహరించబడినవి.

ఇందు శీక్షావల్లి, బ్రహ్మావల్లి, భృగువల్లి అని మూడు భాగములు ఉన్నవి. ఉపనిషత్తు అర్థము తెలియుటయే ప్రధానముగా గలది. కావున గ్రంథమును వల్లించుటయందు ప్రయత్నము (చక్కగా ఉచ్చరించుట) ఆగిపోవచ్చును. అందుచేత శీక్షావల్లియందు వర్ణములు, స్వరము, మాత్ర, బలము, సామలచే నిర్ధారించబడే ఉచ్చారణ పద్ధతి వివరించబడినది.

బ్రహ్మావల్లియొక్క విషయవస్తువు అంతయు బ్రహ్మవేత్త పరమును పొందును అనే బ్రాహ్మణవాక్యము ద్వారా సూత్రప్రాయముగా చెప్పబడినది. సూత్రప్రాయముగా చెప్పబడిన ఈ విషయమే మంత్రముచే సంక్షిప్తముగా వ్యాఖ్యానించబడినది. అజ్ఞానముచే కల్పించబడిన అనాత్మతోడి తాదాత్మ్యమును త్రోసిపుచ్చుటయే దాని తాత్పర్యము. ఎందుకంటే, బ్రహ్మజ్ఞానముచే జీవుడు తన స్వరూపము అగు బ్రహ్మత్వమును పొందునని శ్రుతి ఉపదేశము. అన్నమయము, ప్రాణమయము మొదలైన పరిచ్ఛిన్న-ఆత్మ అజ్ఞానముచే స్వరూపముగా కల్పించబడుతోంది. ఆత్మకు ఆ విధమైన అధ్యారోపములను తొలగించుటయే ఈ ఉపదేశమునకు ఫలము.

భృగువల్లి: భృగువు వరుణుని పుత్రుడు. భృగువు తండ్రిని చేరి బ్రహ్మను బోధించుడు అని ప్రార్థించగా అన్నము, ప్రాణము, చూపు, వినికిడి, మనస్సు, వాక్కు బ్రహ్మను తెలుసుకునే సాధనము అని ఆయన చెప్పెను. దేనినుండైతే ఈ ప్రాణులు పుట్టుచున్నవో, జీవిస్తున్నవో, దేనియందు విలీనమగుచున్నవో దానిని తెలియగోరుము, అదియే బ్రహ్మ అని ఆయన ఉపదేశించెను.

తపస్సు సాధ్యములను సాధించేవాటిలో ఉత్తమమైనది గనుక ఆ సాధన ప్రత్యేకించి తపస్సే అనే అవగాహన భృగువునకు కల్గినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అందువలన మొదటిసారి తండ్రిచే ఉపదేశించబడకపోయినప్పటికీ భృగువు తపస్సును బ్రహ్మజ్ఞానమునకు సాధనముగా తెలుసుకుని ఆచరించెను. బ్రహ్మజ్ఞానమునకు చిత్తముయొక్క సమాధానము (సహజ నిశ్చల స్థితి) ద్వారము గనుక ఆ తపస్సు బయటి (కన్ను మొదలైన) మరియు లోపలి (మనస్సు) ఇంద్రియముల సమాధానమే. ఇదియే గొప్ప తపస్సు.

అన్నమయ ఆత్మతో ప్రారంభించి తర్వాత వరుసగా తపస్సు ద్వారా ప్రాణమయము, మనోమయము, విజ్ఞానమయము, ఆనందమయము అనే కోశములను దాటి హృదయకాశమునందు ఆనందఘనమగు బ్రహ్మను భృగువు తండ్రియొక్క ఉపదేశము ద్వారా తెలుసుకొనెను. ఈ విధముగా తపస్సును చేయువాడు ఎవడైననూ బ్రహ్మను పొందవచ్చును అనేది శ్రుతి తాత్పర్యము.

గురుపాదారవిందములకు నమస్కృతులు.

బ్రహ్మవిద్యాకుటీర్ ఇట్లు

సికింద్రాబాదు, 1-8-2019 బి. పుష్పాల

అభిప్రాయము

నా చిన్నప్పుడు భోజనం చేస్తూ అన్నం మెతుకులు క్రింద పడితే మా అమ్మగారు, అన్నం పరబ్రహ్మస్వరూపము, అల్లా పడవేయరాదు అనేవారు. ఆ వయసులో ఏమి అర్థమవుతుంది? ఇప్పుడు ఈ తైత్తిరీయోపనిషత్తును గురువుల ద్వారా శ్రవణం చేస్తే తెలిసింది. అక్షరాభ్యాసంతో మొదలుపెట్టి గురుశుశ్రూష చేసి బ్రహ్మవిద్యను నేర్చి బ్రహ్మవేత్త అగుటకు తప్పక పాటించవలసిన నియమావళి ఈ ఉపనిషత్తులో విస్తారంగా చెప్పబడింది. ఈ ఉపనిషత్తు శీక్షావల్లి, బ్రహ్మవల్లి, భృగువల్లి అని మూడు భాగాలుగా ఉంది.

శీక్షావల్లిలో పేరుకు తగ్గట్లుగా విద్యార్థి ఏయే ఉపాసనలచే విద్యను అభ్యసించవలెనో, గురుశిష్యుల సంబంధం ఎటుల ఉండవలెనో, మేధాశక్తి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఎట్లు ప్రాప్తమగునో, మానవుల పరస్పరసంబంధమెటుల ఉండవలెనో, నైతికసామాజిక విలువలు, బాధ్యతలు, ప్రార్థన, ధ్యానము మొదలైనవి విద్యార్థికి ఉన్నతస్థాయికి ఎదిగే చక్కని బాట చూపబడినది. ధ్యానము మరియు ఓమ్ యొక్క విశిష్టత, వ్యష్టిసమష్టుల సంబంధము, వాటి ఏకత్వము వర్ణించబడినవి. చివరగా జీవితంలో అడుగు పెట్టి ప్రతి వ్యక్తి ఏయే ధర్మములను తప్పక పాటించవలెనో వేదకాలంనాటి బంగారు మాటలతో వివరించబడినది. మాతృదేవో భవ, పితృదేవో భవ, అతిథిదేవో భవ వంటి మాటలు ఏదో ఒక పండుగనాడు చెప్పుకునే మాటలు కాకుండా ఎల్లవేళలా అందరి జీవనశైలిలో భాగమై ఉండాలి. అందుచేత ఈ నియమావళిని మన ప్రస్తుతవిద్యావిధానములో హైస్కూలు వదిలి కాలేజీకి వెళ్లే విద్యార్థుల పాఠ్యగ్రంథములలో ప్రత్యేకపాఠముగా ప్రవేశపెడితే, రాబోవు తరము మెరుగు పడగలదు.

బ్రహ్మవల్లి ఆత్మయే బ్రహ్మయని, ఆత్మను తెలియుటయే మోక్షమనియు, పంచకోశవివేకము ద్వారా సర్వమైన భయభ్రాంతులనుండి బయట పడి బ్రహ్మానందస్థితికి చేరవలెననియు ఉద్బోధిస్తుంది. భృగువల్లిలో బ్రహ్మను తెలిసిన బ్రహ్మయే యగునని గురుశిష్యసంవాదరూపముగా చెప్పబడినది. బ్రహ్మవేత్తయగు వరుణుని పుత్రుడు తండ్రిని బ్రహ్మను బోధించుడని కోరగా ఆయన, ఈ సకలజగత్తు దేనినుండి ఉద్భవించునో, దేనిచే మనుగడను కలిగియున్నదో, దేనియందు విలీనమగుచున్నదో అదియే బ్రహ్మ అనియు, దానిని తెలుసుకొనుమనియు బోధించెను. తపస్సు ద్వారా హృదయాకాశమునందు అద్వయపరమానందము ప్రతిష్ఠితమై ఉన్నది అనియు, అదియే బ్రహ్మ అనియు, దానిని దర్శించి ఇప్పుడు ఇక్కడ మోక్షమును పొందవచ్చుననియు ఉద్బోధించును.

ఈ విధంగా తైత్తిరీయోపనిషత్తు వేదసారమును అన్ని కోణములనుండి బోధించుటచే ఈ ఉపనిషత్తుకు ఒక విశిష్టస్థానము గలదు. అందుకే తరచుగా ఇందలి వాక్యములను, బ్రహ్మవిదాప్నోతి పరమ్, సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ, తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ మొదలగువాటిని పెద్దలు ఉదాహరిస్తారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ ఉపనిషత్తునకు శ్రీశంకరాచార్యులు విస్తృతవిచారణతో భాష్యమును వ్రాసినారు. ఆ భాష్యమును పండితులు వేరే భాషలలోనికి సమర్థవంతముగా అనువదించిరి. తెలుగులో అంతటి సమర్థవంతమైన అనువాదములు లేని లోటును తీర్చుటకు మహామహోపాధ్యాయ శ్రీ స్వామి తత్త్వవిదానంద సరస్వతి గారు పూనుకున్నారు. గతంలో వారు బృహదారణ్యక, ఛాందోగ్య, కేన, ప్రశ్న, ఈశావాస్య ఉపనిషత్తులను తెలుగులోనికి అనువదించి తెలుగువారిని అనుగ్రహించుట ఎంతయు కొనియాడదగినది. వారు ఇక ముందు కూడా ముందు తరములవారికి ఈ జ్ఞానభాండారమును ప్రసాదించెదరని ఆశిస్తూ, ప్రార్థిస్తూ ఈ అవకాశమును ఇచ్చిన గురువర్యులకు పాదాభివందనములతో --

సికింద్రాబాదు, బ్రహ్మవిద్యా కుటీర్ అంతేవాసి
1 ఆగస్టు 2019 పద్మసోల సూర్యనారాయణ

* * * * *

విషయ సూచిక

1. శీక్షావల్లి	1
2. బ్రహ్మవల్లీ	91
3. భృగువల్లి	228
4. మంత్రముల వర్ణక్రమ సూచి	268

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మంత్రముల వర్ణక్రమసూచి

అథ యది తే	67	తస్య ప్రాణ ఏవ	131
అద్యతే	128	తస్యేదమేవ	123
అధిలోకమధి	17	తే యే శతం	195,198
అన్నం న నింద్యాత్	241	తైత్తిరీయక --	2
అన్నం న పరి	243	న కంచన	245
అన్నం బహు	244	మనో బ్రహ్మేతి	236
అన్నం బ్రహ్మేతి	233	పృథివ్యంతరిక్షం	45
అన్నగ్ం హి	126,127	ప్రాణో బ్రహ్మేతి	235
అన్నవానన్నాదో	239	ప్రాణో హి	135
అన్నాద్వై	125	ప్రాణం దేవాః	132
అసద్వై	182	బ్రహ్మవిదాప్నోతి	91
అసన్నేవ	154	భీషాస్మాద్	191
అహమన్నమ్	262	భూరితి	32
అహం విశ్వం	265	భూర్భువస్సువరితి	30
అహం వృక్షస్య	56	భృగుర్వై	229
అంతరేణ తాలుకే	39	య ఏవం	266
ఆకాశశరీరం	42	యతో వా ఇమాని	230
ఆనందో బ్రహ్మేతి	238	యతో వాచో	141,222
ఆవహంతీ	24	యదా హ్యేవైషః	187
ఋతం చ	52	యద్వై తత్	184
ఏతగ్ం హ	225	యశ్ఛందసామ్	21
ఏతద్వై	246	యస్మాజ్జాతం	2
ఓమితి బ్రహ్మ	48	యాన్యనవద్యాని	65
కో హ్యేవ	185	యువా స్యాత్	194
క్షేమ ఇతి	248	య్యైరిమే	2
తదప్యేషః	181	యో వేద	111
తదేషా	96	విజ్ఞానం బ్రహ్మేతి	237
తస్మాద్వై	115	విజ్ఞానం యజ్ఞం	145
తస్మిన్ సహస్ర--	27	వేదమనూచ్య	61

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శరీరం మే 23
శీక్షాం 14
శం నో 1,10,88
సచ్చ త్యచ్చ 177
సత్యం వద 62
స య ఏవం 205,226,258
స య ఏషః 37
స యశ్చాయం 202,257
సర్వం వై తే 127
స వా ఏషః 121
సహ నావవతు 89
సహ నౌ యశః 15
సైషా భార్గవీ 239
సోకామయత 164

* * * * *

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రీ గణేశాయ నమః

శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య విరచిత భాష్య సమేతా

తైత్తిరీయోపనిషత్

తత్త్వప్రకాశికా తెలుగు టీకా సంవలితా

శీక్షా వల్లీ

ప్రథమోఽనువాకః

ఓమ్, శం నో మిత్రశ్శం వరుణః । శం నో భవత్వర్యమా । శం న ఇంద్రో బృహస్పతిః । శం నో విష్ణురురుక్రమః । నమో బ్రహ్మణే। నమస్తే వాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వామేవ[1] ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి । ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామవతు । తద్వ క్తారమవతు । అవతు మామ్ । అవతు వక్తారమ్ । ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః ।। 1

ఓమ్, మిత్రుడు (పగటి దేవత) మాకు సుఖమును కలిగించువాడు అగుగాక! వరుణుడు (రాత్రికి దేవత) మాకు సుఖమును కలిగించువాడు అగుగాక! సూర్యుడు (ఆదిత్యమండలమునందలి దేవత) మాకు సుఖమును కలిగించువాడు అగుగాక! ఇంద్రుడు, బృహస్పతి మాకు సుఖమును కలిగించువారు అగుదురు గాక! విస్తీర్ణమైన పాదముల సంచారము గల విష్ణుదేవత మాకు సుఖమును కలిగించువాడు అగుగాక! బ్రహ్మ (హిరణ్యగర్భుడు, లేదా పరమాత్మ) కొరకు నమస్కారము. ఓ వాయుదేవతా! నీ కొరకు నమస్కారము అగుగాక! ప్రత్యక్షమగు (స్పర్శచే

---

[1] త్వామేవ అని భాష్యకారసమ్మతమైన పాఠము. త్వమేవ అని వైదికులు చెప్తారు. తాము అనూచానంగా అల్లాగే నేర్చినాము గనుక అల్లాగే చెప్తాము అని వారు అంటారు. మనం మంత్రాలను వల్లించేది అర్థం కోసం గనుక, వారు మార్చుకుంటే మంచిది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తేటతెల్లముగా తెలుస్తూ ఉండే, దేహేంద్రియాదులకు పోషణనిచ్చే బ్రహ్మవు నీవే. ప్రత్యక్షమగు బ్రహ్మనుగా నిన్నే చెప్పగలను (చెప్పున్నాను). ఋతము (ధర్మము) నుగా నిన్నే చెప్పగలను, సత్యమునుగా నిన్నే చెప్పగలను. ఆ బ్రహ్మ నన్ను రక్షించుగాక! ఆ బ్రహ్మ బోధకుని రక్షించుగాక! నన్ను రక్షించుగాక! బోధకుని రక్షించుగాక! ఓమ్, శాంతి, శాంతి, శాంతి!

శ్రీ శంకరభగవత్పాదుల ఉపక్రమ భాష్యము

యస్మాజ్జాతం జగత్సర్వం యస్మిన్నేవ ప్రలీయతే ।
యేనేదం ధార్యతే చైవ తస్మై జ్ఞానాత్మనే నమః ।। 1

సకలజగత్తు ఏ పరమాత్మ (నిమిత్తము మరియు ఉపాదానము) నుండి పుట్టినదో, ఏ పరమాత్మ (ఉపాదానము) యందే ప్రళయమునందు విలీనమగునో, ఏ పరమాత్మచే ఈ జగత్తు నిలబెట్టబడుచున్నదో, అట్టి జ్ఞాన (జ్ఞప్తి, ఎరుక) మే స్వరూపముగా గల పరమాత్మ కొరకు నమస్కారము.

యైరిమే గురుభిః పూర్వం పదవాక్యప్రమాణతః ।
వ్యాఖ్యాతాస్సర్వవేదాంతాస్తాన్నిత్యం ప్రణతోఽస్మ్యహమ్ ।। 2

ఏ గురువులచేనైతే ఈ సకలములైన ఉపనిషత్తులు పదము-వాక్యము-ప్రమాణములను బట్టి (అంటే వాటిని వివేచిస్తూ) వ్యాఖ్యానించబడినవో, నేను అట్టి గురువులను ప్రతిదినము నమస్కరిస్తున్నాను.

తైత్తిరీయకసారస్య మయాఽఽచార్యప్రసాదతః ।
విస్పష్టార్థరుచీనాం హి వ్యాఖ్యేయం సంప్రణీయతే ।। 3

కృష్ణయజుర్వేదతైత్తిరీయశాఖకు సారము ఉపనిషత్తు. దానికి నాచే ఆచార్యుల అనుగ్రహము వలన ఈ వ్యాఖ్యానము చక్కగా తయారు చేయబడుచున్నది. ఇది నిశ్చయముగా (ఉపనిషత్తుయొక్క) తాత్పర్యమునందు అభిరుచి గలవారకు ఉద్దేశించబడినది.

నిత్యాని అధిగతాని	ప్రోగు పడియున్న దురితములను నశింపజేయుట ప్రయోజనముగా గల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కర్మాణి ఉపాత్తదురిత క్షయార్థాని, కామ్యాని చ ఫలార్థినాం పూర్వస్మిన్ గ్రంథే। ఇదానీం కర్మోపాదానహేతుపరిహారాయ బ్రహ్మవిద్యా ప్రస్తూయతే॥

నిత్యకర్మలు, మరియు ఫలములను కోరువారి కొరకు కామ్యకర్మలు, గడచిన గ్రంథము (కర్మకాండ) నందు వివరించబడినవి. ఇప్పుడు కర్మలకు ఉపాదానము (పుట్టింపజేసే కారణము) ను దూరము చేయుటకొరకై బ్రహ్మజ్ఞానము ప్రస్తావింపబడుతోంది.

కర్మహేతుః కామః స్యాత్, ప్రవర్తకత్వాత్। ఆప్తకామానాం హి కామాభావే స్వాత్మని అవస్థానాత్ ప్రవృత్త్యనుపపత్తిః। ఆత్మకామిత్వే చ ఆప్తకామతా। ఆత్మా హి బ్రహ్మ। తద్విదో హి పరప్రాప్తిం వక్ష్యతి। అతః అవిద్యానివృత్తౌ స్వాత్మని అవస్థానం పరప్రాప్తిః। అభయం ప్రతిష్ఠాం విందతే (తై.ఉ. 2-7-1), ఏతమానందమయమాత్మానముపసంక్రామతి (తై.ఉ. 2-8-5) ఇత్యాదిశ్రుతేః॥

కర్మలకు కారణము కోరిక అగును. ఎందుకంటే, కోరిక మనిషిని ప్రవర్తిల్లజేయును. ఏలయనగా, పొందబడిన కోరికలు గలవారికి కోరికలు ఉండవు గనుక, వారు తమ స్వరూపమునందు నిలిచి ఉంటారు. అట్టి వారు కర్మలను చేయుట సంభవము కాదు. పైగా, ఎవరైతే ఆత్మ (స్వరూపము) ను కోరెదరో, వారు పొందబడిన కోరికలు గలవారు అవుతారు. ఎందుకంటే, ఆత్మయే బ్రహ్మ (పూర్ణము)[1]. ఏలయనగా, అట్టి ఆత్మ (తన అసలైన స్వరూపము) ను యెరింగినవారు పరమాత్మను చేరెదరు (పరమాత్మయందు విలీనమగుదురు) అని ఉపనిషత్తు చెప్పబోతోంది. ఇందువలన, పరమాత్మను పొందుట యనగా అజ్ఞానము తొలగిపోగా తన స్వరూపమునందు నిలిచి ఉండుటయే. ఏలయనగా, పరబ్రహ్మయందు భయము లేని విధముగా ఆత్మభావముతో నిలిచి యుండును; ఆనందమ

[1] తన స్వరూపము నిండైనది అని గుర్తెరింగినవానికి కోరికలు ఉండవు గదా!

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షము:

కామ్యప్రతిషిద్ధయోః అనారంభాద్ ఆరబ్ధస్య చ ఉపభోగేన క్షయాత్ నిత్యానుష్ఠానేన ప్రత్యవాయాభావాద్ అయత్నతః ఏవ స్వాత్మని అవస్థానం మోక్షః। అథవా నిరతిశయాయాః ప్రీతేః స్వర్గశబ్దవాచ్యాయాః కర్మహేతుత్వాత్ కర్మభ్యః ఏవ మోక్షః ఇతి చేత్, న।।

సిద్ధాంతము:

(సంగ్రహభాష్యము) కర్మానేకత్వాత్।

(వివరణభాష్యము) అనేకాని హి ఆరబ్ధఫలాని అనారబ్ధఫలాని చ అనేకజన్మాంతరకృతాని విరుద్ధఫలాని కర్మాణి సంభవంతి। అతః తేషు అనారబ్ధఫలానామ్ ఏకస్మిన్ జన్మని ఉపభోగక్షయాసంభవాత్

యుడై (జీవుడై) ఉన్న పరమాత్మను చేరుకొనును, ఇత్యాదిగా శ్రుతి (ఈ ఉపనిషత్తు) చెప్పబోతోంది.

వ్యక్తి ప్రయత్నము లేకుండానే తన స్వరూపమునందు నిలిచి ఉండుట అనే మోక్షము లభిస్తుంది. అదెల్లాగంటే, 1) కామ్యకర్మలను చేయడు, అంటే కొత్త పుణ్యము రాదు; నిషిద్ధకర్మలను చేయడు, అంటే కొత్త పాపము రాదు. 2) ప్రారబ్ధకర్మ అనుభవించుటచే క్షయమగును. 3) నిత్యకర్మలను చేస్తూ ఉంటాడు గనుక ప్రత్యవాయదోషము కలుగదు. లేదా, దేనికంటె గొప్పది లేదో అట్టి ప్రీతికి స్వర్గము అని పేరు (అదే మోక్షము). ఆ స్వర్గము కర్మల వలన కలుగును. కావున, కర్మల వలననే మోక్షము లభించును, అన్నచో అది సరిగాదు.

ఏలయనగా, కర్మలు అనేకములు. ఎందుకంటే, ఫలమునిచ్చుట ఆరంభమైనవి (ప్రారబ్ధము), ఇంకనూ ఫలమునిచ్చుట ఆరంభము కానివి (సంచితము), ఈ జన్మలోనే కాకుండా గడచిన జన్మలలో చేయబడినవి, సుఖదుఃఖములనే విరుద్ధఫలములనిచ్చేవి అగు కర్మలు చాలా ఉంటాయి. ఇందువలన, వాటియందు ఇంకనూ ఫలమునిచ్చుట ఆరంభము కాని కర్మలు ఒకే జన్మయందు అనుభవించుటచే క్షయమగుట సంభ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శేషకర్మనిమిత్తశరీరారంభోపపత్తిః। కర్మశేషసద్భావసిద్ధిః చ, తద్య ఇహ రమణీయచరణాః (ఛాం.ఉ. 5-10-7), తతశ్శేషేణ (ఆపస్తంబధర్మసూత్రములు, 2-2-2-3) ఇత్యాది శ్రుతిస్మృతిశతేభ్యః॥

పూర్వపక్షము:

ఇష్టానిష్టఫలానామ్

అనారబ్ధానాం క్షయార్థాని

నిత్యాని ఇతి చేత్, న॥

సిద్ధాంతము: (సంగ్రహము)

అకరణే ప్రత్యవాయశ్రవణాత్।

(వివరణము)

ప్రత్యవాయశబ్దో హి అనిష్టవిషయః। నిత్యాకరణనిమిత్తస్య ప్రత్యవాయస్య దుఃఖరూపస్య ఆగామినః పరిహారార్థాని నిత్యాని ఇతి అభ్యుపగమాత్ న అనారబ్ధ ఫలకర్మక్షయార్థాని॥

వము కాదు. కాబట్టి, ఇంకా మిగిలి ఉన్న (సంచిత) కర్మల కారణముగా శరీరము పుట్టుట సంభవమగును. ఏలయనగా, (సంచిత) కర్మలు ఇంకా మిగిలి ఉంటాయి అని వందలాది శ్రుతులు, స్మృతులు చెప్పున్నాయి. ఆ ఆహారమునందు కలిసిపోయి ఉన్న జీవులలో ఎవరైతే ఈ లోకము నందు మంచి నడవడి గలవారో వారు ఉత్తమమగు జన్మను పొందెదరు, అని ఛాందోగ్యశ్రుతి; పరలోకఫలమునను భవించిన పిదప మిగిలియున్న కర్మచే మరల జన్మిస్తారు అని స్మృతియు చెప్పున్నాయి.

సుఖము మరియు దుఃఖము ఫలముగా కలిగి, ఇంకనూ ఫలమునిచ్చుట ఆరంభము కాని (సంచిత) కర్మలు క్షయమగుట కొరకే నిత్యకర్మలు ఉద్దేశించబడినవి అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, నిత్యకర్మలను చేయకుంటే ప్రత్యవాయము కలుగునని మీమాంసకులు చెప్తారు. ఎందుకంటే, ప్రత్యవాయము అనే పదమునకు దుఃఖము అర్థము. నిత్యకర్మలను చేయకపోతే భవిష్యత్తులో దుఃఖరూపమైన ప్రత్యవాయము కలుగును గాన, ఆ ప్రత్యవాయమును దూరము చేయుట నిత్యకర్మల ఉద్దేశ్యము అని మీమాంసకులు స్వీకరిస్తారు. కాబట్టి నిత్యకర్మల ప్రయోజనము ఇంకనూ ఫలమునిచ్చుట

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆరంభము కాని (సంచిత) కర్మలను క్షయము చేయుట కాదు.

యది నామ అనారబ్ధకర్మక్షయార్థాని నిత్యాని కర్మాణి, తథాపి అశుద్ధమ్ ఏవ క్షపయేయుః న శుద్ధమ్। విరోధాభావాత్। న హి ఇష్టఫలస్య కర్మణః శుద్ధరూపత్వాత్ నిత్యైః విరోధః ఉపపద్యతే। శుద్ధాశుద్ధయోః హి విరోధో యుక్తః।।

ఒకచో నిత్యకర్మల ప్రయోజనము ఇంకనూ ఫలమునిచ్చుటను ఆరంభించని (సంచిత) కర్మలు క్షయమగుట అని స్వీక రించినప్పటికీ, అవి పాపకర్మను క్షయము చేస్తాయే గాని, పుణ్యకర్మను కాదు. ఎందుకంటే, నిత్యకర్మలకు పుణ్యముతో విరోధము లేదు. ఏలయనగా, ఇష్టమైన ఫలము (సుఖము) నిచ్చే కర్మ శుద్ధమై యుండును గనుక, దానికి నిత్యకర్మలతో విరోధము యుక్తియుక్తము కాదు. ఏలయనగా, పుణ్యకర్మలకు పాపకర్మలతో విరోధము యుక్తియుక్తము అగును.

న చ కర్మహేతూనాం కామానాం జ్ఞానాభావే నివృత్త్యసంభవాద్ అశేషకర్మక్షయోపపత్తిః। అనాత్మవిదో హి కామః అనాత్మఫలవిషయత్వాత్। స్వాత్మని చ కామానుపపత్తిః నిత్యప్రాప్తత్వాత్। స్వయం చ ఆత్మా పరం బ్రహ్మ ఇతి ఉక్తమ్।।

ఆత్మజ్ఞానము లేని స్థితియందు కర్మలకు కారణమైన కామనలు తొలగుట అసంభవము గనుక, సకలకర్మలు క్షయమగుట అసంభవము. ఎందుకంటే, కామనలో విషయమయ్యేది అనాత్మయగు కర్మఫలమే గనుక, కామన ఆత్మజ్ఞానము లేని వానికి ఉండును. పైగా, తన ఆత్మ (స్వరూపము) నిత్యము ప్రాప్త మయ్యే ఉన్నది గనుక, దాని గురించి కామన సంభవము కాదు. తాను, అనగా స్వరూపము, పరబ్రహ్మమేనని (3 వ పేజీ) చెప్పడమైనది.

నిత్యానాం చ అకరణమ్ అభావః। తతః

నిత్యకర్మలను చేయకుండుట (నిత్యకర్మల) అభావము. అట్టి అభావమునుండి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రత్యవాయానుపపత్తిః। ఇత్యతః పూర్వోపచితదురితేభ్యః ప్రాప్యమాణాయాః ప్రత్యవాయక్రియాయాః నిత్యాకరణం లక్షణమ్ ఇతి, అకుర్వన్ విహితం కర్మ (మనుస్మృతి, 11-44) ఇతి శతుః న అనుపపత్తిః। అన్యథా అభావాద్ భావోత్పత్తిః ఇతి సర్వప్రమాణవ్యాకోపః ఇతి। అతః అయత్నతః స్వాత్మని అవస్థానమ్ ఇతి అనుపపన్నమ్॥

ప్రత్యవాయము (భావము) పుట్టుట సంభవము కాదు. ఇందువలన, ఇదివరలో ప్రోగు చేసుకున్న పాపసంస్కారముల కారణముగా పొందబడే ప్రత్యవాయమనే క్రియను[1] నిత్యకర్మలను చేయకుండుట సూచించును[2]. కాబట్టి విధించబడిన (నిత్య) కర్మను చేయకున్నవాడు అనే మనువచనములోని శతృప్రత్యయమునకు లక్షణార్థము సంభవము గనుక, శతృప్రత్యయము పొసగదనుట సరిగాదు. అట్లు గానిచో, అభావమునుండి భావము పుట్టుట అనే స్థితి దాపురించును. అది ప్రత్యక్షాదిప్రమాణములన్నింటికీ గొడ్డలి పెట్టు అగును. ఇందువలన, (కర్మానుష్ఠానము ద్వారా) జ్ఞానాయాసము లేకుండానే తన స్వరూపమునందు నిలిచియుండుట (మోక్షము) సంభవము అనే వాదము యుక్తియుక్తము కాదు.

<u>పూర్వపక్షము:</u> యత్ చ ఉక్తం నిరతిశయప్రీతేః స్వర్గశబ్దవాచ్యాయాః కర్మనిమిత్తత్వాత్ కర్మారబ్ధః ఏవ మోక్షః ఇతి, తత్ న॥

పూర్వపక్షి ఇంకా ఇట్లు చెప్పెను: నిరతిశయమైన (సర్వోత్కృష్టమైన) ఆనందమునకే స్వర్గమని పేరు. ఆ స్వర్గమును కర్మ కలిగించును. కావున, కర్మలే మోక్షమును కలిగించునన్నచో, అది సరిగాదు.

[1] దుఃఖము, లేక దుఃఖమును కలిగించే నిందితాచారము.

[2] అకుర్వన్ అనేది శతృప్రత్యయము. ఆ ప్రత్యయమునకు అర్థము హేతువు గాని, లక్షణము గాని కావచ్చును. ఇక్కడ హేతువు అని కాకుండా లక్షణము అనే అర్థమును గ్రహించాలి. నిత్యమును చేయకుండుటచే దురితము క్షయము కాకుండుట అనేది ప్రత్యవాయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సిద్ధాంతము: (సంగ్రహము) నిత్యత్వాత్ మోక్షస్య। (వివరణము) న హి నిత్యం కించిద్ ఆరభ్యతే లోకే। యద్ ఆరబ్ధం తద్ అనిత్యమ్ ఇతి। అతో న కర్మారబ్ధో మోక్షః।।

పూర్వపక్షము: విద్యాసహితానాం కర్మణాం నిత్యారంభసామర్థ్యమ్ ఇతి చేత్, న।।

సిద్ధాంతము: (సంగ్రహము) విరోధాత్। నిత్యం చ ఆరభ్యతే ఇతి విరుద్ధమ్।।

పూర్వపక్షము: యద్ వినష్టం తద్ ఏవ న ఉత్పద్యతే ఇతి ప్రధ్వంసాభావవత్ నిత్యః అపి మోక్షః ఆరభ్యః ఏవ ఇతి చేత్, న।।

సిద్ధాంతము: (సంగ్రహము) మోక్షస్య భావరూపత్వాత్। (వివరణము)

ప్రధ్వంసాభావః అపి ఆరభ్యతే ఇతి న సంభవతి। అభావస్య విశేషాభావాద్ వికల్పమాత్రమ్ ఏతత్। భావప్రతియోగీ హి

ఏలయనగా, మోక్షము నిత్యము. ఎందుకంటే, లోకమునందు నిత్యమైనది ఏదైననూ పుట్టుట లేదు. ఏలయనగా, ఏది పుట్టినదో, అది అనిత్యము (వ్యాప్తిజ్ఞానము). ఇందువలన, మోక్షము కర్మలనుండి పుట్టేది కాదు.

ఉపాసనతో కూడిన కర్మలకు నిత్యమైన మోక్షమును కలిగించే సామర్థ్యము ఉండును అన్నచో, సరిగాదు.

ఏలయనగా, అది విరుద్ధము. నిత్యమైనది కూడా పుట్టును అనేది విరుద్ధము.

ఏది నశించినదో అదే మరల పుట్టదు. కావున, ప్రధ్వంసాభావము (ఒకటి నశించిన పిదప అది లేకుండుట) పుట్టేది అయినా, నిత్యము. అటులనే, మోక్షము కూడ పుట్టేది అయినా నిత్యము అగును అన్నచో, సరిగాదు.

ఏలయనగా, మోక్షము భావము (ఉనికి) రూపముగా గలది (అంటే అభావము లేక శూన్యము కాదు). ఒక వస్తువు నశిస్తూనే దాని అభావము పుట్టును అనే వాదము సంభవము కాదు. ఎందుకంటే, అభావమునందు విశేషములు ఉండవు. కాబట్టి, నశించిన తరువాతి అభావమునకు పుట్టుట అనే విశేషము కేవలము కల్పన (భ్రాంతి) మాత్రమే. ఏలయనగా, అభావము భావమునకు విరుద్ధము. ఏ విధము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అభావః। యథా హి అభిన్నః అపి భావో ఘటపటాదిభిః విశేష్యతే భిన్నః ఇవ ఘటభావః పటభావః ఇతి, ఏవం నిర్విశేషః అపి అభావః క్రియాగుణయోగాద్ ద్రవ్యాదివద్ వికల్ప్యతే। న హి అభావః ఉత్పలాదివద్ విశేషణసహభావీ। విశేషణవత్త్వే భావః ఏవ స్యాత్।।

గానైతే భావము (ఉనికి) నందు తేడాలు ఏమీ లేకున్నా ఘటము ఉన్నది, వస్త్రము ఉన్నది, చెట్టు ఉన్నది అంటూ ఉనికికి విశేషములు కట్టబెట్టబడుచున్నవో, ఇదే విధముగా అభావమునందు తేడాలు ఏమీ లేకున్నా, క్రియలతో మరియు గుణములతో సంబంధమును పెట్టుట వలన, అభావమునందు కూడా ద్రవ్యమా యన్నట్లు, భేదములు కల్పించబడుచున్నవి[1]. ఎందుకంటే, అభావము కలువ, ఘటము మొదలైనది వలె విశేషణములతో కూడియుండేది కాదు. విశేషణములు గలది ఐతే, అది భావమే యగును.

పూర్వపక్షము:

విద్యాకర్మకర్తుః నిత్యత్వాత్ విద్యాకర్మసంతానజనితమోక్షస్య నిత్యత్వమ్ ఇతి చేత్, గంగాస్రోతోవత్।। న।।

ఉపాసనను మరియు కర్మను చేసే కర్త నిత్యము గనుక, ఉపాసన-కర్మల ప్రవాహమునుండి పుట్టిన మోక్షము కూడ, గంగాప్రవాహము వలె, (ప్రవాహ) నిత్యము అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: కర్తృత్వస్య దుఃఖరూపత్వాత్, కర్తృత్వోపరమే చ మోక్షవిచ్ఛేదాత్। తస్మాద్ అవిద్యాऽऽదికర్మోపాదానహే

ఏలయనగా, కర్తృత్వము (నిరంతరముగా కర్మలను చేయుట) దుఃఖరూపమైనది. మరియు కర్తృత్వము ఆగిపోవుట తోడనే మోక్షము తొలగిపోవును. కాబట్టి (ప్రవాహరూపమగు కర్తృత్వము మోక్షము కాదు గనుక) కర్మలకు ఉపాదానకారణమగు (ప్రవర్తిల్లజేసే) అజ్ఞానము, (దాని

[1] ఘటాభావము ఘటప్రతియోగి అని చెప్పి, ఘటమునందు ఉన్నట్లే ఘటాభావమునందు కూడ నిత్యము-అనిత్యము మొదలైన గుణములను, జన్మ-నాశము మొదలైన క్రియలను (జన్మాదికమును) కల్పించుట సరిగాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తునివృత్తౌ స్వాత్మని అవస్థానం మోక్షః। స్వయం చ ఆత్మా బ్రహ్మ। తద్విజ్ఞానాద్ అవిద్యానివృత్తిః ఇత్యతో బ్రహ్మవిద్యార్థా ఉపనిషద్ ఆరభ్యతే।।

ఉపనిషద్ ఇతి విద్యా ఉచ్యతే, తచ్ఛీలినాం గర్భజన్మజరాఽఽదినిశాత నాత్, తదవసాదనాద్ వా బ్రహ్మణో వా ఉపనిగమయితృత్వాత్। ఉప నిషణ్ణం వా అస్యాం పరం శ్రేయః ఇతి। తదర్థత్వాద్ గ్రంథః అపి ఉపనిషత్।।

నుండి పుట్టే) కామనలు తొలగిపోగానే తన స్వరూపము నందు నిలిచియుండుటయే మోక్షము. మనిషి తనంత తానుగా ఆత్మ స్వరూపుడై బ్రహ్మయే అగుచున్నాడు. అట్టి ఆత్మయొక్క విజ్ఞానము వలన అజ్ఞానము తొలగిపోవును. ఇందువలన, బ్రహ్మజ్ఞానము ప్రయోజనముగా గల ఉపనిషత్తు ఆరంభించబడుచున్నది.

ఉపనిషత్తు అనగా జ్ఞానము అని యర్థము. ఆ జ్ఞానము[1] జీర్ణించుకుని అభ్య సించువారలకు గర్భవాసము, పుట్టుక, వృద్ధాప్యము, వ్యాధి మొదలగువాటిని శిథిలము చేయుట వలన, లేదా తొలగిం చుట వలన, లేదా బ్రహ్మను ప్రత్యగాత్మ రూపముగా నిశ్చయముగా పొందించుట వలన ఉపనిషత్తు అనబడుచున్నది. లేదా ఈ జ్ఞానమునందు సర్వోత్తమమైన శ్రేయస్సు (మోక్షము, బ్రహ్మ) కూర్చున్నది (ఆత్మ రూపముగా) అనే వ్యుత్పత్తిని బట్టి ఉపనిషత్తు అయినది. ఆ జ్ఞానము కొరకు ఉద్దేశించబడిన గ్రంథము కూడా ఉపనిషత్తు అనబడును.

ఓమ్, శం నో మిత్రః ఇత్యాది ।। (1 వ పేజీ చూడుడు).

[1] ఉప - దగ్గర అనబట్టి బ్రహ్మ ప్రత్యగభిన్నము, ని - నిశ్చయము. అంటే ప్రత్యగ్బ్రహ్మైక్యజ్ఞానము. షద్ ధాతువునకు శిథిలము చేయుట, తొలగించుట, గతి అని అర్థములు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శం సుఖం ప్రాణవృత్తేః అహ్నః చ అభిమానీ దేవతాత్మా మిత్రః నః అస్మాకం భవతు। తథా ఏవ అపానవృత్తేః రాత్రేః చ అభిమానీ దేవతాత్మా వరుణః। చక్షుషి ఆదిత్యే చ అభిమానీ అర్యమా। బలే ఇంద్రః, వాచి బుద్ధౌ చ బృహస్పతిః। విష్ణుః ఉరుక్రమః విస్తీర్ణక్రమః పాదయోః అభిమానీ। ఏవమాద్యాః అధ్యాత్మదేవతాః శం నః భవతు ఇతి సర్వత్ర అనుషంగః। తాసు హి సుఖకృత్సు విద్యాశ్రవణధారణోపయోగాః అప్రతిబంధేన భవిష్యంతి ఇతి తత్సుఖకర్తృత్వం ప్రార్థ్యతే శం నో భవతు ఇతి॥

ప్రాణవృత్తి (పీల్చిన గాలిని విడుచుట) కి మరియు పగటికి అభిమాని[1]యగు దేవతాత్మ (చైతన్యస్వరూపుడు) మిత్రుడు మనకు సుఖము (సుఖకరుడు) అగుగాక! అదే విధముగా అపాన వృత్తి (గాలిని పీల్చుట) కి, రాత్రికి కూడా అభిమాని యగు దేవతాత్మ వరుణుడు. చూపునందు మరియు ఆదిత్యమండలమునందు అభిమాని దేవత అర్యమ. బలమునందు ఇంద్రుడు. వాక్కునందు మరియు బుద్ధి యందు బృహస్పతి. పెద్ద పెద్ద అడుగు లను వేసే విష్ణువు పాదములకు అభి మాని[2]. ఈ మొదలైన అధ్యాత్మదేవతలు[3]; మనకు సుఖమును కలిగించుగాక! అని వాక్యములన్నింటిలో అనువృత్తి చేయాలి. ఏలయనగా, ఆ దేవతలు సుఖమును కలిగిస్తూ ఉంటే, బ్రహ్మవిద్యయొక్క శ్రవణము, బుద్ధియందు నిలబెట్టుకొనుట, జీవితములో వినియోగించుట (శిష్యులకు బోధించుట), సత్యసాక్షాత్కారము మొదలైనవి ఆటంకములు లేకుండా కలుగగలవు. కాబట్టి, శం నో భవతు అంటూ ఆ దేవతలు సుఖమును

---

[1] ఆ వృత్తితో తాదాత్మ్యము కలిగి, దానికి ఆత్మ (సారము) అగు దేవత.

[2] విష్ణువు, అనగా సూర్యుడు, పెద్ద పెద్ద అడుగులను వేస్తాడు, అంటే భూర్భువస్సువర్లోకములను తన కిరణములతో ముంచెత్తుచున్నాడు.

[3] అధిదైవమునందలి దేవతలే (బ్రహ్మాండమునందలి చేతనశక్తులు) అధ్యాత్మమును అనుగ్రహిస్తున్నారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బ్రహ్మ వివిదిషుణా నమస్కారబ్రహ్మవదనక్రియే వాయువిషయే బ్రహ్మవిద్యోపసర్గశాంత్యర్థం క్రియేతే। సర్వక్రియాఫలానాం తదధీనత్వాత్। బ్రహ్మ వాయుః, తస్మై బ్రహ్మణే నమః ప్రహ్వీభావం కరోమి ఇతి వాక్యశేషః। నమః తే తుభ్యం హే వాయో నమస్కరోమి ఇతి పరోక్షప్రత్యక్షాభ్యాం వాయుః ఏవ అభిధీయతే। కించ, త్వమ్ ఏవ చక్షురాది అపేక్ష్య బాహ్యం సన్నికృష్టం అవ్యవహితం ప్రత్యక్షం బ్రహ్మ అసి యస్మాత్, తస్మాత్ త్వామ్ ఏవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి॥

ఋతం యథాశాస్త్రం యథాకర్తవ్యం బుద్ధౌ సుపరినిశ్చితమ్ అర్థమ్।

కలిగించాలని ప్రార్థన చేయబడుతోంది.

బ్రహ్మను తెలియగోరువానిచే బ్రహ్మ విద్యకు ఉండే ఆటంకములు తొలగిపోవుటకై, వాయుదేవతకు నమస్కరించుట, నీవే బ్రహ్మవని చెప్పుట చేయబడుచున్నవి. ఎందుకంటే, సకలకర్మల ఫలములు ఆ బ్రహ్మ (హిరణ్యగర్భుడు) యొక్క అధీనములో ఉన్నాయి. ఆ బ్రహ్మయే వాయువు. అట్టి బ్రహ్మ కొరకు నమస్కారమును, అంటే వంగి వినయమును ప్రదర్శించుటను, చేస్తున్నాను అని క్రియను అధ్యాహారము చేసి వాక్యమును పూర్తి చేయాలి. ఓ వాయుదేవా! నేను నిన్ను నమస్కరిస్తున్నాను అంటూ పరోక్షముగా (బ్రహ్మ, అనగా హిరణ్యగర్భుడుగా) మరియు (వాయో అంటూ) ప్రత్యక్షముగా[1] వాయువే నిర్దేశించబడుతోంది. ఇంకా యేమంటే, కన్ను-చెవి మొదలైన బాహ్యేంద్రియములతో పోలిస్తే, నీవే బాగా దగ్గరగా (స్పర్శరూపముగా), వ్యవధానము లేకుండా (ప్రాణరూపముగా) అనుభవానికి వచ్చే ప్రత్యక్షబ్రహ్మ అగుచున్నావు. కావుననే, నిన్ను ప్రత్యక్షబ్రహ్మ అని చెప్పెదను.

ఋతము అనగా శాస్త్రమునకు లోబడి, కర్తవ్యమును అతిక్రమించకుండా బుద్ధియందు చాల చక్కగా అన్ని విధము

[1] నమో బ్రహ్మణే అని పరోక్షనిర్దేశము, నమః తే వాయో అని ప్రత్యక్షనిర్దేశము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తద్ అపి త్వదధీనత్వాత్ త్వామ్ ఏవ వదిష్యామి। సత్యమ్ ఇతి సః ఏవ వాక్కాయాభ్యాం సంపద్యమానః। సః అపి త్వదధీనః ఏవ సంపద్యతే ఇతి త్వామ్ ఏవ సత్యం వదిష్యామి। తత్ సర్వాత్మకం వాయ్వాఖ్యం బ్రహ్మ మయా ఏవం స్తుతం సత్ విద్యార్థినం మామ్ అవతు విద్యాసంయోజనేన। తద్ ఏవ బ్రహ్మ వక్తారమ్ ఆచార్యం చ వక్తృత్వసామర్థ్యసంయోజనేన అవతు। అవతు మామ్ అవతు వక్తారమ్ ఇతి పునః వచనమ్ ఆదరార్థమ్। శాంతిః శాంతిః శాంతిః ఇతి త్రిః వచనమ్ ఆధ్యాత్మికాధిభౌతికాధిదైవికానాం విద్యాప్రాప్త్యుపసర్గాణాం ప్రశమనార్థమ్।।

ఇతి ప్రథమోఽనువాకః।।

లుగా నిండైన నిర్ణయము. ఆ విధముగా నిశ్చితమైన విషయము నీకు (ప్రాణవాయువునకు) అధీనమై ఉండును గనుక, అది నీవేయని చెప్పెదను. ఆ నిర్ణయమే మాటలతో చెప్పి, చేతలతో నిర్వర్తించినప్పుడు సత్యము అగును. ఆ సత్యము కూడా నీ అధీనములోనే ఉన్నది గనుక, నిన్నే సత్యమునుగా చెప్పెదను. సర్వము రూపములోనున్నదై వాయువు అని పిలువబడే ఆ బ్రహ్మ నాచే ఈ ప్రకారముగా స్తుతించబడినదై, విద్యార్థినగు నన్ను విద్యతో కలుపుట ద్వారా రక్షించుగాక! అదే బ్రహ్మ బోధించే ఆచార్యుని కూడా బోధించే సామర్థ్యముతో కలుపుట ద్వారా రక్షించుగాక! ఆదరము కొరకై నన్ను రక్షించుగాక, ఆచార్యుని రక్షించుగాక అని మరల చెప్పబడినది. శాంతి, శాంతి, శాంతి అని మూడు సార్లు చెప్పుటకు ప్రయోజనము, విద్యను పొందుటకు ఉండే ఆటంకములను -- జ్వరము మొదలైన ఆధ్యాత్మికమైన వాటిని, సమాజములోని కల్లోలములు మొదలైన ఆధిభౌతికమైనవాటిని, అతివృష్టి మొదలైన ఆధిదైవికమైనవాటిని -- ఉపశమింపజేయుటయే.

మొదటి అనువాకము ముగిసినది.

* * * * *

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

ద్వితీయోఽనువాకః

అవతారిక:
అర్థజ్ఞానప్రధానత్వాద్ ఉపనిషదః గ్రంథపాఠే యత్నోపరమో మా భూద్ ఇతి శీక్షాధ్యాయః ఆరభ్యతే ---

ఉపనిషత్తు అర్థమును తెలియుటయే ప్రధానముగా గలది. కావున, గ్రంథమును వల్లించుటయందు ప్రయత్నము (చక్కగా ఉచ్చరించుట) ఆగిపోవచ్చును. అట్లు కాకూడదని (వల్లించే పద్ధతిని చెప్పే) శీక్షాధ్యాయము ఆరంభించబడుచున్నది-

శీక్షాం వ్యాఖ్యాస్యామః । వర్ణస్స్వరః । మాత్రా బలమ్ । సామ సంతానః । ఇత్యుక్తశ్శీక్షాధ్యాయః ।। 2

శిక్ష (ఉచ్చారణశాస్త్రము) ను వివరించబోతున్నాము. అ, ఉ మొదలైనది వర్ణము. ఉదాత్తము మొదలైనది స్వరము. హ్రస్వము మొదలైనది మాత్ర. ఒక విశిష్టమైన (ఉచ్చారణయొక్క) ప్రయత్నము బలము. వర్ణములను తాపీగా ఉచ్చరించుట సామ. వర్ణములను కూడబలుకుట సంహిత. (ఇవి వివరించబడును). ఈ విధముగా శిక్ష (ఉచ్చారణ) ను బోధించే ప్రకరణము చెప్పబడినది.

శిక్షా శిక్ష్యతే అనయా ఇతి వర్ణాద్యుచ్చారణలక్షణమ్। శిక్ష్యంతే ఇతి వా శిక్షాః వర్ణాదయః। శిక్షా ఏవ శీక్షా। దైర్ఘ్యం ఛాందసమ్। తాం శీక్షాం వ్యాఖ్యాస్యామః విస్పష్టం ఆ సమంతాత్ కథయిష్యామః। చక్షిజః ఖ్యాఞాదిష్టస్య వ్యాఙ్పూర్వస్య వ్యక్తవాక్కర్మణః ఏతద్

దీనిచే వర్ణములు, స్వరములు మొదలైనవాటి ఉచ్చారణ నేర్పబడును అనే వ్యుత్పత్తిని బట్టి ఈ శాస్త్రము శిక్షా అనబడును. లేదా నేర్పబడుచున్నవి అనే వ్యుత్పత్తిని బట్టి వర్ణములు-స్వరములు మొదలైనవి శిక్షలు అనబడును. వైదికప్రయోగములో దీర్ఘము వచ్చి శిక్షయే శీక్ష అయినది. ఆ శీక్షను వ్యాఖ్యానించగలము. చక్షిజ్ అనే ధాతువునకు సుస్పష్టముగా చెప్పుట అని యర్థము. ఖ్యాఞ్ ఆదేశము. వి - స్పష్టముగా, ఆ - అన్ని విధములుగా, చెప్పగలము అనే అర్థములో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రూపమ్॥

ఈ వ్యాఖ్యాస్యామః అనేది వి, ఆఙ్ ఉపసర్గలు ముందున్న చక్షిఙ్ధాతువు రూపము.

తత్ర వర్ణః అకారాదిః। స్వరః ఉదాత్తాదిః। మాత్రాః హ్రస్వాద్యాః। బలం ప్రయత్నవిశేషః। సామ వర్ణానాం మధ్యమవృత్త్యా ఉచ్చారణం సమతా। సంతానః సంతతిః సంహితా ఇతి అర్థః। ఏషః శిక్షితవ్యః అర్థః శిక్షా యస్మిన్ అధ్యాయే సః అయం శీక్షాధ్యాయః। ఇతి ఏవమ్ ఉక్తః ఉదితః। ఉక్తః ఇతి ఉపసంహారార్థః॥

ఇతి ద్వితీయోఽనువాకః॥

దానియందు అ, ఇ మొదలైనది వర్ణము. ఉదాత్తము, అనుదాత్తము మొదలైనది స్వరము. హ్రస్వము, దీర్ఘము మొదలైనది మాత్ర. ఉచ్చరించుటలోని ఒకానొక ప్రయత్నము (సంవృతము ఇత్యాది) బలము. వర్ణములను మధ్యరకముగా (అధికవేగము, అధికవిలంబము లేకుండా) ఉచ్చరించే సమత్వమే సామ. సంతానము అనగా (వర్ణములను) వరుసగా కూడబలుకుట అని యర్థము. ఈ నేర్వదగిన విషయము ఏ అధ్యాయము నందున్నదో అది శీక్షాధ్యాయము, ఈ ప్రకారముగా చెప్పబడినది. చెప్పబడినది అనగా ఉపసంహరించబడినది (ముగిసినది) అని యర్థము.

రెండవ అనువాకము ముగిసినది.

* * * * *

తృతీయోఽనువాకః

అవతారిక: అధునా సంహితోపనిషద్ ఉచ్యతే --

ఇప్పుడు సంహితకు చెందిన ఉపాసన చెప్పబడుచున్నది ---

సహ నౌ యశః । సహ నౌ బ్రహ్మవర్చసమ్ ।
అథాతస్సగ్ంహితాయా ఉపనిషదం వ్యాఖ్యాస్యామః।
పంచస్వధికరణేషు ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మన ఇద్దరికి కీర్తి కలిసి కలుగుగాక! మన ఇద్దరికి బ్రహ్మవర్చస్సు కలిసి కలుగుగాక! అధ్యయనపద్ధతిని చెప్పిన తరువాత, ఒక్క ఉదుటున అర్థజ్ఞానము సంభవము కాదు గనుక, సంహితయొక్క ఉపాసనను ఉపాసనకు ఆశ్రయమగు అయిదు విషయములయందు అన్ని విధములుగా సుస్పష్టముగా చెప్పగలము.

తత్ర సంహితాద్యుపనిషత్పరిజ్ఞాన నిమిత్తం యద్ యశః ప్రాప్యతే, తత్ నౌ ఆవయోః శిష్యాచార్యయోః సహ ఏవ అస్తు। తన్నిమిత్తం చ యద్ బ్రహ్మవర్చసం తేజః, తత్ చ సహ ఏవ అస్తు ఇతి శిష్యవచనమ్ ఆశీః। శిష్యస్య హి అకృతార్థత్వాత్ ప్రార్థనా ఉపపద్యతే, న ఆచార్యస్య, కృతార్థత్వాత్। కృతార్థో హి ఆచార్యో నామ భవతి। అథ అనంతరమ్ అధ్యయనలక్షణవిధానస్య, అతః యతః అత్యర్థం గ్రంథభావితా బుద్ధిః న శక్యతే సహసా అర్థజ్ఞానవిషయే అవతారయితుమ్ ఇత్యతః। సంహితాయాః ఉపనిషదం సంహితావిషయం దర్శనమ్ ఇత్యేతత్। గ్రంథసన్నికృష్టామ్ ఏవ

ఆ ఉపాసనయందు సంహిత (వర్ణములను కూడబలుకుట) మొదలైన ఉపాసనల నిండైన జ్ఞానము ఉండుట వలన ఏ కీర్తి పొందబడుచున్నదో, అది శిష్యుడు-ఆచార్యుడు అనే మా ఇద్దరికి కలిసియే కలుగుగాక! మరియు ఆ ఉపాసన నిమిత్తముగా ఏ బ్రహ్మవర్చసము అనగా తేజస్సు కలుగునో, అది కూడా (మా ఇద్దరికి) కలిసియే కలుగుగాక! అనే ప్రార్థన శిష్యుని వచనము. ఎందుకంటే, శిష్యుడు (ఇంకా) కృతార్థుడు కాలేదు గనుక, ఇట్లు ప్రార్థించుట పొసగును. ఆచార్యుడు కృతార్థుడు గనుక ఇట్లు ప్రార్థించుట పొసగదు. ఏలయనగా, ఆచార్యుడనేవాడు కృతార్థుడై ఉండును. అథ - అధ్యయనము చేసే పద్ధతిని విధించిన పిదప. అతః - సుతరాము గ్రంథమును వల్లించుటకు కట్టుబడిన బుద్ధిని హఠాత్తుగా జ్ఞానము (ఉపాసన) అనే (సూక్ష్మమైన) విషయమునందు దింపుట (ప్రవర్తిల్లజేయుట) సంభవము కాదు అనే ఈ కారణము వలన. సంహితయొక్క ఉపనిషత్తు అంటే సంహితకు చెందిన ఉపాసన అని యర్థము. ఈ ఉపాసన సంహితారూప

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యాఖ్యాస్యామః। పంచసు అధికరణేషు ఆశ్రయేషు జ్ఞానవిషయేషు ఇతి అర్థః॥

మైన గ్రంథమునకు దగ్గరగా ఉండేదే[1]. ఈ ఉపాసననే ఐదు అధికరణములయందు, అనగా ఉపాసనకు విషయములైన ఐదు ఆశ్రయములయందు, వివరించబోతున్నాము అని యర్థము.

అవతారిక: కాని తాని? ఇత్యత ఆహ ---

అవి యేవి? అన్నచో, శ్రుతి చెప్తోంది ---

అధిలోకమధిజ్యౌతిషమధివిద్యమధిప్రజమధ్యాత్మమ్ । తా మహాస గ్ంహితా ఇత్యాచక్షతే । అథాధిలోకమ్ । పృథివీ పూర్వరూపమ్ । ద్యౌరుత్తరరూపమ్ । ఆకాశస్సంధిః । వాయుస్సంధానమ్ । ఇత్యధిలోకమ్ । అథాధిజ్యౌతిషమ్ । అగ్నిః పూర్వరూపమ్ । ఆదిత్య ఉత్తరరూపమ్ । ఆపస్సంధిః । వైద్యుతస్సంధానమ్ । ఇత్యధిజ్యౌతిషమ్ । అథాధివిద్యమ్ । ఆచార్యః పూర్వరూపమ్ । అంతేవాస్యుత్తరరూపమ్ । విద్యా సంధిః । ప్రవచనగ్ం సంధానమ్ । ఇత్యధివిద్యమ్ । అథాధిప్రజమ్ । మాతా పూర్వరూపమ్ । పితోత్తరరూపమ్ । ప్రజా సంధిః । ప్రజననగ్ం సంధానమ్ । ఇత్యధిప్రజమ్ । అథాధ్యాత్మమ్ । అధరా హనుః పూర్వరూపమ్ । ఉత్తరా హనురుత్తరరూపమ్ । వాక్సంధిః । జిహ్వా సంధానమ్ । ఇత్యధ్యాత్మమ్ । ఇతీమా మహాసగ్ంహితాః । య ఏవమేతా మహాసగ్ంహితా వ్యాఖ్యాతా వేద । సంధీయతే ప్రజయా పశుభిః । బ్రహ్మవర్చసేనాన్నాద్యేన సువర్గేణ లోకేన ॥ 3

లోకములు, జ్యోతిస్సులు, విద్య, సంతానము, దేహము అనేవి విషయముగా గల ఉపాసనలు సంహితాసంబంధమైనవి గొప్పవి అని చెప్పున్నారు. మొదటిది లోకములు విషయముగా గలది. సంహితయొక్క పూర్వవర్ణము పృథివి. తరువాతి వర్ణము ద్యులోకము. వాటి మధ్యభాగము

---

[1] వర్ణములకు చెందినది గనుక గ్రంథమును వల్లించేవారికి కూడా తేలికగా ఉండేదే అని అభిప్రాయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(సంధి) అంతరిక్షలోకము. వాయువు వాటిని కలిపే విశిష్టమైన యత్నము (సంధానము). ఇది లోకములు విషయముగా గల ఉపాసన. తరువాతిది జ్యోతిస్సులు విషయముగా గలది. ముందటి వర్ణము అగ్ని, తరువాతి వర్ణము సూర్యుడు, జలములు సంధి, విద్యుత్తు (మెరుపు) సంధానము. ఇది అధిజ్యౌతిషము. తరువాతిది విద్య విషయముగా గలది. ఆచార్యుడు ముందటి వర్ణము. శిష్యుడు తరువాతి వర్ణము. విద్య సంధి. ప్రవచనము సంధానము. ఇది అధివిద్యము. తరువాతిది సంతానము విషయముగా గలది. తల్లి ముందటి వర్ణము. తండ్రి తరువాతి వర్ణము. సంతానము సంధి. సంతానమును కనుట సంధానము. ఇది సంతానము విషయముగా గల ఉపాసన. తరువాత దేహము విషయముగా గల ఉపాసన. క్రింది దవడ ముందటి వర్ణము. పై దవడ తరువాతి వర్ణము. మాట సంధి. నాలుక సంధానము. ఇది దేహమునకు చెందిన ఉపాసన. ఈ గొప్ప సంహిత విషయముగా గల ఉపాసనలు ఈ ప్రకారముగా ఉన్నవి. ఎవడైతే ఈ విధముగా వివరించబడిన గొప్ప సంహితలను ఈ ప్రకారముగా ఉపాసిస్తాడో, అట్టివాడు సంతానముతో, పశువులతో, బ్రహ్మవర్చసముతో, తిని అరిగించుకునే ఆహారముతో, స్వర్గలోకముతో కలుపబడును.

అధిలోకం లోకేషు అధి యద్దర్శనమ్ తద్ అధిలోకమ్। తథా **అధిజ్యౌతిషమ్ అధివిద్యమ్ అధిప్రజమ్ అధ్యాత్మమ్** ఇతి। తాః ఏతాః పంచవిషయాః ఉపనిషదః లోకాదిమహావస్తువిషయత్వాత్ సంహితావిషయత్వాత్ చ మహత్యః చ తాః సంహితాః చ **మహాసంహితాః** ఇతి **ఆచక్షతే** కథయంతి వేదవిదః। **అథ** తాసాం

అధిలోకము, అంటే లోకములు విషయముగా గల ఏ ఉపాసన గలదో, అది అధిలోకము. అదే విధముగా అగ్ని మొదలగు జ్యోతులు, విద్య, సంతానము, దేహము అనేవి విషయముగా గల ఉపాసనలు క్రమముగా అధిజ్యౌతిషము, అధివిద్యము, అధిప్రజము, అధ్యాత్మము అనబడును. అట్టి ఈ ఐదు విషయములుగా గల ఉపాసనలకు లోకములు మొదలైన గొప్ప వస్తువులు విషయములు అగుట వలన, మరియు సంహిత విషయము అగుట వలన, ఇవి మహా (గొప్ప) సంహితలు అని వేదవేత్తలు చెప్తున్నారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యథోపన్యస్తానాం మధ్యే అధిలోకం దర్శనమ్ ఉచ్యతే। దర్శనక్రమవివక్షార్థః అథశబ్దః సర్వత్ర। పృథివీ పూర్వరూపమ్, పూర్వో వర్ణః పూర్వరూపమ్। సంహితాయాః పూర్వవర్ణే పృథివీదృష్టిః కర్తవ్యా ఇతి ఉక్తం భవతి। తథా ద్యౌః ఉత్తరరూపమ్। ఆకాశః అంతరిక్షలోకః సంధిః మధ్యం పూర్వోత్తరరూపయోః, సంధీయతే అస్మిన్ పూర్వోత్తరరూపే ఇతి। వాయుః సంధానమ్। సంధీయతే అనేన ఇతి సంధానమ్। ఇతి అధిలోకం దర్శనమ్ ఉక్తమ్।।

అథాధిజ్యౌతిషమ్ ఇత్యాది సమానమ్। ఇతి ఇమాః ఇతి ఉక్తాః ఉపప్రదర్శ్యంతే। యః కశ్చిద్ ఏవమ్ ఏతాః

మొదటి అథ - పైన ప్రస్తావించబడిన ఉపాసనల మధ్యలో, అధిలోకోపాసన చెప్పబడుచున్నది. అథాధిజ్యౌతిషమ్ అంటూ అన్ని పర్యాయములలోని అథశబ్ద ములకు అర్థము ఉపాసనల వరుసను చెప్పగోరుట. పృథివి ముందటి అక్షరము. అంటే సంహితయొక్క ముందటి అక్షర మునందు పృథివి అనే భావనను చేయవ లెను అని చెప్పినట్లైనది. అదే విధముగా తరువాతి వర్ణము ద్యులోకము. ఆకాశము, అనగా అంతరిక్షలోకము, సంధి. అనగా ముందు-తరువాతి వర్ణముల మధ్యభా గము. ముందటి-తరువాతి వర్ణములు కలు పబడును అనే వ్యుత్పత్తిని బట్టి మధ్యభాగ మునకు సంధి అని పేరు. వాయువు సంధానము[1]. దీనిచే కలుపబడును అని సంధానమునకు వ్యుత్పత్తి. ఈ విధముగా అధిలోక-ఉపాసన చెప్పబడినది.

తరువాత జ్యోతిస్సులకు చెందిన ఉపాసన అంటూ వివరణ పైన చెప్పినట్లే. ఇమాః - పైన చెప్పిన ఈ ఉపాసనలు అని వ్రేలితో చూపించబడుచున్నవి. ఎవడై ననూ ఈ ప్రకారముగా పైన వివరించబ డిన ఈ గొప్ప సంహితలను ఉపాసిస్తాడో. వేద అనే పదమునకు ఉపాసన అర్థము

[1] ఉదాహరణ: ఇషే త్వా అన్నప్పుడు ఏకారమునందు పృథివిని, తకారమునందు ద్యులోకమును, రెండింటి మధ్య ఖాళీయందు అంతరిక్షమును, ద్విత్వ తకారమునందు వాయువును భావన చేయవలెను.

మహాసంహితాః వ్యాఖ్యాతాః వేద ఉపాస్తే। వేద ఇతి ఉపాసనం స్యాత్, విజ్ఞానాధికారాత్, ఇతి ప్రాచీనయోగ్యోపాస్స్వ ఇతి చ వచనాత్। ఉపాసనం చ యథాశాస్త్రం తుల్యప్రత్యయసంతతిః అసంకీర్ణా చ అతత్ప్రత్యయైః శాస్త్రోక్తాలంబనవిషయా చ। ప్రసిద్ధః చ ఉపాసనశబ్దార్థో లోకే గురుమ్ ఉపాస్తే రాజానమ్ ఉపాస్తే ఇతి। యో హి గుర్వాదీన్ సంతతమ్ ఉపచరతి, సః ఉపాస్తే ఇతి ఉచ్యతే। సః చ ఫలమ్ ఆప్నోతి ఉపాసనస్య। అతః అత్ర అపి యః ఏవం వేద, సంధీయతే ప్రజాఽఽదిభిః స్వర్గ-అంతైః। ప్రజాఽఽదిఫలం ప్రాప్నోతి ఇతి అర్థః।।

ఇతి తృతీయోఽనువాకః।।

* * * * *

(జ్ఞానము కాదు). ఎందుకంటే, ఇది ఉపాసనాప్రకరణము. పైగా, ఓ ప్రాచీనయోగ్యా! ఈ విధముగా ఉపాసించుము (సాక్షాత్తుగా ఉపాసన అనే పదము) అని ముందు రాబోతోంది. ఉపాసన యనగా శాస్త్రమును అతిక్రమించకుండా[1] సమానమైన (ఒకే) సంకల్పమును ప్రవాహముగా కలిగి యుండుట. మధ్యలో ఇతరసంకల్పములతో కలగాపులగము కారాదు. సంకల్పమునకు విషయము శాస్త్రముచే సమర్పించబడిన ఆలంబనము (సూర్యభగవానుడు ఇత్యాది) కావాలి. లోకములో గురువును ఉపాసిస్తున్నాడు, రాజును ఉపాసిస్తున్నాడు మొదలైన ప్రయోగములయందు ఉపాసనశబ్దముయొక్క అర్థము ప్రసిద్ధముగనే ఉన్నది. ఎవడైతే గురువు-తండ్రి మొదలగువారికి పరిచర్య చేస్తున్నాడో, అట్టివాడు వారిని ఉపాసిస్తున్నాడు అని చెప్పుట ప్రసిద్ధమే. అట్టి ఉపాసకుడు ఆ ఉపాసనకు ఫలమును పొందును. ఇందువలన ఇక్కడ కూడా ఎవడైతే ఈ ప్రకారముగా ఉపాసిస్తాడో, అట్టివాడు సంతానముతో మొదలిడి స్వర్గముతో అంతమయ్యే ఫలముతో కలుపబడును. అంటే సంతానము మొదలైన ఫలములను పొందును అని యర్థము.

మూడవ అనువాకము ముగిసినది.

[1] కొత్త వింత, పాత రోత అన్నట్లుగా ఏవేవో ఉపాసనల వెంట పడకుండా.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చతుర్థోऽనువాకః

అవతారిక:
యశ్ఛందసామ్ ఇతి మేధాకామస్య శ్రీకామస్య చ తత్ప్రాప్తిసాధనజపహోమౌ ఉచ్యేతే, స మేంద్రో మేధయా స్పృణోతు, తతో మే శ్రియమావహ ఇతి చ లింగదర్శనాత్।।

యశ్ఛందసామ్ అంటూ చురుకైన బుద్ధిని కోరువానికి, సంపదను కోరువానికి కూడ వాటిని పొందుటకు సాధనములైన జపము, హోమము చెప్పబడుచున్నవి. ఎందుకంటే, ఓంకారరూపుడైన ఆ ఈశ్వరుడు నన్ను చురుకైన బుద్ధితో సంతోషపెట్టుగాక! అని, బుద్ధిని ఇచ్చిన పిదప నా కొరకు సంపదను గొని రమ్ము అనియు వాక్యములు ఇదే విషయమును సూచిస్తున్నవి.

యశ్ఛందసామృషభో విశ్వరూపః । ఛందోభ్యోऽధ్యమృతాత్సంబభూవ । స మేంద్రో మేధయా స్పృణోతు । అమృతస్య దేవ ధారణో భూయాసమ్ ।।

ఏ ఓంకారమైతే మంత్రములలో శ్రేష్ఠమైనదో, సకలము రూపముగా ప్రకటమై ఉన్నదో, అమృతమువంటి వేదములనుండి సారముగా ఆవిర్భవించినదో, అట్టి ఓంకారమే పరమేశ్వరుడు. ఆ ఓంకారము నన్ను చురుకైన బుద్ధితో సంతోషపెట్టుగాక! ఓ దేవా! నేను అమృతత్వము (మోక్షము) ను ధరించువాడను అగుదును గాక!

యః ఛందసాం వేదానామ్ ఋషభః ఇవ ఋషభః, ప్రాధాన్యాత్। విశ్వరూపః సర్వరూపః, సర్వవాగ్వ్యాప్తేః, తద్యథా శంకునా ఇతి శ్రుత్యంతరాత్ (ఛాం.ఉ. 2-23-3) । అతః ఏవ ఋషభత్వమ్ ఓంకారస్య। ఓంకారో హి

ఓంకారమేదైతే గలదో అది వేదములలో ఎద్దు. ప్రధానమైనది గనుక ఎద్దువంటిది అగును. ఓంకారము సకలములైన పలుకులను వ్యాపించియున్నది గనుక, విశ్వరూపము అగును. ఇందువలననే ఓంకారము ఎద్దువంటిది (ప్రధానము) అగుచున్నది. ఏలయనగా, అది యెల్లా గంటే ఆకుల కాడలచే ఆకులు అన్నీ (అంతా) వ్యాపించబడి ఉంటాయో, అదే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అత్ర ఉపాస్యః ఇతి ఋషభాదిశబ్దైః స్తుతిః న్యాయ్యా ఏవ ఓంకారస్య। ఛందోభ్యః వేదేభ్యః, వేదాః హి అమృతమ్, తస్మాద్ అమృతాత్, అధి సంబభూవ। లోకదేవవేదవ్యాహృతిభ్యః సారిష్ఠం జిఘృక్షోః ప్రజాపతేః తపస్యతః ఓంకారః సారిష్ఠత్వేన ప్రత్యభాద్ ఇతి అర్థః। న హి నిత్యస్య ఓంకారస్య అంజసా ఏవ ఉత్పత్తిః అవకల్పతే। సః ఏవంభూతః ఓంకారః ఇంద్రః సర్వకామేశః పరమేశ్వరః మా మాం మేధయా ప్రజ్ఞయా స్పృణోతు ప్రీణయతు బలయతు వా। ప్రజ్ఞాబలం హి ప్రార్థ్యతే। అమృతస్య అమృతత్వహేతుభూతస్య బ్రహ్మజ్ఞానస్య, తదధికారాత్, హే దేవ, ధారణః ధారయితా భూయాసం భవేయమ్॥

విధముగా ఓంకారముచే పలుకులు అన్నీ వ్యాపించబడి ఉంటాయి అని ఇంకో శ్రుతి చెప్తోంది. ఎందుకంటే, ఈ ప్రకరణము నందు ఓంకారము ఉపాసించబడును గనుక, దానిని స్తుతించుట యుక్తియుక్తమే. వేదములే అమృతము గావున, అమృతములైన వేదములనుండి ఓంకారము గొప్పగా ఆవిర్భవించినది. లోకములకు, దేవతలకు, వేదములకు చెందిన వ్యాహృతుల (భూః, భువః, సువః) నుండి అతిశయించిన సారమును పైకి తీయగోరిన ప్రజాపతి తపస్సు (ఆలోచన) చేయుచుండగా, ఓంకారము మిక్కిలి సారవంతమైనదిగా ప్రకాశించెను అని యర్థము. ఏలయనగా, నిత్యమైన ఓంకారము (బ్రహ్మ) యథార్థముగానే పుట్టుట సంభవము కాదు. ఈ ప్రకారమైన గొప్పదనము గల అట్టి ఓంకారమే ఇంద్రుడు, అంటే సకలములైన కామనలను నియమించే పరమేశ్వరుడు. ఆ ఈశ్వరుడు నన్ను ప్రజ్ఞ (సత్యము ప్రకటమయ్యే అంతఃకరణము) తో సంతోషపెట్టుగాక! లేదా బలమును కలిగించుగాక[2]! ఎందుకంటే, ప్రజ్ఞ అనే బలము కోరబడుచున్నది. ఇది బ్రహ్మజ్ఞానప్రకరణము గనుక, అమృతము అంటే అమృతత్వమునకు కారణమైన బ్రహ్మజ్ఞా

[1]కేవలము గ్రంథధారణచే ప్రయోజనము ఉండదు గనుక, మేధా అంటే ప్రజ్ఞ.
[2]స్పృ ప్రీతిపాలనయోః

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అవతారిక : కిం చ ---

నము. ఓ దేవా! నేను అమృతమును ధరించువాడను అగుదును గాక!

ఇంకా యేమంటే ---

శరీరం మే విచర్షణమ్ । జిహ్వా మే మధుమత్తమా । కర్ణాభ్యాం భూరి విశ్రువమ్ । బ్రహ్మణః కోశోఽసి మేధయా పిహితః । శ్రుతం మే గోపాయ ॥

నా శరీరము యోగ్యమైనది అగుగాక! నా నాలుక చాల అధికముగా తియ్యని పలుకులు గలది అగుగాక! నేను రెండు చెవులతో అధికమును వినెదను గాక! ఓ ఓంకారమా! నీవు పరమాత్మయొక్క ఒర అగుదువు. లౌకికమైన తెలివితేటలచే కప్పివేయబడే నీవు నేను వినియున్న జ్ఞానమును కాపాడుము.

శరీరం మే మమ విచర్షణం విచక్షణం యోగ్యమ్ ఇత్యేతత్। భూయాద్ ఇతి ప్రథమపురుషవిపరిణామః। జిహ్వా మే మధుమత్తమా మధుమతీ, అతిశయేన మధురభాషిణీ ఇతి అర్థః। కర్ణాభ్యాం శ్రోత్రాభ్యాం భూరి బహు విశ్రువం వ్యశ్రువమ్, శ్రోతా భూయాసమ్ ఇతి అర్థః। ఆత్మజ్ఞానయోగ్యః కార్యకరణసంఘాతః అస్తు ఇతి వాక్యార్థః। మేధా చ తదర్థమ్ ఏవ హి ప్రార్థ్యతే। బ్రహ్మణః పరమాత్మనః కోశః

విచర్షణమ్ అంటే విచక్షణమ్, అంటే యోగ్యము. పై మంత్రములోని భూయాసమ్ అనే ఉత్తమపురుషను భూయాత్ అని ప్రథమపురుషగా మార్చుకోవాలి. నా దేహము యోగ్యమైనది అగుగాక! నా నాలుక అతిశయించి మధురమైనది, అంటే అతిశయించి తియ్యగా మాటలాడేది అగు గాక! అని యర్థము. చెవులతో అధికమును వింటిని, అంటే వినేవాడను అగుదును గాక! అని యర్థము. దేహము, ఇంద్రియముల సముదాయము ఆత్మజ్ఞానమునకు యోగ్యమైనది అగుగాక! అని మొత్తమునకు అర్థము. ఆ ఆత్మజ్ఞానము కొరకు మాత్రమే మేధ (ప్రజ్ఞ) కూడ ప్రార్థించబడుచున్నది. కత్తి ఒరయందు లభ్యమయ్యే విధముగా, ఓంకారమా! పర

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అసి, అసేః ఇవ ఉపలబ్ధ్యధిష్ఠానత్వాత్। త్వం హి బ్రహ్మణః ప్రతీకమ్। త్వయి బ్రహ్మ ఉపలభ్యతే। మేధయా లౌకికప్రజ్ఞయా పిహితః ఆచ్ఛాదితః సః త్వం సామాన్యప్రజ్ఞైః అవిదితతత్త్వః ఇతి అర్థః। శ్రుతం శ్రవణపూర్వకమ్ ఆత్మజ్ఞానాదికం విజ్ఞానం మే గోపాయ రక్ష తత్ప్రాప్త్యవిస్మరణాది కురు ఇతి అర్థః। జపార్థాః ఏతే మంత్రాః మేధాకామస్య॥

మాత్మ నీయందు తెలియబడును గనుక నీవు పరమాత్మకు ఒరవు. ఎందుకంటే, పరమాత్మకు ప్రతీక (చిహ్నము)[1] నీవే. నీ యందు బ్రహ్మ సాక్షాత్కరించబడుచు న్నది. అట్టి నీవు మేధచే, అంటే లౌకికమైన తెలివితేటలచే, కప్పివేయబడి ఉన్నావు. అంటే లోకసామాన్యమైన తెలి వితేటలు మాత్రమే గలవారు నీ స్వరూప మును తెలియజాలరు అని యర్థము. నా యొక్క శ్రుతమును, అంటే శాస్త్రశ్రవణ ముతో మొదలిడి సంపాదించబడిన విజ్ఞా నమును, రక్షించుము. అంటే ఆ విజ్ఞాన మును పొందుట, మరువకుండుట, శిష్యు లకు అందజేయుట మొదలగువాటిని చేయుము అని యర్థము. ప్రజ్ఞను కోరు వాడు జపించుటకై ఈ మంత్రములు ఉద్దేశించబడినవి.

<u>అవతారిక:</u> హోమార్థాః తు అధునా శ్రీకామస్య మంత్రాః ఉచ్యంతే ---

ఇప్పుడైతే సంపదను కోరువానికి హోమము కొరకు ఉద్దేశించబడిన మంత్రములు చెప్పబడుచున్నవి ---

ఆవహంతీ వితన్వానా । కుర్వాణాఽచీరమాత్మనః । వాసాగ్ంసి మమ గావశ్చ । అన్నపానే చ సర్వదా । తతో మే శ్రియమావహ। లోమశాం పశుభిస్సహ స్వాహా । ఆ మా యంతు బ్రహ్మచారిణస్స్వాహా । వి మా యంతు బ్రహ్మచారిణస్స్వాహా । ప్ర మా యంతు బ్రహ్మచారిణస్స్వాహా । దమాయంతు బ్రహ్మచారిణస్స్వాహా । శమాయంతు బ్రహ్మచారిణస్స్వాహా ।

[1] ఉపాసనకు ఆలంబనము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యశో జనేऽసాని స్వాహా । శ్రేయాన్ వస్యసోऽసాని స్వాహా । తం త్వా భగ ప్రవిశాని స్వాహా । స మా భగ ప్రవిశ స్వాహా ॥

(ఓ ఓంకారమా!) తరువాత నాకు తొందరలో సర్వకాలములయందు వస్త్రములను, గోవులను, ఆహారమును, పానీయమును తీసుకువస్తున్నదై, విస్తరింపజేస్తున్నదై, (వాటిని) నిర్వర్తిస్తున్నదై చిరకాలము ఉండే సంపదను తొందరగా తీసుకు రమ్ము. ఉన్ని అధికముగా ఉండే (గొర్రెలు మొదలైన పశువులు ఉండే) సంపదను (ఇతర) పశువులతో సహా తెమ్ము. స్వాహా! బ్రహ్మచారులు నన్ను గురించి వచ్చెదరు గాక! స్వాహా! (ఆహుతి దేవతకు సరియైన పద్ధతిలో సమర్పితమగును గాక!) పలురకముల (కర్మ, ఉపాసన, జ్ఞానముల యందు శ్రద్ధ గల) బ్రహ్మచారులు నన్ను గురించి వచ్చెదరు గాక! స్వాహా! (చాల చక్కగా చెప్పితివి! అంటూ దేవత భక్తుని ఆశీర్వదించుట) బ్రహ్మచారులు నన్ను గురించి ఉత్కృష్టమైన శ్రద్ధ గల వారై వచ్చెదరు గాక! స్వాహా! బ్రహ్మచారులు నన్ను గురించి బాహ్యేంద్రియనిగ్రహము గలవారై వచ్చెదరు గాక! స్వాహా! బ్రహ్మచారులు నన్ను గురించి అంతరింద్రియనిగ్రహము గలవారై వచ్చెదరు గాక! స్వాహా! నేను జనులయందు కీర్తి గలవాడను అగుదును గాక! స్వాహా! నేను గొప్ప సంపన్నులలో కూడ గొప్పవాడను అగుదును గాక! స్వాహా! ఓ పూజనీయమైన ఓంకారమా! అట్టి నిన్ను నేను ప్రవేశించెదను గాక! స్వాహా! ఓ పూజనీయమైన ఓంకారమా! అట్టి నీవు నన్ను ప్రవేశించుము. స్వాహా!

ఆవహంతీ ఆనయంతీ, వితన్వానా విస్తారయంతీ, తనోతేః తత్కర్మత్వాత్। కుర్వాణా నిర్వర్తయంతీ, అచీరమ్ అచిరమ్ క్షిప్రమ్ ఏవ, ఛాందసో దీర్ఘః। చిరం వా కుర్వాణా, ఆత్మనః

ఆవహంతీ - తీసుకువస్తున్నది. తను అనే ధాతువునకు విస్తరించుట అని యర్థము గనుక, వితన్వానా - విస్తరింపజేస్తున్నది. అచీరమ్ - అచిరమ్, తొందరగానే చేస్తున్నదై, చిరకాలము నిర్వర్తిస్తున్నదై[1], నాకు. అచీరమ్ అని దీర్ఘము వైదికప్రయోగము. దేనిని? అన్నచో, శ్రుతి

[1] తీసుకువచ్చుట, విస్తరింపజేయుట, నిలబెట్టుట. అచీరమ్ అని కాకుండా, చీరమ్ అంటే చిరమ్, చిరకాలము అని కూడా విడదీయవచ్చును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మమ।। కిమ్? ఇతి ఆహ -- వాసాంసి వస్త్రాణి, మమ, గావః చ గాః చ ఇతి యావత్। అన్నపానే చ సర్వదా। ఏవమాదీని కుర్వాణా శ్రీః యా తామ్, తతః మేధానిర్వర్తనాత్ పరమ్, ఆవహ ఆనయ। అమేధసో హి శ్రీః అనర్థాయ ఏవ ఇతి। కింవిశిష్టాం చ? లోమశామ్ అజావ్యాదియుక్తామ్ అన్యైః చ పశుభిః సహ యుక్తామ్ ఆవహ ఇతి। అధికారాద్ ఓంకారః ఏవ సంబోధ్యతే। స్వాహాకారో హోమార్థమంత్రాంతజ్ఞాపనార్థః।।

చెప్తోంది. వస్త్రములను. నాకు గోవులను కూడా. గావః అనే ప్రథమను గాః అనే ద్వితీయావిభక్తిగా మార్చాలి. సర్వకాలములయందు ఆహారపానీయములను కూడా. ఇటువంటి వాటిని ఏ సంపదయైతే చేస్తున్నదో, ఆ సంపదను. తరువాత, అంటే మేధను నిర్వర్తించిన పిదప, ఆవహ - తీసుకురమ్ము. ఎందుకంటే, మేధ లేనివానికి సంపద అనర్థము కొరకు మాత్రమే అనే కారణముగా (మేధను ఇచ్చి సంపదను ఇవ్వాలి). ఇంకా ఎటువంటి లక్షణములు గల సంపదను తీసుకురావాలి? లోమశము, అంటే ఉన్ని అధికముగా ఉండే సంపదను, అంటే గొర్రెలు-మేకలు మొదలైనవాటితో కూడిన సంపదను. ఇంకా ఇతరములైన పశువులతో కూడ కూడియున్న సంపదను తీసుకురమ్ము అని యర్థము. ఇది ఓంకారప్రకరణము గనుక, ఓంకారమే సంబోధించబడుచున్నది. హోమము కొరకు ఉద్దేశించిన మంత్రము ముగిసినది అని సూచించుటకై స్వాహా అనే శబ్దము ప్రయోగించబడినది.

ఆ మా యంతు। ఆయంతు మామ్ ఇతి వ్యవహితేన సంబంధః। బ్రహ్మచారిణః। విమాయంతు ప్రమాయంతు దమాయంతు శమాయంతు ఇత్యాది। యశః యశస్వీ జనే

ఆ అనే ఉపసర్గను విడిగా ఉన్న క్రియా పదముతో కలిపి ఆయంతు అని అన్వయించాలి. బ్రహ్మచారులు (చదువు కొరకు) నన్ను గురించి వచ్చెదరు గాక! పలురకముల (కర్మ, ఉపాసన, జ్ఞానముల యందు శ్రద్ధ గల) బ్రహ్మచారులు ఉత్కృష్టమైన శ్రద్ధ గల వారై బాహ్యేంద్రియనిగ్ర

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జనసమూహే అసాని భవాని। శ్రేయాన్ ప్రశస్యతరః, వస్యసః వసీయసః వసుతరాద్ వసుమత్తరాద్ వా అసాని ఇతి అర్థః। కిం చ తం బ్రహ్మణః కోశభూతం త్వా త్వాం హే భగ భగవన్ పూజావన్ ప్రవిశాని। ప్రవిశ్య చ అనన్యః త్వదాత్మా ఏవ భవాని ఇతి అర్థః। సః త్వమ్ అపి మా మాం భగ భగవన్ ప్రవిశ। ఆవయోః ఏకత్వమ్ ఏవ అస్తు।।

హము, అంతరింద్రియనిగ్రహము గల వారై వచ్చెదరు గాక! అంటూ (హోమ మును చేయాలి). నేను జనసమూహము నందు కీర్తిమంతుడను అగుదును గాక! గొప్ప ప్రాసాదములో నివసించువానికంటె కూడా అధికముగా, లేదా చాల సంపన్నుడైనవానికంటె[1] కూడా అధిక ముగా కొనియాడదగినవాడను అగుదును గాక! అని యర్థము. ఇంతేగాక, ఓ పూజనీ యమైన ఓంకారమా! పరమాత్మకు ఒర వంటి నిన్ను నేను ప్రవేశిస్తాను గాక! ప్రవే శించి నీకంటె అభిన్నుడనై నీవే స్వరూప ముగా గలవాడను అగుదును గాక! అని యర్థము. ఓ పూజనీయమైన ఓంకారమా! అట్టి నీవు కూడ నన్ను ప్రవేశించుము. మనిద్దరము ఒకటి అగుదుము గాక!

తస్మిన్ సహస్రశాఖే । ని భగాహం త్వయి మృజే స్వాహా ।
యథాఽఽపః ప్రవతా యంతి । యథా మాసా అహర్జరమ్ । ఏవం
మాం బ్రహ్మచారిణః । ధాతరాయంతు సర్వతస్స్వాహా ।
ప్రతివేశోఽసి ప్ర మా భాహి ప్ర మా పద్యస్వ ।। 4

ఓ పూజనీయమైన ఓంకారమా! అనంతమైన శాఖలు (భేదములు) గల అట్టి నీయందు నేను (నా కర్మలను) శుద్ధము చేసుకొనుచున్నాను. స్వాహా! సర్వమును సృష్టించే ఓ ఓంకారమా! ఏ విధముగానైతే నీళ్లు పల్లము వైపుగా ప్రవహిస్తాయో, నెలలు సంవత్సరములో విలీనమౌతాయో, ఇదే ప్రకారముగా అన్ని వైపుల నుండి బ్రహ్మచారులు నన్ను అభిముఖముగా

[1]వసీయసః అనే పంచమీ-ఏకవచనమునకు ఈకారలోపము వచ్చి వస్యసః అని రూపము. వసు అంటే సంపద. వసుశబ్దముచే వసుమంతుడు సూచించబడును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వచ్చెదరు గాక! స్వాహా! నీవు శ్రమను తొలగించే నివాసము అగుదువు. నన్ను ఉద్దేశించి (నిన్ను నీవు) ప్రకాశింపజేయుము. నన్ను (నీయందు) విలీనము చేసుకొనుము.

తస్మిన్ త్వయి సహస్ర శాఖే బహుశాఖాభేదే హే భగవన్ నిమృజే శోధయామి అహం పాపకృత్యామ్। యథా లోకే ఆపః ప్రవతా ప్రవణవతా నిమ్నవతా దేశేన యంతి గచ్ఛంతి। యథా చ మాసాః అహర్జ రమ్। సంవత్సరః అహ ర్జరః। అహోభిః పరివర్త మానో లోకాన్ జరయతి ఇతి। అహాని వా అస్మిన్ జీర్యంతి అంతర్భవంతి ఇతి అహర్జరః। తం చ యథా మాసాః యంతి, ఏవం మాం బ్రహ్మచారిణః హే ధాతః సర్వస్య విధాతః మామ్ ఆయంతు ఆగచ్ఛంతు సర్వతః సర్వదిగ్భ్యః।।

ఓ పూజనీయమైన ఓంకారమా! వేయి శాఖలు గల, అంటే అనేక శాఖల భేదము గల[1], అట్టి నీయందు నేను పాపకర్మను శుద్ధి చేసుకుంటున్నాను. ఏ విధముగానైతే లోకమునందు నీళ్లు పల్లము కలిగిన ప్రదేశముగుండా వెళ్తాయో. మరియు ఏ విధముగానైతే నెలలు అహర్జరమును. పగళ్ల ద్వారా తిరుగుచున్నదై ప్రాణులను జీర్ణము చేస్తోంది, లేదా పగళ్లు దీనియందు అంతర్భూతములౌతున్నాయి అనే వ్యుత్పత్తిచే, అహర్జరము అంటే సంవత్సరము. ఏ విధముగా కూడానైతే అట్టి సంవత్సరమును గురించి నెలలు అంతర్భాగములౌతాయో, సర్వమును సృష్టించే ఓ ఓంకారమా! ఇదే ప్రకారముగా బ్రహ్మచారులు అన్ని దిక్కులనుండి నన్ను అభిముఖముగా వచ్చెదరు గాక!

ప్రతివేశః శ్రమాపనయన స్థానమ్ ఆసన్నం గృహమ్ ఇతి అర్థః। ఏవం త్వం ప్రతి వేశః ఇవ ప్రతివేశః త్వచ్ఛీ లినాం సర్వపాపదుఃఖాపన

ప్రతివేశము అంటే శ్రమను పోగొట్టే స్థానము, సమీపమునందున్న ఇల్లు అని యర్థము. ఈ ప్రకారముగా నీవు నీ యందు నిష్ఠ గలవారలకు సకలపాపము లను, దుఃఖములను పోగొట్టే స్థానము అగుచున్నావు. ఇందువలన, నా గురించి

[1]సృష్టిలోని సకలరూపములు ఓంకారమే అని శ్రుతి చెప్తోంది (8వ అనువాకము).

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యనస్థానమ్ అసి। అతో మా మాం ప్రతి ప్రభాహి ప్రకాశయ ఆత్మానమ్। ప్ర మా పద్యస్వ ప్రపద్యస్వ చ మామ్। రసవిద్ధమ్ ఇవ లోహం త్వన్మయం త్వదాత్మానం కురు ఇతి అర్థః। శ్రీకామః అస్మిన్ విద్యాప్రకరణే అభిధీయమానో ధనార్థః, ధనం చ కర్మార్థమ్, కర్మ చ ఉపాత్తదురిత క్షయార్థమ్। తత్క్షయే హి విద్యా ప్రకాశతే। తథా చ స్మృతిః (మహాభారత శాంతి పర్వము, 204-8): జ్ఞానము త్పద్యతే పుంసాం క్షయాత్పాపస్య కర్మణః। యథాऽऽదర్శతలే ప్రఖ్యే పశ్యత్యాత్మానమాత్మని।। ఇతి।। 4

ఇతి చతుర్థోऽనువాకః।।

నిన్ను నీవు ప్రకాశింపజేయుము. ప్ర అనే ఉపసర్గను పద్యస్వ అనే క్రియాపదముతో కలపాలి. నన్ను (నీయందు) విలీనము కూడ చేసుకొనుము. పాదరసముచే కరిగించబడిన లోహమును వలె, నన్ను నీతో మమేకమై నీ స్వరూపము అగునట్లుగా చేయుము అని యర్థము[1]. ఈ ఉపాసనా ప్రకరణమునందు సంపద యెడల కోరిక చెప్పబడినది. దాని ప్రయోజనము ధనము. ధనమునకైతే ప్రయోజనము కర్మ. కర్మకైతే ప్రయోజనము ప్రోగుపడియున్న దురితములను క్షీణింపజేయుట. ఎందుకంటే, ఆ దురితములు క్షీణించగా విద్య ప్రకాశించును. ఈ విషయమును నిర్ధారిస్తూ స్మృతి కూడ ఇట్లు చెప్తోంది: ఏ ప్రకారముగానైతే అద్దముయొక్క తలము స్వచ్ఛమైయుండగా మనిషి తనను చూచునో, అదే ప్రకారముగా పాపకర్మ క్షయమగుట వలన మానవులకు అంతఃకరణమునందు జ్ఞానము ఉదయించును.

నాల్గవ అనువాకము ముగిసినది.

* * * * *

పంచమోऽనువాకః

అవతారిక: సంహితావిషయమ్ ఉపాసనమ్ ఉక్తమ్।

సంహితకు చెందిన ఉపాసన చెప్పబడినది. ఆ తరువాత ప్రజ్ఞను కోరువానికి,

[1] ఓంకారమును ప్రవేశించుట - ఓమ్ ధ్యానములో నిశ్శబ్దములోనికి ప్రవేశించుట.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

తదను మేధాకామస్య శ్రీకామస్య చ మంత్రాః అనుక్రాంతాః । తే చ పారంపర్యేణ విద్యోపయోగార్థాః ఏవ। అనంతరం వ్యాహృత్యాత్మనో బ్రహ్మణః అంతః ఉపాసనం స్వారాజ్యఫలం ప్రస్తూయతే ---

సంపదను కోరువానికి కూడా మంత్రములు ఒక వరుసలో చెప్పబడినవి. అవి పరంపరగా (చిత్తశుద్ధి ద్వారా) ఆత్మజ్ఞానము అనే ప్రయోజనము కొరకు ఉద్దేశించినవి మాత్రమే. తరువాత హృదయము లోపల వ్యాహృతిస్వరూపుడైన పరమాత్మ యొక్క ఉపాసన ప్రస్తావించబడుతోంది. స్వారాజ్యము ఈ ఉపాసనకు ఫలము.

భూర్భువస్సువరితి వా ఏతాస్తిస్రో వ్యాహృతయః[1] । తాసాము హ స్మైతాం చతుర్థీమ్ । మాహాచమస్యః ప్రవేదయతే । మహ ఇతి । తద్బ్రహ్మ । స ఆత్మా । అంగాన్యన్యా దేవతాః । భూరితి వా అయం లోకః । భువ ఇత్యంతరిక్షమ్ । సువరిత్యసౌ లోకః । మహ ఇత్యాదిత్యః । ఆదిత్యేన వావ సర్వే లోకా మహీయంతే ॥

భూః, భువః, సువః అనే ఈ మూడు ప్రసిద్ధములైన వ్యాహృతులు. వాటికి నాల్గవదైన మహః అనే ఈ వ్యాహృతిని మాహాచమస్యుడు బాగా తెలుసుకున్నాడు. అది బ్రహ్మయే. అదియే ఆత్మ. ఇతరదేవతలు (దాని) అవయవములు. భూః అనే వ్యాహృతి నిశ్చయముగా ఈ లోకము. భువః అనేది అంతరిక్షము. సువః అనేది ఈ స్వర్గలోకము. మహః అనేది ఆదిత్యుడు. ఆదిత్యుని చేతనే నిశ్చయముగా లోకములన్నీ వన్నెగాంచుచున్నవి.

భూర్భువస్సువః ఇతి ఉక్తోపప్రదర్శనార్థః। ఏతాస్తిస్రః ఇతి ప్రదర్శితానాం పరామర్శార్థః। పరామృష్టాః

భూర్భువస్సువః అని శ్రుతి వేదములో ఇదివరకే చెప్పబడియున్న వ్యాహృతులను ఒక క్రమములో మన ముందు ఉంచినది అని ఇతి శబ్దమునకు అర్థము. ఈ మూడు వ్యాహృతులు అనే వాక్యము

[1] వ్యాహృతి అంటే పలుకు, ఈశ్వరపరకమైన శబ్దముయొక్క ఉచ్చారణ. దానిచే సాధకుని సకలపాపములు నిశ్శేషముగా తొలగిపోవును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్మర్యంతే వై ఇత్యనేన। తిస్రః ఏతాః ప్రసిద్ధాః వ్యాహృతయః స్మర్యంతే తావత్। తాసామ్ ఇయం చతుర్థీ వ్యాహృతిః మహః ఇతి। తామ్ ఏతాం చతుర్థీం మహాచమసస్య అపత్యం మాహాచమస్యః ప్రవేదయతే। ఉ హ స్మ ఇత్యేతేషాం వృత్తానుకథనార్థత్వాత్, విదితవాన్ దదర్శ ఇతి అర్థః। మాహాచమస్యగ్రహణమ్ ఆర్షానుస్మరణార్థమ్। ఋష్యనుస్మరణమ్ అపి ఉపాసనాంగమ్ ఇతి గమ్యతే ఇహ ఉపదేశాత్॥

మన ముందు ఉంచబడిన వ్యాహృతుల స్వరూపమును నిర్ధారిస్తున్నది. వై - నిశ్చయముగా అనే పదము నిర్ధారించబడిన వ్యాహృతులలను మరల గుర్తు చేయుచున్నది. అంటే ఈ మూడు వ్యాహృతులు, ప్రసిద్ధములైనవి, స్మరించబడుచున్నవి అని తాత్పర్యము. వాటికి ఈ నాల్గవ వ్యాహృతి, మహః అనేది, జత గూడుచున్నది. అట్టి ఈ నాల్గవవ్యాహృతిని మాహాచమస్యుడు, అంటే మహాచమసుని పుత్రుడు, తెలుసుకున్నాడు[1] అంటే దర్శించినాడు అని యర్థము. ఏలయనగా ఉ హ స్మ అనే నిపాతలకు అర్థము జరిగిన వృత్తాంతమును చెప్పుట. ఋషి యొక్క దర్శనముతో బాటు ఋషిని కూడ స్మరించవలెను గనుక మాహాచమస్యః అనే పేరు చెప్పబడినది. ఇక్కడ ఋషి పేరు ఉపదేశించబడినది గనుక, ఋషి పేరును స్మరించుట కూడ ఉపాసనలో అంగమేనని స్పష్టమగుచున్నది.

యా ఇయం మాహాచమస్యేన దృష్టా వ్యాహృతిః మహః ఇతి, తద్ బ్రహ్మ। మహద్ హి కిల బ్రహ్మ, మహతీ చ వ్యాహృతిః। కిం పునః

మాహాచమస్యునిచే దర్శించబడిన ఈ మహః అనే వ్యాహృతి యేది గలదో, అది బ్రహ్మ (హిరణ్యగర్భుడు). ఎందుకంటే, బ్రహ్మ గొప్పది గదా! వ్యాహృతి కూడ గొప్పదియే. ఆ వ్యాహృతి ఇంకా యెట్టిది? అది ఆత్మ. ఆత్మ అనే పదము వ్యాపించుట అనే క్రియ అర్థముగా గల

[1]ప్రవేదయతే స్మ అని భూతకాలము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తత్? సః ఆత్మా, ఆప్నోతేః వ్యాప్తికర్మణః ఆత్మా। ఇతరాః చ వ్యాహృతయః లోకాః దేవాః వేదాః ప్రాణాః చ మహః ఇత్యనేన వ్యాహృత్యాత్మనా ఆదిత్యచంద్రబ్రహ్మ-అన్న భూతేన వ్యాప్యంతే యతః, అతః అంగాని అవయవాః అన్యాః దేవతాః। దేవతాగ్రహణమ్ ఉపలక్షణార్థం లోకాదీనామ్। మహః ఇత్యేతస్య వ్యాహృత్యాత్మనో దేవా లోకాదయః చ సర్వే అవయవభూతాః యతః అతః ఆహ ఆదిత్యాదిభిః లోకాదయో మహీయంతే ఇతి। ఆత్మనా హి అంగాని మహీయంతే। మహనం వృద్ధిః ఉపచయః। మహీయంతే వర్ధంతే ఇతి అర్థః। అయం లోకః అగ్నిః ఋగ్వేదః ప్రాణ ఇతి ప్రథమా వ్యాహృతిః భూః ఇతి।।

ఆప్లృధాతువునుండి పుట్టినది. మిగిలిన వ్యాహృతులు అగు లోకములు, దేవతలు, వేదములు, ప్రాణాపానాదులు కూడ మహః అనే ఈ వ్యాహృతి స్వరూపముగా గల ఆదిత్యుడు, చంద్రుడు, బ్రహ్మ, అన్నము లచే వ్యాపించబడుచున్నవి గనుక, ఈ వ్యాహృతి ఆత్మయైనది. ఇందువలననే, ఇతరదేవతలు దీనికి అవయవములు. దేవతాశబ్దము లోకములు, వేదములు, ప్రాణములను కూడా గ్రహించుటకు ఉద్దేశించబడినది (అజహల్లక్షణ). ఎందుకంటే, మహః వ్యాహృతి అనే ఆత్మ (వ్యాపకమైన బ్రహ్మ) కు దేవతలు, లోకములు, ప్రాణములు, వేదములు అన్నీ కూడా అవయవములు అగుచున్నవి. ఇందువలననే, ఆదిత్యునిచే లోకములు, చంద్రునిచే జ్యోతిస్సులు, బ్రహ్మచే వేదములు, అన్నముచే ప్రాణములు వర్ధిల్లజేయబడుచున్నవి అని శ్రుతి చెప్తోంది. ఎందుకంటే, ఆత్మ (వ్యాపకము) చే అవయవములు వర్ధిల్లజేయబడును గదా! మహనము అంటే వృద్ధి, అంటే పెరుగుట. మహీయంతే అంటే వర్ధిల్లుచున్నవి అని యర్థము. ఈ లోకము, అగ్ని, ఋగ్వేదము, ప్రాణము అనేవి భూః అనే మొదటి వ్యాహృతి.

భూరితి వా అగ్నిః । భువ ఇతి వాయుః । సువరిత్యాదిత్యః । మహ ఇతి చంద్రమాః । చంద్రమసా వావ సర్వాణి జ్యోతీగ్ంషి మహీయంతే । భూరితి వా ఋచః । భువ ఇతి సామాని । సువ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రితి యజూగ్ంషి । మహ ఇతి బ్రహ్మ । బ్రహ్మణా వావ సర్వే
వేదా మహీయంతే । భూరితి వై ప్రాణః । భువ ఇత్యపానః ।
సువరితి వ్యానః । మహ ఇత్యన్నమ్ । అన్నేన వావ సర్వే ప్రాణా
మహీయంతే । తా వా ఏతాశ్చతస్రశ్చతుర్ధా । చతస్రశ్చతస్రో
వ్యాహృతయః । తా యో వేద । స వేద బ్రహ్మ । సర్వేఽస్మై
దేవా బలిమావహంతి ।। 5

భూః అనే ఈ వ్యాహృతి నిశ్చయముగా అగ్ని. భువః అనేది వాయువు. సువః అనేది ఆదిత్యుడు. మహః అనేది చంద్రుడు. అన్ని జ్యోతిస్సులు నిశ్చయముగా చంద్రునిచే వర్ధిల్లుచున్నవి. భూః అనే ఈ వ్యాహృతి నిశ్చయముగా ఋుక్కులు. భువః అనేది సామలు. సువః అనేది యజుస్సులు. మహః అనేది ఓంకారము. వేదములన్నీ నిశ్చయముగా ఓంకారముచే వర్ధిల్లుచున్నవి. భూః అనే ఈ వ్యాహృతి నిశ్చయముగా ప్రాణము. భువః అనేది అపానము. సువః అనేది వ్యానము. మహః అనేది అన్నము. ప్రాణశక్తులన్నీ నిశ్చయముగా అన్నముచే వర్ధిల్లుచున్నవి. అట్టి ఈ నాలుగు వ్యాహృతులు నిశ్చయముగా నాలుగు ప్రకారములుగానున్నవి. నాలుగు నాలుగు వ్యాహృతులు (ఉపదేశించబడినవి). ఎవడైతే వాటిని ఉపాసిస్తాడో, అట్టివాడు బ్రహ్మను తెలియును. అట్టి వీని కొరకు దేవతలు అందరు పూజను సమర్పించెదరు.

ఏవమ్ ఉత్తరోత్తరా ఏకైకా చతుర్ధా భవతి। మహః ఇతి బ్రహ్మ। బ్రహ్మ ఇతి ఓంకారః, శబ్దాధికారే అన్యస్య అసంభవాత్। ఉక్తార్థమ్ అన్యత్। తా వా

ఇదే ప్రకారముగా తరువాతి తరువాతి వ్యాహృతులు కూడా ఒక్కొక్కటి నాలుగు ప్రకారముగా ఉన్నది[1]. మహః అనేది బ్రహ్మ. బ్రహ్మయనగా ఓంకారము. ఎందుకంటే, శబ్దముల (వ్యాహృతుల) ప్రకరణమునందు శబ్దము కంటె భిన్న

[1] భువః - అంతరిక్షము, వాయువు, సామలు, అపానము. సువః - స్వర్గము, ఆదిత్యుడు, యజుస్సులు, వ్యానము. మహః - ఆదిత్యుడు, చంద్రుడు, ఓంకారము, అన్నము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏతాశ్చతస్రశ్చతుర్ధా ఇతి। తాః వై ఏతాః భూః భువః సువః మహః ఇతి చతస్రః ఏకైకశః చతుర్ధా చతుఃప్రకారాః। ధాశబ్దః ప్రకారవచనః। చతస్రః చతస్రః సత్యః చతుర్ధా భవంతి ఇతి అర్థః। తాసాం యథాక్లృప్తానాం పునః ఉపదేశః తథా ఏవ ఉపాసననియమార్థః। తాః యథోక్తాః వ్యాహృతీః యః వేద, సః వేద విజానాతి। కిమ్? బ్రహ్మ॥

మైన అర్థము (పరబ్రహ్మ ఇత్యాది) సంభవము కాదు. మిగిలిన మంత్రభాగమునకు అర్థము ఇదివరలో చెప్పబడినది. తా వా ఏతాశ్చతస్రశ్చతుర్ధా అని వాక్యము. అట్టి ఈ భూః, భువః, సువః, మహః అనే వ్యాహృతులు నిశ్చయముగా ప్రతి ఒక్కటి నాలుగు ప్రకారములుగా (చతుర్ధా) ఉన్నవి. ధా అంటే ప్రకారము అని యర్థము. వ్యాహృతులు నాలుగై ఉంటూనే, ప్రతి ఒక్కటి నాలుగు ప్రకారములుగా ఉండును అని యర్థము. పైన ఒక క్రమములో కూర్చబడిన ఆ వ్యాహృతులను మరల తా వా ఏతాః అంటూ ఉపదేశించుటకు ప్రయోజనము వాటిని ఆ ప్రకారముగానే ఉపాసించాలి అనే నియమమును చేయుట. పైన చెప్పబడిన ఆ వ్యాహృతులను ఎవడైతే ఉపాసిస్తాడో, అట్టివాడు తెలియును. దేనిని? బ్రహ్మను.

<u>పూర్వపక్షము:</u> నను, తద్బ్రహ్మ, స ఆత్మా ఇతి జ్ఞాతే బ్రహ్మణి, న వక్తవ్యమ్ అవిజ్ఞాతవత్, స వేద బ్రహ్మ ఇతి। న॥

మహః అనే వ్యాహృతియే బ్రహ్మ, అదియే ఆత్మ గనుక ఉపాసకునకు బ్రహ్మ తెలుస్తూనే ఉండగా, తెలియనిది వలె, ఆతడు బ్రహ్మను తెలియును అని చెప్పదగదు అన్నచో, అది సరిగాదు.

<u>సిద్ధాంతము:</u> (సంగ్రహము) తద్విశేషవివక్షుత్వాద్ అదోషః। (వివరణము) సత్యం విజ్ఞాతం చతుర్థవ్యాహృత్యాత్మ బ్రహ్మ ఇతి। న

ఆ బ్రహ్మయొక్క విశేషమును శ్రుతి చెప్పగోరుచున్నది గనుక, పైన చెప్పిన దోషము లేదు. నాల్గవ వ్యాహృతియొక్క స్వరూపము బ్రహ్మయేనని చెప్పిన మాట యథార్థమే. కానైతే ఆ బ్రహ్మయొక్క విశే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తు తద్విశేషో హృదయాంత రుపలభ్యత్వమనోమయ త్వాదిః శాంతిసమృద్ధమిత్యే వమంతో విశేషణవిశేష్య రూపో ధర్మపూగో విజ్ఞా యతే ఇతి। తద్వివక్షు హి శాస్త్రం అవిజ్ఞాతమ్ ఇవ బ్రహ్మ మత్వా, స వేద బ్రహ్మ ఇతి ఆహ। అతో న దోషః। యో హి వక్ష్యమా ణేన ధర్మపూగేణ విశిష్టం బ్రహ్మ వేద, సః వేద బ్రహ్మ ఇతి అభిప్రాయః। అతో వక్ష్యమాణానువాకేన ఏకవాక్యతా అస్య। ఉభయోః హి అనువాకయోః ఏకమ్ ఉపాసనమ్॥

షములు, హృదయమునకు లోపల ఉపల భ్యమగుట (తెలియుట), మనస్సును నిండియుండుట, హిరణ్మయుడై ఉండుట మొదలైన గుణముల సముదాయము, శాంతిసమృద్ధము (శాంతిచే నిండై ఉండుట) అనే వచనముతో అంతమయ్యే విశేషణములచే నిరూపించబడే వస్తువు (బ్రహ్మ), తెలియబడలేదు. ఆ విశేషము లతో కూడిన బ్రహ్మను శాస్త్రము చెప్పగో రుతోంది. కాబట్టి బ్రహ్మను తెలియబడని దియా అన్నట్లుగా పరిగణించి, ఆతడు బ్రహ్మను తెలియుచున్నాడు అని శ్రుతి చెప్తోంది గనుక మరల నిరూపించుటయందు దోషము లేదు. ఏలయనగా, చెప్పబడబోయే ధర్మముల సముదాయముతో కూడియున్న బ్రహ్మను ఆ ఉపాసకుడు తెలియును అని అభిప్రా యము. ఇందువలన, ఈ అనువాకము తరువాతి అనువాకముతో కలిసి ఒకే వాక్యము (విషయము) అగును. ఎందు కంటే, రెండు అనువాకములయందు (విధించబడే) ఉపాసన ఒక్కటియే.

(సంగ్రహము) లింగాత్ చ। (వివరణము) భూరిత్యగ్నౌ ప్రతితిష్ఠతి ఇత్యాదికం లింగమ్ ఉపాసనైకత్వే। (సంగ్రహము)

రెండు అనువాకములలో ఉపాసన ఒక్కటియే అనుటకు లింగము (సూచించే హేతువు) కూడ గలదు. ఈ అనువాకము నందు భూః అనే వ్యాహృతియందు అగ్ని దృష్టిని చేయాలి అని చెప్పిన ఉపాసనకు ఫలము తరువాతి అనువాకములో చెప్ప బడుట రెండింటిలోని ఉపాసన ఒక్కటే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విధాయకాభావాత్ చ। (వివరణము) న హి వేద ఉపాసీత ఇతి వా విధాయకః కశ్చిత్ శబ్దః అస్తి వ్యాహృత్యనువాకే। తా యో వేద ఇతి తు వక్ష్యమాణార్థత్వాత్ న ఉపాసనాభేదకః। వక్ష్యమాణార్థత్వం చ తద్విశేషవివక్షుత్వాద్ ఇత్యాదినా ఉక్తమ్।।

అని నిర్ణయించే లింగము. ఉపాసన ఒకటే అనుటకు ఇంకో కారణము కూడ గలదు. ఉపాసనను విధించే శబ్దము లేదు. వేద, ఉపాసీత మొదలైన ఉపాసనను విధించే శబ్దము ఏదీ ఈ అనువాకములో కాన రాదు. (తా యో వేద) ఆ వ్యాహృతులను ఎవడైతే ఉపాసిస్తాడో అనే వచనమైతే తరువాతి అనువాకములో చెప్పబడ బోయే ఉపాసన (ఉపాస్స్వ) ను ఈ అను వాకములోని వ్యాహృతులకు జోడించు టకై ఉద్దేశించినది[1]. కావున దానిచే వేరే ఉపాసన సిద్ధించదు. తరువాత అనువాకములో చెప్పబడబోయేది ఈ అనువాకములో ఉపాసనకై విధించిన బ్రహ్మకు విశేషణముల సముదాయము అని ఇంతకు ముందే చెప్పడమైనది.

సర్వే దేవాః అస్మై ఏవంవిదుషే అంగభూతాః ఆవహంతి ఆనయంతి బలిమ్ స్వారాజ్యప్రాప్తౌ సత్యామ్ ఇతి అర్థః।।

ఈ విధముగా ఉపాసించువాని కొరకు సకల (అంగ) దేవతలు పూజ (ఉపహారము) ను తీసుకువచ్చెదరు. అనగా ఉపాసనకు ఫలముగా స్వారాజ్యము (తానే రాజై ఉండుట, అంటే స్వాతంత్ర్యము) సిద్ధించియుండగా దేవతలందరు ఆ ఉపాసకునకు అంగములుగా అగుదురు అని యర్థము[2].

ఇతి పంచమోఽనువాకః।।

---

[1] అంటే తా యో వేద అనేది తరువాతి అనువాకముతో జోడించుటకు ఉద్దేశించినదే గాని, విధి కాదు. తరువాతి అనువాకములోని సగుణబ్రహ్మోపాసనయే ప్రధానము. వ్యాహృతులు అంగము.

[2] అంగములన్నియు అనుకూలముగానుండును అని అభిప్రాయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఐదవ అనువాకము ముగిసినది.

* * * * *

షష్ఠోనువాకః

అవతారిక:
భూర్భువస్సువస్స్వరూపాః మహః ఇత్యేతస్య వ్యాహృత్యాత్మనో బ్రహ్మణః అంగాని అన్యాః దేవతాః ఇతి ఉక్తమ్। యస్య తాః అంగభూతాః తస్య ఏతస్య బ్రహ్మణః సాక్షాద్ ఉపలబ్ధ్యర్థమ్ ఉపాసనార్థం చ హృదయాకాశః స్థానమ్ ఉచ్యతే సాలగ్రామః ఇవ విష్ణోః। తస్మిన్ హి తద్ బ్రహ్మ ఉపాస్యమానం మనోమయత్వాదిధర్మవిశిష్టం సాక్షాద్ ఉపలభ్యతే పాణౌ ఇవ ఆమలకమ్। మార్గః చ సర్వాత్మభావప్రతిపత్తయే వక్తవ్యః ఇతి అనువాకః ఆరభ్యతే ---

మహః అనే వ్యాహృతి స్వరూపముగా గల (సగుణ) బ్రహ్మకు భూః, భువః, సువః అనే వ్యాహృతులు స్వరూపముగా గల ఇతరదేవతలు అంగములు అని చెప్పబడినది. ఏ బ్రహ్మకు ఆ దేవతలు అంగములో, అట్టి ఈ బ్రహ్మకు, సాలగ్రామము విష్ణువునకు వలె, స్థానము చెప్పబడుచున్నది. స్థానము సాక్షాత్కారము కొరకు మరియు ఉపాసన కొరకు. ఎందుకంటే, ఆ స్థానమునందు మనోమయము, హిరణ్మయము మొదలగు ధర్మములతో కూడిన ఆ బ్రహ్మ ఉపాసించబడినదై, చేతియందు ఉసిరిక వలె, సాక్షాత్తుగా తెలియబడుచున్నది. సర్వాత్మభావము (సర్వము తానే అనే జ్ఞానము, మోక్షము) ను పొందుట కొరకై మార్గమును కూడ చెప్పవలసియున్నది. ఈ కారణములచే ఈ అనువాకము ఆరంభించబడుచున్నది ---

స య ఏషోఽంతర్ హృదయ ఆకాశః । తస్మిన్నయం పురుషో
మనోమయః । అమృతో హిరణ్మయః ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హృదయము లోపల ఈ ఏ ఆకాశము గలదో, దానియందు అట్టి ఈ మనోమయుడైన పురుషుడు ఉన్నాడు. ఈ పురుషుడు అమృతుడు, హిరణ్మయుడు.

సః ఇతి వ్యుత్క్రమ్య **అయం పురుషః** ఇత్యనేన సంబధ్యతే। **యః ఏషః అంతః హృదయే** హృదయస్య అంతః। హృదయమ్ ఇతి పుండరీకాకారో మాంసపిండః ప్రాణాయతనః అనేకనాడీసుషిరః ఊర్ధ్వనాలః అధోముఖో విశస్యమానే పశౌ ప్రసిద్ధః ఉపలభ్యతే। తస్య అంతః **యః ఏషః ఆకాశః** ప్రసిద్ధః ఏవ కరకాకాశవత్, **తస్మిన్ సః అయం పురుషః**, పురి శయనాత్, పూర్ణత్వాత్। పూర్ణాః వా భూరాదయో లోకాః యేన ఇతి పురుషః। **మనోమయః**, మనః జ్ఞానం మనుతేః జ్ఞానకర్మణః। తన్మయః తత్ప్రాయః, తదుపలభ్యత్వాత్। మనుతే అనేన ఇతి వా మనః అంతఃకరణమ్। తదభిమానీ తన్మయః, తల్లింగో వా। **అమృతః** అమరణధర్మా।

సః అనే పదము ఆకాశశబ్దమును దాటి వేసి పురుషశబ్దముతో అన్వయించును. అంతః హృదయే అంటే హృదయమునకు లోపల. హృదయము అనగా తల్లక్రిందుగా తూడు పైకి ఉన్న పద్మమును పోలి ఉండే మాంసపిండము. దీనియందు అనేకములైన నాడుల రంధ్రములు ఉండును. ప్రాణమునకు నివాసస్థానమైన ఇయ్యది పశువులను చంపే సందర్భములో తెలుస్తూ ఉంటుంది. దాని లోపల ఏ ఈ ఆకాశము, కమండలమునందలి ఆకాశము వలె ప్రసిద్ధమైనది, గలదో, దానియందు అట్టి (మహః-స్వరూపుడైన) ఈ పురుషుడు (హిరణ్యగర్భుడు). పురము (దేహము) నందు నిలిచియుండుట వలన, పూర్ణుడు అగుటవలన పురుషుడు అనే పేరు వచ్చినది. లేదా భూః మొదలైన లోకములు ఈ (మహః-స్వరూపుడైన) బ్రహ్మచే పూర్ణములగుచున్నవి గనుక పురుషుడు అనే పేరు వచ్చినది. ఈ పురుషుడు మనోమయుడు. విజ్ఞానము అర్థముగా గల మనుధాతువు (మను అవబోధనే) నుండి పుట్టుటచే మనః అనగా విజ్ఞానము. ఆ విజ్ఞానము ప్రధానముగా గల పురుషుడు మనోమయుడు అనబడును. ఎందుకంటే, ఆ పురుషుడు ఆ విజ్ఞానమునందు తెలియబడుచు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హిరణ్మయః జ్యోతిర్మయః॥

నాడు. లేదా దీనితో సంకల్పించును అనే కరణవ్యుత్పత్తిచే మనః అనగా అంతఃకరణము. దానియందు అభిమానము (తాదాత్మ్యాపత్తి) గల పురుషుడు మనోమయుడు. లేదా ఆ అంతఃకరణము లింగము (సూచకము) గా గలవాడు గనుక పురుషుడు మనోమయుడైనాడు[1]. పురుషుడు అమృతుడు, అనగా అమృతత్వము అనే ధర్మము గలవాడు. హిరణ్మయుడు అనగా స్వప్రకాశస్వరూపుడు.

అవతారిక: తస్య ఏవంలక్షణస్య హృదయాకాశే సాక్షాత్కృతస్య విదుషః ఆత్మభూతస్య ఇంద్రరూపస్య ఈదృశస్వరూపప్రతిపత్తయే మార్గః అభిధీయతే ---

ఈ లక్షణములు గల ఈశ్వరరూపుడగు ఆ పురుషుడు ఉపాసకునకు హృదయాకాశమునందు ఆత్మరూపుడుగా సాక్షాత్కరించబడును. ఇట్టి స్వరూపమును సాక్షాత్కరించుటకై మార్గము చెప్పబడుచున్నది ---

అంతరేణ తాలుకే । య ఏష స్తన ఇవావలంబతే । సేంద్ర
యోనిః । యత్రాసౌ కేశాంతో వివర్తతే । వ్యపోహ్య శీర్షకపాలే ।
భూరిత్యగ్నౌ ప్రతితిష్ఠతి । భువ ఇతి వాయౌ । సువరిత్యాదిత్యే ।
మహ ఇతి బ్రహ్మణి । ఆప్నోతి స్వారాజ్యమ్ । ఆప్నోతి
మనసస్పతిమ్ । వాక్పతిశ్చక్షుష్పతిః । శ్రోత్రపతిర్విజ్ఞానపతిః ।
ఏతత్తతో భవతి ॥

(నోటి లోపల) అంగుడుల మధ్యయందు ఈ ఏ చనుమొనవంటిది వ్రేలాడుచున్నదో దాని మధ్యగుండా ప్రసరిస్తూ, ఏ తల డిప్పయందైతే ఈ కేశముల మొదలు విడివిడిగా ఉన్నదో, అక్కడకు చేరి తలయొక్క రెండు

---

[1]మనసా మన్యతే ఇతి మనోమయః। మనస్సుయొక్క వ్యాపారమును బట్టి అధిష్ఠానమగు హిరణ్యగర్భుడు తెలియబడుచున్నాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అర్ధభాగములను విడదీసుకుంటూ పైకి ప్రసరిస్తోందో, అది ఈశ్వరుని మార్గము. ఉపాసకుడు భూః అనే వ్యాహృతియే స్వరూపముగా గలవాడై అగ్నియందు ప్రతిష్ఠితుడగును. భువః అనే వ్యాహృతియే స్వరూపముగా గలవాడై వాయువునందు ప్రతిష్ఠితుడగును. సువః అనే వ్యాహృతియే స్వరూపముగా గలవాడై ఆదిత్యునియందు ప్రతిష్ఠితుడగును. స్వారాజ్యము (తానే అధిపతియగుట) ను పొందును. సకలమనస్సులకు ప్రభువు (హిరణ్యగర్భస్వరూపుడు) ను పొందును. వాక్కులకు ప్రభువు, చూపులకు ప్రభువు, వినికిడులకు ప్రభువు, విజ్ఞానములకు ప్రభువు అగును. అంతకంటె అధికముగా ఇది కూడ అగును.

హృదయాద్ ఊర్ధ్వం ప్రవృత్తా సుషుమ్నా నామ నాడీ యోగశాస్త్రేషు ప్రసిద్ధా। సా చ అంతరేణ మధ్యే తాలుకే తాలుకయోః గతా। యః చ ఏషః తాలుకయోః మధ్యే స్తనః ఇవ అవలంబతే మాంసఖండః, తస్య చ అంతరేణ ఇత్యేతత్। యత్ర చ కేశాంతః కేశానామ్ అంతః అవసానం మూలం వివర్తతే విభాగేన వర్తతే, మూర్ధప్రదేశే ఇతి అర్థః। తం దేశం ప్రాప్య తత్ర వినిస్సృతా తేన అంతరేణ వ్యపోహ్య విభజ్య విదార్య శీర్షకపాలే శిరఃకపాలే వినిర్గతా యా, సా ఇంద్రయోనిః, ఇంద్రస్య బ్రహ్మణః యోనిః మార్గః

గుండె కంటె పైకి ప్రసరిస్తున్న నాడి యోగశాస్త్రములయందు సుషుమ్న అనే పేరుతో ప్రసిద్ధమైనది. అదైతే అంగుడుల మధ్యయందు ప్రసరిస్తుంది. అంగుడుల మధ్యయందు చనుమొన వంటి ఈ ఏ మాంసపు ముక్క వ్రేలాడుతూ ఉందో, దానికి కూడా మధ్యయందు అని యర్థము. ఎక్కడనైతే కేశముల చివర, అంటే మొదలు (మొదలు కూడ చివరయే), విడివడుతుందో, అంటే తల పైభాగము అని యర్థము. ఆ స్థానమును చేరి అక్కడ దాని మధ్యగుండా తల డిప్పలను రెండింటిని విడదీసి ఏదైతే బయటకు ప్రసరిస్తుందో, అది ఇంద్రయోని. ఇంద్రుడు అంటే సగుణబ్రహ్మ. ఆ బ్రహ్మకు యోని అంటే స్వరూపమును చేరుకునే ద్వారము అని యర్థము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్వరూపప్రతిపత్తిద్వారమ్ ఇతి అర్థః।।

తయా ఏవం విద్వాన్ మనోమయాత్మదర్శీ మూర్ధ్నో వినిష్క్రమ్య అస్య లోకస్య అధిష్ఠాతా భూః ఇతి వ్యాహృతిరూపః యః అగ్నిః మహతో (సో) బ్రహ్మణః అంగభూతః, తస్మిన్ అగ్నౌ ప్రతితిష్ఠతి, అగ్న్యాత్మనా ఇమం లోకం వ్యాప్నోతి ఇతి అర్థః। తథా భువః ఇతి ద్వితీయవ్యాహృత్యాత్మని వాయౌ, ప్రతితిష్ఠతి ఇతి అనువర్తతే। సువరితి తృతీయవ్యాహృత్యాత్మని ఆదిత్యే। మహః ఇతి అంగిని చతుర్థవ్యాహృత్యాత్మని బ్రహ్మణి ప్రతితిష్ఠతి। తేషు ఆత్మభావేన స్థిత్వా ఆప్నోతి బ్రహ్మభూతః స్వారాజ్యం స్వరాడ్భావమ్। స్వయమ్ ఏవ రాజా అధిపతిః భవతి అంగభూతానాం దేవతానాం యథా బ్రహ్మ।।

ఈ విధముగా మనస్సునకు అధిష్ఠానమైన హిరణ్యగర్భుని ఆత్మరూపముగా దర్శించే ఉపాసకుడు ఆ మార్గము గుండా దేహమునుండి నిష్క్రమించి. ఈ భూలోకమునకు అధిష్ఠానమైనట్టియు, భూః అనే వ్యాహృతిరూపములోనున్న ఏ అగ్నిదేవుడు గలడో, ఆ అగ్ని గొప్ప (మహస్స్వరూపుడైన) సగుణబ్రహ్మకు అవయవమైనవాడు. ఉపాసకుడు అట్టి అగ్నియందు నిలిచియుండును. అంటే అగ్నిరూపముగా ఈ లోకమును వ్యాపించును అని యర్థము. అదే విధముగా భువః అనే రెండవ వ్యాహృతి స్వరూపముగా గల వాయువునందు, ప్రతిష్ఠితుడు అగును అనే క్రియాపదము అనువర్తించును. సువః అనే మూడవ వ్యాహృతి స్వరూపముగా గల ఆదిత్యునియందు ప్రతిష్ఠితుడగును. (ఇంతవరకు అంగములు). మహః అనే నాల్గవ వ్యాహృతి స్వరూపముగా కలిగినట్టియు, దేవతలు అంగములుగా గల సగుణబ్రహ్మయందు ప్రతిష్ఠితుడగును. అంటే బ్రహ్మతో ఐక్యము చెందినవాడై ఆ దేవతలయందు ఆత్మరూపముగా ప్రతిష్ఠితుడై స్వారాజ్యమును పొందును. ఏ విధముగానైతే సగుణబ్రహ్మ అంగములైయున్న దేవతలకు అధిపతియో, అదే విధముగా తానే అధిపతియగును అని యర్థము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దేవాః చ సర్వే అస్మై అంగినే బలిమ్ ఆవహంతి అంగభూతాః యథా బ్రహ్మణే। ఆప్నోతి మనసస్పతిమ్, సర్వేషాం హి మనసాం పతిః, సర్వాత్మకత్వాద్ బ్రహ్మణః। సర్వైః హి మనోభిః తత్ మనుతే। కించ, వాక్పతిః సర్వాసాం వాచాం పతిః భవతి। తథా ఏవ చక్షుష్పతిః చక్షుషాం పతిః। శ్రోత్రపతిః శ్రోత్రాణాం పతిః। విజ్ఞానపతిః విజ్ఞానానాం చ పతిః, సర్వాత్మకత్వాత్। సర్వప్రాణినాం కరణైః తద్వాన్ భవతి ఇతి అర్థః। కించ, తతః అపి అధికతరమ్ ఏతద్ భవతి॥

సకలదేవతలు, తమను అవయవములుగా కలిగియున్న సగుణబ్రహ్మకొరకు వలెనే, ఈ ఉపాసకుని కొరకు కూడా పూజ (ఉపహారము) ను తీసుకువచ్చెదరు. ఉపాసకుడే (బ్రహ్మయే) సకలజీవుల రూపముగా ఉన్నాడు గనుక, ఈ ఉపాసకుడు నిశ్చయముగా మనస్సులన్నింటికి ప్రభువు అగును. ఎందుకంటే, ఆ బ్రహ్మ సకలమనస్సులతో సంకల్పిస్తోంది. ఇంకా యేమంటే, సకలవాక్కులకు అధిపతి యగును. అదే ప్రకారముగా చూపులకు ప్రభువు అగును. చెవులకు అధిపతి, విజ్ఞానములకు కూడ అధిపతి అగును. ఎందుకంటే, సకలప్రాణుల రూపముగా బ్రహ్మయే ఉన్నది. సకలప్రాణుల ఇంద్రియముల ద్వారా ఆ ఇంద్రియములు కలవాడగును అని యర్థము. ఇంతేగాక, దానికంటె కూడా మరింత అధికముగా ఇది అగుచున్నాడు.

<u>అవతారిక:</u> కిం తత్? ఉచ్యతే ---

అది యేది? అన్నచో, చెప్పబడుచున్నది ---

ఆకాశశరీరం బ్రహ్మ । సత్త్యాత్మ ప్రాణారామం మనఆనందమ్ ।
శాంతిసమృద్ధమమృతమ్ । ఇతి ప్రాచీనయోగ్యోపాస్స్వ ॥ 6

(సగుణ) బ్రహ్మ ఆకాశమే శరీరముగా గలది; సత్ అనే మూర్తము (పృథివ్యప్తేజస్సులు), త్యత్ అనే అమూర్తము (వాయు-ఆకాశములు) రూపముగా గలది, లేదా యథార్థమైన రూపము గలది. సగుణబ్రహ్మ ప్రాణము (ఇంద్రియము) లయందు క్రీడించునది (ఇంద్రియములకు విశ్రాంతిస్థానము), సుఖకరమైన మనస్సు గలది, శాంతియే స్వరూపముగా గలది

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మరియు నిండైనది, లేదా శాంతి (ఇంద్రియవ్యాపారముల చల్లారుట) చే నిండైనది, మృత్యువు లేనిది అని, ఓ ప్రాచీనయోగ్యా! ఉపాసించుము.

ఆకాశశరీరమ్, ఆకాశః శరీరమ్ అస్య, ఆకాశవద్ వా సూక్ష్మం శరీరమ్ అస్య ఇతి ఆకాశశరీరమ్। కిం తత్? ప్రకృతం బ్రహ్మ। సత్త్యాత్మ, సత్త్యం మూర్తామూర్తమ్ అవితథం స్వరూపం వా ఆత్మా స్వభావః అస్య తద్ ఇదం సత్త్యాత్మ। ప్రాణారామమ్, ప్రాణేషు ఆరామః ఆక్రీడా యస్య తత్ ప్రాణారామమ్, ప్రాణానాం వా ఆరామో యస్మిన్ తత్ ప్రాణారామమ్। మనఆనందమ్, ఆనందభూతం సుఖకృద్ ఏవ యస్య మనః తత్ మనఆనందమ్। శాంతిసమృద్ధమ్, శాంతిః ఉపశమః, శాంతిః చ తత్ సమృద్ధం చ శాంతిసమృద్ధమ్। శాంత్యా వా సమృద్ధమ్ తద్ ఉపలభ్యతే ఇతి శాంతిసమృద్ధమ్। అమృతమ్ అమరణధర్మ। ఏతత్ చ అధికతరవిశేషణం తత్ర

ఆకాశమే శరీరముగా గలది, లేదా ఆకాశమువలె సూక్ష్మమైన శరీరము గలది ఆకాశశరీరము అనబడును. ఏమది? మనము చర్చిస్తున్న సగుణబ్రహ్మయే. అది సత్-త్య-ఆత్మ. సత్-త్యమ్ అనగా పృథివ్యప్తేజస్సులనే రూపము (చూడబడేది) గలది, వాయు-ఆకాశము లనే అమూర్తము (కనబడనిది) ఆత్మ (స్వభావము, కల్పితరూపము) గా గలది, లేదా యథార్థ(సత్య)మైన విరాడ్రూపము గలది సత్త్యాత్మ. ప్రాణము (ఇంద్రియము) లయందు ఆరమణము, అంటే వినోదము, గలది; లేదా దేనియందైతే ఇంద్రియము లకు విశ్రాంతి లభించునో అది, ప్రాణారామము అనబడును. ఆనంద రూపమైన, అనగా సుఖమును మాత్రమే కలిగించే, మనస్సు గలది గనుక ఆ బ్రహ్మ మనఆనందము అనబడును. బ్రహ్మ శాంతిసమృద్ధము, అంటే ఇంద్రియముల ప్రశాంతత స్వరూపముగా గలది మరియు నిండైనది. లేదా అది శాంతిచే సమృద్ధమై (పూర్ణముగా) అనుభవమునకు వచ్చేది. బ్రహ్మ అమృతము, అంటే వినాశము లేని స్వరూపము గలది. ఉపాసన యొక్క ఫలమును చెప్తూ చాల ఎక్కువ విశేషణములు బ్రహ్మకు చెప్పబడినవి. వీటిని మనోమయః ఇత్యాదిగా చెప్పబడిన

ఏవ మనోమయః ఇత్యాదౌ ద్రష్టవ్యమ్ ఇతి। ఏవం మనోమయత్వాదిధర్మైః విశిష్టం యథోక్తం బ్రహ్మ హే ప్రాచీనయోగ్య ఉపాస్స్వ ఇతి ఆచార్యవచనోక్తిః ఆదరార్థా। ఉక్తః ఏవ ఉపాసనశబ్దార్థః।।

ఇతి షష్ఠోఽనువాకః।।

బ్రహ్మవిశేషణములతో కలిపి అన్వయించుకోవాలి. ఓ ప్రాచీనయోగ్యా! ఈ ప్రకారముగా మనోమయః మొదలైన ధర్మములతో కూడియున్న పైన వర్ణించబడిన (సగుణ) బ్రహ్మను ఉపాసించుము. ఈ సంబోధనము (మధ్యమపురుష) ఆచార్య వచనమును ఆదరించుట కొరకై ఉటంకిస్తున్న శ్రుతివచనము. ఉపాసనశబ్దమునకు అర్థము ఇదివరకే చెప్పబడినది.

ఆరవ అనువాకము ముగిసినది.

* * * * *

సప్తమోఽనువాకః

__అవతారిక:__ యద్ ఏతద్ వ్యాహృత్యాత్మకం బ్రహ్మ ఉపాస్యమ్ ఉక్తమ్, తస్య ఏవ పృథివ్యాదిపాంక్తస్వరూపేణ ఉపాసనమ్ ఉచ్యతే। పంచసంఖ్యాయోగాత్ పంక్తిచ్ఛందస్సంపత్తిః, తతః పాంక్తత్వం సర్వస్య। పాంక్తః చ యజ్ఞః, పంచాక్షరా పంక్తిః పాంక్తో యజ్ఞః (తైత్తిరీయసంహితా,

ఈ వ్యాహృతిరూపమైన బ్రహ్మను ఉపాసించాలి అని ఈ బ్రహ్మ ఏదైతే చెప్పబడినదో, అదే బ్రహ్మయొక్క ఉపాసన -- పృథివి మొదలైన ఐదింటి సముదాయముల రూపముగా -- చెప్పబడుచున్నది. పృథివి మొదలైన పాంక్తము (ఐదింటి సముదాయము) ఐదు అనే సంఖ్యతోడి సంబంధమును బట్టి పంక్తిచ్ఛందస్సుగా భావన చేయబడును. ఇది సంపదుపాసన[1]. దానిచే సర్వము పాంక్తము అగును. యజ్ఞము కూడ పాంక్తమే. ఏలయనగా, పంక్తిచ్ఛందస్సు ఐదు అక్షరములు గలది, యజ్ఞము

[1] అల్పమునందు అధికమును భావన చేయుట సంపదుపాసన అగును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

6-2-3) ఇతి శ్రుతేః। తేన యత్ సర్వం లోకాద్యాత్మాంతం చ పాంక్తం పరికల్పయతి, యజ్ఞమ్ ఏవ తత్ పరికల్పయతి। తేన యజ్ఞేన పరికల్పితేన పాంక్తాత్మకం ప్రజాపతిమ్ అభిసంపద్యతే। తత్ కథం పాంక్తమ్ ఇదం సర్వమ్ ఇత్యతః ఆహ ---

పాంక్తము[1] అని శ్రుతి చెప్తోంది. అందుచే, శ్రుతి లోకములతో మొదలిడి వ్యక్తి వరకు ఉండే ఏ పాంక్తమును (ఉపాసన కొరకు) కల్పిస్తున్నదో, ఆ పాంక్తమును యజ్ఞముగనే కల్పిస్తున్నది. ఈ విధముగా కల్పించ (భావించ) బడిన యజ్ఞముచే ఉపాసకుడు పాంక్త (ఐదింటి సముదాయము) రూపు డగు ప్రజాపతిని పొంది విలీనమగును. అట్లైనచో, ఈ సర్వము పాంక్తము ఎట్లు అగుచున్నది? (సర్వమును పాంక్తముగా ఎట్లు భావన చేయవలెను?) అనే ప్రశ్నపై శ్రుతి చెప్తోంది ---

పృథివ్యంతరిక్షం ద్యౌర్దిశోఽవాంతరదిశాః । అగ్నిర్వాయురాదిత్య
శ్చంద్రమా నక్షత్రాణి । ఆప ఓషధయో వనస్పతయ ఆకాశ
ఆత్మా । ఇత్యధిభూతమ్ । అథాధ్యాత్మమ్ । ప్రాణో వ్యానోఽపాన
ఉదానస్సమానః । చక్షుశ్శ్రోత్రం మనో వాక్త్వక్ । చర్మ మాగ్ం
సగ్ంస్నావాస్థి మజ్జా । ఏతదధివిధాయ ఋషిరవోచత్ । పాంక్తం
వా ఇదగ్ం సర్వమ్ । పాంక్తేనైవ పాంక్తగ్ం స్పృణోతీతి ।। 7

పృథివి, అంతరిక్షము, ద్యులోకము, దిక్కులు, అవాంతరదిక్కులు; అగ్ని, వాయువు, ఆదిత్యుడు, చంద్రుడు, నక్షత్రములు; జలములు, మొక్కలు, చెట్లు, ఆకాశము, విరాట్ (సమష్టిబ్రహ్మాండాభిమాని); పాంచభౌతికజగత్తులోని ఐదు-ఐదు చొప్పున ఇవి. తరువాత వ్యక్తికి చెందిన ఐదు-ఐదు సముదాయములు (చెప్పబడుచున్నవి). ప్రాణము, వ్యానము, అపానము, ఉదానము, సమానము; కన్ను, చెవి, మనస్సు, వాక్కు, చర్మము; చర్మము, మాంసము, కండరము, ఎముక, మూలుగు.

---

[1] పత్ని, యజమానుడు, పుత్రుడు, దైవవిత్తము (ఉపాసన), మానుషవిత్తము (గోవులు మొదలైనవి) అనే ఐదింటిచే నిర్వర్తించబడేది గనుక యజ్ఞము పాంక్తము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఈ ప్రకారముగా (ఉపాసనను) విధించిన పిదప ఋషి (వేదము) చెప్పెను: ఈ సర్వము ఐదింటి సముదాయము మాత్రమే. ఈ ప్రకారముగా (అధ్యాత్మమునందలి) ఐదింటితో (బాహ్యమునందలి) ఐదింటిని (ఉపాసకుడు) పూరిస్తున్నాడు.

పృథివీ అంతరిక్షం ద్యౌః దిశః అవాంతరదిశః ఇతి లోకపాంక్తమ్। అగ్నిః వాయుః ఆదిత్యః చంద్రమాః నక్షత్రాణి ఇతి దేవతాపాంక్తమ్। ఆపః ఓషధయః వనస్పతయః ఆకాశః ఆత్మా ఇతి భూతపాంక్తమ్। ఆత్మా ఇతి విరాడ్ భూతాధికారాత్। ఇతి అధిభూతమ్ ఇతి అధిలోకాధిదైవతపాంక్త ద్వయోపలక్షణార్థమ్। లోకదేవతాపాంక్తయోః చ అభిహితత్వాత్॥

పృథివి, అంతరిక్షము, ద్యులోకము, దిక్కులు, అవాంతరదిక్కులు అనేవి లోకములకు చెందిన ఐదింటి సముదాయము (పాంక్తము). అగ్ని, వాయువు, ఆదిత్యుడు, చంద్రుడు, నక్షత్రములు అనేవి దేవతల పాంక్తము. జలములు, మొక్కలు, చెట్లు, ఆకాశము, ఆత్మ అనేవి భూతముల పాంక్తము. ఇది భూతముల సందర్భము గనుక ఆత్మ అంటే విరాట్ (బ్రహ్మాండము) అని యర్థము. ఇంతవరకు అధిభూతము (భూతములకు చెందిన పాంక్తము). కాని లోకముల, దేవతల పాంక్తములు కూడ చెప్పబడినవి గనుక, అధిభూతశబ్దము అధిలోక-అధిదైవములకు కూడా ఉపలక్షణము (అంటే తనతో బాటుగా వాటిని కూడ గ్రహించును).

అథ అనంతరమ్ అధ్యాత్మపాంక్తత్రయమ్ ఉచ్యతే। ప్రాణ-ఆది వాయుపాంక్తమ్। చక్షుర్-ఆది ఇంద్రియపాంక్తమ్। చర్మ-ఆది ధాతుపాంక్తమ్। ఏతావద్ హి ఇదం సర్వమ్ అధ్యాత్మమ్। బాహ్యం చ

తరువాత మూడు అధ్యాత్మ (దేహమునకు చెందిన) పాంక్తములు చెప్పబడుచున్నవి. ప్రాణము, వ్యానము మొదలైనవి వాయుపాంక్తము. కన్ను, చెవి మొదలైనవి ఇంద్రియపాంక్తము. చర్మము, మాంసము మొదలైనవి ధాతువుల (శరీరనిర్మాణము యొక్క ముడి వస్తువుల) పాంక్తము. అధ్యాత్మము అంతయు ఇదియే, ఇంత

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పాంక్తమ్ ఏవ ఇతి। ఏతద్ ఏవమ్ అధివిధాయ పరికల్ప్య ఋషిః వేదః ఏతద్దర్శనసంపన్నో వా కశ్చిద్ ఋషిః, అవోచత్ ఉక్తవాన్। కిమ్? ఇతి ఆహ -- పాంక్తం వై ఇదం సర్వమ్। పాంక్తేన ఏవ ఆధ్యాత్మికేన, సంఖ్యాసామాన్యాత్, పాంక్తం బాహ్యం స్పృణోతి బలయతి పూరయతి ఏకాత్మతయా ఉపలభతే ఇతి। ఏతద్ ఏవం పాంక్తమ్ ఇదం సర్వమ్ ఇతి యో వేద, సః ప్రజాపత్యాత్మా ఏవ భవతి ఇతి అర్థః||

ఇతి సప్తమోఽనువాకః||

మాత్రమే. బయట కూడా పాంక్తమే గలదు అని ఉపాసన. ఏతద్ - ఈ ప్రకారముగా (క్రియావిశేషణము) భావన చేసి ఋషి, అనగా వేదము, లేదా ఈ ఉపాసనతో పూర్ణుడైన ఒకానొక ఋషి, పలికెను. ఏమని? అన్నచో శ్రుతి చెప్తోంది. ఈ సకల జగత్తు నిశ్చయముగా పాంక్తమే. ఆధ్యాత్మికము, బాహ్యము కూడ మూడేసి మూడేసి పాంక్తములు గలవి గనుక మూడు సంఖ్య విషయములో సమానమే. కావున ఉపాసకుడు ఆధ్యాత్మికపాంక్తముతో బయటి పాంక్తమును బలము చేస్తున్నాడు, పూరిస్తున్నాడు, అంటే రెండూ ఒకటే అని తెలుసుకుంటున్నాడు[1] అని యర్థము. ఈ ప్రకారముగా ఈ సకలజగత్తు ఈ పాంక్తమే అని ఎవడైతే ఉపాసిస్తాడో, అట్టివాడు ప్రజాపతిస్వరూపుడే అగును అని యర్థము.

ఏడవ అనువాకము ముగిసినది.

*****

అష్టమోఽనువాకః

అవతారిక: వ్యాహృత్యాత్మనో బ్రహ్మణః ఉపాసనమ్ ఉక్తమ్। అనంతరం చ పాంక్తస్వరూపేణ తస్య ఏవ ఉపాసనమ్ ఉక్తమ్। ఇదానీం

వ్యాహృతియే రూపముగా గల సగుణ బ్రహ్మయొక్క ఉపాసనము చెప్పబడినది. ఆ తరువాత పాంక్తరూపముగా ఆ బ్రహ్మయొక్క ఉపాసనయే చెప్పబడినది. ఇప్పుడు ఉపాసనలన్నింటికీ అంగమై

[1] పాంక్తజగద్రూపమైన సగుణబ్రహ్మ నేనే అని భావిస్తున్నాడు.

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

సర్వోపాసనాంగభూతస్య ఓంకారస్య ఉపాసనం విధిత్స్యతే। పరాపరబ్రహ్మదృష్ట్యా హి ఉపాస్యమానః ఓంకారః శబ్దమాత్రః అపి పరాపరప్రాప్తిసాధనం భవతి। సః హి ఆలంబనం బ్రహ్మణః పరస్య అపరస్య చ, ప్రతిమా ఇవ విష్ణోః। ఏతేనైవాయతనేనైకతర మన్వేతి (ప్రశ్నోపనిషత్, 5-2) ఇతి శ్రుతేః॥	యున్న ఓంకారముయొక్క ఉపాసనను శ్రుతి విధించగోరుచున్నది. ఏలయనగా, ఓంకారము శబ్దము మాత్రమే అయినప్పటికీ, పరబ్రహ్మభావనతో మరియు అపరబ్రహ్మభావనతో ఉపాసించినచో, పరబ్రహ్మను లేదా అపరబ్రహ్మను పొందుటకు సాధనము అగును. ఎందుకంటే, విష్ణువునకు ప్రతిమ వలె, పరబ్రహ్మకు అపరబ్రహ్మకు కూడ ఆ ఓంకారము ఆలంబనమగుచున్నది. ఏలయనగా, ఈ ఆలంబనముతోనే ఆ రెండింటిలో ఒకదానిని (ఉపాసకుడు) పొందుచున్నాడు అని శ్రుతి చెప్తోంది.

ఓమితి బ్రహ్మ । ఓమితీదగ్ం సర్వమ్ । ఓమిత్యేతదనుకృతి హ స్మ వా అప్యో శ్రావయేత్యాశ్రావయంతి । ఓమితి సామాని గాయంతి । ఓగ్ంశోమితి శస్త్రాణి శగ్ంసంతి । ఓమిత్యధ్వర్యుః ప్రతిగరం ప్రతిగృణాతి । ఓమితి బ్రహ్మ ప్రసౌతి । ఓమిత్యగ్నిహోత్రమనుజానాతి । ఓమితి బ్రాహ్మణః ప్రవక్ష్యన్నాహ బ్రహ్మోపాప్నవానీతి । బ్రహ్మైవోపాప్నోతి ॥ 8

ఓమ్ అనేది (శబ్దము) బ్రహ్మ. ఓమ్ అనేది ఈ సర్వము. ఓమ్ అనే ఇయ్యది నిశ్చయముగా అంగీకారమును తెలిపే శబ్దము. ఇంతేగాక, ఓ శ్రావయ అని ఓంకారము (ఓ శ్రావయ అన్నప్పుడు ఓకారము ఓంకారము వంటిది, దేవతలను ఉద్దేశించి స్తోత్రమును వినిపించుము) తో ఆగ్నీధ్రుని సంబోధిస్తూ వినిపింపజేస్తున్నారు. ఓమ్ అంటూ సామలను గానం చేస్తున్నారు. హోతలు ఓగ్ంశోమ్ అంటూ శస్త్రము (దేవతను స్తుతించే ఋక్ మంత్రము) లను పఠిస్తున్నారు. ఓమ్ అంటూ అధ్వర్యుడు (హోతను ఉద్దేశించి) ఓథామోద ఇవ (ఓమ్, మేము మీ ఋక్ మంత్రములను వింటూ సంతోషపడుతున్నాము) అనే ప్రతిగరము (ప్రోత్సాహకవచనము)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ను పలుకుచున్నాడు. బ్రహ్మ (ఋత్విక్కు) ఓమ్ అంటూ (ఇతర-ఋత్విక్కులకు) అనుమతిని ఇస్తున్నాడు. హోమము చేస్తాను అని ఋత్విక్కు అన్నప్పుడు ఇంకొకడు ఓమ్ అంటూ (అగ్నిహోత్రమనే కర్మ కొరకు) అనుమతిని ఇస్తున్నాడు. వేదాధ్యయనశీలుడు వేదమును అధ్యయనము చేయబోతూ ఓమ్, వేదమును వల్లిస్తాను (నేర్చెదను) అని అధ్యయనమునకు పూనుకుంటున్నాడు. ఆతడు వేదమును నిశ్చయముగా పొందుచున్నాడు (గ్రహిస్తున్నాడు). లేదా, బ్రహ్మనిష్ఠుడు తనను పరమాత్మను పొందింపబోవువాడై, నేను పరమాత్మను పొందెదను గాక! అని (భావించి) ఓమ్ అనియే పలుకుచున్నాడు. ఆతడు పరమాత్మను పొందియే తీరును.

ఓమ్ ఇతి। ఇతిశబ్దః స్వరూపపరిచ్ఛేదార్థః। ఓమ్ ఇత్యేతచ్ఛబ్దరూపం బ్రహ్మ ఇతి మనసా ధారయేద్ ఉపాసీత। యతః ఓమ్ ఇతి ఇదం సర్వమ్। సర్వం హి శబ్దస్వరూపమ్ ఓంకారేణ వ్యాప్తమ్। తద్యథా శంకునా (ఛాందోగ్యోపనిషత్, 2-23-

ఓమ్ అని. ఇతి - అని అనే పదము (ఓమ్ అనే శబ్దముయొక్క) స్వరూపమును (అర్థము కాదు) గ్రహించుటకై ప్రయోగించబడినది[1]. ఓమ్ అనే శబ్దము యొక్క రూపమును బ్రహ్మ అని మనస్సుతో ధారణ చేయవలెను, ఉపాసించవలెను. ఏలయనగా, ఓమ్ అనే శబ్దమే ఈ సర్వము. ఎందుకంటే, సకలమైన శబ్దముల స్వరూపము ఓంకారముచే వ్యాపించబడియున్నది (అర్థము శబ్దముకంటె వేరుగా లేదు). అది యెల్లాగంటే (కాడ యొక్క) ఈనెచే ఆకు వ్యాపించబడియున్నట్లుగా ఓంకారముచే సకలమైన శబ్దసముదాయము వ్యాపించబడియున్నది

[1]ఇతి లేకుండా ఓమ్ బ్రహ్మ అన్నట్లైతే, ఓమ్ అనే పదమునకు అర్థము బ్రహ్మ అని ప్రాప్తించును. దానివలన ఉపాసన సిద్ధించదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

3) ఇతి శ్రుత్యంతరాత్। అభిధానతంత్రం హి అభిధేయమ్ ఇత్యతః ఇదం సర్వమ్ ఓంకారః ఇతి ఉచ్యతే। ఓంకారస్తుత్యర్థః ఉత్తరో గ్రంథః, ఉపాస్యత్వాత్ తస్య॥

ఓమ్ ఇత్యేతద్ అనుకృతి అనుకరణమ్। కరోమి యాస్యామి వా ఇతి కృతమ్ ఉక్తమ్ ఓమ్ ఇతి అనుకరోతి అన్యః। అతః ఓంకారః అనుకృతిః। హ స్మ వై ఇతి ప్రసిద్ధార్థావద్యోతకాః। ప్రసిద్ధం హి ఓంకారస్య అనుకృతిత్వమ్। అపి చ ఓ శ్రావయ ఇతి ప్రైషపూర్వకమ్ ఆశ్రావయంతి ప్రతిశ్రావయంతి। తథా ఓమ్ ఇతి సామాని గాయంతి సామగాః। ఓం శోమ్ ఇతి శస్త్రాణి శంసంతి

అని ఇంకో శ్రుతి చెప్తోంది[1]. ఎందుకంటే, అభిధేయము (శబ్దముచే నిర్దేశించబడేది, రూపము) అభిధానము (శబ్దము, నామము) పై ఆధారపడి ఉంటుంది. ఇందువలననే, ఈ సర్వము ఓంకారము అని చెప్పబడుచున్నది. అనువాకములోని తరువాతి భాగము ఓంకారమును స్తుతించుటకై ఉద్దేశించబడినది. ఏలయనగా, ఓంకారమును ఉపాసించవలెను (ఏది ఉపాస్యమో, అది స్తుతించబడును).

ఓమ్ అనే ఈ శబ్దము అనుకరణము (అంగీకారము). చేస్తున్నాను అని ఒకనిచే చేయబడినదానిని గాని, వెళ్లెదను అని చెప్పబడిన మాటను గాని, మరియొకడు ఓమ్ అని అనుమోదించును. ఇందువలన, ఓంకారము అనుకృతియే. హ స్మ వై అనే అవ్యయములు ప్రసిద్ధమైన విషయమును సూచించును. ఏలయనగా, ఓంకారము అనుమోదనము అని ప్రసిద్ధమే. ఇంతేగాక, ఓ శ్రావయ అంటూ ఆగ్నీధ్రుని సంబోధించి (ప్రైష), ఆతనిచే దేవతలకు హవిస్సును సమర్పించే సందర్భమును వినిపింపజేస్తున్నారు. అదే విధముగా, సామగానము చేసే ఉద్గాతలు ఓమ్ అంటూ సామములను గానము చేస్తున్నారు. దేవతను స్తుతించే శస్త్రములనే

[1] సర్వత్వసామ్యమునుబట్టి ఓంకారమునందు బ్రహ్మను భావన చేయాలి అని అభిప్రాయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శస్త్రశంసితారః అపి। తథా ఓమ్ ఇతి అధ్వర్యుః ప్రతిగరం ప్రతిగృణాతి। ఓమ్ ఇతి బ్రహ్మా ప్రసౌతి అనుజానాతి। ఓమ్ ఇతి అగ్నిహోత్రమ్ అనుజానాతి, జుహోమి ఇతి ఉక్తే ఓమ్ ఇతి ఏవ అనుజ్ఞాం ప్రయచ్ఛతి। ఓమ్ ఇతి ఏవ బ్రాహ్మణః ప్రవక్ష్యన్ ప్రపచనం కరిష్యన్ అధ్యేష్యమాణః ఓమ్ ఇతి ఏవ ఆహ। ఓమ్ ఇతి ఏవ ప్రతిపద్యతే అధ్యేతుమ్ ఇతి అర్థః। బ్రహ్మ వేదమ్ ఉపాప్నవాని ఉపాప్నుయాం గ్రహీష్యామి ఇతి। ఉపాప్నోతి ఏవ బ్రహ్మ। అథవా బ్రహ్మ పరమాత్మా। తమ్ ఉపాప్నవాని ఇతి ఆత్మానం ప్రవక్ష్యన్ ప్రాపయిష్యన్ ఓమ్ ఇతి ఏవ ఆహ। సః చ తేన ఓంకారేణ బ్రహ్మ ప్ర-ఆప్నోతి ఏవ। ఓంకారపూర్వప్రవృత్తానాం క్రియాణాం ఫలవత్త్వం

ఋుక్కులను పఠించే హోతలు కూడా ఓం శోమ్ అంటూ శస్త్రములను పఠిస్తున్నారు. అదే ప్రకారముగా అధ్వర్యుడు (హోతను ఉద్దేశించి) ఓऽథామోద ఇవ (ఓమ్, మేము మీ ఋుక్ మంత్రములను వింటూ సంతోష పడుతున్నాము) అనే ప్రతిగరము (ప్రోత్సాహకవచనము) ను పలుకుచు న్నాడు. ఓమ్ అంటూ బ్రహ్మ (ఋుత్విక్కు) అనుమోదిస్తున్నాడు. ఓమ్ అంటూ అగ్నిహోత్రమునకు అనుజ్ఞను ఇస్తున్నాడు. అనగా, ఒకడు హోమము చేస్తున్నాను అని చెప్పగా, మరియొకడు ఓమ్ అనియే అనుమోదిస్తున్నాడు. వేదా ధ్యయనశీలుడు వేదమును వల్లించబోతు న్నవాడై ఓమ్ అనియే అంటున్నాడు. నేను బ్రహ్మను, అనగా వేదమును, స్వాధీ నము చేసుకొనగలను అని అధ్యయనము చేయుటకై ఆతడు ఓమ్ అనియే ప్రవర్తిల్లు చున్నాడు అని యర్థము. ఆతడు నిశ్చిత ముగా వేదమును స్వాధీనము చేసుకొను చున్నాడు. లేదా[1], బ్రహ్మ అంటే పర మాత్మ. ఆ బ్రహ్మను పొందెదను అంటూ ఆతడు తనను బ్రహ్మను పొందబోవువా నిగా చేస్తున్నవాడై ఓమ్ అనియే పలుకు చున్నాడు. మరియు ఆతడు ఆ ఓంకార ముచే బ్రహ్మను నిశ్చయముగా పొందు

[1]వక్ష్యన్ అనే పదము వచ పరిభాషణే అను ధాతువునుండి పుట్టినదిగా స్వీకరించి వ్యాఖ్యానించడమైనది. ఇప్పుడు అదే పదమును వహ ప్రాపణే అనే ధాతువుయొక్క రూపముగా స్వీకరించి వ్యాఖ్యానిస్తున్నారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యస్మాత్, తస్మాద్ ఓంకారం బ్రహ్మ ఇతి ఉపాసీత ఇతి వాక్యార్థః॥

ఇతి అష్టమోఽనువాకః॥

చున్నాడు. ఓంకారముతో మొదలిడి చేసే కర్మలన్నీ ఫలమునిచ్చుచున్నవి గనుక, ఓంకారమే బ్రహ్మ అని ఉపాసించవలెను అని అనువాకమునకు తాత్పర్యము.

ఎనిమిదవ అనువాకము ముగిసినది.

* * * * *

నవమోఽనువాకః

అవతారిక: విజ్ఞానాద్ ఏవ ఆప్నోతి స్వారాజ్యమ్ ఇతి ఉక్తత్వాత్ శ్రౌతస్మార్తానాం కర్మణామ్ ఆనర్థక్యం ప్రాప్తమ్ ఇత్యతః తత్ మా ప్రాపద్ ఇతి కర్మణాం పురుషార్థం ప్రతి సాధనత్వప్రదర్శనార్థమ్ ఇహ ఉపన్యాసః ---

విజ్ఞానముచేతనే స్వారాజ్యమును పొందుచున్నాడు అని గడచిన అనువాకములో చెప్పబడినది. అందువలన, శ్రౌత కర్మలు మరియు స్మార్తకర్మలు నిరర్థకములు అని వచ్చి పడినది! ఇందువలన, అట్టి స్థితి రాకూడదు అనే కారణముగా కర్మలు కూడ పురుషార్థము (మోక్షము)నకు (పరంపరయా) సాధనములగును అని నిరూపించుటకై శ్రుతి ఈ క్రింది విషయమును ప్రస్తావిస్తోంది ---

ఋతం చ స్వాధ్యాయప్రవచనే చ । సత్యం చ స్వాధ్యాయప్రవచనే చ । తపశ్చ స్వాధ్యాయప్రవచనే చ । దమశ్చ స్వాధ్యాయప్రవచనే చ । శమశ్చ స్వాధ్యాయప్రవచనే చ । అగ్నయశ్చ స్వాధ్యాయప్రవచనే చ । అగ్నిహోత్రం చ స్వాధ్యాయప్రవచనే చ । అతిథయశ్చ స్వాధ్యాయప్రవచనే చ । మానుషం చ స్వాధ్యాయప్రవచనే చ । ప్రజా చ స్వాధ్యాయప్రవచనే చ । ప్రజనశ్చ స్వాధ్యాయప్రవచనే చ । ప్రజాతిశ్చ స్వాధ్యాయప్రవచనే చ । సత్యమితి సత్యవచా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

రాథీతరః । తప ఇతి తపోనిత్యః పౌరుశిష్టిః । స్వాధ్యాయప్రవచనే ఏవేతి నాకో మౌద్గల్యః । తద్ధి తపస్తద్ధి తపః ।। 9

ఋతము (శాస్త్రమునకు లోబడి, కర్తవ్యమును అతిక్రమించకుండా బుద్ధియందు చాల చక్కగా అన్ని విధములుగా నిండైన నిర్ణయము) మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). సత్యము (ఆ విధముగా నిశ్చితమైన నిర్ణయమునే మాటలతో చెప్పి, చేతలతో నిర్వర్తించుట) మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). తపస్సు మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). బాహ్యేంద్రియనిగ్రహము మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). అంతరింద్రియనిగ్రహము మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). అగ్నులు (వ్రేల్చబడవలెను) మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). అగ్నిహోత్రము (ను హోమము చేయవలెను) మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). అతిథులు (పూజించబడవలెను) మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). యథోచితమైన లోకవ్యవహారము (చేయబడవలెను) మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). సంతానము (కనబడవలెను) మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). భార్యతోడి ప్రేమ (సంతానహేతువు) మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). సంతానమునకు సంతానము మరియు (శాస్త్రముయొక్క) అధ్యయనము, అధ్యాపనము (లను అనుష్ఠించవలెను). సత్యమును దృఢముగా అనుష్ఠించవలెనని సత్యమును మాత్రమే పలికే రథీతరగోత్రీకుడైన ఆచార్యుడు ఉపదేశించెను. తపశ్శీలుడు, పురుశిష్టి పుత్రుడు అగు ఆచార్యుడు తపస్సును చేసి తీరవలెనని ఉపదేశించెను. ముద్గలుని పుత్రుడగు నాకాచా

 In Public domain. Digitization Muthulakshmi Research Academy

ర్యుడు శాస్త్రాధ్యయనము, అధ్యాపనములు తప్పక అనుష్ఠించదగినవి అని బోధించెను. అదియే నిశ్చయముగా తపస్సు, అదియే తపస్సు.

ఋతమ్ ఇతి వ్యాఖ్యాతమ్। స్వాధ్యాయః అధ్యయనమ్। ప్రవచనమ్ అధ్యాపనం బ్రహ్మయజ్ఞో వా। ఏతాని ఋతాదీని అనుష్ఠేయాని ఇతి వాక్యశేషః। సత్యం చ సత్యవచనమ్, యథావ్యాఖ్యాతార్థం వా। తపః కృచ్ఛ్రాది। దమః బాహ్యకరణోపశమః। శమః అంతఃకరణోపశమః।
అగ్నయశ్చ ఆధాతవ్యాః। అగ్నిహోత్రం చ హోతవ్యమ్। అతిథయః చ పూజ్యాః। మానుషమ్ ఇతి లౌకికః సంవ్యవహారః। తత్ చ యథాప్రాప్తమ్ అనుష్ఠేయమ్। ప్రజా చ ఉత్పాద్యా। ప్రజనః ప్రజననమ్, ఋతౌ భార్యాగమనమ్ ఇతి అర్థః। ప్రజాతిః పౌత్రోత్పత్తిః। పుత్రో నివేశయితవ్యః ఇత్యేతత్॥

సర్వైః ఏతైః కర్మభిః

ఋతమును వ్యాఖ్యానించడమైనది (పేజీ 12). స్వాధ్యాయము అంటే (శాస్త్రమును) చదువుకొనుట. ప్రవచనము అనగా చదువు చెప్పుట, లేదా బ్రహ్మయజ్ఞము. ఈ ఋతము, సత్యము మొదలైన వాటిని మనము ఆచరణలో పెట్టాలి అని వాక్యములను పూర్తి చేయాలి. సత్యము అనగా యథార్థమును పలుకుట, లేదా ఇదివరలో వ్యాఖ్యానము చేసినట్లే (పేజీ 13). తపస్సు అంటే కృచ్ఛ్రము (ఉపవాసము), చన్నీటి స్నానము ఇత్యాది. దమము అంటే బాహ్యేంద్రియములను అదుపులో నుంచుకొనుట. శమము అంటే అంతఃకరణమును అదుపులో నుంచుకొనుట. అగ్నులనైతే ఆధానము[1] చేయాలి. అగ్నిహోత్రము (కర్మనామధేయము) నైతే హోమము చేయాలి. అతిథులనైతే పూజించాలి. మానుషము అంటే లోకములో మనము చక్కగా వ్యవహరించుట (వివాహము ఇత్యాది). అట్టి వ్యవహారమును యథోచితముగా చేయాలి. సంతానమును కూడా కనాలి. ప్రజనము అంటే ప్రజననము, అంటే భార్యతో కలిసి సుఖముగా జీవించుట. ప్రజాతి అంటే మనుమలను (మనుమరాండ్రను) కలిగియుండుట.

[1] గృహస్థుడు ఇంటిలో అగ్నులను నెలకొల్పుకునే కర్మ.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యుక్తస్య అపి స్వాధ్యాయ ప్రవచనే యత్నతః అనుష్ఠేయే ఇత్యేవమర్థం సర్వేణ సహ స్వాధ్యాయప్రవచనగ్రహణమ్। స్వాధ్యాయాధీనం హి అర్థజ్ఞానమ్। అర్థజ్ఞానాయత్తం చ పరం శ్రేయః। ప్రవచనం తదవిస్మరణార్థం ధర్మవృద్ధ్యర్థం చ। అతః స్వాధ్యాయప్రవచనయోః ఆదరః కార్యః॥

సత్యమ్ ఇతి సత్యమ్ ఏవ అనుష్ఠాతవ్యమ్ ఇతి సత్యవచాః సత్యమ్ ఏవ వచః యస్య సః అయం సత్యవచాః। నామ వా తత్ తస్య। రాథీతరః, రథీతర గోత్రః రాథీతరః ఆచార్యో మన్యతే। తపః ఇతి తపః ఏవ కర్తవ్యమ్ ఇతి తపో నిత్యః తపసి నిత్యః తపః పరః, తపోనిత్యః ఇతి వా నామ। పౌరుశిష్టిః పురుశిష్టస్య అపత్యం పౌరుశిష్టిః ఆచార్యో మన్యతే। స్వాధ్యాయప్రవచనే ఏవ అనుష్ఠేయే ఇతి నాకో నామతః ముద్గలస్య అపత్యం మౌద్గల్యః

అంటే పుత్రుని (పుత్రికను) ఇంటివారిని చేయాలి అని యర్థము.

సాధకుడు ఈ కర్మలన్నింటితో కూడి యున్నప్పటికీ స్వాధ్యాయప్రవచనములను ప్రయత్నపూర్వకముగా అనుష్ఠించాలి అని బోధించుటకై శ్రుతి వీటన్నింటితో బాటు స్వాధ్యాయప్రవచనములను కూడ ఉపదేశించినది. ఏలయనగా, అర్థజ్ఞానము కలగాలంటే వేదమును వల్లించాలి. ఉత్తమమైన శ్రేయస్సు (మోక్షము) అర్థజ్ఞానముపై ఆధారపడి ఉంటుంది. ఆ జ్ఞానము మరుపుకు రాకుండుట కొరకై మరియు ధర్మము వర్ధిల్లుటకై ప్రవచనము కూడ కావాలి. ఇందువలన, మనము స్వాధ్యాయప్రవచనములపై శ్రద్ధను కలిగి ఉండాలి.

రథీతరగోత్రీకుడైనట్టియు, సత్యమైన పలుకు గల (సత్యవచస్సు) మహర్షి సత్యమునే (ప్రధానముగా) అనుష్ఠించవలెను అని ఉపదేశించెను. సత్యవచస్సు అనేది ఆ మహర్షి పేరు కావచ్చును. పురుశిష్టి పుత్రుడగు ఆచార్యుడు తపోనిత్యుడు, అంటే తపస్సే పరమలక్ష్యముగా గలవాడు. తపోనిత్యుడు అనేది ఆయన పేరు కూడ కావచ్చును. ఆయన తపస్సునే (ప్రధానముగా) చేయవలెను అని బోధించెను. ముద్గలుని పుత్రుడగు నాకాచార్యుడు స్వాధ్యాయప్రవచనములే ప్రధాన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆచార్యో మన్యతే। తద్ హి తపః తద్ హి తపః। హి యస్మాత్ స్వాధ్యాయప్రవచనే ఏవ తపః, తస్మాత్ తే ఏవ అనుష్ఠేయే ఇతి। ఉక్తానామ్ అపి సత్యతపస్స్వాధ్యాయప్రవచనానాం పునర్గ్రహణమ్ ఆదరార్థమ్॥

ముగా అనుష్ఠించదగినవి అని తలంచెను. ఎందుకంటే, అది నిశ్చయముగా తపస్సు, అదియే తపస్సు. స్వాధ్యాయప్రవచనములే తపస్సు గనుక, అవియే అనుష్ఠించదగినవి అని అభిప్రాయము. సత్యము, తపస్సు, స్వాధ్యాయము, ప్రవచనము పైన చెప్పబడినవి. ఐనప్పటికీ వాటియందు శ్రద్ధ కొరకు మరల చెప్పబడెను.

ఇతి నవమోఽనువాకః ॥

తొమ్మిదవ అనువాకము ముగిసినది.

* * * * *

దశమోఽనువాకః

అహం వృక్షస్య రేరివా ఇతి స్వాధ్యాయార్థో మంత్రామ్నాయః। స్వాధ్యాయః చ విద్యోత్పత్తయే, ప్రకరణాత్। విద్యార్థం హి ఇదం ప్రకరణమ్, న చ అన్యార్థత్వమ్ అవగమ్యతే। స్వాధ్యాయేన చ విశుద్ధసత్త్వస్య విద్యోత్పత్తిః అవకల్పతే॥

అహం వృక్షస్య రేరివా అనే మంత్రముయొక్క పాఠము స్వాధ్యాయము (జపము) కొరకు ఉద్దేశించబడినది. ఇది జ్ఞానప్రకరణము గనుక, జపము కూడా జ్ఞానము ఉదయించుట కొరకు ఉద్దేశించబడినది. ఏలయనగా, ఈ ప్రకరణము ఆత్మజ్ఞానము కొరకు మాత్రమే; మరియొకదాని (కర్మ లేదా ఉపాసన) కొరకు అని చెప్పదగిన హేతువులేవీ లేవు. స్వాధ్యాయముచే విశుద్ధమైన అంతఃకరణము గలవానికి జ్ఞానము ఉదయించుట సుసంగతము.

అహం వృక్షస్య రేరివా । కీర్తిః పృష్ఠం గిరేరివ । ఊర్ధ్వపవిత్రో వాజీనీవ స్వమృతమస్మి । ద్రవిణగ్ం సవర్చసమ్ । సుమేధా అమృతోఽక్షితః । ఇతి త్రిశంకోర్వేదానువచనమ్ ॥ 10

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంసారమనే ఈ వృక్షమునకు ప్రేరకుడను నేనే. (నా) కీర్తి పర్వతశిఖరము వంటిది. సర్వకారణము, పవిత్రము అగు బ్రహ్మ నాకు గలదు. అన్నదాతయగు సూర్యునియందు వలె విశుద్ధమైన ఆత్మతత్త్వము నేనే అగుచున్నాను. ఉజ్జ్వలమైన సంపదయగు ఆత్మతత్త్వము నేనే. లేదా, యథార్థమగు సంపద అనదగిన బ్రహ్మజ్ఞానము నాచే పొందబడినది. శోభిల్లే ప్రజ్ఞ గల నేను అమృతుడను, క్షయము లేనివాడను; లేదా నేను అమృతము (ఆనందానుభవము) చే ముంచెత్తబడినవాడను. త్రిశంకు మహర్షి ఆత్మజ్ఞానమును పొందిన పిదప ఇట్లు చెప్పెను.

అహం వృక్షస్య ఉచ్ఛేద్యాత్మకస్య సంసారవృక్షస్య రేరివా ప్రేరయితా అంతర్యామ్యాత్మనా। కీర్తిః ఖ్యాతిః గిరేః పృష్ఠమ్ ఇవ ఉచ్ఛ్రితా మమ। ఊర్ధ్వం కారణం (భగవద్గీతా, 15-1) పవిత్రం పావనం జ్ఞానప్రకాశ్యం పరం బ్రహ్మ యస్య సర్వాత్మనో మమ, సః అహమ్ ఊర్ధ్వపవిత్రః। వాజిని ఇవ వాజవతి ఇవ। వాజమ్ అన్నమ్। తద్వతి సవితరి ఇత్యర్థః। యథా సవితరి అమృతమ్ ఆత్మతత్త్వం విశుద్ధం ప్రసిద్ధం శ్రుతిస్మృతిశతేభ్యః, ఏవం స్వమృతం శోభనం విశుద్ధమ్ ఆత్మత

నరుకదగినది అనే వృత్పత్తి[1]ని బట్టి సంసారమే చెట్టు. అంతర్యామి రూపముగా ఆ చెట్టునకు ప్రేరకుడను నేనే. నా ప్రఖ్యాతి పర్వతశిఖరము వలె యెత్తైనది. జ్ఞానముచే తెలియబడే పరబ్రహ్మ జగత్కారణము గనుక ఊర్ధ్వము, మరియు పావనము చేసేది. అట్టి పరబ్రహ్మ సర్వమునకు ఆత్మ యైన నాకు చెందినదియే గనుక నేను ఊర్ధ్వపవిత్రుడను. వాజీ అంటే వాజము గలది, అంటే అన్నము గలది, అంటే పోషకాహారమును వర్ధిల్లజేసే సూర్యుడు. వాజిని - అట్టి సూర్యునియందు అని యర్థము. ఏ ప్రకారముగానైతే సూర్యునియందు మరణము లేని విశుద్ధమైన ఆత్మతత్త్వము గలదని వందలాది శ్రుతులు, స్మృతులు (ఛాందోగ్యోపనిషత్, 3-1; భగవద్గీతా, 8-4) చెప్తున్నాయో, ఈ ప్రకారమైన శోభిల్లే అంటే విశుద్ధమైన ఆత్మతత్త్వము

[1] ఓవ్రశ్చూ ఛేదనే అనే ధాతువునుండి వృక్షశబ్దము పుట్టినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

త్త్వమ్ అస్మి భవామి॥

ద్రవిణం ధనం సవర్చసం దీప్తిమత్ తద్ ఏవ ఆత్మతత్త్వమ్, అస్మి ఇతి అనువర్తతే। బ్రహ్మజ్ఞానం వా అమృతత్వప్రకాశకత్వాత్ సవర్చసమ్। ద్రవిణమ్ ఇవ ద్రవిణమ్, మోక్షసుఖహేతుత్వాత్। అస్మిన్ పక్షే ప్రాప్తం మయా ఇతి అధ్యాహారః కర్తవ్యః। సుమేధాః శోభనా మేధా సార్వజ్ఞ్యలక్షణా యస్య మమ సః అహం సుమేధాః। సంసారస్థిత్యుత్పత్త్యుపసంహారకౌశలయోగాత్ సుమేధస్త్వమ్। అతః ఏవ అమృతః అమరణధర్మా, అక్షితః అక్షీణః అవ్యయః అక్షతో వా। అమృతేన వా ఉక్షితః సిక్తః అమృతోక్షితః అహమ్॥

నేనే అగుచున్నాను.

ప్రకాశవంతమైన సంపద, అంటే అది ఆత్మతత్త్వమే. అస్మి - అగుచున్నాను అనే పదము అనువృత్తమగును. లేదా, అట్టి సంపద బ్రహ్మజ్ఞానమే. బ్రహ్మజ్ఞానము అమృతత్వమును ప్రకాశింపజేయును గనుక సవర్చసము, మోక్షసుఖమునకు కారణము గనుక సంపద, అంటే సంపద వంటిది. బ్రహ్మజ్ఞానము సంపద అని అర్థము చెప్పే ఈ పక్షములో, నాచే పొందబడినది అని అధ్యాహారము చేసుకోవాలి. సర్వమును దెలియుట అనే రూపమునందుండే శోభనమైన ప్రజ్ఞ నాకు గలదు గాన నేను సుమేధసుడను. సంసారమును నిలబెట్టి, సృష్టించి, ఉపసంహరించే నేర్పుతో కూడియున్నందున నేను సుమేధసుడనైనాను. ఇందువలననే, నేను అమృతత్వమనే ధర్మము గలవాడను. నేను అక్షితుడను, అంటే క్షీణించనివాడను, వికారములను చెందనివాడను, లేదా వినాశము లేనివాడను. అమృతః అక్షితః అని విడదీసి అర్థము చెప్పిన పిదప, అమృత-ఉక్షితః అనే సమాసపాఠమునకు అర్థము, అమృతముచే నేను ముంచెత్తబడినవాడను.

ఇతి ఇత్యాది బ్రాహ్మణమ్। ఇతి ఏవం త్రిశంకోః ఋషేః

ఇతి వరకు మంత్రము, ఆ పైన బ్రాహ్మణము. ఇతి - ఈ ప్రకారముగా, బ్రహ్మను సాక్షాత్కరించుకొని బ్రహ్మయే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బ్రహ్మభూతస్య బ్రహ్మవిదః వేదః వేదనమ్ ఆత్మైకత్వవిజ్ఞానమ్, తస్య ప్రాప్తిమ్ అను వచనం వేదానువచనమ్। అత్మనః కృతకృత్యతాఖ్యాపనార్థం వామదేవవత్ త్రిశంకునా ఆర్షేణ దర్శనేన దృష్టో మంత్రామ్నాయః ఆత్మవిద్యాప్రకాశకః ఇతి అర్థః। అస్య చ జపో విద్యోత్పత్త్యర్థః అవగమ్యతే। ఋతం చ ఇత్యాది కర్మోపన్యాసాద్ అనంతరం చ వేదానువచనపాఠాద్ ఏతద్ అవగమ్యతే। ఏవం శ్రౌతస్మార్తేషు నిత్యేషు కర్మసు యుక్తస్య నిష్కామస్య పరం బ్రహ్మ వివిదిషోః ఆర్షాణి దర్శనాని ప్రాదుర్భవంతి ఆత్మాదివిషయాణి ఇతి॥

ఇతి దశమోఽనువాకః॥

* * * * *

అయి ఉన్న త్రిశంకు మహర్షియొక్క విజ్ఞానము, ఆత్మ-బ్రహ్మల ఐక్యజ్ఞానము. అట్టి జ్ఞానమును పొందిన పిదప చెప్పిన మాట వేదానుపచనము అగును. వామదేవుడు వలె[1] త్రిశంకు మహర్షి కూడా తాను కృతకృత్యుడనైతినని ప్రకటిస్తూ తాను దర్శించిన మంత్రము ఏది గలదో, దాని పాఠమే ఈ అనువాకము. ఈ మంత్రము ఆత్మజ్ఞానమును ప్రకాశింపజేస్తోంది. ఈ మంత్రమును జపించుటకు ప్రయోజనము ఆత్మసాక్షాత్కారము అని స్పష్టమౌతోంది. ఋతం చ -- అనే అనువాకములో కర్మలను చెప్పి వెనువెంటనే ఈ మంత్రపాఠమును చెప్పుటచే ఈ విషయము (ఆత్మజ్ఞానము కొరకు అని) స్పష్టమౌతోంది. ఈ ప్రకారముగా శ్రుతిస్మృతులచే విధించబడిన నిత్యకర్మలను అనుష్ఠిస్తూ కామనలు లేనివాడై పరబ్రహ్మసాక్షాత్కారమును పొందగోరే సాధకునకు ఆత్మ మొదలైన విషయములకు చెందిన ఋషి యొక్క దర్శనములు (మంత్రసాక్షాత్కారములు) కలుగును అని స్పష్టమౌతోంది.

పదవ అనువాకము ముగిసినది.

[1] తద్ధైతత్పశ్యన్నృషిర్వామదేవః ప్రతిపేదేఽహం మనురభవగ్ం సూర్యశ్చేతి ॥ వామదేవ మహర్షి ఆ ఈ బ్రహ్మతత్త్వమును సాక్షాత్కరించుకొని, నేనే మనువును మరియు సూర్యుడను కూడ అగుచున్నాను అని తెలుసుకొనెను (బృహదారణ్యకోపనిషత్, 1-4-10).

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏకాదశోఽనువాకః

వేదమనూచ్య ఇత్యేవమాదికర్తవ్యతోపదేశారంభః ప్రాగ్ బ్రహ్మవిజ్ఞానాత్ నియమేన కర్తవ్యాని శ్రౌతస్మార్తాని కర్మాణి ఇత్యేవమర్థః। అనుశాసనశ్రుతేః పురుషసంస్కారార్థత్వాత్। సంస్కృతస్య హి విశుద్ధసత్త్వస్య ఆత్మవిజ్ఞానమ్ అంజసా ఏవ ఉత్పద్యతే। తపసా కల్మషం హంతి విద్యయాఽమృతమశ్నుతే (మనుస్మృతి, 12-104) ఇతి హి స్మృతిః। వక్ష్యతి చ, తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ (భృగువల్లీ, 2) ఇతి। అతో విద్యోత్పత్త్యర్థమ్ అనుష్ఠేయాని కర్మాణి ఇతి। అనుశాస్తి ఇతి అనుశాసన శబ్దాత్, అనుశాసనాతిక్రమే హి దోషోత్పత్తిః।।

(సంగ్రహము) ప్రాగ్ ఉపన్యాసాత్ చ కర్మణామ్, కేవలబ్రహ్మవిద్యాఽఽరంభాత్ చ। (వివరణము) పూర్వం

వేదమనూచ్య అని మొదలిడి కర్తవ్యకర్మల ఉపదేశము ఆరంభమగుచున్నది. దీని అభిప్రాయమేమనగా, బ్రహ్మజ్ఞానము కంటె ముందు శ్రుతిస్మృతులచే విహితమైన కర్మలను తప్పనిసరిగా చేయవలెను అనియే. ఎందుకంటే, అనుశాస్తి (ఉపదేశిస్తున్నాడు) అనే శ్రుతి వచనమును బట్టి కర్మలు వ్యక్తికి అంతఃకరణమును సంస్కరించుటకు ఉద్దేశించబడినవి. ఏలయనగా, సంస్కారములను పొంది పరిశుద్ధమైన అంతఃకరణము గలవానికి శీఘ్రముగానే (ఆటంకములు లేకుండా) ఆత్మజ్ఞానము ఉదయించును. ఎందుకంటే, తపస్సుచే చిత్తమాలిన్యమును పోగొట్టుకొనును, జ్ఞానముచే అమృతత్వమును పొందును అని స్మృతి చెప్తోంది. ఈ ఉపనిషత్తు కూడా, తపస్సుచే బ్రహ్మను తెలియగోరుము అని చెప్పబోతోంది. ఇందువలన, జ్ఞానము ఉదయించుటకొరకై కర్మలను చేయవలెను అని తేలినది. ఎందుకంటే, అనుశాస్తి అని అనుశాసనపదమును ప్రయోగించుట వలన, వేదముయొక్క ఆజ్ఞను ఉల్లంఘిస్తే దోషము కలుగును.

ఏలయనగా, కర్మలు ఇంతకు ముందే వివరించబడినవి. మరియు కేవల (కర్మసముచ్చితము కాని) బ్రహ్మవిద్య ఆరంభమైనది కూడా. ముందుగా కర్మలు వివరిం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కర్మాణి ఉపన్యస్తాని। ఉదితాయాం చ బ్రహ్మవిద్యాయామ్, అభయం ప్రతిష్ఠాం విందతే (బ్రహ్మవల్లీ, 7), న బిభేతి కుతశ్చన, కిమహం సాధు నాకరవమ్ (బ్రహ్మవల్లీ, 9) ఇత్యాదినా కర్మ నైష్కించన్యం దర్శయిష్యతి। ఇత్యతః అవగమ్యతే పూర్వోపచితదురితక్షయ ద్వారేణ విద్యోత్పత్త్యర్థాని కర్మాణి ఇతి। మంత్రవర్ణాత్ చ, అవిద్యయా మృత్యుం తీర్త్వా విద్యయాఽమృతమశ్నుతే (ఈశోపనిషత్, 11) ఇతి। ఋతాదీనాం పూర్వత్ర ఉపదేశః ఆనర్థక్యపరిహారార్థః। ఇహ తు జ్ఞానోత్పత్త్యర్థత్వాత్ కర్తవ్యతానియమార్థః॥

చబడినవి. కానైతే, బ్రహ్మవిద్య ఉదయించగా, భయము లేని విధముగా స్వరూపమునందు నిలిచియుండును, దేనివలనైననూ భయపడడు, నేను ఏ మంచి పనిని చేయలేదు? అనే పశ్చాత్తాపము జ్ఞానిని వేధించదు అని చెప్తూ శ్రుతి అప్పుడు కర్మలు ఏమీ ఉండవు (కర్మల ఉపయోగము ఉండదు) అని నిరూపించబోతోంది. ఇందువలన, గడచిన కాలము (జన్మలు) నందు ప్రోగుచేయబడిన పాపమును క్షీణింపజేయుట ద్వారా కర్మలు జ్ఞానోదయము కొరకు సహకరించును అని స్పష్టమగుచున్నది. ఎందుకంటే, ఇదే విషయమును, కర్మచే మృత్యువును దాటివేసి విద్యచే అమృతత్వమును పొందును అనే ఉపనిషత్-మంత్రము కూడా చెప్తోంది. ఋతము, సత్యము మొదలైనవి వ్యర్థము కావని బోధించుటకై ముమ్మందుగా అవి ఉపదేశించబడినవి. ఈ అనువాకమునందైతే, సత్యము మొదలైనవి జ్ఞానము ఉదయించుటయే ప్రయోజనముగా గలవి గనుక తప్పక అనుష్ఠించదగ్గవి అనే నియమము కొరకై, ఉపదేశించబడుచున్నవి.

వేదమనూచ్యాచార్యోఽంతేవాసినమనుశాస్తి ॥

వేదమును బోధించి ఆచార్యుడు తరువాత శిష్యుని ఉద్దేశించి ఉపదేశిస్తున్నాడు.

వేదమ్ అనూచ్య అధ్యాప్య ఆచార్యః

వేదమును వల్లింపజేసి ఆచార్యుడు శిష్యుని అనుశాసిస్తున్నాడు. అను -

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అంతేవాసినం శిష్యమ్ **అనుశాస్తి** గ్రంథగ్రహణాద్ **అను** పశ్చాత్ **శాస్తి** తదర్థం గ్రాహయతి ఇతి అర్థః। అతః అవగమ్యతే అధీతవేదస్య ధర్మజిజ్ఞాసామ్ అకృత్వా గురుకులాత్ న సమావర్తితవ్యమ్ ఇతి। బుద్ధ్వా కర్మాణి కుర్వీత (ఆపస్తంబధర్మసూత్రములు, 2-21-5) ఇతి స్మృతేః చ॥

గ్రంథమును వల్లించిన పిదప, శాస్తి - దాని అర్థమును గ్రహింపజేస్తున్నాడు అని యర్థము. ఈ అనుశాసనవచనమువలన, వేదమును అధ్యయనము చేసిన సాధకుడు (అర్థజ్ఞానపూర్వకముగా) ధర్మజిజ్ఞాస (కర్మవిచారము) ను చేయకుండా గురుకులమునుండి వివాహము కొరకై ఇంటికి వెళ్లరాదు అని స్పష్టమగుచున్నది. (వేదార్థమును) తెలిసి కర్మలను ఆచరించాలి అనే స్మృతిని బట్టి కూడా ఇదే విషయము స్పష్టమగుచున్నది.

అవతారిక: కథమ్ అనుశాస్తి? ఇతి ఆహ ---

గురువు శిష్యుని ఏ ప్రకారముగా అనుశాసిస్తున్నాడు? అన్నచో శ్రుతి చెప్తోంది ---

సత్యం వద । ధర్మం చర । స్వాధ్యాయాన్మా ప్రమదః । ఆచార్యాయ ప్రియం ధనమాహృత్య ప్రజాతంతుం మా వ్యవచ్ఛేత్సీః । సత్యాన్న ప్రమదితవ్యమ్ । ధర్మాన్న ప్రమదితవ్యమ్ । కుశలాన్న ప్రమదితవ్యమ్ । భూత్యై న ప్రమదితవ్యమ్ । స్వాధ్యాయప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్ । దేవపితృకార్యాభ్యాం న ప్రమదితవ్యమ్ । మాతృదేవో భవ । పితృదేవో భవ । ఆచార్యదేవో భవ । అతిథిదేవో భవ ॥

సత్యమును పలుకుము. ధర్మమును అనుష్ఠించుము. వేదాధ్యయనమును విస్మరించకుము (ఉపేక్ష చేయకుము). ఆచార్యుని కొరకు ప్రియమైన ధనమును తీసుకువచ్చి ఇచ్చి, వంశమును విచ్ఛిన్నము కానీయకుము (సంతానమును కనుము). సత్యమునుండి తప్పిపోకుము. ధర్మమునుండి తప్పిపోకుము. శరీరరక్షణను ఉపేక్షించకుము. సంపద విషయమై (సంపదనిచ్చే కర్మల విషయమై) అసావధానుడవు కావద్దు. వేదాధ్యయనమునుండి, అధ్యాపనమునుండి తప్పిపోకుము. దేవతారాధన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నుండి, పితృకార్యములనుండి దూరము కావద్దు. తల్లియే దైవముగా గలవాడవు కమ్ము. తండ్రియే దైవముగా గలవాడవు కమ్ము. ఆచార్యుడే దైవముగా గలవాడవు కమ్ము. అతిథియే దైవముగా గలవాడవు కమ్ము.

సత్యం వద యథాప్రమాణావగతం వక్తవ్యం చ వద। తద్వత్ ధర్మం చర। ధర్మః ఇతి అనుష్ఠేయానాం సామాన్యవచనమ్, సత్యాదివిశేషనిర్దేశాత్। స్వాధ్యాయాద్ అధ్యయనాత్ మా ప్రమదః ప్రమాదం మా కార్షీః। ఆచార్యాయ ఆచార్యార్థం ప్రియమ్ ఇష్టం ధనమ్ ఆహృత్య ఆనీయ దత్త్వా విద్యానిష్క్రయార్థమ్, ఆచార్యేణ చ అనుజ్ఞాతః అనురూపాన్ దారాన్ ఆహృత్య ప్రజాతంతుం ప్రజాసంతానం మా వ్యవచ్ఛేత్సీః, ప్రజాసంతతేః విచ్ఛిత్తిః న కర్తవ్యా। అనుత్పద్యమానే అపి పుత్రే పుత్రకామ్యాదికర్మణా తదుత్పత్తౌ యత్నః కర్తవ్యః ఇతి అభిప్రాయః, ప్రజాప్రజనప్రజాతిత్రయ నిర్దేశసామర్థ్యాత్। అన్యథా

సత్యమును, అంటే సరిగ్గా (మిడిమిడిగా కాకుండా) తెలియబడి మరియు చెప్పదగిన (ఇతరులకు హితమును చేసే) మాటను చెప్పుము. అదే ప్రకారముగా ధర్మమునాచరింపుము. ధర్మమనగా సామాన్యముగా చేయదగిన పని. ఎందుకంటే, సత్యము, స్వాధ్యాయము మొదలైన విశేషధర్మములను శ్రుతి నిర్దేశిస్తూనే ఉంది. స్వాధ్యాయము, అంటే వేదాధ్యయనము, నుండి అశ్రద్ధచే దూరము కావద్దు (విస్మరించవద్దు). ఆచార్యుని కొరకు, చదువుకున్నదాని ఋణమును తీర్చుటకై, అభీష్టమైన ధనమును తెచ్చి ఇచ్చి, ఆచార్యునిచే అనుమతి ఈయబడినవాడవై, యోగ్యమైన భార్యను వివాహమాడి, వంశపరంపర తెగిపోకుండా చూచుకో. అంటే పిల్లలను కని, తల్లిదండ్రులు-పిల్లలు అనే వంశావళిని విచ్ఛిన్నము కానీయరాదు. పుత్రుడు కలుగకున్నచో పుత్రకామ్యేష్టి, చికిత్స మొదలైన కర్మతో ఆ పుత్రుడు కలిగే ప్రయత్నమును చేయవలెను అని అభిప్రాయము. శ్రుతి పిల్లలను, భార్యతో సుఖముగా కాపురము చేయుటను, మనమలు-మనుమరాండ్రను కలిగియుండుటను మూడింటిని పని కట్టుకుని చెప్పుటను బట్టి, ఆ వచనము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రజనః చ ఇతి ఏతద్ ఏకమ్ ఏవ అవక్ష్యత్।।

సత్యాత్ న ప్రమదితవ్యం ప్రమాదో న కర్తవ్యః। సత్యాత్ చ ప్రమదనమ్ అనృతప్రసంగః। ప్రమాదశబ్దసామర్థ్యాత్ విస్మృత్యా అపి అనృతం న వక్తవ్యమ్ ఇతి అర్థః। అన్యథా అసత్యవదనప్రతిషేధః ఏవ స్యాత్। ధర్మాత్ న ప్రమదితవ్యమ్। ధర్మశబ్దస్య అనుష్ఠేయవిశేషవిషయ త్వాద్ అననుష్ఠానం ప్రమాదః। సః న కర్తవ్యః, అనుష్ఠాతవ్యః ఏవ ధర్మః ఇతి యావత్। ఏవం కుశలాత్ ఆత్మరక్షణార్థాత్ కర్మణః న ప్రమదితవ్యమ్। భూతిః విభూతిః, తస్యై భూత్యై భూత్యర్థాత్ మంగలార్థాత్ కర్మణః న ప్రమదితవ్యమ్। స్వాధ్యాయప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్। స్వాధ్యాయః అధ్యయనం ప్రవచనమ్ అధ్యాపనమ్, తాభ్యాం న ప్రమదితవ్యమ్। తే హి

యొక్క సామర్థ్యముచే పిల్లలను తప్పక కనవలెనని స్పష్టమగుచున్నది. అట్లు గానిచో, భార్యతో కాపురము చేయుట అనే ఒక్క విషయమును మాత్రమే శ్రుతి చెప్పి ఉండెడిది.

సత్యమునుండి జారిపోకుము (సత్యము యెడల అజాగ్రత్త వద్దు). సత్యమునుండి జారిపోవుట యనగా అసత్యమును పలుకుట. ప్రమాదము (మరుపు) అనే పదమును ప్రయోగించుటను బట్టి, మరుపుచేనైననూ అసత్యమును పలుకరాదు అని తేలినది. అట్లు గానిచో, అసత్యమును పలుకరాదు అని మాత్రమే శ్రుతి చెప్పి యుండెడిది. ధర్మమునుండి (యెడల) అజాగ్రత్త ఉండరాదు. ధర్మము అనగా మనము అనుష్ఠించవలసిన ఒక విశిష్టమైన కర్మ గనుక, దానిని అనుష్ఠించకపోవుటయే ప్రమాదము అగును. అట్టి అశ్రద్ధను చేయరాదు, అంటే ధర్మమును అనుష్ఠించియే తీరాలి అని యర్థము. కుశలమునుండి, అనగా తనను తాను రక్షించుకునే కర్మయెడల, అజాగ్రత్త ఉండరాదు. తన సంక్షేమము కొరకు, అంటే తనకు కల్యాణమును కలిగించే కర్మ యెడల, అజాగ్రత్త ఉండరాదు. స్వాధ్యాయప్రవచనములనుండి జారిపోరాదు. స్వాధ్యాయమనగా వేదమును అధ్యయనము చేయుట; ప్రవచనమనగా ఇతరులకు నేర్పుట. ఆ రెండింటియెడల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నియమేన కర్తవ్యే ఇతి అర్థః। తథా **దేవపితృకార్యాభ్యాం** న ప్రమదితవ్యమ్, దైవపిత్ర్యే కర్మణీ కర్తవ్యే। **మాతృదేవః** మాతా దేవో యస్య సః, త్వం మాతృదేవో భవ స్యాః। ఏవం **పితృదేవః** **ఆచార్యదేవః అతిథిదేవో భవ**। దేవతావద్ ఉపాస్యాః ఏతే ఇతి అర్థః॥

అశ్రద్ధ పనికిరాదు. అంటే వాటిని నియమముగా చేసి తీరాలి అని యర్థము. అదే ప్రకారముగా దేవపూజనుండి, పితృకార్యములనుండి ప్రక్కకు పోరాదు; అంటే దేవపూజ, పితృకార్యము అనే కర్మలు తప్పక చేయదగినవి. మాతృదేవుడవు, అంటే తల్లియే దైవముగా గలవాడవు, కమ్ము. ఇదే ప్రకారముగా పితృదేవుడవు, ఆచార్యదేవుడవు, అతిథిదేవుడవు కమ్ము. అంటే వీరిని దేవతలను వలె ఉపాసించ (సేవించ) వలెను అని యర్థము.

యాన్యనవద్యాని కర్మాణి । తాని సేవితవ్యాని । నో ఇతరాణి ।
యాన్యస్మాకగ్ం సుచరితాని । తాని త్వయోపాస్యాని । నో
ఇతరాణి । యే కే చాస్మచ్ఛ్రేయాగ్ంసో బ్రాహ్మణాః । తేషాం
త్వయాఽఽసనేన ప్రశ్వసితవ్యమ్ । శ్రద్ధయా దేయమ్ ।
అశ్రద్ధయాఽదేయమ్ । శ్రియా దేయమ్ । హ్రియా దేయమ్ ।
భియా దేయమ్ । సంవిదా దేయమ్ ॥

దోషము లేని కర్మలేవి గలవో వాటిని అనుష్ఠించవలెను. ఇతర (దోషయుక్తములైన) కర్మలను చేయరాదు. మా (ఆచార్యులయొక్క) మంచి నడవడులేవైతే గలవో, అవి నీచే తప్పనిసరిగా చేయబడవలెను. ఇతరకర్మలను (మేము చేసిన తప్పులను) నీవు చేయరాదు. మాకంటె గొప్పవారైన వేదవేత్తలు ఎవరైతే గలరో, వారికి నీవు ఆసనముచే శ్రమను తొలగించవలెను. లేదా, మాకంటె గొప్పవారైన వేదవేత్తలు ఎవరైతే గలరో, వారు గోష్ఠి చేస్తూ ఉంటే నీవు గట్టిగా గాలిని కూడ పీల్చరాదు (అంటే నిశ్శబ్దముగా ఉండి వినవలెను అని యర్థము). శ్రద్ధతో ఈయవలెను. శ్రద్ధ లేకుండా ఈయరాదు. సంపదతో (తన సంపదకు తగ్గట్లుగా) ఈయవలెను. (నేను ఇచ్చేది ఎంత?) అనే లజ్జా (వినయ) భావముతో ఈయవలెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(ఈయకుంటే దోషము అనే) భయముతో ఈయవలెను. మిత్రుడు చేయదగిన ఉపకారము నిమిత్తముగా ఈయవలెను.

యాని అపి చ అన్యాని అనవద్యాని అనిందితాని శిష్టాచారలక్షణాని కర్మాణి, తాని సేవితవ్యాని కర్తవ్యాని త్వయా। నో న అకర్తవ్యాని ఇతరాణి సావద్యాని శిష్టకృతాని అపి। యాని అస్మాకమ్ ఆచార్యాణాం సుచరితాని శోభనచరితాని ఆమ్నాయాద్యవిరుద్ధాని, తాని ఏవ త్వయా ఉపాస్యాని, నియమేన కర్తవ్యాని ఇత్యేతత్। నో న ఇతరాణి విపరీతాని ఆచార్యకృతాని అపి। యే కే చ అవిశేషితాః ఆచార్యత్వాదిధర్మైః అస్మత్ అస్మత్తః శ్రేయాంసః ప్రశస్యతరాః, తే చ బ్రాహ్మణాః, న క్షత్రియాదయః, తేషామ్ ఆసనేన ఆసనదానాదినా త్వయా ప్రశ్వసితవ్యమ్। ప్రశ్వసనం ప్రశ్వాసః శ్రమాపనయః। తేషాం శ్రమః త్వయా అపనేతవ్యః ఇతి అర్థః। తేషాం వా ఆసనే గోష్ఠీనిమిత్తే సముదితే, న

ఇంకా ఏవైతే ఇతరములైన కర్మలు -- దోషము లేనివి, నిందించబడనివి, శిష్టుల నడవడిచే నిర్దేశించబడేవి -- గలవో, అట్టి కర్మలు నీచే సేవించ (అనుష్ఠించ) దగినవి. ఇతరములైన కర్మలు, దోషముతో కూడినవి, శిష్టులచే ఆచరించబడినవే అయినప్పటికీ, నీచే చేయదగినవి కావు. ఆచార్యులమగు మాయొక్క, శాస్త్రమునకు శిష్టుల ఆచరణమునకు విరుద్ధము కాని, మంచి ఆచరణలు ఏవి గలవో, అవి మాత్రమే నీచే ఉపాసించబడవలెను, అంటే నీచే తప్పనిసరిగా చేయబడవలెనని యర్థము. ఇతరములు, అంటే పైన చెప్పినదానికి విరుద్ధములైన ఆచరణలు, ఆచార్యులచే చేయబడినవే అయినప్పటికీ, నీచే ఆచరించబడరాదు. ఎవరైనా సరే -- ఫలానా వారు అనేది లేదు -- ఆచార్యత్వము, సదాచారము మొదలైన ధర్మములచే మాకంటె కొనియాడదగినవారో, అట్టి వేదవేత్తలు గలరో, వారికి నీవు ఆసనము మొదలగు వాటిని ఇచ్చుట ద్వారా (ఆసనేన) ప్రశ్వాసమును చేయవలెను. ఈ మర్యాద క్షత్రియులు (రాజ్యాధికారము గలవారు) మొదలగువారికి వర్తించదు. ప్రశ్వాసమనగా శ్రమను పోగొట్టుట. వారి శ్రమ నీచే నివారణ చేయబడవలెనని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రశ్వసితవ్యం ప్రశ్వాసః అపి న కర్తవ్యః। కేవలం తదుక్తసారగ్రాహిణా భవితవ్యమ్॥

యర్థము. లేదా (ఆసనే న), ప్రశ్వాసమనగా గాలిని పీల్చుట. ఆ పెద్దలు శాస్త్రచర్చ నిమిత్తమై ఒకచో చేరినప్పుడు (ఆసనే), గాలి పీల్చేటంతటి శబ్దమును కూడ చేయరాదు (న). కేవలము వారి మాటల సారమును గ్రహిస్తూ నిశ్శబ్దముగా ఉండాలి.

కించ, యత్ కించిద్ దేయమ్, తత్ శ్రద్ధయా ఏవ దాతవ్యమ్। అశ్రద్ధయా అదేయం న దాతవ్యమ్। శ్రియా విభూత్యా దేయం దాతవ్యమ్। హ్రియా లజ్జయా చ దేయమ్। భియా భీత్యా చ దేయమ్, సంవిదా చ। సంవిత్ మిత్రాదికార్యమ్॥

ఇంతేగాక, ఈయదగినది ఏదైననూ గలదో, దానిని శ్రద్ధతో మాత్రమే ఈయవలెను. శ్రద్ధ లేకుండా ఈయరాదు. సంపదతో (సంపదకు తగ్గట్లుగా) ఈయవలెను. సిగ్గు (నేను ఇచ్చేది ఏమున్నది? అనే వినయము) తో కూడ ఈయవలెను. (ఈయకపోతే ఉత్తరగతి ఉండదు) అనే భయముతో ఈయవలెను. సంవిత్ - మైత్రీ; (మిత్రులు, బంధువులు మొదలగువారి పని అనే) సద్భావముతో ఈయవలెను.

అథ యది తే కర్మవిచికిత్సా వా వృత్తవిచికిత్సా వా స్యాత్ । యే
తత్ర బ్రాహ్మణాస్సంమర్శినః । యుక్తా ఆయుక్తాః । అలూక్షా
ధర్మకామాస్స్యుః । యథా తే తత్ర వర్తేరన్ । తథా తత్ర
వర్తేథాః । అథాభ్యాఖ్యాతేషు । యే తత్ర బ్రాహ్మణాస్సంమ
ర్శినః । యుక్తా ఆయుక్తాః । అలూక్షా ధర్మకామాస్స్యుః । యథా
తే తేషు వర్తేరన్ । తథా తేషు వర్తేథాః । ఏష ఆదేశః । ఏష
ఉపదేశః । ఏషా వేదోపనిషత్ । ఏతదనుశాసనమ్ ।
ఏవముపాసితవ్యమ్ । ఏవము చైతదుపాస్యమ్ ॥ 11

తరువాత నీకు కర్మవిషయమై సందేహము కలిగినచో, లేదా నడవడి గురించి సందేహము కలిగినచో, అప్పుడు అక్కడ విచారశీలురైన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వేదవేత్తలు ఎవరు గలరో, ఆ కర్మ లేక ఆచరణ విషయమై పూర్తి తత్పరత గలవారో, ఇతరుల అదుపాజ్ఞలలో లేనివారో, క్రూరచిత్తము లేనివారో, ధర్మమునందు ప్రేమ గలవారో, వారు ఆ విషయమై ఏ ప్రకారముగా ప్రవర్తిస్తారో, నీవు ఆ విషయమై ఆ ప్రకారముగా ప్రవర్తించుము. తరువాత ఇతరులచే వ్రేలెత్తి చూపబడిన విషయములయందు, అప్పుడు అక్కడ విచారశీలురైన వేదవేత్తలు ఎవరు గలరో, ఆచరణ విషయమై పూర్తి తత్పరత గలవారో, ఇతరుల అదుపాజ్ఞలలో లేనివారో, క్రూరచిత్తము లేనివారో, ధర్మమునందు ప్రేమ గలవారో, వారు ఆ (సందిగ్ధ) విషయములయందు ఏ ప్రకారముగా ప్రవర్తిస్తారో, నీవు ఆ విషయమై ఆ ప్రకారముగా ప్రవర్తించుము. ఇది విధి, ఇది ఉపదేశము, ఇది వేదముయొక్క రహస్యము, ఇది ఈశ్వరాజ్ఞ. ఈ ప్రకారముగా ఉపాసించబడవలెను. ఇది ఈ ప్రకారముగానే ఉపాసించబడవలెను.

అథ ఏవం వర్తమానస్య యది కదాచిత్ తే తవ శ్రౌతే స్మార్తే వా కర్మణి, వృత్తే వా ఆచారలక్షణే, విచికిత్సా సంశయః స్యాద్, యే తత్ర తస్మిన్ దేశే కాలే వా బ్రాహ్మణాః, తత్ర కర్మాదౌ యుక్తాః ఇతి వ్యవహితేన సంబంధః కర్తవ్యః। సంమర్శినః విచారక్షమాః, యుక్తాః అభియుక్తాః కర్మణి వృత్తే వా। ఆయుక్తాః అపరప్రయుక్తాః। అలూక్షాః అరూక్షాః అక్రూరమతయః। ధర్మకామాః అదృష్టార్థినః

అథ - తరువాత, అంటే ఈ విధముగా జీవనయాత్ర సాగిస్తున్న, నీకు ఎప్పుడైననూ శ్రుతివిహితమైన, లేదా స్మృతివిహితమైన కర్మ విషయమునందు, లేదా నడవడి విషయమునందు, సంశయము కలిగినట్లైతే. అచ్చోట ఆ కాలమునందు ఏ వేదవేత్తలు గలరో. తత్ర - ఆ కర్మ మొదలైన విషయమునందు, అనే పదమును దూరముగానున్న యుక్తాః తో అన్వయించాలి. సంమర్శినః - విచారము చేసే దక్షత గలవారు. కర్మవిషయమునందు గాని, నడవడి విషయమునందు గాని అభియుక్తులు (తత్పరులు); ఆయుక్తాః అంటే అయుక్తులు, అంటే ఇతరులచే నియోగించబడేవారు కారు, అంటే స్వతంత్రులు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అకామహతాః ఇత్యేతత్ స్యుః భవేయుః। తే యథా యేన ప్రకారేణ బ్రాహ్మణాః తత్ర తస్మిన్ కర్మణి వృత్తే వా వర్తేరన్। తథా త్వమ్ అపి వర్తేథాః। అథ అభ్యాఖ్యాతేషు, అభ్యాఖ్యాతాః అభ్యు క్తాః దోషేణ సందిహ్యమానేన సంయోజితాః కేనచిత్, తేషు చ యథోక్తం సర్వమ్ ఉపనయేత్। యే తత్ర ఇత్యాది సమానమ్।।

అలూక్షాః - క్రూరబుద్ధి లేనివారు[1]. ధర్మ కాములు, అంటే కర్మకు వెంటనే కలిగే ధనభోగములయందు కాకుండా, మనకు తెలియకుండా భవిష్యత్తులో కలుగ బోయే ఫలమును మాత్రమే నమ్ముకున్న వారు, అంటే కామనలచే కలుషితమైన ప్రవృత్తి గలవారు కాదు అని యర్థము. ఆ బ్రాహ్మణులు ఆ కర్మవిషయములో గాని, నడవడి విషయములో గాని ఏ ప్రకారముగా ప్రవర్తిల్లెదరో, అదే ప్రకార ముగా నీవు కూడ ప్రవర్తిల్లుము. తరు వాత అభ్యాఖ్యాతుల విషయమై, అంటే ఒకనిచే దోషము ఆరోపించబడి తప్పు చేసినారేమో అని సందేహించబడే వ్యక్తుల విషయమై కూడా, పైన చెప్పిన సర్వమును అనుసరించి నడవడిని నిర్ణయించుకోవాలి. యే తత్ర -- అనేది పైన చెప్పినట్లే.

ఏషః ఆదేశః విధిః। ఏషః ఉపదేశః పుత్రాదిభ్యః పిత్రాదీనామ్। ఏషా వేదోపనిషత్ వేదరహస్యం వేదార్థః ఇత్యేతత్। ఏతద్ అనుశాసనమ్ ఈశ్వరవచనమ్, ఆదేశవాచ్యస్య విధేః

ఇది (సత్యం వద తో మొదలిడి) ఆదేశము అంటే విధి. ఇది పుత్రుడు, శిష్యుడు మొదలగువారి కొరకు తండ్రి, గురువు మొదలగువారల ఉపదేశము. ఇది వేదముయొక్క రహస్యము, అంటే తాత్పర్యము అని యర్థము. ఇది అనుశా సనము. ఆదేశశబ్దమునకు అర్థము విధి. అట్టి విధి చెప్పబడినది గనుక అనుశాస

[1] రలయోః అభేదః.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉక్తత్వాత్। సర్వేషాం వా ప్రమాణభూతానామ్ అనుశాసనమ్ ఏతత్। యస్మాద్ ఏవం తస్మాత్ ఏవం యథోక్తం సర్వమ్ ఉపాసితవ్యం కర్తవ్యమ్। ఏవమ్ ఉ చ ఏతద్ ఉపాస్యమ్ ఉపాస్యమ్ ఏవ చ ఏతత్, న అనుపాస్యమ్ ఇతి ఆదరార్థం పునః వచనమ్।।

నము[1] అంటే ఈశ్వరుని వచనము. లేదా ఇది ప్రమాణభూతు(తము)లైన సర్వుల (సకలశాస్త్రముల) వచనము. ఇది ఈ ప్రకారముగా (ఈశ్వరాజ్ఞ యై) ఉన్నది గనుక, పైన చెప్పిన సర్వమును ఈ ప్రకారముగా అనుష్ఠించవలెను. ఇది ఈ ప్రకారముగా మాత్రమే ఉపాసించబడవలెను. అంతేగాని, అనుష్ఠించుటను మానివేయరాదు అని శ్రుతి ఆదరము కొరకు మరల చెప్పినది.

విద్యాకర్మల విచారము

అత్ర ఏతత్ చింత్యతే విద్యాకర్మణోః వివేకార్థమ్। కిం కర్మభ్యః ఏవ కేవలేభ్యః పరం శ్రేయః? ఉత విద్యాసవ్యపేక్షేభ్యః? ఆహోస్విద్ విద్యాకర్మభ్యాం సంహతాభ్యామ్? విద్యయా వా కర్మాపేక్షయా? ఉత కేవలయా ఏవ విద్యయా? ఇతి।।

ఈ సందర్భమునందు విద్య-కర్మల తేడా తెలియుట కొరకు ఈ ప్రకారముగా విచారము చేయబడుచున్నది. కేవల (విద్య తోడు లేని) కర్మల వలన మాత్రమే సర్వోత్తమమైన శ్రేయస్సు (మోక్షము) కలుగునా? లేక విద్య (బ్రహ్మజ్ఞానము) తోడు గల కర్మలవలనా[2]? లేదా విద్య మరియు కర్మల కలయిక వలన మోక్షము కలుగునా? లేదా కర్మయొక్క తోడు గల విద్యచే కలుగునా? లేక కేవల (కర్మాపేక్ష లేని) విద్యచే మోక్షము కలుగునా? అని విచారించవలెను.

పూర్వపక్షము: తత్ర కేవలేభ్యః కర్మభ్యః ఏవ

[1] అనుశాసనము అంటే మరల విధి అని అర్థమును చెప్పరాదు. కావున వచనము అని అర్థము.

[2] కర్మ ప్రధానము, విద్య అప్రధానము అని రెండవ పక్షము. కర్మ, విద్యలకు సమప్రాధాన్యము తరువాతి పక్షము. కర్మ అప్రధానము, విద్య ప్రధానము అనేది ఆ తరువాతి పక్షము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్యాత్।
సమస్తవేదార్థజ్ఞానవతః కర్మాధికారాత్। వేదః కృత్స్నోఽధిగంతవ్యః సరహస్యో ద్విజన్మనా ఇతి స్మరణాత్ (మనుస్మృతి, 2-165)। అధిగమః చ సహ ఉపనిషదర్థేన ఆత్మజ్ఞానాదినా। విద్వాన్ యజతే (తైత్తిరీయ సంహితా, 3-2-1-1,2), విద్వాన్ యాజయతి (ఐతరేయ బ్రాహ్మణమ్, 4-4-3) ఇతి చ విదుషః ఏవ కర్మణి అధికారః ప్రదర్శ్యతే సర్వత్ర। జ్ఞాత్వాఽనుష్ఠానమ్ ఇతి చ। కృత్స్నః చ వేదః కర్మార్థః ఇతి హి మన్యంతే కేచిత్। కర్మభ్యః చేత్ పరం శ్రేయో న అవాప్యతే, వేదః అనర్థకః స్యాత్। న।।

సిద్ధాంతము: (సంగ్రహము) నిత్యత్వాత్ మోక్షస్య। (వివరణము) నిత్యో హి మోక్షః ఇష్యతే। కర్మకార్యస్య చ అనిత్యత్వం ప్రసిద్ధం లోకే। కర్మభ్యః చేత్ శ్రేయః

ఆ పక్షములయందు, మోక్షము కేవల కర్మల వలన కలుగును. ఏలయనగా, సకలమైన వేదముయొక్క అర్థము తెలిసిన వానికి కర్మలయందు యోగ్యత కలుగును. ఎందుకంటే, ఉపనయనసంస్కారమును పొందిన వ్యక్తి ఉపనిషత్తులతో కూడిన వేదమునంతనూ అధ్యయనము చేయవలెను అని స్మృతి చెప్తోంది. ఉపనిషత్తుల తాత్పర్యమగు ఆత్మజ్ఞానముతో కూడియే వేదాధ్యయనము అగును. తెలిసినవాడు యజ్ఞమును చేయుచున్నాడు, తెలిసినవాడు యజ్ఞమును చేయిస్తున్నాడు అంటూ అంతటా (వేదమునందు) తెలిసినవానికే కర్మలయందు అధికారము నిరూపించబడుచున్నది. తెలిసి అనుష్ఠించవలెను అని కూడ (స్మృతి) గలదు. కొందరైతే (కర్మమీమాంసకులు) వేదము మొత్తము కర్మయే తాత్పర్యముగా గలది అని భావిస్తున్నారు. కర్మలచే ఉత్తమమైన శ్రేయస్సు (మోక్షము) పొందబడనిచో, వేదము నిరర్థకమగును అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, మోక్షము నిత్యము (కాలాతీతము). ఎందుకంటే, మోక్షము నిత్యము అని స్వీకరించబడుచున్నది. కర్మలచే పుట్టించబడేది నిత్యము కాదు అని లోకమునందు ప్రసిద్ధము. మోక్షము కర్మలనుండి కలిగేదైతే అనిత్యము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనిత్యం స్యాత్। తత్ చ అనిష్టమ్। తద్యథేహ కర్మజితో లోకః క్షీయతే (ఛాందోగ్యోపనిషత్, 8-1-6) ఇతి న్యాయానుగృహీతశ్రుతి విరోధాత్॥

అగును. అది అంగీకారము కాదు[1]. ఏల యనగా ఆ విషయమునందు, ఏ విధము గానైతే ఈ లోకమునందు కర్మచే గెలువబడిన భోగము క్షీణించునో -- (ఇదే విధముగా పరలోకమునందు పుణ్యముచే సంపాదించబడిన భోగము క్షీణించును) అని యుక్తిచే కూడుకునియున్న శ్రుతికి విరోధము వచ్చిపడును.

పూర్వపక్షము:

కామ్యప్రతిషిద్ధయోః అనారంభాత్ ఆరబ్ధస్య చ కర్మణః ఉపభోగేన క్షయాత్ నిత్యానుష్ఠానాత్ చ ప్రత్యవాయానుత్పత్తేః జ్ఞాననిరపేక్షః ఏవ మోక్షః ఇతి చేత్, తత్ చ న॥

కామ్యకర్మలను మానివేస్తే కొత్త పుణ్యము రాదు. నిషిద్ధకర్మలను మాని వేస్తే కొత్త పాపము రాదు. ప్రారబ్ధ (ఫల మునీయ ఆరంభించిన) కర్మలు సుఖదుః ఖములను అనుభవించుటచే క్షీణమగును. నిత్యకర్మలను అనుష్ఠించుట వలన ప్రత్య వాయము కలుగదు. ఈ విధముగా జ్ఞాన ముయొక్క అపేక్ష లేకుండానే (ఆర భ్యము కాని, స్వరూపమునందు నిలి చియుండుట అనే) మోక్షము కలుగును అన్నట్లైతే, ఆ వాదము కూడ సరిగాదు.

సిద్ధాంతము:

శేషకర్మసంభవాత్ తన్నిమిత్తా శరీరాంతరోత్పత్తిః ప్రాప్నోతి ఇతి ప్రత్యుక్తమ్। కర్మశేషస్య చ నిత్యానుష్ఠానేన అవిరోధాత్ క్షయానుపపత్తిః ఇతి చ॥

ఇంకా (క్షయము కాకుండా) సంచిత కర్మ మిగిలి ఉంటుంది. ఆ మిగిలి ఉన్న కర్మ కారణముగా ఇంకో శరీరము కలు గును అని ఈ పక్షము నిరాకరించబడినది (5వ పేజీ). సంచితకర్మకు నిత్యకర్మాను ష్ఠానమునకు విరోధము లేదు గాన, నిత్య కర్మానుష్ఠానముచే సంచితకర్మ (దానియందలి పుణ్యభాగము) నశించుట

[1] ముక్తుడు కూడ మరల సంసారమును పొందును అని ప్రాప్తమగును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షము: యత్ చ ఉక్తం సమస్తవేదార్థ జ్ఞానవతః కర్మాధికారాద్ ఇత్యాది, తత్ చ న।।

సిద్ధాంతము: (సంగ్రహము) శ్రుతజ్ఞానవ్యతిరేకాద్ ఉపాసనస్య। (వివరణము) శ్రుతజ్ఞానమాత్రేణ హి కర్మణి అధిక్రియతే, న ఉపాసనమ్ అపేక్షతే। ఉపానసం చ శ్రుతజ్ఞానాద్ అర్థాంతరం విధీయతే మోక్షఫలమ్। (సంగ్రహము) అర్థాంతరప్రసిద్ధిః చ స్యాత్। (వివరణము) శ్రోతవ్యః ఇతి ఉక్త్వా తద్వ్యతిరేకేణ మంతవ్యో నిదిధ్యాసితవ్యః ఇతి యత్నాంతరవిధానాత్ మననినిదిధ్యాసనయోః ప్రసిద్ధం శ్రవణజ్ఞానాద్ అర్థాంతరత్వమ్।।

సంభవము కాదు అని కూడ నిరాకరించబడినది (5వ పేజీ).

సకల (ఉపనిషత్తులతో సహా) వేదముయొక్క అర్థముయొక్క జ్ఞానము గలవానికి కర్మలయందు అధికారము గలదు అంటూ కర్మల వలన మోక్షము అని చెప్పబడిన వాదము కూడ సరిగాదు.

ఏలయనగా, వేదమును గురువునుండి విని తెలుసుకుంటే కర్మకు సరిపడుతుంది. కాని మోక్షమునకు విని తెలుసుకున్నదాని (అర్థ జ్ఞానము) కంటె అధికముగా ఉపాసన (మననాదులు) కూడా ఆవశ్యకమౌతుంది. వేదమును విని (వల్లించి) తెలుసుకుంటే దానిచే వ్యక్తి కర్మయందు అధికారమును పొందుచున్నాడు. వేరే ఉపాసన[1]యొక్క అపేక్ష లేదు. కాని మోక్షము ఫలముగా గల ఉపాసన (మననాది) వల్లించి తెలుసు కున్నదానికంటె అధికముగా వేరే సాధ నగా (శ్రుతిచే) విధించబడుతోంది. మననా దులు విని తెలుసుకున్నదానికంటె వేరైన విషయములనేది ప్రసిద్ధమైనదియే. శ్రుతి ఆత్మను గురించి విని తెలుసుకొనవలెను అని చెప్పి, దానికంటె అదనముగా మన నము చేయాలి, నిదిధ్యాసనము చేయాలి అని వినుటకంటె ఇతరమైన ప్రయత్నము లను కూడ విధిస్తోంది గనుక, మననినిది

[1] ఉపాసన అనగా సగుణబ్రహ్మధ్యానము అని మాత్రమే కాదు. ఈ సందర్భములో పరబ్రహ్మయొక్క నిదిధ్యాసనము కూడా ఉపాసనయే.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షము: ఏవం తర్హి విద్యాసవ్యపేక్షేభ్యః కర్మభ్యః స్యాత్ మోక్షః। విద్యాసహితానాం చ కర్మణాం భవేత్ కార్యాంతరారంభసామర్థ్యమ్। యథా స్వతో మరణజ్వరాదికార్యారంభసమర్థానామ్ అపి విషదధ్యాదీనాం మంత్రశర్కరాదిసంయుక్తానాం కార్యాంతరారంభసామర్థ్యమ్, ఏవం విద్యాసహితైః కర్మభిః మోక్షః ఆరభ్యతే ఇతి చేత్, న॥

ధ్యాసనములు విని తెలుసుకునే దాని కంటె వేరు విషయములు అని ప్రసిద్ధమే.

ఇట్లైనచో, విద్య (అప్రధానము) యొక్క సహకారము గల కర్మల (ప్రధానము) వలన మోక్షము కలుగును. విద్యతో కూడియున్న కర్మలకైతే కొంగ్రొత్త ఫలము (నిత్యమైన మోక్షము) ను కలిగించే శక్తి కలుగును. ఏ ప్రకారముగానైతే స్వతహాగా మరణము, జ్వరము, రోగము ముదురుట మొదలైనవాటిని కలిగించే సామర్థ్యము గల విషము, పెరుగు మొదలైనవాటికి మంత్రము-చక్కెర మొదలైనవాటితో కలిపినప్పుడు వేరే ఫలితము (శరీరపుష్టి ఇత్యాది) ను కలిగించే సామర్థ్యము పుట్టునో, ఇదే ప్రకారముగా విద్యతో కూడిన కర్మలచే మోక్షము కలిగించబడును అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: ఆరభ్యస్య అనిత్యత్వాద్ ఇతి ఉక్తో దోషః॥

పుట్టించబడేది అనిత్యము అగును అనే దోషము ఇదివరలో (69 వ పేజీ) చెప్పబడినది.

పూర్వపక్షము: వచనాద్ (ఛాందోగ్యోపనిషత్, 8-15-1) ఆరభ్యః అపి నిత్యః ఏవ ఇతి చేత్, న॥

వేదము చెప్తోంది గాబట్టి (న చ పునరావర్తతే ఇత్యాది), పుట్టేది కూడా నిత్యమే యగును[1] అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము)

ఏలయనగా, వచనము తెలుపుడు

[1] బ్రహ్మలోకమును పొంది మరలి రాడు అంటే ఆరభ్యమైన లోకము నిత్యమే గదా!

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జ్ఞాపకత్వాద్ వచనస్య। (వివరణము) వచనం నామ యథాభూతస్య అర్థస్య జ్ఞాపకమ్, న అవిద్యమానస్య కర్తృ। న హి వచనశతేన అపి నిత్యమ్ ఆరభ్యతే, ఆరబ్ధం వా అవినాశి భవేత్। ఏతేన విద్యాకర్మణోః సంహతయోః మోక్షారంభకత్వం ప్రత్యుక్తమ్॥

పూర్వపక్షము: విద్యాకర్మణీ మోక్షప్రతిబంధహేతునివర్తకే ఇతి చేత్ న॥

సిద్ధాంతము: (సంగ్రహము) కర్మణః ఫలాంతరదర్శనాత్। (వివరణము) ఉత్పత్తిసంస్కారవికారాప్తయో హి ఫలం కర్మణో దృశ్యతే। ఉత్పత్త్యాదిఫలవిపరీతః చ మోక్షః॥

పూర్వపక్షము: (సంగ్రహము) గతిశ్రుతేః ఆప్యః ఇతి చేత్।

జేసేది మాత్రమే. వస్తువును ఉన్నదానిని ఉన్నట్లుగా తెలిపేది వచనము అవుతుంది. వచనము లేనిదానిని పుట్టించదు. ఎందుకంటే, వంద వచనములు కలిసినా కూడా నిత్యము (ఆత్మస్వరూపము) పుట్టేది అవదు; లేదా వచనములను బట్టి పుట్టేది (ఘటాది) వినాశము లేనిది కాబోదు[1]. దీనిచే (అనిత్యత్వము వచ్చిపడుటచే) విద్య-కర్మ కలిసి మోక్షమును కలిగించును అనే వాదము నిరాకరించబడినది.

విద్య మరియు కర్మ కలిసి మోక్షమును అడ్డుకునే (అజ్ఞానాది) కారణములను తొలగిస్తాయి (ఆ విధంగా సముచ్చయము నిత్యసిద్ధమగు మోక్షమునకు హేతువు) అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, కర్మకు ఫలము ప్రతిబంధనివృత్తికంటె భిన్నముగా ఉండుట అనుభవమే. ఎందుకంటే, ఉత్పత్తి (పురోడాశమును చేయుట ఇత్యాది), సంస్కారము (వడ్లను దంచుట ఇత్యాది), వికారము (సోమలతనుండి రసము దీయుట ఇత్యాది), ఆప్తి (పితికి పాలను పొందుట ఇత్యాది) అనేవి కర్మకు ఫలము అగుట అనుభవములోనున్నది. మోక్షము ఉత్పత్తి మొదలైన ఫలములకంటె విరుద్ధమైనది

[1] న చ పునరావర్తతే అనే వచనమునకు ఆ కల్పమునందు పునరావృత్తి లేదు అని అర్థమును చెప్పాలి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సూర్యద్వారేణ తే విరజాః ప్రయాంతి (ముండకోపనిషత్, 1-2-11), తయోర్ధ్వమాయన్నమృతత్వమేతి (కఠోపనిషత్, 2-3-16) ఇత్యేవమాదిగతిశ్రుతిభ్యః ప్రాప్యో మోక్షః ఇతి చేత్, న।।

సిద్ధాంతము: (సంగ్రహము) సర్వగతత్వాత్ గంతృభిః చ అనన్యత్వాత్। (వివరణము) ఆకాశాదికారణత్వాత్ సర్వగతం బ్రహ్మ। బ్రహ్మవ్యతిరిక్తాః చ సర్వే విజ్ఞానాత్మానః। తేన న ఆప్యో మోక్షః। గంతుః అన్యద్ విభిన్నదేశం చ భవతి గంతవ్యమ్। న హి యేన ఏవ అవ్యతిరిక్తం యత్, తత్ తేన గమ్యతే। తదనన్యత్వప్రసిద్ధిః చ, తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్ (తైత్తిరీయోపనిషత్, 2-6); క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి (భగవద్గీతా, 13-2) ఇత్యేవమాదిశ్రుతిస్మృతిశతేభ్యః।।

(నిత్యసిద్ధము)[1].

గతిశ్రుతిని బట్టి మోక్షము ఆప్యము (ప్రయత్నము చేసి చేరుకోదగ్గది) అగును. వారు తొలగిన కల్మషములు గలవారై సూర్యుడు అనే ద్వారము గుండా పయనించెదరు, ఆ సుషుమ్నానాడి గుండా పైకి వచ్చి అమృతత్వమును పొందును ఇత్యాది శ్రుతులను బట్టి (యత్నముచే) మోక్షము పొందబడేది అంటే సరిగాదు.

ఏలయనగా, బ్రహ్మ సర్వవ్యాపకము మరియు (తనను) పొందేవారికంటె భిన్నము కానిది. ఆకాశము, వాయువు మొదలైనవాటికి కారణమైన బ్రహ్మ సర్వమును వ్యాపించియున్నది. విజ్ఞానస్వరూపులైన జీవులందరు బ్రహ్మకంటె వేరుగా లేనే లేరు. అందుచే మోక్షము (యత్నముచే) పొందబడేది కాదు. చేరుకోదగ్గది చేరుకునేవానికంటె ఇతరమైన మరియొక చోటు అగును. ఏదైతే ఎవనికంటె భిన్నముగా లేదో, అది వానిచే చేరుకోబడదు. జీవుడు బ్రహ్మకంటె వేరుగా లేడు అనే విషయము చాల ప్రసిద్ధమైనది. ఎందుకంటే, (పరమాత్మ) దానిని (జగత్తును) సృష్టించి తరువాత దానినే (జీవరూపముగా) ప్రవేశించెను; క్షేత్రజ్ఞుని కూడా నన్నుగనే తెలియుము అంటూ వందలాది

[1]మోక్షము పుట్టేది కాదు, మోక్షమునందు అతిశయమును తెచ్చుట సంభవము కాదు, మోక్షమునందు మార్పులు ఉండవు, మోక్షము చేరుకునేది కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షము: (సంగ్రహము) గత్యైశ్వర్యాదిశ్రుతివిరోధః ఇతి చేత్। (వివరణము) అథాపి స్యాద్ యది అప్రాప్యో మోక్షః, గతిశ్రుతీనామ్, స ఏకధా (ఛాందోగ్యోపనిషత్, 7-26-2), స యది పితృలోకకామో భవతి (8-2-1), స్త్రీభిర్వా యానైర్వా (8-12-3) ఇత్యాదిశ్రుతీనాం చ కోపః స్యాత్ ఇతి చేత్, న।।

సిద్ధాంతము: (సంగ్రహము) కార్యబ్రహ్మవిషయత్వాత్ తాసామ్। కార్యే హి బ్రహ్మణి స్త్ర్యాదయః స్యుః న కారణే। ఏకమేవాద్వితీయమ్ (6-2-1), యత్ర నాన్యత్పశ్యతి (7-24-1), తత్కేన కం పశ్యేత్ (బృహదారణ్యకోపనిషత్, 2-4-14) ఇత్యాదిశ్రుతిభ్యః। విరోధాత్ చ విద్యాకర్మణోః సముచ్చయానుపపత్తిః।

శ్రుతులు, స్మృతులు చెప్తున్నాయి.

కర్మలు మోక్షమునీయవు అన్నచో గతి, ఈశ్వరభావము మొదలగువాటిని కర్మఫలముగా చెప్పే శ్రుతులకు విరోధము వాటిల్లును. మోక్షము పయనించి చేరబడేది కాదు అన్నట్లైతే ఇదివరలో చెప్పిన గతిశ్రుతులకు విరోధము. మరియు ఆ జ్ఞాని ఒకడుగా అగును, ముగ్గురుగా అగును; ఆ జ్ఞాని పితృలోకమును కోరువాడైనచో (సంకల్పముచేతనే పొందును); యువతులతో లేదా వాహనములతో కూడి (ఆనందించును) మొదలైన శ్రుతులకు విరోధము కలుగును అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, ఆ శ్రుతులు కార్యబ్రహ్మకు చెందినవి. ఎందుకంటే, యువతులు, వాహనములు మొదలైనవి కార్యబ్రహ్మ (హిరణ్యగర్భుడు) యందు ఉంటాయే గాని, కారణబ్రహ్మయందు కాదు. ఏలయనగా -- ఒక్కటి, ఒక్కటి మాత్రమే, రెండవది లేనిది[1]; దేనియందైతే ఇతరమును చూచుటలేదో[2]; అప్పుడు (జ్ఞానము ఉదయించగా) దేనితో దేనిని చూచును? (చూడబడేది, చూచే సాధనము అంటూ ఏవీ ఆత్మకంటె భిన్నముగా లేవు) ఇత్యాదిగా శ్రుతులు చెప్తు

[1]సజాతీయ విజాతీయ స్వగత భేదములు లేనిది.
[2]ఇతరుడు ఇతరమును చూచుట అనే ద్వైతము లేనిది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రవిలీనకర్త్రాదికారకవిశేషతత్త్వవిషయా హి విద్యా తద్విపరీతకారకసాధ్యేన కర్మణా విరుధ్యతే। న హి ఏకం వస్తు పరమార్థతః కర్తృత్వాదివిశేషవత్ తచ్ఛూన్యం చ ఇతి ఉభయథా ద్రష్టుం శక్యతే। అవశ్యం హి అన్యతరత్ మిథ్యా స్యాత్॥

అన్యతరస్య చ మిథ్యాత్వప్రసంగే యుక్తం యత్ స్వాభావికాజ్ఞానవిషయస్య ద్వైతస్య మిథ్యాత్వమ్। యత్ర హి ద్వైతమివ భవతి (బృహదారణ్యకోపనిషత్, 2-4-14), మృత్యోస్స మృత్యుమాప్నోతి (4-4-19), అథ యత్రాన్యత్పశ్యతి తదల్పమ్ (ఛాందోగ్యోపనిషత్, 7-24-1), అన్యోఽసావన్యోఽహమస్మీతి న స వేద (బృహదారణ్యకోపనిషత్, 1-4-10), ఉదరమంతరం కురుతే, అథ తస్య భయం

న్నాయి. విద్య-కర్మలు పరస్పరవిరుద్ధములు గనుక కూడా వాటి సముచ్చయము సంభవము కాదు[1]. ఏలయనగా, ఏ తత్త్వమునందైతే కర్త-కర్మ మొదలైన వేర్వేరు కారకములు విలీన (బాధిత) మౌతాయో, అట్టి (నిర్విశేష) తత్త్వము (నిర్గుణబ్రహ్మ) విషయముగా గల విద్యకు, దానికి విరుద్ధముగా విలీనము (బాధితము) కాని కారకములచే నిష్పన్నము చేయబడే కర్మతో విరోధము గలదు. ఎందుకంటే, ఒకే వస్తువును పరమార్థముగా కర్తృత్వము మొదలగు తేడాలు గలదిగా, అట్టి తేడాలు లేనిదిగా, రెండు ప్రకారములుగా కూడ చూచుట సంభవము కాదు. ఎందుకంటే, ఆ రెండింటిలో ఒకటి నిశ్చితముగా మిథ్య యగును.

వాటిలో ఒకటి మిథ్యయగును అని ప్రసక్తమైనప్పుడు, ఏదైతే స్వతహాగా ఉండే అజ్ఞానము గలదో దానికి విషయమగు ద్వైతము మిథ్యయగుట యుక్తియుక్తముగానుండును. ఏలయనగా -- ఏ కాలమునందైతే ద్వైతమా యన్నట్లు[2] ఉండునో; (ఎవడైతే అనేకమాయన్నట్లు దర్శించునో) అట్టివాడు మృత్యువునుండి మృత్యువును పొందును; ఏకత్వమునకు విరుద్ధముగా ఏ కాలమునందైతే ఇతర

[1] విద్యాశబ్దమునకు ఉపాసన అర్థమైనచో కర్మలతో సముచ్చయము సంభవమే.
[2] ఇవ శబ్దము మిథ్యాత్వమును బోధిస్తుంది, సాదృశ్యమును కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భవతి (తైత్తిరీయోపనిషత్, 2-7) ఇత్యాదిశ్రుతిశతేభ్యః। సత్యత్వం చ ఏకత్వస్య, ఏకధైవానుద్రష్టవ్యమ్ (బృహదారణ్యకోపనిషత్, 4-4-20), ఏకమేవాద్వితీయమ్ (ఛాందోగ్యోపనిషత్, 6-2-1), బ్రహ్మైవేదం సర్వమ్ (నృసింహోత్తరతాపిన్యుపనిషత్, 7), ఆత్మైవేదం సర్వమ్ (7-25-2) ఇత్యాదిశ్రుతిశతేభ్యః। న చ సంప్రదానాదికారకభేదాదర్శనే కర్మ ఉపపద్యతే। అన్యత్వదర్శనాపవాదః చ విద్యావిషయే సహస్రశః శ్రూయతే। అతో విరోధో విద్యాకర్మణోః। అతః చ సముచ్చయానుపపత్తిః। తత్ర యద్ ఉక్తం సంహతాభ్యాం విద్యాకర్మభ్యాం మోక్షః ఇతి అనుపపన్నం తత్।।

మును చూచునో, అది అల్పము (వినాశి) అగును; ఈ దేవత వేరు, నేను వేరు అని తలచేవాడు తెలిసినవాడు కాదు; అల్పమైన భేదమునైననూ ఎప్పుడైతే దర్శించునో అప్పుడు ఆతనికి భయము కలుగును ఇత్యాదిగా వందలాది శ్రుతులు చెప్తున్నాయి. మరియు -- శాస్త్రాచార్యోపదేశమునను సరించి ఒక్కటే అనే ప్రకారముగా దర్శించవలెను; సత్ ఒక్కటి, ఒక్కటి మాత్రమే, రెండవది లేనిది; ఈ సర్వము బ్రహ్మ మాత్రమే; ఈ సర్వము ఆత్మ మాత్రమే అంటూ వందలాది శ్రుతులు ఒక్కటియే సత్యము అని చెప్తున్నాయి. సంప్రదానము (దేవత), కర్త మొదలైన కారకముల భేదమును స్వీకరించకుండా కర్మ సంభవము కాదు. విద్యచే తెలియబడే బ్రహ్మయందు ఇతరము యొక్క దర్శనమును తిరస్కరించే వచనములు వేలాదిగా శ్రుతులయందు ఉన్నవి. ఇందువలన, విద్య-కర్మలు పరస్పరవిరుద్ధములు. ఇందువలన కూడా జ్ఞానకర్మసముచ్చయము సంభవము కాదు. అది యట్లుండగా, జత గూడిన జ్ఞానకర్మల వలన మోక్షము కలుగునని ఏది చెప్పబడినదో, అది యుక్తియుక్తము కాదు.

<u>పూర్వపక్షము:</u> (సంగ్రహము) విహితత్వాత్ కర్మణాం శ్రుతివిరోధః ఇతి చేత్। (వివరణము) యది

కర్మలు విధించబడినవి గనుక శ్రుతియందు విరోధము వచ్చి పడును. సర్పము-వెండి మొదలైన భ్రాంతిజ్ఞానములను నిరాకరించి త్రాడు-ముత్యపు చిప్ప మొద

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉపమృద్య కర్త్రాదికారకవిశేషమ్ ఆత్మైకత్వవిజ్ఞానం విధీయతే సర్పాదిభ్రాంతివిజ్ఞానోపమర్దకరజ్జ్వాదివిషయవిజ్ఞానవత్ తర్హి ప్రాప్తః కర్మవిధిశ్రుతీనాం నిర్విషయత్వాద్ విరోధః। విహితాని చ కర్మాణి। సః చ విరోధో న యుక్తః, ప్రమాణత్వాత్ శ్రుతీనామ్ ఇతి చేత్, న॥

లైన వస్తువు విషయముగా గల జ్ఞానమును బోధించినట్లుగా, కర్త-కరణము మొదలైన వేర్వేరు కారకములను త్రోసిపుచ్చి ఆత్మ ఒక్కటియే అనే జ్ఞానము విధించబడుచున్నది అన్నట్లైతే, కర్మలను విధించే శ్రుతులకు (సత్య)విషయము లేకుండా పోతుంది గనుక విరోధము వచ్చి పడును. కర్మలైతే విధించబడినవి. శ్రుతులు ప్రమాణము గనుక, అట్టి విరోధము యుక్తము కాదు అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము) పురుషార్థోపదేశపరత్వాత్ శ్రుతీనామ్। (వివరణము) విద్యోపదేశపరా తావత్ శ్రుతిః సంసారాత్ పురుషో మోక్షయితవ్యః ఇతి సంసారహేతోః అవిద్యాయాః విద్యయా నివృత్తిః కర్తవ్యా ఇతి విద్యాప్రకాశకత్వేన ప్రవృత్తా ఇతి న విరోధః॥

ఏలయనగా, శ్రుతుల తాత్పర్యము పురుషార్థము (జీవితలక్ష్యము, ఆత్మజ్ఞానము) ను ఉపదేశించుట. జ్ఞానమును ఉపదేశించుట తాత్పర్యముగా గల శ్రుతియైతే, మానవుడు సంసారము (బంధము) నుండి విడిపించబడవలెను అనియు, సంసారమునకు కారణమైన అవిద్యను విద్యచే నివారించవలెననియు, ఈ కారణముచే జ్ఞానమును ప్రకాశింపజేయుట ద్వారా ముందుకు సాగును. కాబట్టి విద్యాశ్రుతికి కర్మశ్రుతులతో విరోధము లేదు.

పూర్వపక్షము: ఏవమ్ అపి కర్త్రాదికారకసద్భావప్రతిపాదనపరం శాస్త్రం విరుధ్యతే ఏవ ఇతి చేత్, న॥

శ్రుతి ఈ ప్రకారముగా జ్ఞానమును ప్రకాశింపజేయుటకై ప్రవర్తిల్లుచున్నప్పటికీ, కర్త-కరణము మొదలైన కారకములను యథార్థములుగా ప్రతిపాదించే శ్రుతి (కర్మకాండ) విద్యను బోధించే శ్రుతులతో విరోధిస్తూనే ఉన్నది అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: యథాప్రాప్తమ్

జనులు భ్రాంతిచే కారకములు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏవ కారకాస్తిత్వమ్ ఉపాదాయ ఉపాత్తదురితక్షయార్థం కర్మాణి విదధత్ శాస్త్రం ముముక్షూణాం ఫలార్థినాం చ ఫలసాధనం న కారకాస్తిత్వే వ్యాప్రియతే। ఉపచితదురితప్రతిబంధస్య హి విద్యోత్పత్తిః న అవకల్పతే। తత్క్షయే చ విద్యోత్పత్తిః స్యాత్। తతః చ అవిద్యానివృత్తిః। తతః ఆత్యంతికః సంసారోపరమః॥

సత్యమని స్వీకరిస్తారు. (లోకసిద్ధమైన) ఆ స్వీకారమును ఆ విధముగానే అంది పుచ్చుకుని వేదము, మోక్షమును కోరువారలకు ప్రోగువడియున్న దురితములను క్షీణింపజేయుటకై (నిత్య)కర్మలను, ఫలములను కోరువారలకు ఫలమునిచ్చే కర్మను, విధిస్తోంది. వేదము కారకములు యథార్థములని నిరూపించుట అనే పనిని చేయుట లేదు[1]. ఎందుకంటే, ప్రోగువడి యున్న దురితములు ప్రతిబంధకములై ఉన్నవానికి ఆత్మజ్ఞానము ఉదయించుట సంభవము కాదు. ఆ దురితములు క్షీణించగా ఆత్మజ్ఞానము ఉదయించును. దాని వలన అవిద్య తొలగిపోవును. అందువలన, సంసారబంధము శాశ్వతముగా తొలగును.

అపి చ అనాత్మదర్శినో హి అనాత్మవిషయః కామః। కామయమానః చ కరోతి కర్మాణి। తతః తత్ఫలోపభోగాయ శరీరాద్యుపాదానలక్షణః సంసారః। తద్వ్యతిరేకేణ ఆత్మైకత్వదర్శినో విషయాభావాత్ కామానుపపత్తిః। ఆత్మని చ అనన్యత్వాత్

ఇంతేగాక, ఆత్మకంటె భిన్నమైనది సత్యమని భావించేవానికి అట్టి అనాత్మవిషయములపై కోరిక ఉండితీరును. కోరికలు గలవాడు కర్మలను చేయును. కర్మలను చేయుట వలన వాటి ఫలమును భోగించుట కొరకై శరీరమును పొందుట, మరల కోరికలు మొదలైన రూపములోనుండే సంసారము కలుగును. దానికి భిన్నముగా రెండవది లేని ఆత్మయే సత్యము అని దర్శించే జ్ఞానికి శబ్దాదివిషయములే యథార్థములు కాదు గనుక కోరికలు పుట్టనే

[1]శ్రుతి కర్మను విధించుట మాత్రమే గాక, కారకసత్యత్వమును కూడ బోధిస్తోంది అంటే వాక్యభేదము అనే దోషము వచ్చిపడును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కామానుపపత్తౌ స్వాత్మని అవస్థానం మోక్షః ఇత్యతః అపి విద్యాకర్మణోః విరోధః। విరోధాద్ ఏవ చ విద్యా న మోక్షం ప్రతి కర్మాణి అపేక్షతే। స్వాత్మలాభే తు పూర్వోపచితదురితప్రతి బంధాపనయనద్వారేణ విద్యాయాః హేతుత్వం ప్రతిపద్యంతే కర్మాణి నిత్యాని ఇత్యతః ఏవ అస్మిన్ ప్రకరణే ఉపన్యస్తాని కర్మాణి ఇతి అవోచామ। ఏవం చ అవిరోధః కర్మవిధిశ్రుతీనామ్। అతః కేవలాయాః ఏవ విద్యాయాః పరం శ్రేయః ఇతి సిద్ధమ్॥

పుట్టవు. ఆత్మకంటె ఇతరము (కోరదగ్గది) ఏదీ లేదు గనుక కోరికలు సంభవమే కానప్పుడు తన స్వరూపమునందు నిలిచియుండుట అనే మోక్షము కలుగును. ఇందువలన, ఆత్మజ్ఞానమునకు కర్మలకు చుక్కెదురు. ఇట్టి విరోధము ఉండుట వల ననే మోక్షమును కలిగించుటకై జ్ఞానము కర్మల సహకారమును అపేక్షించుట లేదు. కానైతే, ఆత్మజ్ఞానము ఉదయించాలంటే ఇదివరలో ప్రోగు పడియున్న దురితము లనే ఆటంకము పోవాలి. అట్టి ఆటంక మును తొలగించుట ద్వారా నిత్యకర్మలు ఆత్మజ్ఞానము తాను ఉదయించుటకు (సహకారి) కారణము అగుచున్నవి. ఇందు వలననే, ఈ జ్ఞానప్రకరణములో (నిత్యా) కర్మలు ప్రస్తావించబడినవి అని మేము చెప్పియున్నాము. ఈ ప్రకారముగా కర్మ లను విధించే శ్రుతులకు (విద్యాశ్రుతులతో) విరోధము లేనే లేదు. ఇందువలన, కేవల (కర్మాపేక్ష లేని) జ్ఞానము వలన మాత్రమే సర్వోత్కృష్టమైన శ్రేయస్సు (మోక్షము) కలుగును అని సిద్ధించినది.

<u>పూర్వపక్షము:</u> ఏవం తర్హి ఆశ్రమాంతరానుపపత్తిః కర్మనిమిత్తత్వాద్ విద్యోత్పత్తేః। గార్హస్థ్యే చ విహితాని కర్మాణి ఇతి ఐకాశ్రమ్యమ్ ఏవ। అతః చ యావజ్జీవాదిశ్రుతయః

అట్లైనచో, కర్మల కారణముగా జ్ఞానము ఉదయించును గనుక, (కర్మప్రధానమైన) గృహస్థాశ్రమమును తప్పించి ఇంకో ఆశ్రమమే సంభవము కాకుండును. కర్మలు గృహస్థాశ్రమమునందే విధించబడినవి గనుక ఒకే ఆశ్రమము ఉండాలి. ఇందువలన, జీవించి ఉన్నంతకాలము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనుకూలతరాః। న।।

సిద్ధాంతము: (సంగ్రహము)

కర్మానేకత్వాత్।

(వివరణము) న హి అగ్నిహోత్రాదీని ఏవ కర్మాణి। బ్రహ్మచర్యం తపః సత్యవచనం శమః దమః అహింసా ఇత్యేవమాదీని అపి కర్మాణి ఇతరాశ్రమప్రసిద్ధాని విద్యోత్పత్తౌ సాధకతమాని అసంకీర్ణాని విద్యంతే ధ్యానధారణాదిలక్షణాని చ। వక్ష్యతి చ -- తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ (3-2) ఇతి।

జన్మాంతరకృతకర్మభ్యః చ ప్రాగ్ అపి గార్హస్థ్యాద్ విద్యోత్పత్తిసంభవాత్।

కర్మార్థత్వాత్ చ గార్హస్థ్యప్రతిపత్తేః।

కర్మసాధ్యాయాం చ విద్యాయాం సత్యాం గార్హస్థ్యప్రతిపత్తిః అనర్థికా ఏవ। లోకార్థత్వాత్ చ పుత్రాదీనామ్।

పుత్రాదిసాధ్యేభ్యః చ అయం లోకః పితృలోకో

అగ్నిహోత్రాది కర్మలను చేస్తూనే ఉండాలి ఇత్యాది శ్రుతులు గార్హస్థ్యము ఒక్కటే ఆశ్రమము అనే నిశ్చయమునకు బాగా అనుకూలించును. ఇతర-ఆశ్రమములకు ఆ శ్రుతులు అంత అనుకూలము కాదు అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, కర్మలు అనేకముగా ఉన్నవి. ఎందుకంటే, కర్మలు అగ్నిహోత్రము మొదలైనవి మాత్రమే కాదు. బ్రహ్మచర్యము, తపస్సు, సత్యమును పలుకుట, అంతరింద్రియనిగ్రహము, బాహ్యేంద్రియ నిగ్రహము, అహింస, ధ్యానము, ధారణ, సమాధి ఇత్యాదిగా కూడా కర్మలు, మిగిలిన ఆశ్రమములలో ప్రసిద్ధములైనవి, ఆత్మజ్ఞానము ఉదయించుటలో చాల గొప్ప (అంతరంగ) సాధనములు, హింస మొదలైన దోషములు లేనివి, గలవు. ఇదే ఉపనిషత్తు, తపస్సుచే బ్రహ్మను తెలియ గోరుము అని చెప్పబోతోంది. ఒకప్పుడు ఒక వ్యక్తి గృహస్థుడు కాకముందే (బ్రహ్మచారియై ఉండగనే) పూర్వజన్మలయందు చేసిన కర్మలవలన ఆత్మజ్ఞానము ఉదయించుట సంభవమే. గృహస్థాశ్రమములోనికి అడుగు పెట్టేది కర్మల కొరకే గనుక అట్టివాడు (ముముక్షువు) -- కర్మలచే (దురితనివృత్తి ద్వారా) పొందదగిన విద్య ఉంటూండగా -- గృహస్థుడగుట నిరర్థకమే యగును. పైగా, గృహస్థులు లోకముల కొరకై పుత్రులు మొదలగువాటిని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దేవలోకః (చూడుడు: బృహదారణ్యకోపనిషత్, 1-5-16) ఇత్యేతేభ్యో వ్యావృత్తకామస్య నిత్యసిద్ధాత్మలోకదర్శినః కర్మణి ప్రయోజనమ్ అపశ్యతః కథం ప్రవృత్తిః ఉపపద్యతే?

ప్రతిపన్నగార్హ స్థ్యస్య అపి విద్యోత్పత్తౌ విద్యాపరిపాకాద్ విరక్తస్య కర్మసు ప్రయోజనమ్ అపశ్యతః కర్మభ్యో నివృత్తిః ఏవ స్యాత్। ప్రవ్రజిష్యన్వా అరేऽహమస్మాత్స్థానాదస్మి ఇత్యేవమాదిశ్రుతిలింగ దర్శనాత్ (బృహదారణ్యకో పనిషత్, 4-5-2)။

పూర్వపక్షము:

(సంగ్రహము) కర్మ ప్రతి శ్రుతేః యత్నాధిక్యదర్శనాద్ అయుక్తమ్ ఇతి చేత్।

(వివరణము) అగ్నిహోత్రాదికర్మ ప్రతి శ్రుతేః అధికో యత్నః। మహాన్ చ కర్మణి

పొందెదరు. గృహస్థులు పుత్రునిచే ఈ లోకమును, కర్మచే పితృలోకమును, ఉపాసనచే దేవలోకమును పొందగోరెదరు. ఈ లోకముల యెడల తొలగిపోయిన కామన కలవాడై నిత్యసిద్ధమగు ఆత్మ అనే లోకమును దర్శించువానికి కర్మయందు ప్రయోజనము కానరాదు. అట్టివాడు గృహ స్థుడై కర్మలను చేయుట ఎట్లు పొసగును?

గృహస్థాశ్రమమును స్వీకరించిన వ్యక్తికి కూడా విద్య ఉదయించగా కర్మల యందు ప్రయోజనము కానరాదు. అట్టి వాడు విద్య పరిపక్వమగుటచే విరక్తుడై కర్మలనుండి నిశ్చితముగా వెనుదిరుగును. ఏలయనగా, ఓ మైత్రేయీ! ఈ గృహస్థాశ్ర మమునుండి నేను సన్న్యసించబోతూ ఉన్నాను ఇత్యాది శ్రుతివచనమును బట్టి జ్ఞానియైన గృహస్థుడు కూడా కర్మలనుండి నివృత్తుడగునని స్పష్టమౌతోంది.

శ్రుతియొక్క ప్రయత్నము కర్మను గురించి చాల ఎక్కువగా ఉండుట మనకు తెలుస్తూనే ఉంది (అంటే శ్రుతితాత్పర్యము కర్మలయందు గలదు). కాబట్టి కర్మల నుండి నివృత్తి యుక్తము కాదు. అగ్నిహో త్రము, దర్శ మొదలగు కర్మలయెడల శ్రుతియొక్క యత్నము అధికము. మరియు కర్మయందు శ్రమ చాల యెక్కువ. ఎందుకంటే, అగ్నిహోత్రము, దర్శ మొదలైన కర్మలను నిర్వహించుటకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆయాసః।
అనేకసాధనసాధ్యత్వాద్ అగ్నిహోత్రాదీనామ్। తపోబ్రహ్మచర్యాదీనాం చ ఇతరాశ్రమకర్మణాం గార్హ స్థ్యే అపి సమానత్వాద్ అనన్య(అల్ప)సాధనాపేక్ష త్వాత్ చ ఇతరేషాం న యుక్తః తుల్యవద్ వికల్పః ఆశ్రమిభిః తస్య ఇతి చేత్, న॥

సిద్ధాంతము: (సంగ్రహము) జన్మాంతరకృతానుగ్రహాత్। (వివరణము) యద్ ఉక్తం కర్మణి శ్రుతేః అధికో యత్నః ఇత్యాది న అసౌ దోషః। యతో జన్మాంతరకృతమ్ అపి అగ్నిహోత్రాదిలక్షణం కర్మ బ్రహ్మచర్యాదిలక్షణం చ అనుగ్రాహకం భవతి విద్యోత్పత్తిం ప్రతి। యేన జన్మనా ఏవ విరక్తాః దృశ్యంతే కేచిత్। కేచిత్

అనేకములైన సాధనములు ఆవశ్యకమగును. తపస్సు, బ్రహ్మచర్యము, దమము మొదలైన ఇతర-ఆశ్రమములయందలి కర్మలు గృహస్థాశ్రమమునకు కూడ సమానమే (అగ్నిహోత్రాదులు అధికము) అగుట వలన, ఇతర-ఆశ్రమముల కర్మలకు ఇతర (విత్తము ఇత్యాది) సాధనముల అపేక్ష లేదు గనుక (అల్పమైన సాధనముల అపేక్ష మాత్రమే కలదు గనుక), గృహస్థుడు ఇతర-ఆశ్రమములవారితో సమానమేనా యన్నట్లుగా గృహస్థాశ్రమమునకు మిగిలిన ఆశ్రమములతో బాటు వికల్పమును చెప్పుట (బ్రహ్మచారి గృహస్థుడు, లేదా సన్న్యాసి కావచ్చును ఇత్యాది) తగదు అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, గడచిన జన్మలలో చేయబడిన కర్మల అనుగ్రహము (చిత్తపరిపాకము) ఒకనికి ఉండవచ్చును. శ్రుతికి కర్మయందు ప్రయత్నము అధికము ఇత్యాదిగా (కర్మనివృత్తి విషయమై, గృహసన్న్యాసములకు వికల్పము విషయమై) చెప్పబడిన దోషము దోషమే కాదు. ఏలయనగా, గడచిన జన్మలలో చేయబడిన అగ్నిహోత్రము, దర్శ మొదలైన కర్మలు, బ్రహ్మచర్యము, దమము మొదలైనవి కూడా, జ్ఞానోదయమును గురించి అనుగ్రహించేవి అగును. ఎందుకంటే, కొందరు పుట్టుకతోనే విరక్తులై యుండుట కనబడుతోంది. దీనికి భిన్నముగా కర్మలను చేస్తూ ఉన్న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తు కర్మసు ప్రవృత్తాః అవిరక్తాః విద్యావిద్వేషిణః। తస్మాద్ జన్మాంతరకృతసంస్కారేభ్యో విరక్తానామ్ ఆశ్రమాంతరప్రతిపత్తిః ఏవ ఇష్యతే।।

(సంగ్రహము)

కర్మఫలబాహుల్యాత్ చ। (వివరణము) పుత్రస్వర్గబ్రహ్మవర్చసాది లక్షణస్య కర్మఫలస్య అసంఖ్యేయత్వాత్ తత్ ప్రతి చ పురుషాణాం కామబాహుల్యాత్ తదర్థః శ్రుతేః అధికో యత్నః కర్మసు ఉపపద్యతే ఆశిషాం బాహుల్యదర్శనాద్ ఇదం మే స్యాద్ ఇదం మే స్యాద్ ఇతి। (సంగ్రహము) ఉపాయత్వాత్ చ। (వివరణము) ఉపాయభూతాని హి కర్మాణి విద్యాం ప్రతి ఇతి అవోచామ। ఉపాయే చ అధికో యత్నః కర్తవ్యః, న ఉపేయే।।

మరికొందరు విరక్తి లేకుండా జ్ఞానమును ద్వేషించుట కూడా కనబడుతుంది. కాబట్టి గడచిన జన్మలలో చేయబడిన కర్మలచే చిత్తసంస్కారముల వలన విరక్తులైన బ్రహ్మచారులు (కర్మప్రయోజనము సిద్ధించినది గనుక) గృహస్థులగుట మానివేసి నైష్ఠికులగుట, లేదా సన్న్యసించుట అంగీకారమే యగును.

కర్మలయందు శ్రుతియొక్క యత్నము అధికముగా ఉండుటకు కారణమేమనగా, కర్మఫలములు అనేకముగా ఉన్నాయి. సంతానము, స్వర్గము, బ్రహ్మవర్చస్సు, సంపదలు మొదలైన రూపములో ఉండే కర్మఫలములకు లెక్క లేదు. ఆ ఫలముల యెడల జనులకు కోరికలు చాల మెండు. ఇది నాకు కావాలి, ఇది నాకు కావాలి అంటూ జనులకు చాల కోరికలు ఉండును. ఆ కోరికలను నెరవేర్చుటకై శ్రుతి కర్మల విషయమై ఎక్కువ యత్నమును చేయును. కర్మలపై శ్రుతి యత్నము అధికమగుటకు ఇంకో హేతువు ఏమనగా కర్మలు ఉపాయము. ఎందుకంటే, జ్ఞానము గురించి కర్మలు (చిత్తసంస్కారము ద్వారా) ఉపాయములు అని చెప్పియున్నాము. అధికప్రయత్నమును చేయవలసినది ఉపాయము విషయములోనే; ఉపేయము (ఉపాయముతో పొందబడేది) విషయములో కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్ష: (సంగ్రహ) కర్మ నిమిత్తత్వాద్ విద్యాయాః యత్నాంతరానర్థక్యమ్ ఇతి చేత్। (వివరణ) కర్మభ్యః ఏవ పూర్వోపచితదురితప్రతిబంధక్షయాద్ విద్యా ఉత్పద్యతే చేత్ కర్మభ్యః పృథగ్ ఉపనిషచ్ఛ్రవణాది యత్నః అనర్థకః ఇతి చేత్, న।।

కర్మల కారణముగా ఆత్మజ్ఞానము ఉదయించే పక్షంలో కర్మలకంటె వేరుగా సాధన నిరర్థకము అన్నచో. గడచిన జన్మలయందు ప్రోగు చేయబడిన దురితములు అనే ఆటంకములు క్షీణించుట వలన జ్ఞానము ఉదయించునన్నట్లైతే, కర్మలకంటె వేరుగా ఉపనిషత్తులను వినుట, మననము ఇత్యాది ప్రయత్నము నిరర్థకము అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము) నియమాభావాత్। (వివరణము) న హి ప్రతిబంధక్షయాద్ ఏవ విద్యా ఉత్పద్యతే, న తు ఈశ్వరప్రసాదతపోధ్యానాద్యనుష్ఠానాత్ ఇతి నియమః అస్తి। అహింసాబ్రహ్మచర్యాదీనాం చ విద్యాం ప్రతి ఉపకారకత్వాత్, సాక్షాద్ ఏవ చ కారణత్వాత్ శ్రవణమనననిదిధ్యాసనానామ్। అతః సిద్ధాని ఆశ్రమాంతరాణి, సర్వేషాం చ అధికారో విద్యాయామ్। పరం శ్రేయః కేవలాయాః విద్యాయాః ఏవ ఇతి సిద్ధమ్।।

కర్మల వలన మాత్రమే జ్ఞానము ఉదయించుననే నియమము లేదు. ఎందుకంటే, ఆటంకములు (నిత్యకర్మానుష్ఠానము వలన) తొలగిపోయినంతనే ఆత్మజ్ఞానము ఉదయించునే గాని, ఈశ్వరుని అనుగ్రహము, తపస్సు, ధ్యానము, మననము మొదలైనవాటి వలనైతే కాదు అనే నియమము లేదు. ఏలయనగా అహింస, బ్రహ్మచర్యము, ఇంద్రియనిగ్రహము మొదలైనవి కూడా జ్ఞానోదయమునకు (అంతరంగములై) ఉపకరిస్తాయి. శ్రవణమనననిదిధ్యాసనములైతే ఆత్మజ్ఞానమునకు సాక్షాత్తుగా హేతువులు అవుతాయి. ఇందువలన, గృహాశ్రమముకంటె ఇతరములైన ఆశ్రమములు కూడ సిద్ధిస్తాయి. అన్ని ఆశ్రమములవారికి ఆత్మజ్ఞానమునందు యోగ్యత గలదు. సర్వోత్తమమైన శ్రేయస్సు (మోక్షము) కేవలము (కర్మాపేక్ష లేని) జ్ఞానము వలన మాత్రమే అని సిద్ధించినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి ఏకాదశోఽనువాకః॥

పదకొండవ అనువాకము ముగిసినది.

* * * * *

ద్వాదశోఽనువాకః

ఓమ్, శం నో మిత్రశ్శం వరుణః । శం నో భవత్వర్యమా । శం న ఇంద్రో బృహస్పతిః । శం నో విష్ణురురుక్రమః । నమో బ్రహ్మణే। నమస్తే వాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మావాదిషమ్ । ఋతమవాదిషమ్ । సత్యమవాదిషమ్ । తన్మామావీత్ । తద్వక్తారమావీత్ । ఆవీన్మామ్ । ఆవీద్వక్తారమ్ । ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః ॥ 12

ఓమ్, మిత్రుడు మాకు సుఖమును కలిగించువాడు అగుగాక! వరుణుడు మాకు సుఖమును కలిగించువాడు అగుగాక! సూర్యుడు మాకు సుఖమును కలిగించువాడు అగుగాక! ఇంద్రుడు, బృహస్పతి మాకు సుఖమును కలిగించువారు అగుదురు గాక! విస్తీర్ణమైన పాదముల సంచారము గల విష్ణుదేవత మాకు సుఖమును కలిగించువాడు అగుగాక! బ్రహ్మ కొరకు నమస్కారము. ఓ వాయుదేవతా! నీ కొరకు నమస్కారము అగుగాక! ప్రత్యక్షమగు బ్రహ్మవు నీవే. ప్రత్యక్షమగు బ్రహ్మనుగా నిన్నే చెప్పినాను. ఋతమునుగా నిన్నే చెప్పినాను, సత్యమునుగా నిన్నే చెప్పినాను. ఆ బ్రహ్మ నన్ను రక్షించెను. ఆ బ్రహ్మ బోధకుని రక్షించెను. నన్ను రక్షించెను. బోధకుని రక్షించెను. ఓమ్, శాంతి, శాంతి, శాంతి!

శం నో మిత్రః ఇత్యాది అతీతవిద్యాప్రాప్త్యుపసర్గప్రశమనార్థా శాంతిః పఠితా। ఇదానీం తు వక్ష్యమాణబ్రహ్మవిద్యాప్రాప్త్యుపసర్గప్రశమనార్థా శాంతిః పఠ్యతే శం నో

గడచిన సంహితా మొదలైన ఉపాసనలు సిద్ధించుటకు ఉండే ఆటంకములను తొలగించుటకై శం నో మిత్రః అని మొదలయ్యే శాంతి పఠించబడినది. ఇప్పుడైతే చెప్పబడబోయే బ్రహ్మజ్ఞానమును పొందుటకు ఉండే ఆటంకములను తొలగించుట ప్రయోజనముగా గల శాంతి,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మిత్ర ఇతి, సహ నావవతు ఇతి చ॥

శం నో మిత్రః అనియు, సహ నావవతు అనియు కూడ పఠించబడుచున్నది.

సహ నావవతు । సహ నౌ భునక్తు । సహ వీర్యం కరవావహై । తేజస్వి నావధీతమస్తు మా విద్విషావహై । ఓమ్, శాంతిశ్శాంతిశ్శాంతిః ॥

గురుశిష్యులమగు మనలను ఇద్దరిని కలిపి (పరబ్రహ్మ) రక్షించుగాక! మనలను ఇద్దరిని కలిపి పరిపుష్టము చేయు (పాలించు) గాక! మనము ఇద్దరము జతగూడి (విద్యకు కారణమగు) సామర్థ్యమును నిర్వర్తించెదము గాక! మన ఇద్దరి అధ్యయనము తేజస్వంతము అగుగాక! మనమిద్దరము పరస్పరము ద్వేషించుకొనవద్దు. ఓమ్, శాంతి శాంతి శాంతి!

సహ నౌ అవతు, నౌ శిష్యాచార్యౌ సహ ఏవ అవతు రక్షతు। సహ నౌ భునక్తు భోజయతు। సహ వీర్యం విద్యానిమిత్తం సామర్థ్యం కరవావహై నిర్వర్తయావహై। తేజస్వి నౌ ఆవయోః అధీతమ్ స్వధీతమ్ అస్తు అర్థజ్ఞానయోగ్యమ్ అస్తు ఇతి అర్థః। మా విద్విషావహై విద్యాగ్రహణనిమిత్తం శిష్యస్య ఆచార్యస్య వా ప్రమాదకృతాద్ అపరాధాద్ విద్వేషః ప్రాప్తః, తచ్ఛమనాయ ఇయమ్ ఆశీః మా విద్విషావహై ఇతి। మా ఏవ ఇతరేతరం

మనలను ఇద్దరిని కలిపి రక్షించుగాక! శిష్యుడు, ఆచార్యుడు అగు మనలను ఇద్దరిని కలిపి పరిపుష్టము చేయు (పాలించు) గాక! మనము ఇద్దరము జతగూడి (విద్యకు కారణమగు) సామర్థ్యమును నిర్వర్తించెదము. మన ఇద్దరి అధ్యయనము మంచి అధ్యయనము, తేజస్వంతము అగుగాక! అంటే అర్థమును తెలుసుకునే యోగ్యత గలది అగుగాక! మనమిద్దరము ద్వేషించుకొనవద్దు. విద్యను స్వీకరించుట కారణముగా శిష్యునకు గాని, ఆచార్యునకు గాని, పొరపాటు (మరుపు) వలన చేయబడిన అపరాధము వలన విద్వేషము వచ్చిపడవచ్చును. అట్టిది రాకుండుటకొరకై, మనమిద్దరము ద్వేషించుకొనవద్దు అని ఈ ప్రార్థన. మనము పరస్పరము సుతరాము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విద్వేషమ్ ఆపద్యావహై। శాంతిః శాంతిః శాంతిః ఇతి త్రిః వచనమ్ ఉక్తార్థమ్। వక్ష్యమాణవిద్యావిఘ్నప్రశమనార్థా చ ఇయం శాంతిః। అవిఘ్నేన హి ఆత్మవిద్యాప్రాప్తిః ఆశాస్యతే, తన్మూలం హి పరం శ్రేయః ఇతి॥

ఇతి ద్వాదశోఽనువాకః॥

విద్వేషమును పొందకుండెదము. శాంతి శాంతి శాంతి అని మూడు సార్లు చెప్పుటయొక్క అర్థము ఇదివరలో చెప్పబడినది (13వ పేజీ). ఈ శాంతికి ప్రయోజనము చెప్పబడబోయే జ్ఞానమునకు విఘ్నములు తొలగిపోవుట. ఏలయనగా, ఆత్మజ్ఞానము విఘ్నములు లేకుండా కలగాలి అని కోరబడుచున్నది. ఎందుకంటే, సర్వోత్తమమైన శ్రేయస్సు (మోక్షము) నకు మూలము ఆత్మజ్ఞానమే.

పన్నెండవ అనువాకము ముగిసినది.

॥ ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్య శ్రీమద్గోవిందభగవత్పూజ్యపాదశిష్య శ్రీశంకరభగవతః కృతౌ తైత్తిరీయోపనిషద్భాష్యే శీక్షావల్లీ సమాప్తా ॥

తైత్తిరీయోపనిషత్తునందు శీక్షావల్లికి మరియు శ్రీశంకరాచార్యుల భాష్యమునకు స్వామి తత్త్వవిదానంద సరస్వతి రచించిన తత్త్వప్రకాశికా అనే తెలుగు టీక ముగిసినది.

* * * * *

In Public domain: Digitization Muthulakshmi Research Academy

శ్రీగణేశాయ నమః

శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య విరచిత భాష్య సమేతా

తైత్తిరీయోపనిషత్

తత్త్వప్రకాశికా తెలుగు టీకా సంవలితా

బ్రహ్మ వల్లీ

శ్రీశంకరభగవత్పాదుల ఉపక్రమము: సంహితాదివిషయాణి కర్మభిః అవిరుద్ధాని ఉపాసనాని ఉక్తాని। అనంతరం చ అంతః సోపాధికాత్మదర్శనమ్ ఉక్తం వ్యాహృతిద్వారేణ స్వారాజ్యఫలమ్। న చ ఏతావతా అశేషతః సంసారబీజస్య ఉపమర్దనమ్ అస్తి। అతః అశేషోపద్రవబీజస్య అజ్ఞానస్య నివృత్త్యర్థం విధూతసర్వోపాధివిశేషాత్మదర్శనార్థమ్ ఇదమ్ ఆరభ్యతే ---

సంహిత, ఓంకారోపాసన మొదలైనవి విషయములుగా గలవై కర్మలతో విరోధము లేని ఉపాసనలు (శీక్షావల్లియందు) చెప్పబడినవి. మరియు తరువాత వ్యాహృతుల ద్వారా హృదయము లోపల శరీరము ఉపాధిగా గల హిరణ్యగర్భోపాసన చెప్పబడినది. స్వారాజ్యము దానికి ఫలము (పేజీ 38). ఇంతమాత్రము (కర్మసముచ్చిత సోపాధికబ్రహ్మోపాసన) చే సంసారమునకు బీజమైన అజ్ఞానము పూర్తిగా నశించినట్లు కాదు. ఇందువలన, సకలములైన ఉపద్రవములకు బీజము అగు అజ్ఞానమును నివారించుట కొరకై సకలములైన ఉపాధుల తేడాలను కడిగి పారవేసే ఆత్మ (స్వరూపము) యొక్క సాక్షాత్కారము కొరకై ఈ వల్లి ఆరంభించబడుచున్నది ---

బ్రహ్మవిదాప్నోతి పరమ్ ॥

బ్రహ్మను తెలుసుకున్నవాడు పరమును, అనగా సర్వోత్కృష్టమైనదానిని (బ్రహ్మను, మోక్షమును), పొందును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రయోజనం చ అస్యాః బ్రహ్మవిద్యాయాః అవిద్యానివృత్తిః। తతః చ ఆత్యంతికః సంసారాభావః। వక్ష్యతి చ -- విద్వాన్న బిభేతి కుతశ్చన (2-9)। సంసారనిమిత్తే చ సతి, అభయం ప్రతిష్ఠాం విందతే (2-7) ఇతి అనుపపన్నమ్। కృతాకృతే పుణ్యపాపే న తపతః (2-9) ఇతి చ। అతః అవగమ్యతే అస్మాద్ విజ్ఞానాత్ సర్వాత్మబ్రహ్మవిషయాద్ ఆత్యంతికః సంసారాభావః ఇతి।।

ఈ బ్రహ్మజ్ఞానమునకు ప్రయోజనము అవిద్య తొలగుట. దానివలన శాశ్వతముగా సంసారము లేకుండా పోవును. ఈ విషయమునే ఈ ఉపనిషత్తు, జ్ఞాని దేనివలనైననూ భయపడడు అని చెప్పబోతోంది. సంసారమునకు కారణమగు అజ్ఞానము ఉంటూండగా, భయములేకుండా ప్రతిష్ఠ (స్వరూపము నందు నిలిచియుండుట) ను పొందుట సంభవము కాదు. అప్పుడు చేయబడిన పాపము మరియు చేయబడని పుణ్యము జ్ఞానిని తపింపజేయవు అనే వచనము కూడా అసంగతమగును. దీనిని బట్టి, సర్వము ప్రత్యగాత్మయే అగు బ్రహ్మ అని బోధించే ఈ జ్ఞానము వలన సంసారము శాశ్వతముగా లేకుండా పోవును అని స్పష్టమగుచున్నది.

స్వయమ్ ఏవ ఆహ ప్రయోజనమ్, బ్రహ్మవిదాప్నోతి పరమ్ ఇతి ఆదౌ ఏవ సంబంధప్రయోజనజ్ఞాపనార్థమ్। నిర్జ్ఞాతయోః హి సంబంధప్రయోజనయోః విద్యాశ్రవణగ్రహణధారణాభ్యాసార్థం ప్రవర్తతే। శ్రవణాదిపూర్వకం హి

శ్రుతి మున్ముందుగానే బ్రహ్మను తెలిసినవాడు పరమును పొందును అని ప్రయోజనమును తానే చెప్పి, తద్ద్వారా (విద్యకు బ్రహ్మను పొందుటతో సాధన సాధ్య) సంబంధమును, ప్రయోజనమును తెలుపుడు చేస్తోంది. ఎందుకంటే సంబంధ ప్రయోజనములు చక్కగా తెలియగా సాధకుడు విద్యను శ్రవణము చేసి గ్రహించి బుద్ధియందు నిలబెట్టుకుని అభ్యసించుట (ఆచరణలో పెట్టుట) కొరకు ప్రవర్తిల్లును.

[1] నిద్ర, సమాధి, ధ్యానము ఇత్యాదులయందు సంసారము తొలగుట తాత్కాలికము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విద్యాఫలమ్, శ్రోతవ్యో మంతవ్యో నిదిధ్యాసితవ్యః (బృహదారణ్యకోపనిషత్, 2-4-5) ఇత్యాదిశ్రుత్యంతరేభ్యః||

బ్రహ్మవిత్, బ్రహ్మ ఇతి వక్ష్యమాణలక్షణమ్, వృద్ధతమత్వాద్ బ్రహ్మ, తద్ వేత్తి విజానాతి ఇతి బ్రహ్మవిత్। ఆప్నోతి ప్రాప్నోతి పరం నిరతిశయమ్। తద్ ఏవ బ్రహ్మ పరమ్। న హి అన్యస్య విజ్ఞానాద్ అన్యస్య ప్రాప్తిః। స్పష్టం చ శ్రుత్యంతరం బ్రహ్మప్రాప్తిమ్ ఏవ బ్రహ్మవిదో దర్శయతి, స యో హ వై తత్పరమం బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి (ముండకోపనిషత్, 3-2-9) ఇత్యాది||

<u>పూర్వపక్షము:</u> నను సర్వగతం సర్వస్య చ ఆత్మభూతం బ్రహ్మ వక్ష్యతి। అతో న ఆప్యమ్। ఆప్తిః చ అన్యస్య అన్యేన పరిచ్ఛిన్నస్య చ పరిచ్ఛిన్నేన దృష్టా। అపరిచ్ఛిన్నం సర్వాత్మకం

ఏలయనగా, ఆత్మస్వరూపమును గురించి వినాలి, మననము చేయాలి, ధ్యానము చేయాలి ఇత్యాదిగా ఇతరశ్రుతులు చెప్తున్నాయి గనుక జ్ఞానముయొక్క ఫలము (మోక్షము) శ్రవణము, మననము మొదలగువాటితో మొదలిడి కలుగును.

అన్నింటికంటె పెద్దది (గొప్పది, బృహి వృద్ధౌ) గనుక బ్రహ్మ అనబడును. బ్రహ్మ యొక్క లక్షణమును శ్రుతి చెప్పబోతోంది. అట్టి బ్రహ్మను తెలియుచున్నాడు గనుక బ్రహ్మవిత్ అనబడును. అట్టివాడు పరమును, అంటే అన్నింటికంటె గొప్పదానిని, పొందును. పరము ఆ బ్రహ్మయే. ఏలయనగా, ఒకదానిని తెలియుట వలన మరియొకటి లభించదు. బ్రహ్మను తెలియువాడు బ్రహ్మను పొందుననే విషయమును ఇంకో శ్రుతి -- ఎవడైతే ఆ పరము అగు బ్రహ్మను తెలియుచున్నాడో, ఆతడు నిశ్చయముగా బ్రహ్మయే అగుచున్నాడు -- అంటూ నిరూపిస్తోంది.

సర్వవ్యాపకమైనట్టియు, మరియు సర్వమునకు ఆత్మ (సారము) అయిన బ్రహ్మను గురించి శ్రుతి చెప్పబోతోంది. ఇందువలననే బ్రహ్మ పొందబడేది కాదు. దేశకాలవస్తు పరిచ్ఛిన్న (సీమిత) మైన ఇతరము పరిచ్ఛిన్నమైన ఇతరము (అనాత్మ) ను పొందుట మన అనుభవము లోనున్నది. బ్రహ్మ పరిచ్ఛిన్నము కానిది,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చ బ్రహ్మ ఇత్యతః పరిచ్ఛిన్నవద్ అనాత్మవత్ చ తస్య ఆప్తిః అనుపపన్నా। న అయం దోషః। కథమ్?

మరియు సర్వమునకు ఆత్మ. ఇందువలన పరిచ్ఛిన్నమైనది వలె, ఆత్మ కానిది వలె, ఆ బ్రహ్మను పొందుట అనేది యుక్తిసంగతము కాదు అన్నచో, ఇది దోషము కాదు. అది యెట్లు?

సిద్ధాంతము: (సంగ్రహము) దర్శనాదర్శనాపేక్షత్వాత్ బ్రహ్మణః ఆప్త్యనాప్త్యోః। (వివరణము) పరమార్థతో బ్రహ్మస్వరూపస్య అపి సతః అస్య జీవస్య భూతమాత్రాకృతబాహ్యాపరిచ్ఛిన్నాన్నమయాద్యాత్మదర్శినః తదాసక్తచేతసః ప్రకృతసంఖ్యాపూరణస్య ఆత్మనః అవ్యవహితస్య అపి బాహ్యాసంఖ్యేయవిషయాసక్తచిత్తతయా స్వరూపాభావదర్శనవత్ పరమార్థబ్రహ్మస్వరూపాభావదర్శనలక్షణయా అవిద్యయా అన్నమయాదీన్ బాహ్యాన్ అనాత్మనః ఆత్మత్వేన ప్రతిపన్నత్వాత్ అన్నమయాద్యనాత్మభ్యో న అన్యః అహమ్ అస్మి ఇతి అభిమన్యతే। ఏవమ్ అవిద్యయా ఆత్మభూతమ్

ఏలయనగా, బ్రహ్మను తెలియుటచే బ్రహ్మను పొందుట, తెలియకుండుటచే బ్రహ్మను పొందకుండుట సంభవిస్తున్నాయి. ఈ జీవుని స్వరూపము పరమార్థముగా బ్రహ్మయే అయి ఉన్నది. కాని ఈ జీవుడు సూక్ష్మపంచభూతములచే నిర్మితమైన అనాత్మయగు పరిచ్ఛిన్నమైన అన్నమయకోశము మొదలైనవాటిని ఆత్మగా భావిస్తూ వాటియందు తగుల్కొన్న మనస్సు కలిగియున్నాడు. ఒకడు తనతో కలిపి పదిమంది ఉన్న జట్టును లెక్కిస్తున్నాడు. బయట ఉన్న లెక్కించదగినవారిపై మనస్సు తగుల్కొని ఉండుటచే, జట్టు సంఖ్యను పూర్తి చేసే ఆఖరి సంఖ్య తనకంటె వేరుగా లేదనే సత్యమును ఆతడు కనలేకపోయినాడు. ఆ విధంగా ఆతడు తన స్వరూపమే అయి ఉన్న పదవవాడు లేడని నిశ్చయించుకొనెను. ఇదే విధముగా, పరమార్థముగా తన స్వరూపమే బ్రహ్మ అనే సత్యమును గుర్తించలేకుండా చేసే అవిద్యచే తనకు బయట ఉండేవి, కావుననే అనాత్మలు, అగు అన్నమయప్రాణమయాదులను ఆత్మగా స్వీకరించుట వలన, నేను అనా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అపి బ్రహ్మ అనాప్తం స్యాత్। తస్య ఏవం అవిద్యయా అనాప్తబ్రహ్మస్వరూపస్య ప్రకృతసంఖ్యాపూరణస్య ఆత్మనః అవిద్యయా అనాప్తస్య సతః కేనచిత్ స్మారితస్య పునః తస్య ఏవ విద్యయా ఆప్తిః యథా, తథా శ్రుత్యుపదిష్టస్య సర్వాత్మబ్రహ్మణః అత్మత్వదర్శనేన విద్యయా తదాప్తిః ఉపపద్యతే ఏవ।।

త్మలగు అన్నమయప్రాణమయాదుల కంటె విలక్షణుడను అని తెలియకున్నాడు. ఈ ప్రకారముగా ఆత్మయే అయి ఉన్నప్పటికీ బ్రహ్మ అజ్ఞానముచే పొందబడనిదియే అగును. అవిద్యచే తన బ్రహ్మస్వరూపము పొంద (తెలియ) బడనివాడు జట్టు సంఖ్యను పూరించే పదవ వాడు తానే అని తెలియనివాడు వంటివాడు. అప్పుడు ఒకానొకడు నీవే పదవ వాడవు అన్నట్లుగా నీవే బ్రహ్మవు అని తెలుపుతాడు. అది విద్య. దానిచే తాను పదవవాడనని తెలుసుకుంటాడు. అదే ప్రకారముగా సర్వమునకు ఆత్మయగు బ్రహ్మ నీవే అని శ్రుతి ఉపదేశిస్తుంది. అది విద్య. అట్టి సాక్షాత్కారముచే ఆ బ్రహ్మను పొందుట అనే మాట సంగతమే అగును.

<u>అవతారిక:</u> బ్రహ్మవిదాప్నోతి పరమ్ ఇతి వాక్యం సూత్రభూతం సర్వస్య వల్ల్యర్థస్య। బ్రహ్మవిదాప్నోతి పరమ్ ఇత్యనేన వాక్యేన వేద్యతయా సూత్రితస్య బ్రహ్మణః అనిర్ధారితస్వరూపవిశేషస్య సర్వతోవ్యావృత్తస్వరూపవిశేషసమర్పణసమర్థస్య లక్షణస్య అభిధానేన స్వరూపనిర్ధారణాయ

మొత్తం బ్రహ్మవల్లియొక్క సారమునకు బ్రహ్మవేత్త పరమును పొందును అనే వాక్యము సూత్రముగా (సారసంగ్రహమై) ఉన్నది. బ్రహ్మవేత్త పరమును పొందును అనే ఈ వాక్యము బ్రహ్మను సూత్రప్రాయముగా చెప్పుచున్నది. కాని ఆ బ్రహ్మయొక్క స్వరూపములోని విశేషములు నిర్ధారితము కాలేదు. వివరములు లేకుండా, బ్రహ్మను తెలియవలెను అని మాత్రమే చెప్పబడెను. 1) బ్రహ్మను బ్రహ్మకాని సర్వమునుండి విడదీసి చూపే స్వరూపముయొక్క విశేషమును మన ముందు ఉంచగలిగే లక్షణమును

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అవిశేషేణ చ ఉక్తవేదనస్య బ్రహ్మణో వక్ష్యమాణలక్షణస్య విశేషేణ ప్రత్యగాత్మతయా అనన్యరూపేణ విజ్ఞేయత్వాయ, బ్రహ్మవిద్యాఫలం చ బ్రహ్మవిదో యత్ పరప్రాప్తిలక్షణమ్ ఉక్తమ్, తత్ సర్వాత్మభావః సర్వసంసారధర్మాతీతబ్రహ్మస్వరూపమ్ ఏవ న అన్యద్ ఇత్యేతత్ప్రదర్శనాయ ఏషా ఋుగ్ ఉదాహ్రియతే ---

చెప్పుట ద్వారా బ్రహ్మయొక్క స్వరూపము నిర్ధారితమగును. దానికొరకై ఈ క్రింది ఋుక్-మంత్రము చెప్పబడుచున్నది. 2) శ్రుతి బ్రహ్మయొక్క లక్షణమును చెప్పబోతోంది. ఆ బ్రహ్మను ప్రత్యేకించి అంతరతమమగు ఆత్మగా తనకంటె వేరు కానిదిగా తెలియదగును. దానికొరకు ఋుక్కు వస్తోంది. 3) మరియు బ్రహ్మవేత్త బ్రహ్మవిద్యకు ఫలమగు పరమును పొందును అని ఏదైతే చెప్పబడినదో, ఆ పరమే సర్వము ఆత్మయే అనే దర్శనము. ఆ పరము సమస్తమైన సంసారధర్మములకు (సుఖదుఃఖాదులకు) అతీతమైన బ్రహ్మయే గాని మరియొకటి కాదు. ఈ విషయమును కూడా నిరూపించుటకై ఈ ఋుక్కు ప్రతిపాదించబడుచున్నది.

తదేషాఽభ్యుక్తా । సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ ॥

ఆ విషయమునందు ఈ ఋుక్కు పఠించబడినది. బ్రహ్మ సత్యము, ఎరుకయే స్వరూపముగా గలది, పరిచ్ఛేదములు లేనిది.

తత్ తస్మిన్ ఏవ బ్రాహ్మణవాక్యోక్తార్థే ఏషా ఋుగ్ అభ్యుక్తా ఆమ్నాతా సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ ఇతి। బ్రహ్మణో లక్షణార్థం వాక్యమ్। సత్యాదీని హి త్రీణి విశేషణార్థాని పదాని విశేష్యస్య బ్రహ్మణః। విశేష్యం బ్రహ్మ

బ్రహ్మవిద్ -- అనే బ్రాహ్మణవాక్యముచే పైన చెప్పబడిన అదే విషయము (బ్రహ్మ) నందు, సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ అనే ఈ ఋుక్ మంత్రము పఠించబడుచున్నది. ఈ వాక్యము బ్రహ్మయొక్క లక్షణము (సూచనగా చెప్పే వాక్యము) కొరకు ఉద్దేశించబడినది. ఎందుకంటే, సత్యము, జ్ఞానము, అనంతము అనే మూడు పదములు విశేష్యమైన బ్రహ్మ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివక్షితత్వాద్ వేద్యతయా। విశేషణవిశేష్యత్వాద్ ఏవ సత్యాదీని ఏకవిభక్త్యంతాని పదాని సమానాధికరణాని। సత్యాదిభిః చ త్రిభిః విశేషణైః విశేష్యమాణం బ్రహ్మ విశేష్యాంతరేభ్యో నిర్ధార్యతే। ఏవం హి తద్ జ్ఞాతం భవతి యది అన్యేభ్యో నిర్ధారితమ్, యథా లోకే నీలం మహత్ సుగంధి ఉత్పలమ్ ఇతి।।

యొక్క విశేషణములను బోధించుటకు ఉద్దేశించబడినవి. బ్రహ్మను తెలియదగినదిగా శ్రుతి చెప్పగోరుచున్నది గనుక బ్రహ్మ విశేష్యము అగుచున్నది. విశేషణ విశేష్యభావము కారణముగానే సత్యము మొదలైన మూడు ఒకే (ద్వితీయా) విభక్తి ప్రత్యయాంతములు ఒకే అధికరణము గలవి (ఒకే వస్తువును చెప్పేవి). సత్యము మొదలైన మూడు విశేషణములు విశేష్యమగు బ్రహ్మను ఇతరవిశేష్యములనుండి విడదీసి నిరూపిస్తాయి. ఈ ప్రకారముగా ఇతరములనుండి విడదీసి నిర్ధారించినప్పుడు మాత్రమే ఆ బ్రహ్మ తెలియబడును. లోకదృష్టాంతము: నల్లని పెద్ద పరిమళభరితమైన కలువ అన్నప్పుడు ఆ కలువ ఇతరములైన కలువలనుండి విడదీసి నిర్ధారించబడును.

<u>పూర్వపక్షము:</u> నను విశేష్యం విశేషణాంతరం వ్యభిచరద్ విశేష్యతే। యథా నీలం రక్తం చ ఉత్పలమ్ ఇతి। యదా హి అనేకాని ద్రవ్యాణి ఏకజాతీయాని అనేకవిశేషణయోగీని చ తదా విశేషణస్య అర్థవత్త్వమ్। న హి ఏకస్మిన్ ఏవ వస్తుని విశేషణాంతరాయోగాత్। యథా అసౌ ఏకః ఆదిత్యః ఇతి, తథా ఏకమ్ ఏవ చ

ఒక విశేషణముచే నిర్ధారించబడే విశేష్యము మరియొక విశేషణము లేనిదియై ఉండును. ఉదాహరణకు కలువ నల్లనిది అంటే ఎర్రది కాదు, ఎర్రది అంటే నల్లనిది కాదు. ఏలయనగా, ఒకే జాతికి చెందిన అనేకద్రవ్యములు అనేకములైన విశేషణములతో కూడియుండగా, అప్పుడే విశేషణము అర్థవంతముగా ఉండును. ఎందుకంటే, ఒకే (రెండవది లేని) వస్తువునందు మరియొక విశేషణము (వ్యావర్తకము) సంభవము కాకపోవుట వలన విశేషణము అర్థవంతము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బ్రహ్మ, న బ్రహ్మాంతరాణి యేభ్యో విశేష్యేత నీలోత్పలవత్। న॥

సిద్ధాంతము: (సంగ్రహము)

లక్షణార్థత్వాద్ విశేషణానామ్।

(వివరణము) న అయం దోషః। కస్మాత్? యస్మాత్ లక్షణార్థప్రధానాని విశేషణాని న విశేషణప్రధానాని ఏవ। కః పునః లక్షణలక్ష్యయోః విశేషణవిశేష్యయోః వా విశేషః? ఇతి ఉచ్యతే। సమానజాతీయేభ్యః ఏవ నివర్తకాని విశేషణాని విశేష్యస్య। లక్షణం తు సర్వతః ఏవ, యథా అవకాశప్రదాతృ ఆకాశమ్

కాదు. ఉదాహరణకు, ఈ సూర్యుడు ఒక్కడే. అదే విధముగా, బ్రహ్మ కూడ ఒక్కటియే, వేరే బ్రహ్మలు లేవు. కాబట్టి, నల్లని కలువను నల్లగా లేని కలువలనుండి విడదీసి చూపినట్లుగా, బ్రహ్మను వేరే బ్రహ్మలనుండి వేరు చేసి చెప్పనక్కరలేదు (కావున, విశేషణములు అర్థవంతములు కావు), అన్నచో సరిగాదు.

ఏలయనగా, ఈ విశేషణములకు అర్థము లక్షణము (బ్రహ్మను సూచనగా తెలుపుట, చూపుటయే గాని వర్ణించుట కాదు). ఈ దోషము (పైన చెప్పినది, విశేషణము సజాతీయములనుండి విడదీసి చూపును అనేది) లేదు. ఏలయనగా, ఈ విశేషణములు లక్షణము అనే అర్థము ప్రధానముగా గలవి మాత్రమే గాని, విశేషణము (సజాతీయవ్యావర్తకత్వము) ప్రధానముగా గలవి మాత్రమే కాదు[1]. సత్యాదులు లక్షణములు కాగా బ్రహ్మ లక్ష్యము అన్నదానికి, లేదా విశేషణవిశేష్యములు అన్నదానికి తేడా యేమి? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది. విశేషణములు విశేష్యమును అదే జాతికి చెందిన ఇతరముల నుండి విడదీసి తెలుపును. దీనికి భిన్నముగా లక్షణమైతే సజాతీయవిజాతీయములన్నింటినుండి విడదీసి చూపును. ఉదాహరణకు, అవకాశము (ఖాళీ, లేదా

[1] విశేషణార్థత్వము పూర్తిగా త్రోసిపుచ్చబడలేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి। లక్షణార్థం చ వాక్యమ్ ఇతి అవోచామ॥

సత్యాదిశబ్దాః న పరస్పరం సంబధ్యంతే పరార్థత్వాత్। విశేష్యార్థాః హి తే। అతః ఏకైకో విశేషణశబ్దః పరస్పరం నిరపేక్షో బ్రహ్మశబ్దేన సంబధ్యతే సత్యం బ్రహ్మ జ్ఞానం బ్రహ్మ అనంతం బ్రహ్మ ఇతి॥

సత్యమ్ ఇతి। యద్రూపేణ యత్ నిశ్చితం తద్ రూపం న వ్యభిచరతి తత్ సత్యమ్। యద్రూపేణ నిశ్చితం యత్ తద్ రూపం వ్యభిచరద్ అనృతమ్ ఇతి ఉచ్యతే। అతో వికారః అనృతమ్। వాచాఽఽరంభణం వికారో నామధేయమ్ మృత్తికేత్యేవ సత్యమ్ (ఛాందోగ్యోపనిషత్,

చోటు) ను ఇచ్చేది ఆకాశము అనేది ఆకాశమునకు లక్షణము, ఆకాశమును సర్వమునుండి వేరుజేసి సూచించును. పై వాక్యము బ్రహ్మను లక్షించుటకు ఉద్దేశించినది అని చెప్పియున్నాము (పేజి 96).

సత్యజ్ఞాన-అనంతశబ్దములు తమకంటె ఇతరమైన బ్రహ్మశబ్దమును లక్షించుటకు ప్రయోగించబడినవి గనుక, వాటిలో ఒకదానితో మరియొకటి అన్వయించవు. ఎందుకంటే, అవి విశేష్యము (లక్ష్యము) అగు బ్రహ్మకొరకు ప్రయోగించబడినవి. ఇందువలన ప్రతి ఒక్క విశేషణపదమునకు వాటిలో ఒకదానికి మరియొకదానితో అపేక్ష (అన్వయసంబంధము) లేదు గనుక, సత్యమైన బ్రహ్మ, జ్ఞానమైన బ్రహ్మ, అనంతమైన బ్రహ్మ అని బ్రహ్మశబ్దముతో జత గూడును.

సత్యము అని. ఏది ఏ రూపముతో నిశ్చయించబడినదో ఆ రూపమును అది వ్యభిచరించదు (వీడదు) అన్నట్లైతే అది సత్యము. ఏ రూపముతో ఏది నిశ్చయించబడినదో ఆ రూపమును అది వ్యభిచరిస్తే అది అసత్యము అని చెప్పబడును. దీనిని బట్టి వికారము (మార్పు వలన పుట్టేది) అసత్యము. ఏలయనగా -- మట్టితో తయారయ్యే కుండ ఇత్యాది కార్యము వాక్కుతో ఆరంభమగును, అంటే వాక్కే ఆలంబనముగా గలది, కేవలము పేరు మాత్రమే. మట్టి అనేదే సత్యము. ఇదే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

6-1-4)। ఏవం సదేవ సత్యమ్ (6-8-7) ఇతి అవధారణాత్। అతః సత్యం బ్రహ్మ ఇతి బ్రహ్మ వికారాత్ నివర్తయతి॥

అతః కారణత్వం ప్రాప్తం బ్రహ్మణః। కారణస్య చ కారకత్వం వస్తుత్వాత్ మృద్వద్ అచిద్రూపతా చ ప్రాప్తా। అతః ఇదమ్ ఉచ్యతే జ్ఞానం బ్రహ్మ ఇతి। జ్ఞానం జ్ఞప్తిః అవబోధః। భావసాధనో జ్ఞానశబ్దో న తు జ్ఞానకర్తృ బ్రహ్మవిశేషణత్వాత్ సత్యానంతాభ్యాం సహ। న హి సత్యతా అనంతతా చ జ్ఞానకర్తృత్వే సతి ఉపపద్యతే। జ్ఞానకర్తృత్వేన హి విక్రియమాణం కథం సత్యం భవేద్ అనంతం

ప్రకారముగా సత్ (ఉన్నది) యే సత్యము అని నిశ్చయించబడినది. ఇందువలన, బ్రహ్మ సత్యము అనే వచనము బ్రహ్మను వికారకోటినుండి తొలగిస్తోంది (బ్రహ్మ వికారము కాదు అని నిరూపిస్తోంది).

ఇందువలన (వికారము కాదు గనుక) బ్రహ్మ కారణము అని ప్రాప్తమైనది. మరియు కారణమైన బ్రహ్మ కర్త మొద లైన కారకము (భావరూపము, వస్తుత్వము) అగును. బ్రహ్మ మట్టి వలె వస్తువు అగును గనుక చైతన్యవిరహిత మైన జడత్వము ప్రాప్తమగును. ఇందువ లన, బ్రహ్మ జ్ఞానము అనే ఈ విశేషణము చెప్పబడుచున్నది. జ్ఞానము అనగా జ్ఞప్తి, అనగా తెలివి. జ్ఞానశబ్దము సత్య-అనంతశ బ్దములతో బాటుగా బ్రహ్మకు విశేషణము అగుట వలన భావార్థకము (ధాతువు యొక్క అర్థమైన ఎరుకను బోధించును)[1]; తెలియు వాడు(నది) (కర్త) కాదు. బ్రహ్మ జ్ఞానకర్త (తెలియునది) అయినప్పుడు సత్యము అగుట, అనంతము అగుట

[1] ఘటజ్ఞానపటజ్ఞానాదిజ్ఞానక్రియలన్నింటిలో సమానముగా అనుగతమయ్యే (వ్యాపించి ఉండే) తత్త్వము అని యర్థము. ధాత్వర్థము భావము, అంటే క్రియ. భావము సిద్ధావస్థను పొందినది, సాధ్యావస్థను పొందినది అని రెండు రకములు. పచతి మొదలైన తిజంతములయందు ధాతువుయొక్క అర్థము సాధ్యావస్థ. కాని పఠనమ్ అన్నప్పుడు అది సిద్ధావస్థలోనున్నది. సిద్ధావస్థలోనున్న ధాత్వర్థము ద్రవ్యమును పోలియుండునని మహాభాష్యకారుల వచనము (కృదభిహితో భావో ద్రవ్యవత్ప్రకాశతే). సత్యబ్రహ్మశబ్దముల సన్నిధిని బట్టి జ్ఞానశబ్దమునకు ఇట్టి భావార్థమును స్వీకరించవలెను. ఇట్టి భావార్థముచే బ్రహ్మ లక్షించబడును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చ? యద్ హి న కుతశ్చిద్ ప్రవిభజ్యతే తద్ అనంతమ్। జ్ఞానకర్తృత్వే చ జ్ఞేయజ్ఞానాభ్యాం ప్రవిభక్తమ్ ఇతి అనంతతా న స్యాత్। యత్ర నాన్యద్విజానాతి స భూమా, అథ యత్రాన్యద్విజానాతి తదల్పమ్ (7-24-1) ఇతి శ్రుత్యంతరాత్॥

పూర్వపక్షము:

నాన్యద్విజానాతి (7-24-1) ఇతి విశేషప్రతిషేధాద్ ఆత్మానం విజానాతి ఇతి చేత్, న॥

సిద్ధాంతము: (సంగ్రహము) భూమలక్షణవిధిపరత్వాద్ వాక్యస్య। (వివరణము) యత్ర నాన్యత్పశ్యతి (7-24-1) ఇత్యాది భూమ్నో లక్షణవిధిపరం వాక్యమ్। యథాప్రసిద్ధమ్ ఏవ అన్యః అన్యత్ పశ్యతి ఇత్యేతద్ ఉపాదాయ యత్ర తత్ న అస్తి సః భూమా

సంభవము కాదు. ఎందుకంటే, తెలియుటకు కర్త అగుటచే వికారమును పొందే బ్రహ్మ సత్యము ఎట్లు అగును? అంతము లేనిది ఎట్లు అగును? ఏది దేనివలనైననూ విడగొట్టబడదో, అది అనంతము అగును. బ్రహ్మ జ్ఞానమునకు కర్త (తెలుసుకునేది) యైనచో, తెలియబడేది-తెలియుట అను వాటిచే విడగొట్టబడినది అగును గనుక అనంతము అగుట ఉండదు. ఏలయనగా, దేనియందైతే ఇతరమును తెలియకుండునో (లేదో) అది భూమ (బ్రహ్మ); దీనికి భిన్నముగా దేనియందైతే ఇతరమును తెలియునో (ఇతరము ఉండునో), అది అల్పము అని ఇంకో శ్రుతి చెప్తోంది.

(పై మంత్రములో) ఇతరమును తెలియుట లేదు అని ప్రత్యేకించి ఇతరజ్ఞానమును నిషేధించుట వలన (జ్ఞానకర్తృత్వమును నిషేధించలేదు గనుక), బ్రహ్మ తనను తెలియును అన్నచో, సరిగాదు.

ఏలయనగా, ఈ వాక్యమునకు తాత్పర్యము భూమ (బ్రహ్మ) యొక్క లక్షణమును నిర్దేశించుట. దేనియందైతే ఇతరమును చూడడో -- అనే వాక్యమునకు తాత్పర్యము భూమయొక్క లక్షణమును నిర్దేశించుటయే. ఇతరుడు ఇతరమును చూచును అనేది ప్రసిద్ధము. ఈ (ద్వైత) ప్రసిద్ధిని అల్లాగే స్వీకరించి దేనియందైతే అది (ఇతరేతరవిభాగము) లేదో అది

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి భూమస్వరూపం తత్ర జ్ఞాప్యతే। అన్యగ్రహణస్య ప్రాప్తప్రతిషేధార్థత్వాత్ న స్వాత్మని క్రియాఽస్తిత్వపరం వాక్యమ్। స్వాత్మని చ భేదాభావాద్ విజ్ఞానానుపపత్తిః। ఆత్మనః చ విజ్ఞేయత్వే జ్ఞాత్రభావప్రసంగః, జ్ఞేయత్వేన ఏవ వినియుక్తత్వాత్॥

భూమ అని భూమయొక్క స్వరూపము ఆ వాక్యమునందు తెలుపుడు చేయబడుచున్నది. భూమ చైతన్యము గనుక ఇతరమును తెలియుట ప్రాప్తము కాగా దానిని నిషేధించుటయే ఆ వాక్యమునకు తాత్పర్యము గాని, భూమ తనను తాను తెలియును అనే తనయందు జ్ఞానక్రియను ప్రవర్తిల్లజేయునని చెప్పుట వాక్యమునకు తాత్పర్యము కాదు[1]. భూమకు తనయందు (స్వగత) భేదము లేదు గావున, తనను తాను తెలియుట సంభవము కాదు. తనను తాను తెలియుననే పక్షములో -- తెలియుటలో తాను తెలియబడేదిగా వినియోగము అయిపోయినది గనుక -- తెలియువాడు లేని స్థితి ప్రాప్తమగును[2].

<u>పూర్వపక్షము:</u> ఏకః ఏవ ఆత్మా జ్ఞేయత్వేన జ్ఞాతృత్వేన చ ఉభయథా భవతి ఇతి చేత్॥

ఒకే ఆత్మ తెలియబడేదిగా మరియు తెలుసుకునేదిగా రెండు ప్రకారములుగా అవుతుంది అన్నట్లైతే ---

<u>సిద్ధాంతము:</u> (సంగ్రహము) న యుగపద్ అనంశత్వాత్। (వివరణము) న హి నిరవయవస్య యుగపద్ జ్ఞేయజ్ఞాతృత్వోపపత్తిః। ఆత్మనః చ ఘటాదివద్ విజ్ఞేయత్వే జ్ఞానోపదేశానర్థక్యమ్। న

ఆత్మ అంశములు లేనిది గనుక ఏకకాలమునందు రెండు అగుట సంభవము కాదు. ఏలయనగా, అవయవములు లేని ఆత్మ ఏకకాలమునందు తెలియబడేది, తెలుసుకునేది అగుట సంభవము కాదు. ఆత్మ ఘటపటాదులవలె తెలియబడేది

[1] ఇతరమును తెలియదు, తనను తాను తెలియును అన్నచో వాక్యభేదము ప్రసక్తమగును.

[2] తెలియబడేది మాత్రమే ఉండి తెలియువాడు లేని తెలియుట పొసగదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హి ఘటాదివత్ ప్రసిద్ధస్య జ్ఞానోపదేశః అర్థవాన్। తస్మాద్ జ్ఞాతృత్వే సతి ఆనంత్యానుపపత్తిః। సన్మాత్రత్వం చ అనుపపన్నం జ్ఞానకర్తృత్వాదివిశేషవత్త్వే సతి। సన్మాత్రత్వం చ సత్యత్వమ్, తత్సత్యమ్ (ఛాందోగ్యోపనిషత్, 6-8-16) ఇతి శ్రుత్యంతరాత్। తస్మాత్ సత్యానంతశబ్దాభ్యాం సహ విశేషణవత్త్వేన జ్ఞానశబ్దస్య ప్రయోగాద్ భావసాధనో జ్ఞానశబ్దః। జ్ఞానం బ్రహ్మ ఇతి కర్తృత్వాదికారకనివృత్త్యర్థం మృదాదివద్ అచిద్రూపతానివృత్త్యర్థం చ ప్రయుజ్యతే। జ్ఞానం బ్రహ్మ ఇతి వచనాత్ ప్రాప్తమ్ అంతవత్త్వమ్, లౌకికస్య జ్ఞానస్య అంతవత్త్వదర్శనాత్। అతః తన్నివృత్త్యర్థమ్ ఆహ అనంతమ్ ఇతి।

అయితే, ఆత్మజ్ఞానమును ఉపదేశించుట నిరర్థకమగును. ఎందుకంటే, ఘటపటాదులవలె ప్రసిద్ధమైనదాని జ్ఞానమును ఉపదేశించుట వ్యర్థము. కావున, ఆత్మ (బ్రహ్మ) తెలుసుకునేది అయినట్లైతే అనంతమగుట సంభవము కాదు. తెలియుట అనే క్రియకు కర్త మొదలైన విశేషములను కలిగియున్నట్లైతే కేవల సత్ (ఉనికి) అగుట సంభవము కాకుండును. సత్యము అనగా కేవలసత్ అగుటయే. ఏలయనగా, ఆ బ్రహ్మ సత్యము అని ఇంకో శ్రుతి చెప్తోంది. కావున, సత్య-అనంతశబ్దములతో బాటుగా విశేషణరూపముగా జ్ఞానశబ్దమును ప్రయోగించుట వలన, జ్ఞానశబ్దము భావసాధనము (ధాతువు అర్థమైన ఎరుకను బోధించేది) అగును. బ్రహ్మ కర్త మొదలైన కారకము అగుటను త్రోసిపుచ్చుట కొరకు, మరియు మట్టి-లోహము మొదలైనది వలె జడము అగుటను త్రోసిపుచ్చుట కొరకు జ్ఞానమే బ్రహ్మ అని ప్రయోగించబడుచున్నది. జ్ఞానమే బ్రహ్మ అని చెప్పుట వలన బ్రహ్మ అంతము గలది అని వచ్చి పడినది. ఎందుకంటే, లోకములోని జ్ఞానము అంతము గలదిగా మన అనుభవములో నున్నది. ఇందువలన, దానిని త్రోసిపుచ్చుటకై అనంతమ్ అని చెప్పబడినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షము: సత్యాదీనామ్ అనృతాదిధర్మనివృత్తిపరత్వాద్ విశేష్యస్య చ బ్రహ్మణః ఉత్పలాదివద్ అప్రసిద్ధత్వాత్, మృగతృష్ణాంభసి స్నాతః ఖపుష్పకృతశేఖరః। ఏష వంధ్యాసుతో యాతి శశశృంగధనుర్ధరః।। ఇతివత్ శూన్యార్థతా ఏవ ప్రాప్తా సత్యాదివాక్యస్య ఇతి చేత్, న।।

సిద్ధాంతము: (సంగ్రహము) లక్షణార్థత్వాత్।
(వివరణము) విశేషణత్వే అపి సత్యాదీనాం లక్షణార్థప్రాధాన్యమ్ ఇతి అవోచామ। శూన్యే హి లక్ష్యే అనర్థకం లక్షణవచనమ్। లక్షణార్థత్వాత్ మన్యామహే న శూన్యార్థతా ఇతి। విశేషణార్థత్వే అపి సత్యాదీనాం

సత్యము అసత్యమును, జ్ఞానము జడత్వమును ఇత్యాదిగా త్రోసిపుచ్చుట కొరకు ఆ పదములు ప్రయోగించబడినవి గదా! ఈ విశేషణములచే నిర్ధారించబడే బ్రహ్మ కలువ వలె ప్రసిద్ధమైన వస్తువైతే కాదు. కాబట్టి -- ఈ గొడ్రాలి కొడుకు ఎండమావి నీటిలో స్నానమాడి నింగి పువ్వులను జుట్టులో ముడిచి కుందేటి కొమ్ముతో చేసిన విల్లు చేతబట్టి వెళ్తున్నాడు అన్నట్లుగా, ఈ సత్యం -- అనే వాక్యమునకు విషయము శూన్యము అని ప్రాప్తమైనది అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, వాక్యమునకు తాత్పర్యము లక్షింపజేయుట. సత్యము మొదలైన శబ్దములు విశేషణములే అయినప్పటికీ అవి ప్రధానముగా (సత్-చిత్‌ను) లక్షింపజేయుటకై ప్రయోగించబడినవని చెప్పియున్నాము. ఎందుకంటే, లక్ష్యము (లక్షింపజేయబడేది) శూన్యము (లేకున్నది) అయితే, లక్షణమును చెప్పుట వ్యర్థము. వాక్యము లక్షణముగా ఉద్దేశించినది గనుక దానికి విషయము శూన్యము కాదు అని మేము భావిస్తున్నాము. సత్యము మొదలైన పదములకు ఉద్దేశ్యము విశేషణమే అయినప్పటికీ, అవి వాటి అర్థము (సత్-చిత్‌ను) ను సుతరాము విడిచిపెట్టవు. ఏలయనగా, లక్షణమునకు విషయము శూన్యమైనచో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్వార్థాపరిత్యాగః ఏవ। శూన్యార్థత్వే హి సత్యాదిశబ్దానాం విశేష్యనియంతృత్వానుపపత్తిః। సత్యాద్యర్థైః అర్థవత్త్వే తు తద్విపరీతధర్మవద్భ్యో విశేష్యేభ్యో బ్రహ్మణో విశేష్యస్య నియంతృత్వమ్ ఉపపద్యతే। బ్రహ్మశబ్దః అపి స్వార్థేన అర్థవాన్ ఏవ। తత్ర అనంతశబ్దః అంతవత్త్వప్రతిషేధద్వారేణ విశేషణమ్। సత్యజ్ఞానశబ్దౌ తు స్వార్థసమర్పణేన ఏవ విశేషణే భవతః॥

తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః (బ్రహ్మవల్లీ, 1) ఇతి బ్రహ్మణి ఏవ ఆత్మశబ్దప్రయోగాద్ వేదితుః ఆత్మా ఏవ బ్రహ్మ। ఏతమానందమయమాత్మానముపసంక్రామతి (8) ఇతి

సత్యము మొదలైన పదములు (లేని) విశేష్యమును నిర్ధారించుట సంభవము కాకుండును (వ్యతిరేకము). సత్యము మొదలైన ధర్మములచే విషయము అర్థవంతమైనప్పుడు మాత్రమే విశేష్యమగు బ్రహ్మను, వాటికి విరుద్ధమైన ధర్మములు గల విశేష్యములనుండి (అసత్యజడములనుండి) నిర్ధారించుట సంభవమగుచున్నది (అన్వయము). బ్రహ్మశబ్దము తనకంటూ తనదైన అర్థము (వృద్ధి గలది) గలదియే (శూన్యము కాదు, వంధ్యాపుత్రుడు వంటిది కాదు). ఆ బ్రహ్మయందు అంతము కలిగియుండుటను నిషేధించుట ద్వారా (అభావాధిష్ఠానమగు బ్రహ్మకు) అనంతశబ్దము విశేషణము అగును. దీనికి భిన్నముగా సత్యజ్ఞానశబ్దములు (అనృతజడత్వములను నిషేధిస్తున్నప్పటికీ) తమ సత్-చిత్-అర్థమును సమర్పిస్తూనే విశేషణములు (వ్యావర్తకములు) అగుచున్నవి.

అట్టి ఈ ఆత్మనుండి నిశ్చయముగా ఆకాశము ఉత్పన్నమాయెను అని బ్రహ్మ అనే అర్థమునందే ఆత్మ అనే శబ్దమును ప్రయోగించుట వలన, బ్రహ్మ తెలియువాని ఆత్మయే (స్వరూపమే) అగును. మరియు ఈ ఆనందమయమగు ఆత్మను ఉద్దేశించి విలీనమగును అని కూడ బ్రహ్మ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చ ఆత్మతాం దర్శయతి। (సంగ్రహము) తత్ప్రవేశాత్ చ। (వివరణము) తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్ (6) ఇతి చ తస్య ఏవ జీవరూపేణ శరీరప్రవేశం దర్శయతి। అతో వేదితుః స్వరూపం బ్రహ్మ॥

పూర్వపక్షము: ఏవం తర్హి ఆత్మత్వాద్ జ్ఞానకర్తృత్వమ్। ఆత్మా జ్ఞాతా ఇతి హి ప్రసిద్ధమ్। సోऽకామయత (6) ఇతి చ। కామినో జ్ఞానకర్తృత్వప్రసిద్ధిః। అతో జ్ఞానకర్తృత్వాత్ జ్ఞప్తిః బ్రహ్మ ఇతి అయుక్తమ్। (సంగ్రహము) అనిత్యత్వప్రసంగాత్ చ। (వివరణము) యది నామ జ్ఞప్తిః జ్ఞానమ్ ఇతి భావరూపతా బ్రహ్మణః, తథాపి అనిత్యత్వం ప్రసజ్యేత। (సంగ్రహము) పారతంత్ర్యం చ।

ఆత్మయేనని శ్రుతి నిరూపిస్తోంది[1]. మరియు ఆ బ్రహ్మయొక్క ప్రవేశము వలన కూడ బ్రహ్మ ఆత్మయే అగును. ఆ బ్రహ్మ సృష్టించి, తరువాత ఆ బ్రహ్మయే ప్రవేశించెను అని శ్రుతి బ్రహ్మయే జీవరూపముగా శరీరమును ప్రవేశించుటను నిరూపిస్తోంది. ఇందువలన తెలియువాని స్వరూపము బ్రహ్మయే.

ఇట్లైనచో ఆత్మయే అగుట వలన బ్రహ్మయందు జ్ఞానకర్తృత్వము వచ్చిపడును. ఎందుకంటే, ఆత్మ (జీవుడు) తెలియువాడు అని లోకప్రసిద్ధము. పైగా, ఆ ఆత్మ కోరుకొనెను అని శ్రుతి చెప్తోంది. కోరువాడు జ్ఞానమునకు కర్త అగునని లోకప్రసిద్ధము. ఇందువలన బ్రహ్మ జ్ఞానమునకు కర్త అగుట వలన, బ్రహ్మ జ్ఞప్తి (ఎరుక) అనుట యుక్తియుక్తము కాదు. పైగా, బ్రహ్మ అనిత్యము అని ప్రసక్తమగును. జ్ఞానశబ్దమునకు భావార్థమును చెప్పి బ్రహ్మ జ్ఞప్తిస్వరూపము అని చెప్పినప్పటికీ, (లౌకికజ్ఞానము అనిత్యమగుట వలన) బ్రహ్మ అనిత్యము అని వచ్చిపడును. మరియు బ్రహ్మకు పరాధీనత వచ్చిపడును. ఎందుకంటే, ధాతువుల అర్థము (క్రియ) లకు కారకముల (క్రియను సంపన్నము చేసే కర్త మొదలైన

[1] వృత్తికారుల మతమునను సరించి ఆనందమయమే బ్రహ్మ అని స్వీకరించి ఈ మాట చెప్పబడెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(వివరణము) ధాత్వర్థానాం కారకాపేక్షత్వాత్। జ్ఞానం చ ధాత్వర్థః। అతః అస్య అనిత్యత్వం పరతంత్రతా చ। న।।

సిద్ధాంతము: (సంగ్రహము) స్వరూపావ్యతిరేకేణ కార్యత్వోపచారాత్। ఆత్మనః స్వరూపం జ్ఞప్తిః న తతో వ్యతిరిచ్యతే। అతో నిత్యా ఏవ। తథాపి బుద్ధేః ఉపాధిలక్షణాయాః చక్షురాదిద్వారైః విషయాకారపరిణామిన్యాః యే శబ్దాద్యాకారావభాసాః, తే ఆత్మవిజ్ఞానస్య విషయభూతాః ఉత్పద్యమానాః ఏవ ఆత్మవిజ్ఞానేన వ్యాప్తాః ఉత్పద్యంతే। తస్మాద్ ఆత్మవిజ్ఞానభాస్యాః చ విజ్ఞానశబ్దవాచ్యాః చ తే ధాత్వర్థభూతాః ఆత్మనః ఏవ ధర్మాః విక్రియారూపాః ఇతి అవివేకిభిః పరికల్ప్యంతే।।

వాటి) అపేక్ష ఉండును. జ్ఞప్తి కూడ ధాత్వర్థమే. ఇందువలన, ఈ జ్ఞానము (బ్రహ్మ) నకు అనిత్యమగుట, పరాధీనత కూడ కలుగును అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా ఎరుక ఆత్మస్వరూపము కంటె భిన్నము కానిదగుటచే, జ్ఞానము కార్యము (పుట్టేది) కాకున్నా కార్యమా యన్నట్లు భావిస్తున్నారు[1]. ఆత్మయొక్క స్వరూపమగు యెరుక ఆత్మకంటె భిన్నము కాదు. ఇందువలన యెరుక నిత్యమే. అయినప్పటికీ, ఆత్మకు ఉపాధి యగు బుద్ధి కన్ను-చెవి మొదలగు ఇంద్రియముల ద్వారా రూపము-శబ్దము మొదలైన విషయముల ఆకారము (వృత్తి) గా పరిణమించి ప్రకాశించినప్పుడు, ఆయా ప్రకాశములు ఎరుకయగు ఆత్మకు విషయములై (ఉపాధులై) పుడుతూనే ఆత్మయగు ఎరుకచే వ్యాపించబడినవై పుడుతున్నాయి. అందువలన ఆత్మయొక్క ఎరుకచే ప్రకాశింపచేయబడే ఆ ప్రకాశములు ఘటపటాదివిజ్ఞానము అనే పేరుతో వ్యవహరించబడుచున్నవి. జ్ఞాధాతువు యొక్క అర్థమగు (క్రియారూపమగు) ఆ పరిచ్ఛిన్నవిజ్ఞానములు ఆత్మ వికారము చెంది పుట్టినవనియు, అవి ఆత్మయొక్క ధర్మములేననియు అవివేకులు (పరిచ్ఛిన్నవిజ్ఞానమునకు అపరిచ్ఛిన్నజ్ఞ

[1] ముఖ్యార్థమునకు విరుద్ధముగా కల్పించుట ఉపచారము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యత్ తు బ్రహ్మణో విజ్ఞానమ్, తత్ సవితృప్రకాశవత్ అగ్న్యుష్ణవత్ చ బ్రహ్మస్వరూపావ్యతిరిక్తం స్వరూపమ్ ఏవ। తత్ న కారణాంతరసవ్యపేక్షమ్, నిత్యాత్మస్వరూపత్వాత్। సర్వభావానాం చ తేన అవిభక్తదేశకాలత్వాత్, కాలాకాశాదికారణత్వాత్, నిరతిశయసూక్ష్మత్వాత్ చ న తస్య అన్యద్ అవిజ్ఞేయం సూక్ష్మం వ్యవహితం విప్రకృష్టం భూతం భవద్ భవిష్యద్ వా అస్తి। తస్మాత్ సర్వజ్ఞం తద్ బ్రహ్మ॥

ప్తికి తేడా తెలియనివారు) కల్పిస్తున్నారు.

వృత్తివిజ్ఞానమునకు విరుద్ధముగా బ్రహ్మయొక్క విజ్ఞానము (విజ్ఞప్తి) ఏది గలదో, అది సూర్యుని ప్రకాశము వలె, మరియు అగ్నియొక్క వేడి వలె, బ్రహ్మ స్వరూపముకంటె భిన్నము కాని స్వరూపము మాత్రమే. అది మరియొక కారణమును అపేక్షించుట లేదు[1]. ఎందుకంటే ఆ విజ్ఞప్తి కాలాతీతముగా ఆత్మయొక్క స్వరూపమై ఉన్నది. సకలపదార్థములు బ్రహ్మ-అభిన్నమగు విజ్ఞప్తియందు మాత్రమే ప్రకాశిస్తూ ఆ విజ్ఞప్తి (బ్రహ్మ) కంటె వేరు కాని దేశకాలములను కలిగియున్నవి. కాలము, ఆకాశము, దేశము మొదలగు వాటికి విజ్ఞప్తియే కారణము. మరియు విజ్ఞ ప్తికంటె సూక్ష్మమైనది మరియొకటి లేదు. కాబట్టి విజ్ఞప్తిస్వరూపమగు బ్రహ్మకు తెలియబడనిది సూక్ష్మము గాని, కనబడకుండా ఉన్నది గాని, దూరముగా నున్నది గాని, గడచినది గాని, ఇప్పుడు ఉన్నది గాని, రాబోయేది గాని మరియొకటి లేదు. కాబట్టి ఆ బ్రహ్మ సర్వమును తెలియునది.

(సంగ్రహము)
మంత్రవర్ణాత్ చ।

మంత్రవాక్యమును బట్టి కూడా బ్రహ్మ సర్వజ్ఞము అని స్పష్టమౌతోంది. బ్రహ్మ

[1] అనగా విజ్ఞప్తి బ్రహ్మయొక్క స్వరూపమే గాని బ్రహ్మచే చేయబడేది కాదు. మరియు ఆ విజ్ఞప్తి తాను ప్రకాశించుటకు ఇంకో ప్రకాశమును అపేక్షించుటలేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(వివరణము) అపాణిపాదో జవనో గ్రహీతా పశ్యత్యచక్షుస్స శృణోత్యకర్ణః। స వేత్తి వేద్యం న చ తస్యాస్తి వేత్తా తమాహురగ్ర్యం పురుషం మహాంతమ్।। (శ్వేతాశ్వతరోపనిషత్, 3-19) ఇతి। న హి విజ్ఞాతుర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యతేऽవినాశిత్వాన్న తు తద్ద్వితీయమస్తి (బృహదారణ్యకోపనిషత్, 4-3-30) ఇత్యాదిశ్రుతేః చ। విజ్ఞాతృస్వరూపావ్యతిరేకాత్ కరణాదినిమిత్తానపేక్షత్వాత్ చ బ్రహ్మణో జ్ఞానస్వరూపత్వే అపి నిత్యత్వప్రసిద్ధిః। అతో న ఏవ ధాత్వర్థః తద్ అక్రియారూపత్వాత్।।

అతః ఏవ చ న జ్ఞానకర్తృ। తస్మాద్ ఏవ చ న జ్ఞానశబ్దవాచ్యమ్ అపి

కాళ్లు లేనిదై వేగంగా పరుగెత్తును, చేతులు లేనిదై పట్టుకొనును. కళ్లు లేని ఆ బ్రహ్మ చూచును[1], చెవులు లేనిదై వినును. ఆ బ్రహ్మ తెలియదగినదానిని తెలియును. కాని ఆ బ్రహ్మను తెలుసుకునేది ఏదీ లేదు. ఆ బ్రహ్మ సృష్టికి మూలమునందున్నట్టియు, సర్వోత్కృష్టమైన పూర్ణ-ఆత్మనుగా (మహాత్ములు) చెప్తున్నారు అని శ్రుతి చెప్తోంది. తెలుసుకునే ఆత్మయొక్క జ్ఞప్తిస్వరూపము వినాశము లేనిది గనుక, అది లుప్తమగుట అనేది లేదు. దానికంటె ఇతరము రెండవది (తెలియదగ్గది) లేదు, అని కూడ శ్రుతి చెప్తోంది గనుక బ్రహ్మాత్మ సర్వజ్ఞము. బ్రహ్మ జ్ఞప్తియే స్వరూపముగా గలదియే అయినప్పటికీ తెలుసుకునేవాని స్వరూపము కంటె ఇతరము కాదు గనుక, ఇంద్రియముల అపేక్ష లేనిది గనుక, నిత్యము (కాలాతీతము) అని (వేదములయందు) ప్రసిద్ధి. ఇందువలన ఆ బ్రహ్మ క్రియ స్వరూపముగా గలది కాదు (వస్తువు) గనుక ధాతువుయొక్క అర్థమైన (కారకసాపేక్షమైన) క్రియ కానే కాదు.

ఇందువలననే (జ్ఞానము నిత్యము గనుకనే) బ్రహ్మ జ్ఞానక్రియకు కర్త కాదు. (లౌకికజ్ఞానము కాదు) కాబట్టియే ఆ

[1] చూపు నిత్యము, అనిత్యము అని రెండు రకములు. అనిత్యమగు చూపునకు కన్ను ఆవశ్యకము గావున ఇది నిత్యమైన చూపు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తద్ బ్రహ్మ। తథాపి తదాభాసవాచకేన బుద్ధిధర్మవిషయేణ జ్ఞానశబ్దేన తత్ లక్ష్యతే న తు ఉచ్యతే। శబ్దప్రవృత్తిహేతుజాత్యాది ధర్మరహితత్వాత్। తథా సత్యశబ్దేన అపి। సర్వవిశేషప్రత్యస్తమితస్వ రూపత్వాద్ బ్రహ్మణో బాహ్యసత్తాసామాన్య విషయేణ సత్యశబ్దేన లక్ష్యతే సత్యం బ్రహ్మ ఇతి న తు సత్యశబ్దవాచ్యమ్ ఏవ బ్రహ్మ॥

ఏవం సత్యాదిశబ్దాః ఇతరేతరసన్నిధా అన్యోన్యనియమ్యనియామకాః సంతః

బ్రహ్మ జ్ఞానమ్ అనే శబ్దముచే నిర్వచించ బడేది కూడా కాదు. అయినప్పటికీ (బ్రహ్మ జ్ఞానశబ్దవాచ్యము కానప్పటికీ) జ్ఞానశబ్దము బ్రహ్మాత్మయొక్క (బుద్ధియం దలి) (వృత్తిజ్ఞానరూపమైన) ప్రతిఫలన మును బోధిస్తుంది. బుద్ధియందలి ధర్మ ములు దానికి (ఆ విధముగా) విషయ ములు అవుతాయి. అట్టి జ్ఞానశబ్దము ఆ బ్రహ్మను లక్షిస్తుందే గాని నిర్వచించదు. ఎందుకంటే, శబ్దము ప్రవర్తిల్లుటకు హేతు వులయ్యే జాతి, గుణము, క్రియ, సంబం ధము అనేవి బ్రహ్మయందు లేవు. అదే ప్రకారముగా సత్యశబ్దముచే కూడా బ్రహ్మ లక్షించబడునే గాని నిర్వచించబడదు. ఎందుకంటే బ్రహ్మయొక్క స్వరూపము నందు సకలవిశేషములు సుతరాము లేవు. సత్యశబ్దము బాహ్య (లోకసిద్ధ) వస్తువులయందు అన్నింటియందు సమా నముగా ఉండే సత్త (ఉనికి అనే జాతి) ను బోధిస్తుంది. అట్టి సత్యశబ్దము బ్రహ్మను లక్షిస్తుందే గాని, బ్రహ్మ సాక్షాత్తుగా సత్యశబ్దముచే నిర్వచించబడేదైతే కాదు.

ఈ ప్రకారముగా సత్యజ్ఞాన-అనంతశబ్ద ములు ఒకదాని సన్నిధిలో మరియొకటి ఒకదానిని మరియొకటి నియంత్రిస్తు న్నవై[1], సత్య-జ్ఞానశబ్దముల వాచ్యార్థ

[1] సత్యశబ్దవిశేషణము వలన జ్ఞానము లౌకికము కాదు; జ్ఞానశబ్దవిశేషణము వలన సత్యము జడము కాదు ఇత్యాది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సత్యాదిశబ్దవాచ్యాత్ తన్నివర్తకాః బ్రహ్మణో లక్షణార్థాః చ భవంతి ఇత్యతః సిద్ధమ్, యతో వాచో నివర్తంతే, అప్రాప్య మనసా సహ (బ్రహ్మవల్లీ, 4), అనిరుక్తేऽనిలయనే (7) ఇతి చ అవాచ్యత్వం నీలోత్పలవద్ అవాక్యార్థత్వం చ బ్రహ్మణః||

ముల (సత్తాసామాన్యము, లోకసిద్ధమైన జ్ఞానము) నుండి ఆ బ్రహ్మను వేరు జేస్తున్నవై, బ్రహ్మను లక్షింపజేసే ప్రయోజనమును నెరవేరుస్తున్నవి. దీనిని బట్టి బ్రహ్మ శబ్దములచే ఇదమిత్థముగా నిర్వచించబడేది కాదనియు, ఒక వాక్యమునకు అర్థముగా బ్రహ్మ చిక్కదనియు తేలినది. ఇదే విషయమును, దేనినుండియైతే వాక్కులు మనస్సుతో సహా చేరుకోలేక వెనుదిరిగినవో అనియు, నిర్వచింప శక్యము కాని, ఆశ్రితము కాని బ్రహ్మ యందు -- అని శ్రుతులు నిర్ధారిస్తున్నవి.

అవతారిక: తద్ యథావ్యాఖ్యాతం బ్రహ్మ ---

పైన చేసిన వ్యాఖ్యకు అనురూపముగా ఆ బ్రహ్మను ---

యో వేద నిహితం గుహాయాం పరమే వ్యోమన్ । సోऽశ్నుతే
సర్వాన్ కామాన్ త్సహ । బ్రహ్మణా విపశ్చితేతి ॥

ఎవడైతే సర్వాతిశాయి హృదయాకాశము (అవ్యాకృతము) నందలి బుద్ధి అనే గుహయందు (సాక్షిరూపముగా) నిక్షిప్తమైన బ్రహ్మను తెలియునో, (లేదా గుహ యనదగిన పరమాకాశము (అవ్యాకృతము) నందు నిక్షిప్తమైన బ్రహ్మను తెలియునో), అట్టివాడు సర్వజ్ఞమైన (సర్వసాక్షియైన) బ్రహ్మరూపముగా సకలకామనలను ఒకేసారి పొందును, అని మంత్రము.

యో వేద విజానాతి నిహితం స్థితం గుహాయామ్। గూహతేః సంవరణార్థస్య, నిగూఢాః అస్యాం

ఎవడైతే గుహయందు ఉన్న బ్రహ్మను తెలియునో. గుహూ సంవరణే, కప్పివేయుట అనే అర్థము గల ధాతువునుండి గుహా శబ్దము పుట్టినది. దీనియందు తెలియుట, తెలియబడేది మరియు తెలియు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జ్ఞానజ్ఞేయజ్ఞాతృపదార్థాః ఇతి గుహా బుద్ధిః। గూఢౌ అస్యాం భోగాపవర్గౌ పురుషార్థౌ ఇతి వా, తస్యామ్। పరమే ప్రకృష్టే వ్యోమన్ వ్యోమ్ని ఆకాశే అవ్యాకృతాఖ్యే। తద్ హి పరమం వ్యోమ, ఏతస్మిన్ను ఖల్వక్షరే గార్గ్యాకాశః (బృహదారణ్యకోపనిషత్, 3-8-11) ఇతి అక్షరసంనికర్షాత్। గుహాయాం వ్యోమ్ని ఇతి వా సామానాధికరణ్యాద్ అవ్యాకృతాకాశమ్ ఏవ గుహా। తత్ర అపి నిగూఢాః సర్వే పదార్థాః త్రిషు కాలేషు కారణత్వాత్ సూక్ష్మతరత్వాత్ చ। తస్మిన్ అంతః నిహితం బ్రహ్మ॥

హార్దమ్ ఏవ తు పరమం వ్యోమ ఇతి న్యాయ్యం విజ్ఞానాంగత్వేన వ్యోమ్నో

వాడు అనే పదార్థములు దాగి ఉంటాయి గనుక గుహ అనగా బుద్ధి. లేదా దీనియందు భోగము (సుఖదుఃఖములు) మరియు మోక్షము అనే పురుషార్థములు దాగి ఉండును గనుక బుద్ధియే గుహ. వ్యోమన్ - వ్యోమ్ని, ఆకసమునందు. అవ్యాకృతము అనే పేరు గల గొప్ప ఆకాశము (మాయాశక్తి, భూతాకాశము కాదు) నందు. గొప్ప ఆకాశము నిశ్చయముగా ఆ అవ్యాకృతమే. ఏలయనగా, ఓ గార్గీ! ఈ అక్షరపరబ్రహ్మయందు ఆకాశము -- అనే శ్రుతిని బట్టి అవ్యాకృతాకాశము అక్షరపరబ్రహ్మకు సాక్షాత్తు సంబంధము (ఉపాధి) గలది. లేదా[1], గుహాయాం వ్యోమ్ని అనే రెండు పదములు ఒకే విభక్తిలో ఉన్నాయి గనుక గుహ అవ్యాకృత-ఆకాశమే. అవ్యాకృతము వ్యాకృతజగత్తునకు కారణము గనుక, మరియు కారణమగు అవ్యాకృతము కార్యము అగు వ్యాకృతముకంటె ఎక్కువ సూక్ష్మము గనుక, ఆ అవ్యాకృతాకాశమునందు సకలపదార్థములు మూడు (సృష్టిస్థితిసంహార) కాలములయందు దాగి ఉన్నాయి. ఆ అవ్యాకృతమునందు లోపల బ్రహ్మ నిక్షిప్తమైయున్నది.

కానైతే, హృదయమునందలి

[1]గుహకు, ఆకాశమునకు వైయధికరణ్యమును కాకుండా సామానాధికరణ్యమును చెప్పే పక్షమునందు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వివక్షితత్వాత్। యో వై స బహిర్ధా పురుషాదాకాశః, యో వై సోఽంతఃపురుష ఆకాశః (ఛాందోగ్యోపనిషత్, 3-12-7,8) ఇతి శ్రుత్యంతరాత్ ప్రసిద్ధం హార్దస్య వ్యోమ్నః పరమత్వమ్। తస్మిన్ హార్దే వ్యోమ్ని యా బుద్ధిః గుహా తస్యాం నిహితం బ్రహ్మ తద్వృత్త్యా వివిక్తతయా ఉపలభ్యతే ఇతి। న హి అన్యథా విశిష్టదేశకాలసంబంధః అస్తి బ్రహ్మణః సర్వగతత్వాత్ నిర్విశేషత్వాత్ చ॥

సః ఏవం బ్రహ్మ విజానన్ కిమ్? ఇతి ఆహ। అశ్నుతే భుంక్తే సర్వాన్ నిరవశిష్టాన్ కామాన్ భోగాన్ ఇతి అర్థః। కిమ్

ఆకాశమును (సగుణబ్రహ్మ-)ఉపాసనకు అంగము (స్థానము) గా శ్రుతి చెప్పగోరు చున్నది గనుక, పరమాకాశము అంటే హృదయమునందలి ఆకాశము అని చెప్పుటయే యుక్తియుక్తముగా నుండును. పురుషునికంటె బయటనుండే ఆకాశమేది గలదో ఇయ్యది పురుషునియందు లోపల ఏ ఈ ఆకాశము గలదో ఇదియే; ఇయ్యది హృదయము లోపల ఈ ఏ ఆకాశము గలదో ఇదియే; ఇయ్యది పూర్ణము అంటూ ఇంకో శ్రుతిని బట్టి హృదయాకాశము సర్వోత్కృష్టము అని ప్రసిద్ధమే. హృదయమునకు చెందిన ఆ ఆకాశమునందు బుద్ధి అనే ఏ గుహ గలదో, దానియందు (సాక్షిరూపముగా) నిక్షిప్తమై ఉన్న బ్రహ్మ ఆ బుద్ధియొక్క వృత్తిరూపముగా (బుద్ధితోడి సంసర్గముతో) వివిక్తము (స్ఫుటము) గా (బుద్ధ్యాదులకంటె విలక్షణముగా) అనుభవమునకు వస్తున్నది గనుక, అది (హృదయాకాశము) పరమాకాశము అగును. ఎందుకంటే, మరియొక ప్రకారముగా బ్రహ్మకు ప్రత్యేకించి దేశముతో గాని, కాలముతో గాని సంబంధము సంభవము కాదు. ఏలయనగా, బ్రహ్మ సర్వవ్యాపకము మరియు విశేషములు లేనిది.

ఆతడు ఈ ప్రకారముగా బ్రహ్మను తెలుసుకుని దేనిని పొందును? అన్నచో, శ్రుతి చెప్తోంది. అనుభవించును, సకలము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అస్మదాదివత్ పుత్రస్వర్గాదీన్ పర్యాయేణ? న ఇతి ఆహ। సహ యుగపద్ ఏకక్షణోపారూఢాన్ ఏవ ఏకయా ఉపలబ్ధ్యా సవితృప్రకాశవత్ నిత్యయా బ్రహ్మస్వరూపావ్యతిరిక్తయా యామ్ అవోచామ సత్యం జ్ఞానమనంతమ్ ఇతి। ఏతత్ తద్ ఉచ్యతే బ్రహ్మణా సహ ఇతి||

బ్రహ్మభూతో విద్వాన్ బ్రహ్మస్వరూపేణ ఏవ సర్వాన్ కామాన్ సహ అశ్నుతే। న యథా ఉపాధికృతేన స్వరూపేణ ఆత్మనా జలసూర్యకాదివత్ ప్రతిబింబభూతేన సాంసారికేణ ధర్మాదినిమిత్తాపేక్షాన్ చక్షురాదికరణాపేక్షాన్ చ కామాన్ పర్యాయేణ అశ్నుతే లోకః। కథం తర్హి? యథోక్తేన ప్రకారేణ సర్వజ్ఞేన సర్వగతేన సర్వాత్మనా నిత్యబ్రహ్మాత్మస్వరూపేణ ధర్మాదినిమిత్తానపేక్షాన్

లైన, అంటే ఇంకా ఏమీ మిగిలి లేని, కామములను, అంటే భోగములను అని యర్థము. పుత్రుడు, స్వర్గము, సంపదలు మొదలైన భోగములను మనము ఒకదాని తరువాత మరియొక దానిని అనుభవి స్తాము. ఆతడు కూడ అటులనేనా? కాదు అని శ్రుతి చెప్తోంది. సహ - ఒకేసారి, ఒకే క్షణమునందు ఇమడ్చబడి ప్రకటమైనవా టిని. సూర్యప్రకాశమువలె నిత్యమైన ట్టియు, బ్రహ్మస్వరూపముకంటె వేరు కాని ఒకే అనుభవముతో పొందును. దేని నైతే సత్యము, జ్ఞానము, అనంతము అని వర్ణించినామో. అదే విషయము ఈ ప్రకా రముగా, బ్రహ్మతో కూడి అని చెప్పబడుచున్నది.

బ్రహ్మతో అభేదమును పొందిన జ్ఞాని బ్రహ్మస్వరూపముతోనే సకలకామనలను ఒకేసారి అనుభవించును. నీటియందు సూర్యుడు ప్రతిఫలించునట్లుగా దేహాదిసం ఘాతమునందు పరమాత్మ ప్రతిఫలించి ఆ దేహోపాధిచే కల్పించబడిన సంసారబ ద్ధమైన స్వరూపముతో జీవుడు భోగము లను ఒకదాని తరువాత మరియొకదానిని అనుభవించును. ధర్మము-పుణ్యము నిమి త్తముగా కలిగే ఆ భోగములు కన్ను-చెవి మొదలగు ఇంద్రియములకు లోబడి లభిం చును. కాని జ్ఞానియొక్క ఆనందానుభ వము అట్టిది కాదు. మరి యెట్లు? పైన చెప్పబడిన ప్రకారముగా సర్వము దెలిసి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చక్షురాదికరణనిరపేక్షాన్ చ సర్వాన్ కామాన్ సహ ఏవ అశ్నుతే ఇతి అర్థః। విపశ్చితా మేధావినా సర్వజ్ఞేన। తద్ హి వైపశ్చిత్యం యత్ సర్వజ్ఞత్వం తేన సర్వజ్ఞస్వరూపేణ బ్రహ్మణా అశ్నుతే ఇతి। ఇతిశబ్దో మంత్రపరిసమాప్త్యర్థః।।

నట్టియు, సర్వమును వ్యాపించినట్టియు, సర్వము తానే అయినట్టియు[1], కాలాతీతముగా బ్రహ్మయే అగు తన స్వరూపముచే ధర్మము-పుణ్యము మొదలైన నిమిత్తముల అపేక్ష లేనట్టియు, మరియు కన్ను-చెవి మొదలైన ఇంద్రియముల అపేక్ష లేని సకలభోగములను ఒకే పర్యాయము అనుభవించును అని యర్థము. ఇతి - అని, మంత్రము ముగిసినదని యర్థము.

<u>అవతారిక:</u> సర్వః ఏవ వల్ల్యర్థో బ్రహ్మవిదాప్నోతి పరమ్ ఇతి బ్రాహ్మణవాక్యేన సూత్రితః। సః చ సూత్రితః అర్థః సంక్షేపతో మంత్రేణ వ్యాఖ్యాతః। పునః తస్య ఏవ విస్తరేణ అర్థనిర్ణయః కర్తవ్యః ఇతి ఉత్తరః తద్వృత్తిస్థానీయో గ్రంథః ఆరభ్యతే తస్మాద్వా ఏతస్మాద్ ఇత్యాదిః।।

వల్లియొక్క విషయవస్తువును అంతను, బ్రహ్మవేత్త పరమును పొందును అనే బ్రాహ్మణవాక్యము సూత్రరూపముగా చెప్పినది. సూత్రరూపముగా చెప్పబడిన ఆ విషయవస్తువే మంత్రముచే సంక్షిప్త ముగా వ్యాఖ్యానించబడినది. మరల అదే విషయవస్తువునకు విస్తారముగా తాత్పర్య మును నిర్ణయించవలెననే హేతువుచే తరువాతి గ్రంథము ఆరంభించబడుచు న్నది. తస్మాద్వా ఏతస్మాద్ అని మొద లయ్యే తరువాతి గ్రంథము పై విషయవ స్తువునకు వృత్తి (వివరణము) అగును.

తస్మాద్వా ఏతస్మాదాత్మన ఆకాశస్సంభూతః । ఆకాశాద్వాయుః ।
వాయోరగ్నిః । అగ్నేరాపః । అద్భ్యః పృథివీ । పృథివ్యా
ఓషధయః । ఓషధీభ్యోఽన్నమ్ । అన్నాత్పురుషః ।।

[1] జ్ఞాని సర్వసాక్షియై సర్వాత్మయై సర్వప్రాణుల సుఖమును తానే పొందును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అట్టి ఈ బ్రహ్మాత్మనుండి నిశ్చయముగా ఆకాశము పుట్టెను. ఆకాశమునుండి వాయువు, వాయువునుండి అగ్ని, అగ్నినుండి జలములు, జలములనుండి పృథివి, పృథివినుండే ఓషధులు పుట్టెను. ఓషధులనుండి ఆహారము, ఆహారమునుండి పురుషుడు పుట్టెను.

తత్ర చ సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ ఇతి ఉక్తం మంత్రాదౌ తత్ కథం సత్యం జ్ఞానమ్ అనంతం చ? ఇత్యతః ఆహ। తత్ర త్రివిధం హి ఆనంత్యం దేశతః కాలతో వస్తుతః చ ఇతి। తద్ యథా దేశతః అనంతః ఆకాశః। న హి దేశతః తస్య పరిచ్ఛేదః అస్తి। న తు కాలతః చ ఆనంత్యం వస్తుతః చ ఆకాశస్య। కస్మాత్? కార్యత్వాత్। న ఏవం బ్రహ్మణః ఆకాశవత్ కాలతః అపి అంతవత్త్వమ్ అకార్యత్వాత్। కార్యం హి వస్తు కాలేన పరిచ్ఛిద్యతే। అకార్యం చ బ్రహ్మ। తస్మాత్ కాలతః అస్య ఆనంత్యమ్।।

ఆ మంత్రమునందు మంత్రమునకు ఆరంభమునందే బ్రహ్మ సత్యము, జ్ఞానము, అనంతము అని చెప్పబడెను. బ్రహ్మ సత్యము, జ్ఞానము, అనంతము కూడా ఎట్లు అగును? అని ప్రశ్న. శ్రుతి ఇట్లు చెప్పుచున్నది. ఏలయనగా, సత్య-జ్ఞాన-అనంతములు మూడింటిలో అనంతము అగుట అనేది దేశమును బట్టి, కాలమును బట్టి, మరియు వస్తువును బట్టి అని మూడు ప్రకారములుగా ఉన్నది. అది యెట్లనగా -- ఆకాశము దేశమును బట్టి అంతము లేనిది (అవకాశము రూపముగా అంతటా ఉన్నది). దేశమును బట్టి ఆకాశమునకు హద్దు లేదు అని ప్రసిద్ధమే. కానైతే ఆకాశమునకు కాలమును బట్టి, వస్తువును బట్టి కూడా అనంతము అగుట లేదు. ఎందువలన? పుట్టేది అగుట వలన. బ్రహ్మ పుట్టేది కాదు గనుక, కాలమును బట్టి వచ్చే ఈ రకమైన అంతమును కలిగి యుండుట బ్రహ్మకైతే లేదు. ఏలయనగా, పుట్టే వస్తువు కాలముచే పరిచ్ఛిన్నము (అంతము గలది) చేయబడును. బ్రహ్మ యైతే పుట్టేది కాదు. కావున ఈ బ్రహ్మకు కాలమును బట్టి అంతమగుట లేదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తథా వస్తుతః। కథం పునః వస్తుతః ఆనంత్యమ్? (సంగ్రహము) సర్వానన్యత్వాత్। (వివరణము) భిన్నం హి వస్తు వస్త్వంతరస్య అంతో భవతి। వస్త్వంతరబుద్ధిః హి ప్రసక్తాద్ వస్త్వంతరాత్ నివర్తతే। యతో యస్య బుద్ధేః వినివృత్తిః సః తస్య అంతః। తద్ యథా గోత్వబుద్ధిః అశ్వత్వాద్ వినివర్తతే ఇతి అశ్వత్వాంతం గోత్వమ్ ఇతి అంతవద్ ఏవ భవతి। సః చ అంతో భిన్నేషు వస్తుషు దృష్టః। న ఏవం బ్రహ్మణో భేదః। అతో వస్తుతః అపి ఆనంత్యమ్। కథం పునః సర్వానన్యత్వం బ్రహ్మణః? ఇతి ఉచ్యతే। సర్వవస్తుకారణత్వాత్। సర్వేషాం హి వస్తూనాం కాలాకాశాదీనాం కారణం బ్రహ్మ॥

అదే ప్రకారముగా బ్రహ్మ వస్తువును బట్టి అనంతము. బ్రహ్మ వస్తువును బట్టి అనంతము ఎట్లు అగును? ఏలయనగా, బ్రహ్మ సర్వముకంటె వేరుగా లేదు. ఎందుకంటే, వేరుగా ఉండే వస్తువు (ఇ అనుకొనుడు) మరియొక వస్తువు (అ) నకు అంతము అగును. ఎందుకంటే, వేరే వస్తువు (ఇ) నందలి బుద్ధి ప్రకృతమునందలి వేరే వస్తువు (అ) నుండి మరలును. దేని (అ) నుండి దేని (ఇ) బుద్ధి వెనుకకు మరలునో, అది (ఇ) దాని(అ)కి అంతము అగును. అది యెల్లాగంటే, ఆవు అనే బుద్ధి గుర్రము అనే బుద్ధినుండి వెనుకకు మరలును (గుర్రము-బుద్ధి పోయి ఆవు-బుద్ధి వచ్చును). అంటే ఆవు అగుట గుర్రము అగుటకు అంతము పెట్టుచున్నది. కాబట్టి గుర్రము అగుట అంతము గలదియే అగును. అట్టి అంతము వేర్వేరుగా ఉండే వస్తువుల యందు మనకు అనుభవములోనున్నదియే. ఈ ప్రకారముగా ఇట్టి బ్రహ్మకంటె భిన్నమైనది లేదు. ఇందువలన, బ్రహ్మకు వస్తువును బట్టి అంతము అగుట లేదు. అట్లైనచో, బ్రహ్మ సర్వముకంటె భిన్నము కాకుండుట యెట్లు? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది. బ్రహ్మ సర్వవస్తువులకు కారణము గనుక. ఏలయనగా, కాలము, ఆకాశము, వాయువు మొదలైన సకలవస్తువులకు బ్రహ్మ కారణము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షము: కార్యాపేక్షయా వస్తుతః అంతవత్త్వమ్ ఇతి చేత్, న||

కార్యమగు జగత్తుయొక్క అపేక్షచే బ్రహ్మ వస్తువును బట్టి అంతము గలది (బ్రహ్మకంటె జగత్తు వేరే ఉన్నది) అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము) అనృతత్వాత్ కార్యవస్తునః। (వివరణము) న హి కారణవ్యతిరేకేణ కార్యం నామ వస్తుతః అస్తి యతః కారణబుద్ధిః నివర్తేత। వాచాऽऽరంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమ్ (ఛాందోగ్యోపనిషత్, 6-1-4), ఏవం సదేవ సత్యమ్ (6-8-7) ఇతి శ్రుత్యంతరాత్||

ఏలయనగా, పుట్టే వస్తువు సత్యము కాదు. ఎందుకంటే, కార్యము (పుట్టేది) అనేది కారణముకంటె వేరుగా యథార్థముగా లేదు. ఉండి ఉంటే కారణబుద్ధి తొలగి కార్యబుద్ధి కలిగి ఉండేది[14]. మట్టితో తయారయ్యే కుండ ఇత్యాది కార్యము వాక్కుతో ఆరంభమగును, అంటే వాక్కే ఆలంబనముగా గలది, కేవలము పేరు మాత్రమే. మట్టి అనేదే సత్యము. ఇదే ప్రకారముగా సత్ (ఉన్నది) యే సత్యము అని ఇంకో శ్రుతి చెప్తోంది.

తస్మాద్ ఆకాశాదికారణత్వాద్ దేశతః తావద్ అనంతం బ్రహ్మ। ఆకాశో హి అనంతః ఇతి ప్రసిద్ధం దేశతః। తస్య చ ఇదం కారణమ్। తస్మాత్ సిద్ధం దేశతః ఆత్మనః

అందువలన ఆకాశము-వాయువు మొదలైనవాటికి కారణమగుట వలన బ్రహ్మమైతే దేశమును బట్టి అంతము లేనిది. ఏలయనగా, ఆకాశము దేశమును బట్టి అంతము లేనిది అని ప్రసిద్ధము. అట్టి ఆకాశమునకు కూడా ఈ బ్రహ్మ కారణము. అందువలన ఆత్మ (బ్రహ్మ) కు దేశమును బట్టి అంతము లేకుండుట సిద్ధించినది. ఏలయనగా, లోకమునందు

14 ఇందువలననే మట్టి కుండ ఇత్యాదిగా కారణబుద్ధి కార్యమునందు అనువృత్తమౌతోంది. సన్ ఘటః, సన్ పటః ఇత్యాదిగా సద్బుద్ధి జగత్తునందు అనువృత్తమౌతోంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆనంత్యమ్। న హి అసర్వగతాత్ సర్వగతమ్ ఉత్పద్యమానం లోకే కించిద్ దృశ్యతే। అతో నిరతిశయమ్ ఆత్మనః ఆనంత్యం దేశతః, తథా అకార్యత్వాత్ కాలతః, తద్భిన్నవస్త్వంతరాభావాత్ చ వస్తుతః। అతః ఏవ నిరతిశయసత్యత్వమ్।।

సర్వవ్యాపకము కాని (పరిచ్ఛిన్నమైన) దానినుండి సర్వవ్యాపకమైన తత్త్వము ఏదైననూ పుట్టుట అనుభవములో లేదు. ఇందువలన, దేశమును బట్టి అంతము లేకుండుట అనే అంశమునందు ఆత్మను మించినది మరియొకటి లేదు. అదే ప్రకారముగా, పుట్టుక లేనిది అగుట వలన కాలమును బట్టి బ్రహ్మ అంతము లేనిది. మరియు ఆ బ్రహ్మకంటె వేరైన వస్తువు మరియొకటి లేనందువలన వస్తువును బట్టి కూడా బ్రహ్మ అంతము లేనిది. ఇందువలననే, బ్రహ్మను మించి సత్యమైనది మరియొకటి లేదు.

తస్మాద్ ఇతి మూలవాక్యసూత్రితం బ్రహ్మ పరామృశ్యతే। ఏతస్మాద్ ఇతి మంత్రవాక్యేన అనంతరం యథాలక్షితమ్। యద్ బ్రహ్మ ఆదౌ బ్రాహ్మణవాక్యేన సూత్రితం యత్ చ సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ ఇతి అనంతరమ్ ఏవ లక్షితం తస్మాద్ ఏతస్మాద్ బ్రహ్మణః ఆత్మనః ఆత్మశబ్దవాచ్యాత్। ఆత్మా హి తత్ సర్వస్య, తత్సత్యం స ఆత్మా

తస్మాత్ - దానినుండి అనే సర్వనామము బ్రహ్మవిదాప్నోతి -- అనే మూలవాక్యమునందు సూత్రప్రాయముగా చెప్పిన బ్రహ్మను పరామర్శిస్తుంది (తోపింపజేస్తుంది). ఏతస్మాత్ - దీని నుండి అనేది తరువాత మంత్రవాక్యముచే లక్షించబడినదానిని పరామర్శిస్తుంది. ఏ బ్రహ్మయైతే మొట్టమొదట బ్రాహ్మణవాక్యముచే సూత్రరూపముగా చెప్పబడెనో, తరువాతనే ఏ బ్రహ్మయైతే సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ అని లక్షింపజేయబడినదో, అట్టి ఈ ఆత్మయగు బ్రహ్మనుండి, అనగా ఆత్మ అనే పదముచే బోధించబడే బ్రహ్మనుండి. ఎందుకంటే, ఆ బ్రహ్మ సర్వమునకు ఆత్మ (వాస్తవమగు స్వరూపము). ఏలయనగా, ఆ బ్రహ్మ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(ఛాందోగ్యోపనిషత్, 6-8-16) ఇతి శ్రుత్యంతరాత్। అతో బ్రహ్మ ఆత్మా। తస్మాద్ ఏతస్మాద్ బ్రహ్మణః ఆత్మస్వరూపాద్ ఆకాశః సంభూతః సముత్పన్నః॥

ఆకాశో నామ శబ్దగుణః అవకాశకరో మూర్తద్రవ్యాణామ్। తస్మాద్ ఆకాశాత్ స్వేన స్పర్శగుణేన పూర్వేణ చ కారణగుణేన శబ్దేన ద్విగుణో వాయుః సంభూతః ఇతి అనువర్తతే। వాయోః చ స్వేన రూపగుణేన పూర్వాభ్యాం చ త్రిగుణః అగ్నిః సంభూతః। అగ్నేః స్వేన రసగుణేన పూర్వైః చ త్రిభిః చతుర్గుణాః ఆపః సంభూతాః। అద్భ్యః స్వేన గంధగుణేన పూర్వైః చతుర్భిః పంచగుణా పృథివీ సంభూతా। పృథివ్యాః ఓషధయః। ఓషధీభ్యః[1] అన్నమ్। అన్నాద్ రేతోరూపేణ పరిణతాత్

సత్యము, అది ఆత్మ అని ఇంకో శ్రుతి చెప్తోంది. ఇందువలన బ్రహ్మయే ఆత్మ. అట్టి ఈ ఆత్మస్వరూపమైన బ్రహ్మనుండి ఆకాశము పుట్టినది.

ఆకాశము అనగా శబ్దము అనే గుణము కలిగి, రూపము గల ద్రవ్యములకు అవకాశము (ఖాళీ) ను ఇచ్చేది. ఆ ఆకాశమునుండి వాయువు పుట్టెను. ఆ వాయువునకు తనదైన (అసాధారణ) స్పర్శగుణముతో బాటుగా దానికి ముందున్న కారణముయొక్క శబ్దగుణము కూడ అనువృత్తమగుటచే, వాయువునకు గుణములు రెండు. సంభూతః - పుట్టెను అనే పదము అనువృత్తమగుచుండును. వాయువునుండి అగ్ని పుట్టెను. అగ్నికి తనదైన రూపమనే గుణముతో బాటు ముందున్న కారణము యొక్క రెండు గుణములు కలిసి వెరసి మూడు గుణములు ఉండును. అగ్ని నుండి జలములు పుట్టెను. జలములకు తమదైన రసగుణముతో బాటుగా ముందున్న కారణము యొక్క మూడు గుణములు కలిసి వెరసి నాలుగు గుణములు ఉండును. జలముల నుండి పృథివి పుట్టెను. పృథివికి తనదైన గంధగుణముతో బాటుగా ముందున్న కారణముయొక్క నాలుగు గుణములు కలిసి వెరసి ఐదు గుణములు. పృథివినుండి

[1] ఓషధిశబ్దమునకు వైదికప్రయోగములో ఓషధీభ్యః అని దీర్ఘము ఉండును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పురుషః
శిరఃపాణ్యాద్యాకృతిమాన్।।

చెట్టుచేమలు పుట్టినవి. చెట్టుచేమలనుండి ఆహారము పుట్టినది. రేతస్సు రూపముగా పరిణామము చెందిన ఆహారమునుండి తల, చేతులు, కాళ్లు మొదలైన ఆకారము గల మనిషి పుట్టెను.

స వా ఏష పురుషోऽన్నరసమయః ।।

ఆ ఈ మనిషి నిశ్చయముగా ఆహారముయొక్క సారము పరిణమించి తల, చేతులు, కాళ్లు మొదలైన ఆకారమును పొందును.

సః వై ఏషః పురుషః అన్నరసమయః అన్నరసవికారః। పురుషాకృతిభావితం హి సర్వేభ్యః అంగేభ్యః తేజః సంభూతం రేతో బీజమ్। తస్మాద్ యో జాయతే సః అపి తథా పురుషాకృతిః ఏవ స్యాత్। సర్వజాతిషు జాయమానానాం జనకాకృతినియమదర్శనాత్।।

ఆ ఈ మనిషి నిశ్చయముగా ఆహారముయొక్క సారము పరిణమించి తయారైనవాడు. ఎందుకంటే, అవయవములన్నింటినుండి మనిషి ఆకారవాసనావాసితమైన తేజస్సు (సారము) పుడుతుంది. అదియే రేతస్సు అనే విత్తు. దానినుండి ఏ ప్రాణి పుట్టునో, ఆ ప్రాణి కూడ మనిషి ఆకారమునే కలిగి యుండును. ఏలయనగా, సకలజాతులయందు పుట్టే ప్రాణులకు తండ్రి ఆకారము ఉండుననే నియమము అనుభవములోనున్నదియే.

ప్రశ్న: సర్వేషామ్ అపి అన్నరసవికారత్వే బ్రహ్మవంశ్యత్వే చ అవిశిష్టే కస్మాత్ పురుషః ఏవ గృహ్యతే?

సకలప్రాణులు తేడా లేకుండా ఆహారముయొక్క సారము పరిణమించి తయారైనవియే, బ్రహ్మవంశమునకు చెందినవియే (బ్రహ్మనుండి పుట్టినవియే) కాగా, మనిషి మాత్రమే (శ్రుతిచే) స్వీకరించబడుటకు కారణమేమి?

ఉత్తరము: ప్రాధాన్యాత్।।

మనిషి సకలప్రాణులలో ప్రధానుడు గనుక.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

<u>ప్రశ్న:</u> కిం పునః ప్రాధాన్యమ్?

<u>ఉత్తరము:</u> (సంగ్రహము) కర్మజ్ఞానాధికారః।

(వివరణము) పురుషః ఏవ హి శక్తత్వాద్ అర్థిత్వాద్ అపర్యుదస్తత్వాత్ చ కర్మజ్ఞానయోః అధిక్రియతే। పురుషే త్వేవావిస్తరామాత్మా స హి ప్రజ్ఞానేన సంపన్నతమో విజ్ఞాతం వదతి విజ్ఞాతం పశ్యతి వేద శ్వస్తనం వేద లోకాలోకా మర్త్యేనామృతమీక్షతీత్యేవం సంపన్నః। అథేతరేషాం పశూనామశనాయాపిపాసే ఏవాభివిజ్ఞానమ్ (ఐతరేయ ఆరణ్యకమ్, 2-3-2) ఇత్యాది శ్రుత్యంతరదర్శనాత్।।

<u>అవతారిక:</u> సః హి పురుషః ఇహ విద్యయా అంతరతమం బ్రహ్మ సంక్రామయితుమ్ ఇష్టః। తస్య చ బాహ్యాకారవిశేషేషు అనా

మనిషియొక్క ప్రాధాన్యమైతే యెట్టిది?

కర్మ-ఉపాసన-జ్ఞానములయందు యోగ్యత. సమర్థుడగుట వలన, కర్మాదుల ఫలమును కోరువాడు అగుట వలన, మరియు కర్మాదులనుండి బహిష్కరించబడకుండుట వలన, మనిషి మాత్రమే కర్మ-ఉపాసన-జ్ఞానముల యందు యోగ్యత గలవాడు అగుచున్నాడు. ఏలయనగా, మనిషియందైతే ఆత్మ (చైతన్యము) చాల అధికముగా ఆవిష్కృతమౌతోంది; ఎందుకంటే ఆ మనిషి తెలివితేటలతో చాల సంపన్నుడై ఉన్నాడు; తెలిసినదానిని చెప్తున్నాడు; తెలిసినదానిని చూస్తున్నాడు; రేపు రాబోవుదానిని తెలియుచున్నాడు; భోగ్యములను, వాటిని పొందే సాధనములను (ఇహపరలోకములను) తెలియుచున్నాడు; నశించే స్వభావము గల సాధనముల (కర్మ-ఉపాసనల) తో అమృతత్వమును చూస్తున్నాడు (పొందగోరుచున్నాడు); ఈ ప్రకారముగా సంపన్నుడై ఉన్నాడు; దీనికి భిన్నముగా మిగిలిన పశుపక్ష్యాదులకు ఆకలిదప్పికలకు చెందిన విశేషజ్ఞానము మాత్రమే ఉండును అంటూ వేరే శ్రుతి చెప్తోంది.

ఈ బ్రహ్మవల్లియందు ఆ మనిషి విద్యచే అంతరతమమగు ఆత్మయే అగు బ్రహ్మయందు ప్రవేశించుట (విలీనమ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

త్మసు ఆత్మభావితా బుద్ధిః అనాలంబ్య విశేషం కంచిత్ సహసా అంతరతమప్రత్యగాత్మవిషయా నిరాలంబనా చ కర్తుమ్ అశక్యా ఇతి దృష్టశరీరాత్మసామాన్యకల్పనయా శాఖాచంద్రనిదర్శనవద్ అంతః ప్రవేశయన్ ఆహ --

గుట) శ్రుతికి అభీష్టము. ఆ మనిషియొక్క బుద్ధి (సచ్చిదాత్మకు) బయట వేర్వేరు ఆకారములతో ఉండే అనాత్మలయందు ఆత్మ (తాను) అనే వాసన కలిగియుండును. అట్టి బుద్ధి ఏదో ఒక ఆలంబనము లేకుండా ఒక్క ఉదుటున మనిషికి అంతరతమమైన స్వరూపము (సచ్చిత్) నందు విలీనమై ఆలంబనము లేకుండా ఉండేట్లు చేయుట శక్యము కాదు. కావున, కంటికి కనబడే దేహమే ఆత్మ అనే సర్వజనసాధారణమైన కల్పనతో లోపలికి ఆ బుద్ధిని ప్రవేశ పెడుతూ -- చంద్రుని చూపుటకై చెట్టు కొమ్మను చూపే విధముగా -- శ్రుతి ఈ క్రింది విధముగా చెప్తోంది ---

తస్యేదమేవ శిరః । అయం దక్షిణః పక్షః । అయముత్తరః పక్షః । అయమాత్మా । ఇదం పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి॥

వానికి ఇదియే తల. ఇది ఎడమ రెక్క. ఇది కుడి రెక్క. ఇది (మధ్యభాగము) ఆత్మ (అవయవముల సారము). ఇది నిలకడనిచ్చే తోక. ఆ విషయమునందు ఈ మంత్రము కూడ గలదు. ।

తస్యేదమేవ శిరః। తస్య అస్య పురుషస్య అన్నరసమయస్య ఇదమ్ ఏవ శిరః ప్రసిద్ధమ్। ప్రాణమయాదిషు అశిరసాం శిరస్త్వదర్శనాద్ ఇహ అపి తత్ప్రసంగో మా భూద్ ఇతి ఇదమ్ ఏవ శిరః ఇతి ఉచ్యతే। ఏవం పక్షాదిషు

తస్యేదమేవ శిరః అని వాక్యము. తస్య - ఆహారముయొక్క సారము పరిణమించి తయారైన అట్టి ఈ మనిషికి. ఇదమ్ ఏవ - ఈ అందరికీ తెలిసి ఉన్నదియే, తల. ప్రాణమయాది కోశముల యందు తల కానివాటిని తలగా కల్పించుట కనబడుట వలన, ఈ పర్యాయము నందు అటులనే (తల కానిదానిని తల అని భావించుట) అగునేమో అనే శంక

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యోజనా। అయం దక్షిణో బాహుః పూర్వాభిముఖస్య దక్షిణః పక్షః। అయం సవ్యో బాహుః ఉత్తరః పక్షః। అయం మధ్యమో దేహభాగః ఆత్మా అంగానామ్। మధ్యం హ్యేషామంగానామాత్మా (ఐతరేయ ఆరణ్యకమ్, 2-3-5) ఇతి శ్రుతేః। ఇదమ్ ఇతి నాభేః అధస్తాద్ యద్ అంగం తత్ పుచ్ఛం ప్రతిష్ఠా। ప్రతితిష్ఠతి అనయా ఇతి ప్రతిష్ఠా పుచ్ఛమ్ ఇవ పుచ్ఛమ్ అధోలంబనసామాన్యాద్ యథా గోః పుచ్ఛమ్॥

ఏతత్ ప్రకృత్య ఉత్తరేషాం ప్రాణమయాదీనాం రూపకత్వసిద్ధిః, మూషానిషిక్తద్రుతతామ్రప్రతిమావత్। తదప్యేష శ్లోకో భవతి। తత్ తస్మిన్ ఏవ అర్థే బ్రాహ్మణోక్తే అన్నమయాత్మప్రకాశకే ఏషః శ్లోకో మంత్రో

ఉండరాదు అని ఇదియే తల అని చెప్పబడుచున్నది. రెక్క మొదలగువాటియందు కూడా ఇదే విధముగా (ప్రసిద్ధమైనవిగనే) చెప్పుకోవాలి. తూర్పు వైపు నిలబడి యున్న మనిషికి ఈ కుడి చేయి కుడి రెక్క. ఈ ఎడమ చేయి ఎడమ రెక్క. ఈ దేహముయొక్క మధ్యభాగము అంగములకు ఆత్మ (అంగములన్నింటియందు వ్యాపించేది). ఇది అంటే బొడ్డుకంటె క్రింద ఏ దేహభాగము గలదో అది తోక, అనగా స్థిరముగా నిలబెట్టేది (ఆధారము). ప్రతిష్ఠ అంటే దీనిచే స్థిరముగా నిలబడుచున్నది అని వ్యుత్పత్తి. తోక అంటే తోకవంటిది. దేహము క్రింది భాగము ఆవు తోక వలె క్రిందికి వ్రేలాడుచుండుట అనే సామాన్యధర్మమును బట్టి తోకగా రూపకము చేయబడినది.

ఈ అన్నమయముతో మొదలిడి తరువాత రాబోయే (నిరాకారమగు) ప్రాణమయము మొదలగువాటికి, మూసయందు పోసిన కరిగిన రాగియొక్క బొమ్మ వలె, రూపకత్వము (పక్షిరూపముగా భావించుట)[1] సిద్ధించును. తదప్యేష శ్లోకో భవతి అని వాక్యము. తత్ - అన్నమయమును నిరూపిస్తూ

[1] కరిగించి మూసలో పోసిన రాగికి బొమ్మ ఆకారము వచ్చునట్లుగా, తల మొద లైన అవయవములతో కూడిన దేహమునందు ప్రకటమయ్యే ప్రాణమయాదులకు ఆయా అవయవముల ఆకారము వచ్చినట్లు కన్పట్టును (భావన చేయబడును).

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భవతి।। 1

ఇతి ప్రథమోఽనువాకః।।

బ్రాహ్మణమునందు చెప్పబడిన ఆ విషయమునందు, ఈ మంత్రము గలదు.

మొదటి అనువాకము ముగిసినది.

* * * * *

ద్వితీయోఽనువాకః

అన్నాద్వై ప్రజాః ప్రజాయంతే । యాః కాశ్చ పృథివీగ్ం శ్రితాః ।
అథో అన్నేనైవ జీవంతి । అథైనదపి యంత్యంతతః ।।

అన్నమునుండి నిశ్చయముగా ప్రాణులు, ఏవేవి అయితే భూమిని ఆశ్రయించి ఉన్నవో అవి, పుట్టుచున్నవి. తరువాత అన్నముచేతనే (అవి) జీవిస్తున్నవి. తరువాత అంతమునందు కూడా ఈ అన్నమునే చేరి విలీనమగుచున్నవి.

అన్నాద్ రసాదిభావపరిణతాత్। వై ఇతి స్మరణార్థః। ప్రజాః స్థావరజంగమాః ప్రజాయంతే। యాః కాశ్చ అవిశిష్టాః పృథివీం శ్రితాః పృథివీమ్ ఆశ్రితాః తాః సర్వాః అన్నాద్ ఏవ ప్రజాయంతే। అథో అపి జాతాః అన్నేన ఏవ జీవంతి ప్రాణాన్ ధారయంతి వర్ధంతే ఇతి అర్థః। అథ

రసము, మాంసము మొదలగు రూపములోనికి పరిణమించిన అన్నము[1] నుండి. వై అనే అవ్యయమునకు (మన అనుభవముయొక్క) స్మరణము అర్థము. కదలని (చెట్టుచేమలు) మరియు కదిలే (పశుపక్ష్యాదులు, మానవులు) ప్రాణులు పుట్టుచున్నవి. ఏ ప్రాణులైనా -- ఫలానా అని విశేషించుట లేదు -- భూమిని అంటిపెట్టుకుని ఉన్న అవి అన్నీ అన్నమునుండియే పుట్టుచున్నవి. మరియు పుట్టిన ప్రాణులు అన్నము చేతనే జీవిస్తున్నవి, అంటే ఇంద్రియములను నిలబెట్టుకొనుచున్నవి, వర్ధి

[1] అన్నమునకు అన్నమయముతో అభేదమును స్వీకరించి, వ్యష్టి సమష్టికంటె వేరు కాదు అని స్వీకరించి, అన్నశబ్దమునకు సమష్టిబ్రహ్మాండశరీరాభిమాని యగు విరాట్ అని అర్థమును చెప్పవచ్చును. ఆహారము విరాడేకదేశము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అపి ఏనద్ అన్నమ్ అపియంతి అపిగచ్ఛంతి। అపిశబ్దః ప్రతిశబ్దార్థే। అన్నం ప్రతి ప్రలీయంతే ఇతి అర్థః। అంతతః అంతే జీవనలక్షణాయాః వృద్ధేః పరిసమాప్తౌ।।

ల్లుచున్నవి అని యర్థము. ఇంతేగాక, ఈ అన్నమును గురించియే విలీనమగుచున్నవి. ఏనద్ అపి అనగా ఏనత్ ప్రతి అనగా ఈ అన్నమును గురించి అని యర్థము. అంతతః - అంతమునందు, అనగా బ్రదికియుండుటకు లక్షణమైన వృద్ధి ఆగిపోయినప్పుడు.

అవతారిక: కస్మాత్?

ఎందువలన?

అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠమ్ । తస్మాత్సర్వౌషధముచ్యతే ।।

ఏలయనగా, ప్రాణులకు అన్నమే జ్యేష్ఠము (పుట్టుటకు ముందు ఉన్నది). అందువలన, అన్నము సకలప్రాణులకు ఓషధము (ఔషధము) అని చెప్పబడుచున్నది.

అన్నం హి యస్మాద్ భూతానాం ప్రాణినాం జ్యేష్ఠం ప్రథమజమ్। అన్నమయాదీనాం హి ఇతరేషాం భూతానాం కారణమ్ అన్నమ్। అతః అన్నప్రభవాః అన్నజీవనాః అన్నప్రలయాః చ సర్వాః ప్రజాః। యస్మాత్ చ ఏవం తస్మాత్ సర్వౌషధం సర్వప్రాణినాం దేహదాహప్రశమనమ్ అన్నమ్ ఉచ్యతే।।

హి - ఏలయనగా, అన్నము ప్రాణులకు జ్యేష్ఠము, ముందు పుట్టినది. ఏలయనగా, అన్నవికారమైన దేహముతో మొదలిడి ఇతరప్రాణులకు కారణము అన్నమే. ఇందువలన సకలప్రాణులు అన్నము నుండి పుట్టేవి, అన్నమే జీవనముగా గలవి, మరియు అన్నమునందే విలీనమయ్యేవి. ఈ కారణము వలన అన్నము సకలప్రాణులకు ఓషధము[1], దేహముయొక్క జఠరాగ్నిని చల్లార్చేది, అని చెప్పబడుచున్నది.

అవతారిక: అన్నబ్రహ్మావిదః

అన్నము బ్రహ్మ అని ఉపాసించువానికి ఫలము చెప్పబడుచున్నది ---

[1] ఓషం జాఠరం అగ్నిం ధయతి పిబతి ఉపశమయతి ఇతి ఓషధమ్.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఫలమ్ ఉచ్యతే --

సర్వం వై తేఽన్నమాప్నువంతి । యేఽన్నం బ్రహ్మోపాసతే ।।

ఎవరైతే అన్నమును బ్రహ్మగా ఉపాసిస్తారో, వారు నిశ్చయముగా సకలమైన అన్నమును పొందుచున్నారు.

సర్వం వై తే సమస్తమ్ అన్నజాతమ్ ఆప్నువంతి। కే? యే అన్నం బ్రహ్మ యథోక్తమ్ ఉపాసతే। కథమ్? అన్నజః అన్నాత్మా అన్నప్రలయః అహమ్, తస్మాద్ అన్నం బ్రహ్మ ఇతి।।

వారు సమస్తమైన ఆహారసముదాయమును పొందుచున్నారు. ఎవరు? ఎవరైతే పైన చెప్పబడిన విధముగా అన్నమును బ్రహ్మగా ఉపాసిస్తారో. ఎట్లు? అన్నము నుండి పుట్టి అన్నమే సారముగా గల నేను అన్నమునందు విలీనమగువాడను. కావున అన్నమే బ్రహ్మ అని.

అవ: కుతః పునః సర్వాన్నప్రాప్తిఫలమ్ అన్నాత్మోపాసనమ్? ఇతి ఉచ్యతే ---

అన్నమును ఆత్మగా ఉపాసించుటకు సకలమైన అన్నము లభించుట ఫలము అగుటకు కారణమేమి? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

అన్నగ్ం హి భూతానాం జ్యేష్ఠమ్ । తస్మాత్సర్వౌషధముచ్యతే ।
అన్నాద్భూతాని జాయంతే । జాతాన్యన్నేన వర్ధంతే ।।

ఏలయనగా, ప్రాణులకు అన్నమే జ్యేష్ఠము (పుట్టుటకు ముందు ఉన్నది). అందువలన, అన్నము సకలప్రాణులకు ఓషధము (ఔషధము) అని చెప్పబడుచున్నది. అన్నమునుండి ప్రాణులు పుట్టుచున్నవి. పుట్టిన ప్రాణులు అన్నముచే వర్ధిల్లుచున్నవి.

అన్నం హి భూతానాం జ్యేష్ఠమ్। భూతేభ్యః పూర్వం నిష్పన్నత్వాద్ జ్యేష్ఠం హి యస్మాత్ తస్మాత్ సర్వౌషధమ్

ఏలయనగా, ప్రాణులకు అన్నమే జ్యేష్ఠము (పుట్టుటకు ముందు ఉన్నది). ప్రాణులకంటె ముందు పుట్టుట వలన అన్నము జ్యేష్ఠము. అందువలననే అన్నము సకలప్రాణులకు ఔషధము అని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉచ్యతే। తస్మాద్ ఉపపన్నా సర్వాన్నాత్మోపాసకస్య సర్వాన్నప్రాప్తిః। అన్నాద్ భూతాని జాయంతే। జాతాని అన్నేన వర్ధంతే ఇతి ఉపసంహారార్థం పునః వచనమ్॥

చెప్పబడుచున్నది. అందువలన సకలమైన అన్నమును ఆత్మగా ఉపాసించువానికి సకలమైన అన్నము లభించుట యుక్తియుక్తముగానున్నది. అన్నమునుండి ప్రాణులు పుట్టుచున్నవి. పుట్టిన ప్రాణులు అన్నముచే వర్ధిల్లుచున్నవి అని ఉపాసనను ఉపసంహరించుట కొరకై శ్రుతి మరల చెప్పినది.

<u>అవతారిక:</u> ఇదానీమ్ అన్ననిర్వచనమ్ ఉచ్యతే ---

ఇప్పుడు అన్నశబ్దముయొక్క నిర్వచనము చెప్పబడుచున్నది ---

అద్యతేఽత్తి చ భూతాని । తస్మాదన్నం తదుచ్యత ఇతి ॥

(ప్రాణులచే) తినబడుచున్నది గనుక, ప్రాణులను తింటున్నది గనుక ఆ అన్నము అన్నము అనబడుచున్నది.

అద్యతే భుజ్యతే చ ఏవ యద్ భూతైః అన్నమ్ అత్తి చ భూతాని స్వయమ్। తస్మాద్ భూతైః భుజ్యమానత్వాద్ భూతభోక్తృత్వాత్ చ అన్నం తద్ ఉచ్యతే। ఇతిశబ్దః ప్రథమకోశపరిసమాప్త్యర్థః॥

ఏదైతే ప్రాణులచే భుజించబడుతుందో, మరియు స్వయముగా తాను భూతములను భుజిస్తోందో[1]. అందువలన, అందువలన, అనగా ప్రాణులచే భుజించబడుచుండుట వలన, మరియు భూతములను భుజించుట వలన, ఆ అన్నము అన్నము అనబడుతోంది. ఇతి - అని, అనగా మొదటి కోశము పూర్తి అయినది అని అర్థము.

<u>అవతారిక:</u> అన్నమయాదిభ్యః ఆనందమయాంతేభ్యః ఆత్మభ్యః అభ్యంతర

అన్నమయముతో మొదలిడి ఆనందమయముతో అంతమయ్యే (కల్పిత)

[1] మనం అన్నాన్ని తింటున్నాము అని అనుకుంటాము. కాని అన్నమే మనల్ని తింటూ తింటూ ఉంటుంది. విరాట్ అన్నము, అన్నాదము కూడా.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తమం బ్రహ్మ విద్యయా ప్రత్యగాత్మత్వేన దిదర్శ యిషు శాస్త్రమ్ అవిద్యాకృ తపంచకోశాపనయేన అనేకతుషకోద్రవవితుషీ కరణేన ఇవ తదంతర్గతతండులాన్ ప్రస్తౌతి తస్మాద్వా ఏతస్మాదన్నరసమయాద్ ఇత్యాది ---

ఆత్మలకంటె మిక్కిలి లోపల ఉండే బ్రహ్మను జ్ఞానముచే మనిషి తన అంతర తమమగు స్వరూపముగా తెలుసుకోవాలి. శాస్త్రము అజ్ఞానముచే కల్పించబడిన ఐదు కోశములను నిరాకరించుట ద్వారా -- ఒకటి కంటె ఎక్కువ పొల్లు పొరలు గల గింజలకు పొల్లు పొరలను తీసివేసి లోపలి గింజలను జనులు పొందినట్లుగా -- అంతరతమమగు ఆత్మను నిరూపించగోరి శ్రుతి, తస్మాద్వా -- అని మొదలిడి ప్రస్తావిస్తోంది ---

తస్మాద్వా ఏతస్మాదన్నరసమయాత్ । అన్యోఽంతర ఆత్మా ప్రాణమయః । తేనైష పూర్ణః । స వా ఏష పురుషవిధ ఏవ । తస్య పురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః ।।

అట్టి ఈ అన్నముయొక్క సారము పరిణమించి తయారైన దేహముకంటె నిశ్చయముగా ఇతరము, లోపలిది అగు ప్రాణమయ-ఆత్మ గలదు. ఆ ప్రాణమయముచే ఈ అన్నమయము నిండి ఉన్నది. అట్టి ఈ ప్రాణమయము నిశ్చయముగా మనిషి ఆకారము గలదియే. ఆ అన్నమయముయొక్క మనిషి ఆకారమును అనుసరించి ఈ ప్రాణమయము మనిషి ఆకారము గలది అగుచున్నది.

తస్మాద్ ఏతస్మాద్ యథోక్తాద్ అన్నరసమయాత్ పిండాద్ అన్యో వ్యతిరిక్తః అంతరః అభ్యంతరః ఆత్మా పిండవద్ ఏవ మిథ్యాపరిక ల్పితః ఆత్మత్వేన ప్రాణమయః, ప్రాణో వాయుః తన్మయః తత్ప్రాయః। తేన

అట్టి ఈ, అనగా పైన చెప్పబడిన, అన్నసారముయొక్క పరిణామమైన, దేహ ముకంటె ఇతరము, లోపలనున్నది, ప్రాణ మయమగు ఆత్మ, దేహమువలెనే అజ్ఞాన ముచే తప్పుగా ఆత్మ అని కల్పించబడి నది. ప్రాణము అంటే వాయువు; అట్టి వాయువు మిక్కుటముగా గలది ప్రాణమయము (లేదా వాయువికారము).

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాణమయేన అన్నరస మయః ఆత్మా ఏషః పూర్ణః వాయునా ఇవ దృతిః। సః వా ఏషః ప్రాణమయః ఆత్మా పురుషవిధః ఏవ పురుషాకారః ఏవ శిరఃపక్షాదిభిః।।

ఈ అన్నరసముయొక్క వికారమైన దేహ-ఆత్మ ఆ ప్రాణమయముచే, తోలు తిత్తి గాలిచే వలె, నిండియున్నది. అట్టి ఈ ప్రాణమయమగు ఆత్మ తల-రెక్క-తోక మొదలగువాటిచే మనిషి ఆకారమునే కలిగియున్నది.

కిం స్వతః ఏవ? న ఇతి ఆహ। ప్రసిద్ధం తావద్ అన్నరసమయస్య ఆత్మనః పురుషవిధత్వమ్। తస్య అన్నరసమయస్య పురుషవిధతాం పురుషాకారతామ్ అను అయం ప్రాణమయః పురుషవిధో మూషానిషిక్తప్రతిమావత్, న స్వతః ఏవ। ఏవం పూర్వస్య పూర్వస్య పురుషవిధతామ్ అను ఉత్తరోత్తరః పురుషవిధో భవతి పూర్వః పూర్వః చ ఉత్తరోత్తరేణ పూర్ణః।।

ప్రాణమయము స్వతహాగానే మనిషి ఆకారమును కలిగియున్నదా?[1] కాదు అని అని శ్రుతి చెప్తోంది. అన్నరసవికారమైన దేహ- ఆత్మ మనిషి ఆకారమును కలిగియుం డుట ప్రసిద్ధమైనదియే. అన్నరసవికార మగు ఆ దేహ-ఆత్మయొక్క మనిషి ఆకా రమును కలిగియుండుటను అనుసరించి, ఈ ప్రాణమయము మనిషి ఆకారమును -- మూసలో పోసిన కరిగిన లోహము ప్రతిమగా భాసించునట్లుగా -- కలిగి యున్నదే గాని, స్వతహాగానైతే కాదు. ఈ ప్రకారముగా (అన్న-ప్రాణ-మనో-విజ్ఞాన-ఆనందమయములలో) ముందు ముందుది మనిషి ఆకారమును కలిగి యుండుటను అనుసరించి తరువాతి తరు వాతిది మనిషి ఆకారము గలది అగును. మరియు ముందు ముందుది తరువాతి తరువాతిదిచే నిండి యుండును.

__అవతారిక:__ కథం పునః పురుషవిధతా అస్య ఇతి ఉచ్యతే ---

ఈ ప్రాణమయము ఏ ప్రకారముగా మనిషి ఆకారమును కలిగియున్నది?

[1] వాయువు నిరాకారము గదా! అని ప్రశ్నయొక్క అభిప్రాయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

తస్య ప్రాణ ఏవ శిరః । వ్యానో దక్షిణః పక్షః । అపాన ఉత్తరః పక్షః । ఆకాశ ఆత్మా । పృథివీ పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి ।। 2

ఆ ప్రాణమయమునకు ప్రాణమే తల. వ్యానము కుడి రెక్క. అపానము ఎడమ రెక్క. ఆకాశము నడిమి భాగము. పృథివి నిలబెట్టే తోక. ఆ ప్రాణమయము విషయమునందు ఈ మంత్రము కూడ గలదు.

తస్య ప్రాణమయస్య ప్రాణః ఏవ శిరః। ప్రాణమయస్య వాయువికారస్య ప్రాణో ముఖనాసికానిస్సరణో వృత్తివిశేషః శిరః ఏవ పరికల్ప్యతే వచనాత్। సర్వత్ర వచనాద్ ఏవ పక్షాదికల్పనా। వ్యానో వ్యానవృత్తిః దక్షిణః పక్షః। అపానః ఉత్తరః పక్షః। ఆకాశః ఆత్మా। యః ఆకాశస్థో వృత్తివిశేషః సమానాఖ్యః సః ఆత్మా ఇవ ఆత్మా, ప్రాణవృత్త్యధికారాత్। మధ్యస్థత్వాద్ ఇతరాః పర్యంతాః వృత్తీః అపేక్ష్య ఆత్మా। మధ్యం హ్యేషామంగానామాత్మా (ఐతరేయ ఆరణ్యకమ్, 2-3-5) ఇతి శ్రుతిప్రసిద్ధం

ఆ ప్రాణమయమునకు ప్రాణమే తల. నోరు-ముక్కులగుండా ఒక విశిష్టమైన వాయువుయొక్క బహిఃప్రసారము వాయువుయొక్క వికారమైన ప్రాణమయమునకు తల అనియే శ్రుతివచనమును బట్టి భావన చేయబడుచున్నది. రెక్క-తోక మొదలైన కల్పన అన్ని పర్యాయములలో శ్రుతివచనమును బట్టియే చేయబడును. వాయువుయొక్క వ్యానము అనే వ్యాపారము (బలముతో కూడిన కర్మను చేసే వాయువిశేషము) కుడి రెక్క. అపానము (లోపలికి పీల్చే గాలి) ఎడమ రెక్క. ఆకాశము ఆత్మ. ఇది ప్రాణవాయవుయొక్క వ్యాపారములకు చెందిన ప్రకరణము గనుక, ఆకాశము అనగా ఆకాశమునందలి సమానము అనే పేరు గల విశిష్టమైన వాయువ్యాపారము. అది ఆత్మ, అంటే ఆత్మ వంటిది. మిగిలిన చుట్టుముట్టి ఉండే వాయువ్యాపారములతో కలిపి చూస్తే సమానము మధ్యయందు ఉండుట వలన సమానము మధ్యభాగముగా కల్పించబడి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మధ్యస్థస్య ఆత్మత్వమ్।।

పృథివీ పుచ్ఛం ప్రతిష్ఠా। పృథివీ ఇతి పృథివీ దేవతా ఆధ్యాత్మికస్య ప్రాణస్య ధారయిత్రీ స్థితిహేతుత్వాత్। సైషా పురుషస్యాపానమవష్టభ్య (ప్రశ్నోపనిషత్, 3-8) ఇతి హి శ్రుత్యంతరమ్। అన్యథా ఉదానవృత్త్యా ఊర్ధ్వగమనం గురుత్వాత్ చ పతనం వా స్యాత్ శరీరస్య। తస్మాత్ పృథివీ దేవతా పుచ్ఛం ప్రతిష్ఠా ప్రాణమయస్య ఆత్మనః। తత్ తస్మిన్ ఏవ అర్థే ప్రాణమయాత్మవిషయే ఏషః శ్లోకో భవతి।। 2

ఇతి ద్వితీయోऽనువాకః।।

నది. ఈ అవయవములకు మధ్యలో ఉండేది నిశ్చయముగా ఆత్మ అనే శ్రుతి యొక్క ప్రసిద్ధిని బట్టి మధ్యభాగము నందు ఉండేది ఆత్మ అగును.

పృథివి నిలబెట్టే తోక. పృథివి అనగా పృథివీ దేవత. ఏలయనగా, దేహేంద్రియ సముదాయమునందు ప్రాణము నిలిచి యుండుటకు హేతువు పృథివీ దేవత గనుక ప్రాణమును నిలబెట్టేది పృథివీ దేవతయే. పృథివియందు ఏ దేవత గలదో, ఆ ఈ దేవత మనిషియొక్క అపానమును తన వశమునందు ఉంచుకున్నది అని ఇంకో శ్రుతి చెప్తోంది. అట్లు నిలబెట్టనిచో, దేహము వాయువుయొక్క ఉదానవ్యాపారముచే పైకి ఎగిరిపోయేది, లేదా బరువు కారణముగా క్రింద పడిపోయేది. కావున పృథివీ దేవత ప్రాణమయ-ఆత్మకు నిలబెట్టే తోక. ప్రాణమయ-ఆత్మకు చెందిన ఆ విషయమై ఈ మంత్రము కూడ గలదు.

రెండవ అనువాకము ముగిసినది.

* * * * *

తృతీయోऽనువాకః

ప్రాణం దేవా అనుప్రాణంతి । మనుష్యాః పశవశ్చ యే ।।

దేవతలు ప్రాణము (సూత్రాత్మ, లేదా హిరణ్యగర్భుడు) ను అనుసరించి చేష్టలు గలవారు అగుచున్నారు (ఇంద్రియములు ప్రాణశక్తిచే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యాపారము గలవి అగుచున్నవి). మనుష్యులు, మరియు పశువులు యేవి గలవో అవి కూడా అటులనే.

ప్రాణం దేవా అనుప్రాణంతి। దేవాః అగ్న్యాదయః ప్రాణం వాయ్వాత్మానం ప్రాణనశక్తిమంతమ్ అను తదాత్మభూతాః సంతః ప్రాణంతి ప్రాణనకర్మ కుర్వంతి ప్రాణనక్రియయా క్రియావంతో భవంతి। అధ్యాత్మాధికారాద్ దేవాః ఇంద్రియాణి ప్రాణమ్ అను ప్రాణంతి ముఖ్యప్రాణమ్ అను చేష్టంతే ఇతి వా। తథా మనుష్యాః పశవః చ యే తే ప్రాణనకర్మణా ఏవ చేష్టావంతో భవంతి।।

దేవతలు ప్రాణమును అనుసరించి చేష్టలను చేస్తున్నారు. అగ్ని-ఇంద్రుడు మొదలైన దేవతలు వాయురూపుడైన ట్టియు, క్రియాశక్తితో కూడిన సూత్రాత్మను అనుసరించి, (ఉపాసనచే) ఆ సూత్రా త్మతో అభేదము గలవారై, ప్రాణనకర్మను చేస్తున్నారు; అనగా జీవనాధారమైన ప్రాణశక్తితో కూడినవారై క్రియాశక్తికి ఆశ్ర యమైన ప్రాణముతో క్రియలు గలవారు అగుచున్నారు. లేదా, ఇది ఆధ్యాత్మికప్రక రణము అగుట వలన, దేవాః అనగా ఇంద్రియములు, ప్రాణమ్ అనగా ముఖ్య (ముఖమునందు శ్వాసరూపముగా ప్రస రించే) ప్రాణమును, అనుసరించి చేష్ట లను చేయుచున్నవి అని చెప్పవచ్చును. అదే ప్రకారముగా మానవులు, పశువులు కూడా ఏవి గలవో అవి క్రియాశక్తికి ఆశ్రయమైన ముఖ్యప్రాణముచే మాత్రమే చేష్టలను చేసేవి అగుచున్నవి.

అతః చ న అన్నమయేన ఏవ

ఇందువలననే పరిచ్ఛిన్న (అల్ప) మైన అన్నవికారమైన ఆత్మచే మాత్రమే ప్రాణులు ఆత్మ (స్వరూపము) గలవి కాదు. మరి యేమి? మనుష్యులు, పశు వులు మొదలైన ప్రాణులు ఆ అన్నమయ మునకు లోపలనున్నట్టియు, సకలదేహ ములకు సమానమైనట్టియు, సకలదేహ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పరిచ్ఛిన్నేన అత్మనా ఆత్మవంతః ప్రాణినః। కిం తర్హి? తదంతర్గతేన ప్రాణమయేన అపి సాధారణేన ఏవ సర్వపిండవ్యాపినా ఆత్మవంతో మనుష్యాదయః। ఏవం మనోమయాదిభిః పూర్వపూర్వవ్యాపిభిః ఉత్తరోత్తరైః సూక్ష్మైః ఆనందమయాంతైః ఆకాశాదిభూతారబ్ధైః అవిద్యాకృతైః ఆత్మవంతః సర్వే ప్రాణినః। తథా స్వాభావికేన అపి ఆకాశాదికారణేన నిత్యేన అవికృతేన సర్వగతేన సత్యజ్ఞానానంతలక్షణేన పంచకోశాతిగేన సర్వాత్మనా ఆత్మవంతః। సః హి పరమార్థతః ఆత్మా సర్వేషామ్ ఇత్యేతద్ అపి అర్థాద్ ఉక్తం భవతి।।

అవతారిక: ప్రాణం దేవా అనుప్రాణంతి ఇతి ఉక్తమ్। తత్ కస్మాద్? ఇతి ఆహ

ములను వ్యాపించి ఉన్న ప్రాణమయముచే కూడ ఆత్మ గలవి. ఈ ప్రకారముగా తనకు ముందు ముందు ఉండేవాటిని వ్యాపించునట్టి, మనోమయ-విజ్ఞానమయ-ఆనందమయములచే సకలప్రాణులు ఆత్మ గలవియే. ఇవి తరువాతిది ముందు దానికంటె సూక్ష్మములై ఉండును. అవిద్య (వాస్తవమగు ఆత్మయొక్క జ్ఞానము లేకుండుట) చే కల్పితమైన ఈ మిథ్యా-ఆత్మలు ఆకాశము-వాయువు మొదలగు పంచభూతములచే ఉత్పన్నము చేయబడినవి. మరియు ప్రాణులు స్వాభావిక (స్వయంసిద్ధ, అకల్పిత) మైనట్టియు, ఆకాశము-వాయువు మొదలగు భూతములకు కారణమైనట్టియు, నిత్యము (కాలాతీతము) అయినట్టియు, వికారములు లేనట్టియు, సర్వమును వ్యాపించి ఉన్నట్టియు, సత్యము జ్ఞానము అనంతము లక్షణములుగా కలిగినట్టియు, అయిదు కోశములకు అతీతమైనట్టియు, సర్వమునకు ఆత్మయైన బ్రహ్మచే కూడ ఆత్మ (స్వరూపము) గలవి. అదియే నిశ్చయముగా సకలప్రాణులకు పరమార్థముగా ఆత్మ అనే ఈ విషయమును కూడ చెప్పకనే చెప్పినట్లైనది (జ్ఞాపనము[1]).

దేవతలు ప్రాణమును అనుసరించి చేష్టలు గలవారు అని చెప్పబడెను. అది

[1] ఆంతరమును చెప్పుట ద్వారా ముందు ఉన్నది కల్పితము అని స్పష్టమగును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

--- | యెందువలన? అన్నచో శ్రుతి చెప్తోంది --

ప్రాణో హి భూతానామాయుః । తస్మాత్సర్వాయుషముచ్యతే ।
సర్వమేవ త ఆయుర్యంతి । యే ప్రాణం బ్రహ్మోపాసతే । ప్రాణో
హి భూతానామాయుః । తస్మాత్సర్వాయుషముచ్యత ఇతి ।
తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య । తస్మాద్వా
ఏతస్మాత్ప్రాణమయాత్ । అన్యోఽంతర ఆత్మా మనోమయః ।
తేనైష పూర్ణః । స వా ఏష పురుషవిధ ఏవ । తస్య
పురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః । తస్య యజురేవ
శిరః । ఋగ్దక్షిణః పక్షః । సామోత్తరః పక్షః । ఆదేశ ఆత్మా ।
అథర్వాంగిరసః పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి ॥ 3

ఏలయనగా, ప్రాణులకు ప్రాణము ఆయుష్షు. అందువలననే, ప్రాణము సర్వాయుషము (అందరికీ ఆయుష్షు) అని చెప్పబడుచున్నది. ఎవరైతే ప్రాణమును బ్రహ్మనుగా ఉపాసిస్తారో, వారు సకలమైన ఆయుష్షును పొందెదరు. ఏలయనగా, ప్రాణులకు ప్రాణము ఆయుష్షు. అందువలననే, ప్రాణము సర్వాయుషము అని చెప్పబడుతోంది అని (వచనము). ప్రాణమయము ఏది గలదో శరీరమునందు ఉండే ఇయ్యదియే ముందు ఉన్న ఆ అన్నమయమునకు ఆత్మ. అట్టి ఈ ప్రాణమయముకంటె నిశ్చయముగా ఇతరము, లోపలిది అగు మనోమయ-ఆత్మ గలదు. ఆ మనోమయముచే ఈ ప్రాణమయము నిండి ఉన్నది. అట్టి ఈ మనోమయము నిశ్చయముగా మనిషి ఆకారము గలదియే. ఆ ప్రాణమయముయొక్క మనిషి ఆకారమును అనుసరించి ఈ మనోమయము మనిషి ఆకారము గలది అగుచున్నది. దానికి యజుస్సే తల. ఋక్కు కుడి రెక్క. సామ ఎడమరెక్క. ఆదేశము (బ్రాహ్మణము) ఆత్మ (మధ్యభాగము). అథర్వాంగిరసము (అథర్వణుడు, అంగిరస్సు దర్శించిన మంత్రసమూహము) నిలబెట్టే తోక. ఆ మనోమయము విషయమునందు ఈ మంత్రము కూడ గలదు.

ప్రాణో హి యస్మాద్ భూతానాం ప్రాణినామ్ | ఏలయనగా, ప్రాణులకు ప్రాణము జీవనము. ఎందుకంటే, ఎంతవరకైతే ఈ శరీర

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆయుః జీవనమ్। యావద్ధ్యస్మిఞ్శరీరే ప్రాణో వసతి తావదాయుః (కౌషీతకీ ఉపనిషద్, 3-2) ఇతి శ్రుత్యంతరాత్। తస్మాత్ సర్వాయుషమ్। సర్వేషామ్ ఆయుః సర్వాయుః, సర్వాయుః ఏవ సర్వాయుషమ్ ఇతి ఉచ్యతే। ప్రాణాపగమే మరణప్రసిద్ధేః। ప్రసిద్ధం హి లోకే సర్వాయుష్ట్వం ప్రాణస్య।।

అతః అస్మాద్ బాహ్యాద్ అసాధారణాద్ అన్నమయాద్ ఆత్మనః అపక్రమ్య అంతః సాధారణం ప్రాణమయమ్ ఆత్మానం బ్రహ్మ ఉపాసతే యే అహమ్ అస్మి ప్రాణః సర్వభూతానామ్ ఆత్మా ఆయుః జీవనహేతుత్వాద్ ఇతి, తే సర్వమ్ ఏవ ఆయుః అస్మిన్ లోకే యంతి। న అపమృత్యునా మ్రియంతే ప్రాక్ ప్రాప్తాద్ ఆయుషః ఇతి అర్థః। శతం వర్షాణి ఇతి తు యుక్తమ్, సర్వమాయురేతి (ఛాందోగ్యోపనిషత్,

మునందు ప్రాణము నివసించునో, అంత వరకు ఆయుష్షు అని వేరే శ్రుతి చెప్తోంది. తస్మాత్ - అందువలన. సర్వాయుషమ్. సకలప్రాణుల ఆయుష్షు అనే అర్థములో సర్వాయుః. ఏలయనగా, ప్రాణము తొలగిపోగానే ప్రాణి మరణించునని లోకములో ప్రసిద్ధమే. సర్వాయుః అనేదే సర్వాయుషమ్ అని చెప్పబడుచున్నది. ఎందుకంటే, ప్రాణమే సర్వాయుషము అని లోకమునందు ప్రసిద్ధమే.

ఇందువలన ఎవరైతే ఈ బయట ఉండునట్టియు, వేర్వేరు ప్రాణులకు వేర్వేరుగా ఉండే అన్నమయమగు ఆత్మనుండి వైదొలగి (ఆత్మబుద్ధిని విడనాడి) దాని లోపల సకల ప్రాణులకు (ఇంద్రియములకు) సమానముగా ఉండే ప్రాణమయ-ఆత్మను బ్రహ్మనుగా ఉపాసిస్తారో, అంటే జీవనమునకు కారణమగుట వలన సకలప్రాణులకు ఆత్మ మరియు ఆయుష్షు అగు ప్రాణము (సూత్రాత్మ) నేనే అగుచున్నాను అని ఉపాసిస్తారో, వారు ఈ లోకమునందు సకలమైన ఆయుర్దాయమును నిశ్చితముగా పొందెదరు. (కర్మాధీనముగా) లభించిన ఆయుష్షుకంటె ముందుగా అపమృత్యువుచే మరణించరు అని యర్థము. సకలమైన ఆయుష్షును పొందును అనే శ్రుతియొక్క ప్రసిద్ధిని బట్టి, సర్వాయుష్షు అనగా వంద సంవత్సరములు జీవిస్తారు అని అర్థమైతే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

2-11-2) ఇతి శ్రుతిప్రసిద్ధేః।।

కిం కారణమ్? ప్రాణో హి భూతానామ్ ఆయుః, తస్మాత్ సర్వాయుషమ్ ఉచ్యతే ఇతి। యో యద్గుణకం బ్రహ్మ ఉపాస్తే సః తద్గుణభాగ్ భవతి ఇతి విద్యాఫలప్రాప్తేః హేత్వర్థం పునర్వచనం ప్రాణో హి ఇత్యాది।।

తస్య పూర్వస్య అన్నమయస్య ఏషః ఏవ శరీరే అన్నమయే భవః శారీరః ఆత్మా। కః? యః ఏష ప్రాణమయః।।

తస్మాద్వా ఏతస్మాద్ -- ఇతి ఉక్తార్థమ్ అన్యత్। అన్యః అంతరః ఆత్మా మనోమయః। మనః ఇతి సంకల్పాద్యాత్మకమ్ అంతఃకరణమ్, తన్మయో మనోమయః యథా అన్నమయః। సః అయం

యుక్తముగానుండును.

ఉపాసనచే అట్టి ఫలమును పొందుటకు కారణమేమి? ఏలయనగా, ప్రాణులకు ప్రాణము ఆయుష్షు. అందువలననే, ప్రాణము సర్వాయుషము అని చెప్పబడుతోంది అని మంత్రము. ఎవడు ఎట్టి గుణములు గల బ్రహ్మను ఉపాసిస్తాడో, ఆతడు అట్టి గుణములు గలవాడు అగును అని ఉపాసనయొక్క ఫలమగు సర్వాయుష్షును పొందుటకు హేతువును చెప్పుట కొరకై ప్రాణో హి భూతానామ్ -- అని శ్రుతి మరల చెప్పినది.

తస్య - పూర్వము చెప్పిన ఆ అన్నమయమునకు, శారీరః - అన్నవికారమగు శరీరమునందు ఉండే, ఇదియే ఆత్మ. ఏది? ప్రాణమయము ఏది గలదో ఇదియే.

తస్మాద్వా ఏతస్మాద్ అనే ఇతరవాక్యములకు అర్థము ఇదివరలో చెప్పినట్లే. ఇతరము (విలక్షణము), లోపలిది (సూక్ష్మము) అగు ఆత్మ మనోమయము. మనస్సు అనగా సంకల్పములు, వికల్పములు మొదలైన రూపములో ఉండే లోపలి ఇంద్రియము. అది రూపముగా గలది మనోమయము. ఈ ప్రయోగము కూడ అన్నమయము అనే ప్రయోగము వలెనే. అట్టి ఈ మనోమయము ప్రాణమయమునకు లోపల ఉండే ఆత్మ (సారము). ఆ మనోమయమునకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాణమయస్య అభ్యంతరః ఆత్మా। తస్య యజుః ఏవ శిరః। యజుః ఇతి అనియతాక్షరపాదావసానో మంత్రవిశేషః। తజ్జాతీయవచనో యజుశ్శబ్దః। తస్య శిరస్త్వం ప్రాధాన్యాత్। ప్రాధాన్యం చ యాగాదౌ సన్నిపత్యోపకారకత్వాత్। యజుషా హి హవిః దీయతే స్వాహాకారాదినా। వాచనికీ వా శిరఆదికల్పనా సర్వత్ర॥

మనసో హి స్థానప్రయత్ననాదస్వరవర్ణ పదవాక్యవిషయా తత్సంకల్పాత్మికా తద్భావితా వృత్తిః శ్రోత్రాదికరణద్వారా యజుస్సంకేతవిశిష్టా యజుః ఇతి ఉచ్యతే। ఏవమ్ ఋగ్

యజుస్సే తల. యజుస్సు అనగా ఖచ్చితమైన లెక్క లేని అక్షరములు, పాదముల యందు సమాప్తమయ్యే విశిష్టమైన మంత్రము. ఆ జాతి మంత్రములకు యజుస్సు అని నిర్దేశము. యాగములు, ఇష్టులు మొదలైన కర్మలయందు యజుర్మంత్రములు సన్నిపత్యోపకారకములు (అనగా ప్రధానకర్మలో అంతర్భాగములై ఉపకరించేవి) గనుక వాటికి ప్రాముఖ్యము గలదు. ఎందుకంటే, యజుర్మంత్రముతో బాటుగా స్వాహా వౌషట్ మొదలైన శబ్దమును ఉచ్చరించుట ద్వారా హవిస్సు సమర్పించబడును. ఆ ప్రాముఖ్యమును బట్టి మనోమయమునకు యజుస్సు తల (అవయవములలో ప్రధానమైనది) గా కల్పించబడినది. లేదా కోశపర్యాయముల న్నింటియందు తల మొదలగువాటి రూప కకల్పన శ్రుతివచనమును బట్టియే.

ఏలయనగా, మనోవృత్తికి అక్షరములను ఉచ్చరించే కంఠాదిస్థానము, వివారాదిప్రయత్నము, ధ్వని, ఉదాత్తాదిస్వరము, అకారాదివర్ణములు, పదములు, వాక్యములు విషయములు అగుచున్నవి. వాటి సంకల్పమే రూపముగా గల మనోవృత్తి వాటి భావనతో నిండియుండును. ఆ వృత్తి చెవి-కన్ను (శబ్దము, లిపి) (లేదా చెవి-వాక్కు) మొదలైన ఇంద్రియముల ద్వారా యజుస్సుయొక్క లక్షణములతో కూడినదై యజుస్సు అని చెప్పబడుచున్నది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏవం సామ చ। ఏవం చ మనోవృత్తిత్వే మంత్రాణాం వృత్తిః ఏవ ఆవర్త్యతే ఇతి మానసో జపః ఉపపద్యతే। అన్యథా అవిషయత్వాత్ మంత్రో న ఆవర్తయితుం శక్యో ఘటాదివద్ ఇతి మానసో జపో న ఉపపద్యతే। మంత్రావృత్తిః చ చోద్యతే బహుశః కర్మసు॥

ఋక్కూ ఇంతే, సామ కూడా ఇంతే. ఈ ప్రకారముగా మంత్రములు మనస్సు యొక్క వృత్తులే (పరిణామములే) గనుక మంత్రరూపములోనున్న మనోవృత్తియే ఆవృత్తి చేయబడును గనుక మానసజపము సంభవమగుచున్నది. అట్లు శబ్దము మనోవృత్తిరూపము గానిచో, ఘటపటాదులవలె బాహ్యావిషయము అయి ఉన్నచో, మనస్సునకు విషయము కాకుండును గనుక, మానసజపము సంభవము కాకుండెడిది. కాని కర్మలయందు మంత్రముల ఆవృత్తి పలు పర్యాయములు విధించబడుతోంది (మంత్రము మనోవృత్తిరూపమే).

<u>పూర్వపక్షము:</u> అక్షరవిషయస్మృత్యావృత్త్యా మంత్రావృత్తిః స్యాద్ ఇతి చేత్, న॥

అక్షరములు విషయముగా గల స్మృతి యొక్క ఆవృత్తిచే మంత్రముయొక్క ఆవృత్తి కలుగును (అంటే మంత్రము బాహ్యాము) అన్నచో, అది సరిగాదు.

<u>సిద్ధాంతము:</u> (సంగ్రహము) ముఖ్యార్థాసంభవాత్। (వివరణము) త్రిః ప్రథమామన్వాహ త్రిరుత్తమామ్ ఇతి ఋగావృత్తిః శ్రూయతే। తత్ర ఋచః అవిషయత్వే తద్విషయస్మృత్యావృత్త్యా మంత్రావృత్తౌ చ క్రియమాణాయామ్, త్రిః ప్రథమామన్వాహ ఇతి ఋగావృత్తిః ముఖ్యః అర్థః చోదితః

ఏలయనగా, (విధికి) ముఖ్యార్థము సంభవము కాకుండా పోవును. మొదటి ఋక్కును మూడు సార్లు, ఆఖరి ఋక్కును మూడు సార్లు ఆవృత్తి చేయవలెను అని ఋక్కుల ఆవృత్తిని వేదము విధిస్తోంది. అది యట్లుండ, ఋక్కు మనస్సునకు విషయము కానట్లైతే, ఆ మంత్రము విషయముగా గల స్మృతిని ఆవృత్తి చేయుట ద్వారా మంత్రమును ఆవృత్తి చేసేటట్లైతే, త్రిః ప్రథమామన్వాహ అని విధించబడిన ముఖ్యార్థమైన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పరిత్యక్తః స్యాత్। తస్మాత్ మనోవృత్త్యుపాధిపరిచ్ఛిన్నం మనోవృత్తినిష్ఠమ్ ఆత్మచైతన్యమ్ అనాదినిధనం యజుశ్శబ్దవాచ్యమ్ ఆత్మవిజ్ఞానం మంత్రాః ఇతి। ఏవం చ నిత్యత్వోపపత్తిః వేదానామ్॥

అన్యథా విషయత్వే రూపాదివద్ అనిత్యత్వం చ స్యాత్। న ఏతద్ యుక్తమ్। సర్వే వేదా యత్రైకం భవంతి స మానసీన ఆత్మా ఇతి చ శ్రుతిః నిత్యాత్మనా ఏకత్వం బ్రువతీ ఋగాదీనాం నిత్యత్వే సమంజసా స్యాత్। ఋచో అక్షరే పరమే వ్యోమన్యస్మిన్దేవా అధి విశ్వే నిషేదుః (శ్వేతాశ్వతరోపనిషత్, 4-8) ఇతి చ మంత్రవర్ణః॥

ఆదేశః అత్ర బ్రాహ్మణమ్ అతిదేష్టవ్యవిశేషాన్ అతిదిశతి ఇతి। అథర్వణా

ఋక్కుయొక్క[1] ఆవృత్తిని విడిచిపెట్టినట్లు అగును. అందువలన, పుట్టుక-గిట్టుట లేని ఆత్మచైతన్యము మనోవృత్తి అనే ఉపాధిచే పరిచ్ఛిన్నమై మనోవృత్తియందు ఉన్నదై యజుస్సు అనే పదముచే నిర్దేశించబడును. అంటే మంత్రములు ఆత్మయొక్క విజ్ఞానమే అగును. ఈ ప్రకారముగానే వేదములు నిత్యము అని పొసగును.

అట్లు కాకుండా వేదము కూడ రూపము-శబ్దములవలె అనిత్యము కావలసియుండును. ఇది సరిగాదు. వేదములన్నియు ఏ ఆత్మయందు ఐక్యము చెందుచున్నవో, అట్టి ఆత్మ మనస్సునందు (సాక్షియై) ఉన్నది అంటూ నిత్యమైన ఆత్మతోడి ఐక్యమును చెప్పే శ్రుతి ఋక్కు-యజుస్సులు మొదలగు వేదమంత్రములు నిత్యములు అని చక్కగా ప్రతిపాదించినట్లు అగును. మరియు వినాశము లేనట్టియు, సర్వకారణమైనట్టియు, ఆకాశము వలె సర్వవ్యాపకమైన ఈ పరమాత్మయందు ఋక్కులు, సకలదేవతలు ఐక్యమై ఉన్నారు అని కూడా మంత్రవాక్యము గలదు (దీనినే నిర్ధారిస్తోంది).

ఈ సందర్భమునందు కర్తవ్యములైన విశేషములను ఆదేశిస్తుంది (విధిస్తుంది)

[1] శబ్దము బాహ్యము అన్నట్లైతే ప్రథమామ్ - మొదటి ఋక్కును అనే పదమునకు లక్షణచే ఆ ఋక్కుయొక్క స్మృతి అని అర్థమును చెప్పవలసియుండును. ఋగాకారవృత్త్యవచ్ఛిన్న చైతన్యమే వేదములు అన్నప్పుడు వేదములు నిత్యములు అగును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అంగిరసా చ దృష్టాః మంత్రాః బ్రాహ్మణం చ శాంతికపౌష్టికాదిప్రతిష్ఠాహేతుకర్మప్రధానత్వాత్ పుచ్ఛం ప్రతిష్ఠా। తదప్యేష శ్లోకో భవతి మనోమయాత్మప్రకాశకః పూర్వవత్।। 1

ఇతి తృతీయోఽనువాకః।

అనే వ్యుత్పత్తిచే ఆదేశము అనగా బ్రాహ్మణము. అథర్వునిచే మరియు అంగిరసునిచే దర్శించబడిన మంత్రములు మరియు బ్రాహ్మణము శాంతిని నిలబెట్టుటకు, పుష్టిని కలిగించుటకు హేతువులైన కర్మలే ప్రధానముగా గలవి గనుక, అవి నిలబెట్టే తోక (వంటివి). గడచిన పర్యాయములో వలెనే మనోమయ-ఆత్మకు (అవయవములకు) చెందిన ఆ విషయమునందు ఈ మంత్రము కూడ గలదు.

మూడవ అనువాకము ముగిసినది.

* * * * *

చతుర్థోఽనువాకః

యతో వాచో నివర్తంతే । అప్రాప్య మనసా సహ । ఆనందం బ్రహ్మణో విద్వాన్ । న బిభేతి కదాచనేతి । తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య । తస్మాద్వా ఏతస్మాన్మనోమయాత్ । అన్యోంతర ఆత్మా విజ్ఞానమయః । తేనైష పూర్ణః । స వా ఏష పురుషవిధ ఏవ । తస్య పురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః । తస్య శ్రద్ధైవ శిరః । ఋతం దక్షిణః పక్షః । సత్యముత్తరః పక్షః । యోగ ఆత్మా । మహః పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి ।। 4

ఏ (మనోమయ) బ్రహ్మ (హిరణ్యగర్భుడు) నుండియైతే వాక్కులు మనస్సుతో సహా చేరుకోలేక వెనుదిరిగినవో, అట్టి బ్రహ్మయొక్క ఆనందమును తెలుసుకున్నవాడు ఏ కాలమునందైననూ (సంసారము వలన) భయపడడు అని మంత్రము. ఈ మనోమయము ఏది గలదో (ప్రాణమయ) శరీరమునందు ఉండే ఇయ్యదియే ముందు ఉన్న ఆ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాణమయమునకు ఆత్మ. అట్టి ఈ మనోమయముకంటె నిశ్చయముగా ఇతరము, లోపలిది అగు విజ్ఞానమయ-ఆత్మ గలదు. ఆ విజ్ఞానమయముచే ఈ మనోమయము నిండి ఉన్నది. అట్టి ఈ విజ్ఞానమయము నిశ్చయముగా మనిషి ఆకారము గలదియే. ఆ మనోమయముయొక్క మనిషి ఆకారమును అనుసరించి ఈ విజ్ఞానమయము మనిషి ఆకారము గలది అగుచున్నది. దానికి శ్రద్ధయే తల. ఋతము (ధర్మము) కుడి రెక్క. సత్యము ఎడమరెక్క. యోగము ఆత్మ. మహస్సు నిలబెట్టే తోక. ఆ విజ్ఞానమయము విషయమునందు ఈ మంత్రము కూడ గలదు.

యతో వాచో నివర్తంతే। అప్రాప్య మనసా సహ ఇత్యాది। తస్య పూర్వస్య ప్రాణమయస్య ఏషః ఏవ ఆత్మా శారీరః శరీరే ప్రాణమయే భవః శారీరః। కః? యః ఏషః మనోమయః। తస్మాద్వా ఏతస్మాద్ ఇత్యాది పూర్వవత్। అన్యః అంతరః ఆత్మా విజ్ఞానమయో మనోమయస్య అభ్యంతరో విజ్ఞానమయః।।

మనోమయో వేదాత్మా ఉక్తః। వేదార్థవిషయా బుద్ధిః నిశ్చయాత్మికా విజ్ఞానం తత్ చ అధ్యవసాయలక్షణమ్ అంతఃకరణస్య ధర్మః। తన్మయో నిశ్చయవిజ్ఞానైః ప్రమాణస్వరూపైః నిర్వర్తితః

ఏ బ్రహ్మానుండియైతే వాక్కులు మనస్సుతో సహా చేరుకోలేక వెనుదిరిగినవో అని మంత్రము మొదలైనది. ఆ ముందున్న ప్రాణమయమునకు, ప్రాణమయశరీరమునందుండే ఇదియే ఆత్మ. ఏది? ఏ ఈ మనోమయము గలదో. అట్టి ఈ మనోమయముకంటె అనే వాక్యము ఇదివరలో వలెనే. మరియొక లోపలి ఆత్మ విజ్ఞానమయము. మనోమయమునకు లోపలిది విజ్ఞానమయము.

వేదరూపమగు మనోమయము చెప్పబడినది. వేదముయొక్క అర్థము విషయముగా గలది బుద్ధి. అదియే నిశ్చయరూపమగు విజ్ఞానము. అట్టి నిశ్చయజ్ఞానము లక్షణముగా గల ఆ విజ్ఞానము అంతఃకరణముయొక్క ధర్మము. అట్టి నిశ్చయజ్ఞానము మిక్కుటముగా గల ఆత్మ విజ్ఞానమయము. అది ప్రమాణము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆత్మా విజ్ఞానమయః। ప్రమాణవిజ్ఞానపూర్వకో హి యజ్ఞాదిః తాయతే। యజ్ఞాదిహేతుత్వం చ వక్ష్యతి శ్లోకేన।।

(తెలుసుకునే సాధనము) స్వరూపముగా గల నిశ్చయవిజ్ఞానములచే నిర్మాణము చేయబడినది. ఏలయనగా, తెలుసుకునే సాధనమైన విజ్ఞానము మూలకముగానే యజ్ఞయాగాదులు విస్తారముగా నిర్వర్తించబడుచున్నవి. మరియు విజ్ఞానము యజ్ఞయాగాదులకు హేతువు అని శ్రుతి మంత్రముతో చెప్పబోతోంది.

నిశ్చయవిజ్ఞానవతో హి కర్తవ్యేషు అర్థేషు పూర్వం శ్రద్ధా ఉత్పద్యతే। సా సర్వకర్తవ్యానాం ప్రాథమ్యాత్ శిరః ఇవ శిరః। ఋతసత్యే యథావ్యాఖ్యాతే ఏవ। యోగో యుక్తిః సమాధానమ్, ఆత్మా ఇవ ఆత్మా। ఆత్మవతో హి యుక్తస్య సమాధానవతః అంగాని ఇవ శ్రద్ధాదీని యథార్థప్రతిపత్తిక్షమాణి భవంతి। తస్మాత్ సమాధానం యోగః ఆత్మా విజ్ఞానమయస్య।।

ఏలయనగా నిశ్చయజ్ఞానము గలవానికి మాత్రమే చేయదగిన విషయములపై ముందుగా శ్రద్ధ పుట్టును. ఆ శ్రద్ధ కర్తవ్యకర్మలన్నింటికీ ప్రప్రథమము అగుట వలన తల, అంటే తల వంటిది. ఋతము, సత్యము ఇదివరలో (2వ పేజీ) వివరించబడినవి[1]. యోగము, అనగా యుక్తి, అనగా బుద్ధియొక్క ఏకాగ్రత; అది ఆత్మ, అంటే మధ్యభాగము వంటిది. ఏలయనగా, ఆత్మ గలవానికి, అంటే యుక్తుడైనవానికి, అంటే మనస్సమాధానము గలవానికి శ్రద్ధ, ఋతము మొదలైనవి అంగములు వంటివి అయి, సత్యవస్తువును తెలియుటకు సమర్థములు అగును. కావున, సమాధానము అనే యోగము విజ్ఞానమయమునకు ఆత్మ (మధ్యకాయము).

[1] ఋతము అనగా శాస్త్రమునకు లోబడి, కర్తవ్యమును అతిక్రమించకుండా బుద్ధియందు చాల చక్కగా అన్ని విధములుగా నిండైన నిర్ణయము. ఆ నిర్ణయమే మాటలతో చెప్పి, చేతలతో నిర్వర్తించినప్పుడు సత్యము అగును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మహః పుచ్ఛం ప్రతిష్ఠా। మహః ఇతి మహత్తత్త్వం ప్రథమజమ్। మహద్యక్షం ప్రథమజం వేద (బృహదారణ్యకోపనిషత్, 5-4-1) ఇతి శ్రుత్యంతరాత్। పుచ్ఛం ప్రతిష్ఠా కారణత్వాత్। కారణం హి కార్యాణాం ప్రతిష్ఠా। యథా వృక్షవీరుధాం పృథివీ సర్వబుద్ధివిజ్ఞానానాం చ మహత్తత్త్వం కారణమ్। తేన తద్ విజ్ఞానమయస్య ఆత్మనః ప్రతిష్ఠా। తదప్యేష శ్లోకో భవతి పూర్వవత్। యథా అన్నమయాదీనాం బ్రాహ్మణోక్తానాం ప్రకాశకాః శ్లోకాః ఏవం విజ్ఞానమయస్య అపి।। 4

ఇతి చతుర్థోఽనువాకః।।

మహః పుచ్ఛం ప్రతిష్ఠా అని వాక్యము. మహః అంటే సృష్ట్యాది యందు ఆవిర్భవించిన మహత్తత్త్వము (సమష్టివిజ్ఞానశక్తిస్వరూపుడగు హిరణ్యాగర్భుడు). ఏలయనగా, ఎవడైతే ఈ గొప్ప పూజనీయమైన మొదట పుట్టిన దానిని (హిరణ్యగర్భుని) సత్త్యమగు బ్రహ్మయని ఉపాసించునో అని వేరే శ్రుతి చెప్తోంది. ఆ మహత్తు (సమష్టివిజ్ఞానము) వ్యష్టివిజ్ఞానములకు కారణము గనుక ప్రతిష్ఠ (దీనియందు ప్రతిష్ఠితమగును) అగును. ప్రతిష్ఠ గనుక తోక (తోక వంటిది) అగును. ఎందుకంటే, కారణము కార్యములకు ప్రతిష్ఠ అగును. ఏ ప్రకారముగానైతే చెట్టుచేమలకు పృథివి ప్రతిష్ఠయో, అదే ప్రకారముగా మహత్తత్త్వము సకలమైన బుద్ధుల విజ్ఞానములకు కారణము. అందుచే ఆ మహత్తత్త్వము విజ్ఞానమయ-ఆత్మకు ప్రతిష్ఠ. తదప్యేషః -- అనే వాక్యము ఇదివరలో వలెనే. ఏ విధముగానైతే బ్రాహ్మణమునందు చెప్పబడిన అన్నమయ-ప్రాణమయాదులను ప్రకాశింపజేసే మంత్రములు గలవో, విజ్ఞానమయమునకు కూడ అటులనే గలదు.

నాల్గవ అనువాకము ముగిసినది.

* * * * *

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పంచమోஉనువాకః

విజ్ఞానం యజ్ఞం తనుతే । కర్మాణి తనుతేஉపి చ । విజ్ఞానం దేవా స్సర్వే । బ్రహ్మ జ్యేష్ఠముపాసతే । విజ్ఞానం బ్రహ్మ చేద్వేద । తస్మాచ్చేన్న ప్రమాద్యతి । శరీరే పాప్మనో హిత్వా । సర్వాన్ కామాన్ త్సమశ్నుత ఇతి । తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య । తస్మాద్వా ఏతస్మాద్విజ్ఞానమయాత్ । అన్యోஉంతర ఆత్మాஉஉనందమయః । తేనైష పూర్ణః । స వా ఏష పురుషవిధ ఏవ । తస్య పురుషవిధతామ్ । అన్వయం పురుషవిధః । తస్య ప్రియమేవ శిరః । మోదో దక్షిణః పక్షః । ప్రమోద ఉత్తరః పక్షః । ఆనంద ఆత్మా । బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా । తదప్యేష శ్లోకో భవతి ॥ 5

విజ్ఞానము (విజ్ఞానము గలవాడు) యజ్ఞమును విస్తరింపజేస్తున్నాడు; కర్మలను కూడ విస్తరింపజేస్తున్నాడు. సకలదేవతలు ముమ్మందు ప్రకటమైన విజ్ఞానబ్రహ్మను ఉపాసిస్తున్నారు. విజ్ఞానబ్రహ్మను ఉపాసించినట్లైతే, ఆ విజ్ఞానబ్రహ్మను విస్మరించకుండా ఉన్నట్లైతే, పాపములను శరీరమునందు విడిచిపెట్టి, సకలమైన కామనలను పొందును అని మంత్రము. ఈ విజ్ఞానమయము ఏది గలదో (మనోమయ) శరీరమునందు ఉండే ఇయ్యదియే ముందు ఉన్న ఆ మనోమయమునకు ఆత్మ. అట్టి ఈ విజ్ఞానమయముకంటె నిశ్చయముగా ఇతరము, లోపలిది అగు ఆనందమయ-ఆత్మ గలదు. ఆ ఆనందమయముచే ఈ విజ్ఞానమయము నిండి ఉన్నది. అట్టి ఈ ఆనందమయము నిశ్చయముగా మనిషి ఆకారము గలదియే. ఆ విజ్ఞానమయముయొక్క మనిషి ఆకారమును అనుసరించి ఈ ఆనందమయము మనిషి ఆకారము గలది అగుచున్నది. దానికి ప్రియమే తల. మోదము కుడి రెక్క. ప్రమోదము ఎడమరెక్క. ఆనందము ఆత్మ. బ్రహ్మ నిలబెట్టే తోక. ఆ ఆనందమయము విషయమునందు ఈ మంత్రము కూడ గలదు.

విజ్ఞానం యజ్ఞం తనుతే। | విజ్ఞానము యజ్ఞమును విస్తరింపజే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విజ్ఞానవాన్ హి యజ్ఞం తనోతి శ్రద్ధాऽऽదిపూర్వకమ్। అతో విజ్ఞానస్య కర్తృత్వం తనుతే ఇతి। కర్మాణి చ తనుతే। యస్మాద్ విజ్ఞానకర్తృకం సర్వం తస్మాద్ యుక్తం విజ్ఞానమయః ఆత్మా బ్రహ్మ ఇతి। కించ విజ్ఞానం బ్రహ్మ సర్వే దేవాః ఇంద్రాదయో జ్యేష్ఠం ప్రథమజత్వాత్ సర్వప్రవృత్తీనాం వా తత్పూర్వకత్వాత్ ప్రథమజం విజ్ఞానం బ్రహ్మ ఉపాసతే ధ్యాయంతి, తస్మిన్ విజ్ఞానమయే బ్రహ్మణి అభిమానం కృత్వా ఉపాసతే ఇతి అర్థః। తస్మాత్ తే మహతో బ్రహ్మణః ఉపాసనాద్ జ్ఞానైశ్వర్యవంతో భవంతి।।

స్తోంది. ఏలయనగా, విజ్ఞానము గల వాడు శ్రద్ధ, సాధనసంపత్తి మొదలైనవి గలవాడై యజ్ఞమును విస్తారముగా చేయును. ఇందువలన, విజ్ఞానము విస్తరింపజేస్తోంది అని విజ్ఞానమునకే కర్తృత్వము చెప్పబడినది. విజ్ఞానము (ఇతర లౌకిక) కర్మలను కూడా విస్తరింపజేస్తోంది. సర్వమునకు కర్త విజ్ఞానమే. కావుననే, విజ్ఞానము మిక్కుటముగా గల ఆత్మ బ్రహ్మయేనని తెలియవలెను. ఇంకా యేమంటే, ఇంద్రుడు-అగ్ని మొదలైన దేవతలు అందరు విజ్ఞానబ్రహ్మను ఉపాసిస్తున్నారు. హిరణ్యగర్భుడు మొట్టమొదట పుట్టుట వలన, లేదా సకలప్రాణి చేష్టలు ఆ విజ్ఞానమునుండియే ఆవిర్భవించును గనుక, ఆ దేవతలు ఆ విజ్ఞానబ్రహ్మను ధ్యానిస్తున్నారు. అనగా ఆ విజ్ఞానము మిక్కుటముగా గల బ్రహ్మయందు నేను అనే భావము గలవారై ఉపాసిస్తున్నారు అని యర్థము. కాబట్టి వారు గొప్ప బ్రహ్మను ఉపాసించుట వలన జ్ఞానము, ఈశ్వరభావము గలవారు అగుచున్నారు.

తత్ చ విజ్ఞానం బ్రహ్మ చేద్ యది వేద విజానాతి, న కేవలం వేద ఏవ, తస్మాద్ బ్రహ్మణః చేత్ న ప్రమాద్యతి, బాహ్యేషు ఏవ అనాత్మసు ఆత్మభావితత్వాత్ ప్రాప్తం

మరియు ఆ విజ్ఞానబ్రహ్మను ఉపాసించినచో, కేవలము ఉపాసించుట మాత్రమే కాదు, ఆ బ్రహ్మను విస్మరించకున్నచో. బయట ఉండే అనాత్మ (అన్నమయాదు) లయందు మాత్రమే ఆత్మభావన ఉండుట వలన విజ్ఞానమయబ్రహ్మ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విజ్ఞానమయే బ్రహ్మణి ఆత్మభావనాయాః ప్రమదనం, తన్నివృత్త్యర్థమ్ ఉచ్యతే తస్మాచ్చేన్న ప్రమాద్యతి ఇతి। అన్నమయాదిషు ఆత్మభావం హిత్వా కేవలే విజ్ఞానమయే బ్రహ్మణి ఆత్మత్వం భావయన్ ఆస్తే చేద్ ఇతి అర్థః।।

తతః కిం స్యాత్? ఇతి ఉచ్యతే। శరీరే పాప్మనో హిత్వా। శరీరాభిమాననిమిత్తాః హి సర్వే పాప్మానః। తేషాం చ విజ్ఞానమయే బ్రహ్మణి ఆత్మాభిమానాత్ నిమిత్తాపాయే హానమ్ ఉపపద్యతే, ఛత్రాపాయే ఇవ ఛాయాఽపాయః। తస్మాత్ శరీరాభిమాననిమిత్తాన్ సర్వాన్ పాప్మనః శరీరప్రభవాన్ శరీరే ఏవ హిత్వా విజ్ఞానమయబ్రహ్మస్వరూపాపన్నః తత్‌స్థాన్ సర్వాన్ కామాన్ విజ్ఞానమయేన ఏవ ఆత్మనా సమశ్నుతే సమ్యగ్ భుంక్తే ఇతి అర్థః।।

విషయమై ఆత్మభావననుండి జారిపోవుట ప్రాప్తించినది. దానిని నివారించుట కొరకై, ఆ బ్రహ్మనుండి ప్రమదనము (విస్మృతి) లేకున్నట్లైతే అని శ్రుతి చెప్తోంది. అన్నమయప్రాణమయమనోమయములయందు ఆత్మబుద్ధిని విడనాడి కేవలము విజ్ఞానమయబ్రహ్మయందు మాత్రమే ఆత్మను భావిస్తూ ఉన్నట్లైతే అని యర్థము.

దానివలన ఏమగును? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది. శరీరమునందు (పుణ్య)పాపములను విడిచిపెట్టి. ఏలయనగా, పాపములన్నీ శరీరమునందు నేను అనే అభిమానము కారణముగా పుట్టును. విజ్ఞానమయబ్రహ్మయందు నేను అనే అభిమానము వలన నిమిత్తము (శరీరాభిమానము) తొలగిపోగా, నిమిత్తము వలన పుట్టే ఆ పాపములు కూడ -- గొడుగును తీసేస్తూనే నీడ తొలగినట్లుగా -- తొలగిపోవుట సంభవమగుచున్నది. అందువలన శరీరమునందలి అభిమానము కారణముగా గలవై శరీరమునందు పుట్టిన సకలములైన పాపములను శరీరమునందే (జీవించి ఉండగానే) విడిచిపెట్టి (వాటిచే స్పృశించబడనివాడై), విజ్ఞానమయబ్రహ్మను తన స్వరూపముగా పొందినవాడు ఆ విజ్ఞానమయబ్రహ్మయందున్న సకలకామనలను విజ్ఞానమయ (హిరణ్యగర్భ) స్వరూపముతోనే చక్కగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తస్య పూర్వస్య మనోమయస్య ఆత్మా ఏషః ఏవ శరీరే మనోమయే భవః శారీరః। కః? యః ఏషః విజ్ఞానమయః। తస్మాద్వా ఏతస్మాద్ ఇతి ఉక్తార్థమ్। (సంగ్రహము) ఆనందమయః ఇతి కార్యాత్మప్రతీతిః 1. అధికారాత్ 2. మయట్శబ్దాత్ చ। (వివరణము) అన్నాదిమయాః హి కార్యాత్మానో భౌతికాః ఇహ అధికృతాః। తదధికారపతితః చ అయమ్ ఆనందమయః। మయట్ చ అత్ర వికారార్థే దృష్టో యథా అన్నమయః ఇత్యత్ర। తస్మాత్ కార్యాత్మా ఆనందమయః ప్రత్యేతవ్యః।।

3. (సంగ్రహము) సంక్రమణాత్ చ। (వివరణము) ఆనందమయమాత్మాన ముపసంక్రామతి ఇతి వక్ష్యతి (2-8)। కార్యాత్మనాం చ సంక్రమణమ్ అనాత్మనాం దృష్టమ్। సంక్రమణకర్మత్వేన చ

పొందును; భోగించును అని యర్థము.

గడచిన పర్యాయమునందలి ఆ మనోమయమునకు ఈ శారీరుడే, అనగా మనోమయమగు శరీరమునందు ఉండువాడే, ఆత్మ. ఎవరు? విజ్ఞానమయుడు. ఆ ఈ విజ్ఞానమయునికంటె నిశ్చయముగా -- అనే వాక్యము ఇదివరలో వివరించబడినది. ఇది జీవప్రకరణము గనుక, మరియు మయట్ అనే వికారార్థప్రత్యయమువలన, ఆనందమయశబ్దము కార్యమగు (పుట్టే) ఆత్మను (జీవుని) నిర్దేశించును (కారణపరమాత్మను కాదు). ఏలయనగా, ఇది పంచభూతములనుండి పుట్టే అన్నమయప్రాణమయాది కార్యములగు ఆత్మల ప్రకరణము. ఈ ఆనందమయము కూడా అదే ప్రకరణమునందు పడినది. ఈ సందర్భములో మయట్ కూడా అన్నమయము అన్నప్పుడు వికారార్థములో ప్రయోగించబడినది. కావున ఆనందమయము కార్యమగు (జీవ) ఆత్మ అని తెలియదగును.

సంక్రమణము (పొందుట) వలన కూడా ఆనందమయము పరమాత్మ కాదు. ఆనందమయ-ఆత్మను పొందును అని ఈ ఉపనిషత్తు చెప్పబోతోంది. అనాత్మలు అగు కార్యాత్మలను పొందుట శ్రుతిలో కనబడుతోంది. ఏ ప్రకారముగానైతే అన్నమయ-ఆత్మ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆనందమయః ఆత్మా శ్రూయతే। యథా అన్నమయమాత్మానముప సంక్రామతి (2-8) ఇతి। న చ ఆత్మనః ఏవ ఉపసంక్రమణమ్। అధికారవిరోధాద్ అసంభవాత్ చ। న హి ఆత్మనా ఏవ ఆత్మనః ఉపసంక్రమణం సంభవతి। స్వాత్మని భేదాభావాత్। ఆత్మభూతం చ బ్రహ్మ సంక్రమితుః।।

4. (సంగ్రహము) శిరఆదికల్పనాఽనుపపత్తేః చ। (వివరణము) న హి యథోక్తలక్షణే ఆకాశాదికారణే అకార్యపతితే శిరఆద్యవయవరూపకల్పనా ఉపపద్యతే। అదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽని లయనే (బ్రహ్మవల్లీ, 7), అస్థూలమనణు (బృహదారణ్యకోపనిషత్, 3-8-8), నేతి నేత్యాత్మా (3-9-26)

సంక్రమణమునకు కర్మ (పొందబడేది) యో, అదే విధముగా ఆనందమయ-ఆత్మ సంక్రమణకర్మ అని శ్రుతి చెప్తోంది. పరమాత్మను పొందుట అనేది లేదు. ఎందుకంటే, పరమాత్మను పొందుట (అనాత్మలను పొందే) ప్రకరణములో ఇమడదు. మరియు పరమాత్మను పొందుట సంభవము కాదు. ఏలయనగా, ఆత్మచే ఆత్మను పొందుట సంభవము కాదు. ఎందుకంటే, ఆత్మయందు (సంక్రమించేది, సంక్రమించబడేది అనే) భేదము లేదు. బ్రహ్మయైతే సంక్రమించే జీవునకు ఆత్మయై ఉన్నది[1].

మరియు ఆనందమయము పరమాత్మ అన్నచో, తల-రెక్క మొదలైన అవయవముల కల్పన సంభవము కాకుండెడిది. ఏలయనగా, పైన చెప్పిన విధముగా సత్యజ్ఞానానంతలక్షణము కలిగినట్టియు, ఆకాశవాయ్వాదులకు కారణమైనట్టియు, కార్యవర్గమునందు ఇమడని పరమాత్మయందు తల-రెక్క మొదలగు అవయవములను కల్పించుట పొసగదు. కంటికి కానరానట్టియు, దేహము కానట్టియు, నిర్వచించ శక్యము కానట్టియు, ఆశ్రయము లేని పరమాత్మయందు --; అది స్థూలము కాదు, సూక్ష్మము కాదు; ఆత్మ ఇది కాదు, ఇది కాదు అని (నిరూ

[1] సంక్రమణము అంటే పొందుట, చేరుట; లేదా తెలిసి త్రోసిపుచ్చుట, అతిక్రమించుట.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇత్యాదివిశేషాపోహశ్రుతిభ్యః చ॥

5. (సంగ్రహము) మంత్రోదాహరణానుపపత్తేః చ। (వివరణము) న హి ప్రియశిరఆద్యవయవవిశిష్టే ప్రత్యక్షతః అనుభూయమానే ఆనందమయే ఆత్మని బ్రహ్మణి న అస్తి బ్రహ్మ ఇతి ఆశంకాభావాత్, అసన్నేవ స భవతి, అసద్బ్రహ్మేతి వేద చేత్ (బ్రహ్మవల్లీ, 6) ఇతి మంత్రోదాహరణమ్ ఉపపద్యతే। 6. బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా ఇతి అపి అనుపపన్నం పృథగ్ బ్రహ్మణః ప్రతిష్ఠాత్వేన గ్రహణమ్। తస్మాత్ కార్యపతితః ఏవ ఆనందమయో న పరః ఏవ ఆత్మా॥

ఆనందః ఇతి విద్యాకర్మణోః ఫలమ్, తద్వికారః ఆనందమయః। సః చ విజ్ఞానమయాద్

పించబడినది) ఇత్యాది ఆత్మయందు విశేషములను త్రోసిపుచ్చే శ్రుతులను బట్టి కూడా ఆత్మయందు అవయవకల్పన పొసగదు.

ఆనందమయము పరమాత్మ కాదనుటకు ఇంకో హేతువు ఏమనగా ఆనందమయము పరమాత్మ యైనచో మంత్రమును ఉటంకించుట పొసగదు. ప్రియము అనే తల మొదలైన అవయవ ములతో కూడియున్నదై, ప్రత్యక్షముగా అనుభవమునకు వస్తూ ఉన్న ఆనందమయ-ఆత్మయే బ్రహ్మ యైనచో, బ్రహ్మ లేదు అనే ఆశంకకు తావు లేదు గనుక, బ్రహ్మ లేదని తెలుసుకున్నచో అట్టివాడు తానే లేకుండా పోవును అనే మంత్రమును ఉటంకించుట యుక్తియు క్తము కాబోదు. ఇంతేగాక, బ్రహ్మ నిలబెట్టే తోక అని ఆనందమయముకంటె వేరుగా బ్రహ్మను నిలబెట్టేదిగా ప్రతిపా దించుట కూడా యుక్తియుక్తము కాదు[1]. కావున, ఆనందమయము కార్యవర్గ ములో ఇమిడేదే గాని, పరమాత్మ కాదు.

ఆనందము అనగా ఉపాసన-కర్మలకు ఫలమైన సుఖము. దాని వికారము ఆనం దమయము. అది విజ్ఞానమయము కంటె లోపలిది (సూక్ష్మము). యజ్ఞము, కర్మలు మొదలగువాటికి కారణమైన

[1] అవయవియగు ఆనందమయమునకు అవయవమగు బ్రహ్మతో అభేదము పొసగదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆంతరః। యజ్ఞాదిహేతోః విజ్ఞానమయాద్ అస్య ఆంతరత్వశ్రుతేః। జ్ఞానకర్మణోః హి ఫలం భోక్త్రర్థత్వాద్ ఆంతరతమం స్యాత్। ఆంతరతమః చ ఆనందమయః ఆత్మా పూర్వేభ్యః। విద్యాకర్మణోః ప్రియాద్యర్థత్వాత్ చ। ప్రియాదిప్రయుక్తే హి విద్యాకర్మణీ। తస్మాత్ ప్రియాదీనాం ఫలరూపాణామ్ ఆత్మసన్నికర్షాద్ విజ్ఞానమయస్య అభ్యంతరత్వమ్ ఉపపద్యతే। ప్రియాదివాసనానిర్వృత్తో హి ఆనందమయో విజ్ఞానమయాశ్రితే స్వప్నే ఉపలభ్యతే॥

విజ్ఞానమయముకంటె ఈ ఆనందమయము ఆంతరము అని శ్రుతి చెప్తోంది. ఏలయనగా, ఉపాసన-కర్మల ఫలము భోక్త కొరకు ఉద్దేశించినది గాన, సుతరాము ఆంతరము (లోపలిది, సూక్ష్మము) అగును. ఆనందమయ-ఆత్మయైతే ముందటివాటికంటె మిక్కిలి లోపలిది. ఉపాసన-కర్మలకు ఫలము అగు ప్రియము, మోదము మొదలగునవి సుఖావస్థలే గనుక, ఆనందమయము విజ్ఞానమయముకంటె లోపలిది అగుచున్నది. ఎందుకంటే, ఉపాసన-కర్మలు ప్రియము మొదలగువాటికొరకు అనుష్ఠించబడును. అందువలన, ప్రియము మొదలైన సుఖావస్థలు ఆత్మకు చాల దగ్గర అగుట వలన అవి విజ్ఞానమయమునకు లోపలివి అగుట యుక్తియుక్తము గానున్నది. ఎందుకంటే ప్రియమోదములు మొదలైన అనుభవముల వాసనలచే నిర్మితమైన ఆనందమయము విజ్ఞానమయమును ఆశ్రయించి[1] ఉండే కలయందు అనుభవమునకు వస్తోంది.

తస్య ఆనందమయస్య ఆత్మనః

అట్టి ఆనందమయ-ఆత్మకు ఇష్టుడైన పుత్రుడు మొదలగువారిని చూచుట నుండి పుట్టే ప్రీతి తల, ప్రధానమైనది

[1]విజ్ఞానమయము అని చెప్పబడే అంతఃకరణముయొక్క పరిణామమే స్వప్నము. దానియందు ప్రియాదులు అనుభవమునకు వస్తున్నాయి గనుక ఆనందమయము విజ్ఞానమయముకంటె విలక్షణము, ఆంతరము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇష్టపుత్రాదిదర్శనజం ప్రియం శిరః ఇవ శిరః ప్రాధాన్యాత్। మోదః ఇతి ప్రియలాభనిమిత్తో హర్షః। సః ఏవ చ ప్రకృష్టో హర్షః ప్రమోదః। ఆనందః ఇతి సుఖసామాన్యమ్ ఆత్మా ప్రియాదీనాం సుఖావయవానామ్। తేషు అనుస్యూతత్వాత్॥

ఆనందః ఇతి పరం బ్రహ్మ। తద్ హి శుభకర్మణా ప్రత్యుపస్థాప్యమానే పుత్రమిత్రాదివిషయవిశేషోపాధౌ అంతఃకరణవృత్తివిశేషే తమసా అప్రచ్ఛాద్యమానే ప్రసన్నే అభివ్యజ్యతే। తద్ విషయసుఖమ్ ఇతి ప్రసిద్ధం లోకే। తద్వృత్తివిశేషప్రత్యుపస్థాపకస్య కర్మణః అనవస్థితత్వాత్ సుఖస్య క్షణికత్వమ్। తద్ యదా అంతఃకరణం తపసా తమోఘ్నేన విద్యయా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా చ

గనుక తలవంటిది. మోదము అంటే ప్రీతికరమైనది లభించుట కారణముగా కలిగే సుఖవిశేషము. అదే సుఖము చాల యెక్కువగా కలిగినచో ప్రమోదము అగును. ఆనందము అంటే సామాన్యముగా సుఖము. అది ప్రియము-మోదము మొదలైన సుఖముయొక్క అవయవములకు ఆత్మ (దేహమధ్యభాగము వంటిది). ఎందుకంటే, సుఖసామాన్యము సుఖవిశేషములయందు అనువృత్తమౌతుంది.

ఆనందము అంటే పరబ్రహ్మ. ఎలయనగా, మంచి కర్మ పుత్రుడు-మిత్రుడు మొదలైన విశిష్టమగు విషయము ఉపాధిగా గల అంతఃకరణముయొక్క విశిష్టమగు వృత్తిని ముందుకు తీసుకువచ్చును. ఆ ఆనందము అజ్ఞానముచే కప్పివేయబడనప్పుడు, ప్రసన్నమైన అట్టి అంతఃకరణమునందు ప్రకటమగును. దానికే లోకమునందు విషయసుఖము అని ప్రసిద్ధి. అటువంటి విశిష్టమైన వృత్తిని ముందుకు తీసుకువచ్చే కర్మ స్థాయిగా ఉండేది కాదు గనుక, ఆ సుఖము క్షణికమై ఉండును. ఆ అంతఃకరణము ఎప్పుడైతే తపస్సుచే, అజ్ఞానమును పారద్రోలే జ్ఞానము (ఉపాసన) చే, బ్రహ్మచర్యముచే మరియు శ్రద్ధచే ఎంత యెంత నిర్మలముగా చేయబడునో, అంత అంత స్వచ్ఛమై ప్రసన్న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నిర్మలత్వమ్ ఆపద్యతే యావద్ యావద్ తావత్ తావద్ వివిక్తే ప్రసన్నే అంతఃకరణే ఆనందవిశేషః ఉత్కృష్యతే విపులీభవతి। వక్ష్యతి (7) చ, రసో వై సః। రసగ్గం హ్యేవాయం లబ్ధ్వాఽఽనందీ భవతి। ఏష హ్యేవానందయాతి।। ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి (బృహదారణ్యకోపనిషత్, 4-3-32) ఇతి చ శ్రుత్యంతరాత్। ఏవం చ కామోపశమోత్కర్షాపేక్షయా శతగుణోత్తరోత్తరోత్కర్షః ఆనందస్య వక్ష్యతే।।

ఏవం చ ఉత్కృష్యమాణస్య ఆనందమయస్య ఆత్మనః పరమార్థబ్రహ్మవిజ్ఞానాపేక్షయా బ్రహ్మ పరమ్ ఏవ। యత్ ప్రకృతం సత్యజ్ఞానానంతలక్షణమ్, యస్య చ ప్రతిపత్త్యర్థం పంచ అన్నాదిమయాః కోశాః ఉపన్యస్తాః, యత్ చ తేభ్యః అభ్యంతరమ్, యేన చ తే సర్వే ఆత్మవంతః, తద్

మైన అంతఃకరణమునందు ఒకానొక ఆనందము ఉత్కర్షను పొంది విపులము అగును. ఆ పరమాత్మ రసము (సారము, ఆనందము); ఈ ప్రాణి రసమును పొంది నిశ్చయముగా ఆనందము గలవాడు అగుచున్నాడు. ఈ పరమాత్మయే ఆనందమును కలిగిస్తోంది అని ఈ ఉపనిషత్తు చెప్పబోతోంది. ఈ ఆనందముయొక్క అంశను మాత్రమే ఇతరప్రాణులు ఆశ్రయించి జీవిస్తున్నాయి అని మరో శ్రుతి కూడా చెప్తోంది గనుక ఆనందమే పర బ్రహ్మ. ఈ ప్రకారముగా కామనలు చల్లారుట (శుద్ధి) యొక్క ఉత్కర్ష పెరిగే కొలదీ ఆనందము వంద వంద రెట్లు ఉత్కృష్టమగునని ఈ ఉపనిషత్తు చెప్పబోతోంది.

ఈ ప్రకారముగానైతే పరమార్థమైన బ్రహ్మయొక్క విజ్ఞానముయొక్క అపేక్షచే (ఉపదేశము కొరకు) ప్రకృతమై ఉన్న పరబ్రహ్మయే (క్రమముగా) ఉత్కర్షను పొందుచున్న ఆనందమయ-ఆత్మకు పుచ్ఛము. ఏ సత్యజ్ఞాన-అనంతములచే లక్షించబడే పరబ్రహ్మ ప్రకృతమై ఉన్నదో, దేనిని తెలియుట కొరకు అన్నమయప్రాణమయాది ఐదు కోశములు వివరించబడినవో, ఏదైతే ఆ ఐదు కోశములకంటె ఆంతరమో, ఏ బ్రహ్మచేనైతే ఆ కోశములు అన్నీ ఆత్మ (సారము) గలవియో, ఆ బ్రహ్మ నిలబెట్టే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా। తద్ ఏవ చ సర్వస్య అవిద్యాపరికల్పితస్య ద్వైతస్య అవసానభూతమ్ అద్వైతం బ్రహ్మ ప్రతిష్ఠా ఆనందమయస్య। ఏకత్వావసానత్వాత్। అస్తి తద్ ఏకమ్ అవిద్యాకల్పితస్య ద్వైతస్య అవసానభూతమ్ అద్వైతం బ్రహ్మ ప్రతిష్ఠా పుచ్ఛమ్। తద్ ఏతస్మిన్ అపి అర్థే ఏషః శ్లోకో భవతి॥

ఇతి పంచమోఽనువాకః॥

పుచ్ఛము. అజ్ఞానముచే కల్పించబడే ద్వైతము అంతయు విలీనమయ్యే అధిష్ఠానము ఆ రెండవది లేని బ్రహ్మయే. ఆనందమయమును నిలబెట్టేది ఆ బ్రహ్మ. ఏలయనగా, ద్వైతమును సర్వమును నిషేధించగా శేషించేది అద్వయ బ్రహ్మయే. అజ్ఞానముచే కల్పించబడిన ద్వైతమును నిషేధించగా మిగిలేది, ఒక్కటి, రెండవది లేనిది, ఆనందమయమును నిలబెట్టే తోక అగు బ్రహ్మ ఉన్నది. అట్టి ఈ (బ్రహ్మయొక్క అస్తిత్వము) అనే విషయమునందు కూడా ఈ మంత్రము గలదు.

ఐదవ అనువాకము ముగిసినది.

* * * * *

షష్ఠోఽనువాకః

అసన్నేవ స భవతి । అసద్బ్రహ్మేతి వేద చేత్ । అస్తి బ్రహ్మేతి చేద్వేద । సంతమేనం తతో విదురితి । తస్యైష ఏవ శారీర ఆత్మా । యః పూర్వస్య । అథాతోఽనుప్రశ్నాః । ఉతావిద్వానముం లోకం ప్రేత్య । కశ్చన గచ్ఛతీ౩ । ఆహో విద్వానముం లోకం ప్రేత్య । కశ్చిత్సమశ్నుతా౩ఉ ॥

బ్రహ్మ లేదు అని తలపోసినట్లైతే, అట్టివాడు లేనివాడే అగుచున్నాడు. బ్రహ్మ ఉన్నది అని తెలుసుకున్నట్లైతే, అట్టి వీనిని ఆ తెలియుటచే ఉన్నవానినిగా మహాత్ములు తెలియుచున్నారు. ఈ ఆనందమయము ఏది గలదో (విజ్ఞానమయ) శరీరమునందు ఉండే ఇయ్యదియే ముందు ఉన్న ఆ విజ్ఞానమయమునకు ఆత్మ. తరువాత ఇందువలన ఆచార్యుని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వచనమును అనుసరించి శిష్యుని ప్రశ్నలు గలవు. అజ్ఞాని ఎవడైననూ ఈ లోకమును వీడి (మరణించి) (పరమాత్మను) పొందునా? పొందడా? లేదా జ్ఞాని ఎవడైననూ ఈ లోకమును వీడి (మరణించి) పరమాత్మను పొందునా? పొందడా?

అసన్ ఏవ అసత్సమః ఏవ యథా అసన్ న పురుషార్థసంబంధీ ఏవం సః భవతి అపురుషార్థసంబంధీ। కః అసౌ? యః అసద్ అవిద్యమానం బ్రహ్మ ఇతి వేద విజానాతి చేద్ యది। తద్విపర్యయేణ యత్ సర్వవికల్పాస్పదం సర్వప్రవృత్తిబీజం సర్వవిశేషప్రత్యస్తమితమ్ అపి అస్తి తద్ బ్రహ్మ ఇతి వేద చేత్॥

ఆతడు లేనివాడుతో సమానమే. ఏ ప్రకారముగానైతే లేనివానికి పురుషార్థము (మోక్షము) తో సంబంధము ఉండదో[1], ఇదే ప్రకారముగా ఆ లేనివాడు పురుషార్థముతో సంబంధము లేనివాడు అగును. ఈతడు యెవడు? ఎవడైతే బ్రహ్మ ఉంటున్నది కాదు అని నిశ్చయించుకున్నాడో. దానికి విరుద్ధముగా, ఏ బ్రహ్మయైతే సకలములైన విభేదములకు అధిష్ఠానమో (స్థితి), సకలములైన చేష్టలకు విత్తుయో (సకలసృష్టిని చేయునదియో), అట్టి బ్రహ్మ, సకలములైన తేడాలు పూర్తిగా తొలగిపోయినదే (లయాధారము) అయినప్పటికీ, ఉన్నది అని ఎవడైతే తెలుసుకుంటాడో.

<u>ప్రశ్న:</u> కుతః పునః ఆశంకా తన్నాస్తిత్వే?

ఆ బ్రహ్మ లేదు అనే సందేహమునకైతే కారణమేమి?

<u>ఉత్తరము:</u> (సంగ్రహము) వ్యవహారాతీతత్వం బ్రహ్మణః ఇతి బ్రూమః। (వివరణము) వ్యవహారవిషయే హి వాచారంభణమాత్రే అస్తిత్వభావితా బుద్ధిః

బ్రహ్మ వ్యవహారమునకు అతీతమగుటయే కారణము అని చెప్తున్నాము. ఏలయనగా, వాక్కే ఆలంబనముగా గలది, కేవలము పేరు మాత్రమే అగు వ్యవహార గోచరము (నామరూపాత్మక జగత్తు)

[1] సన్ అసన్ కాలేడు గనుక, అసత్సముడు, పురుషార్థసంబంధము లేనివాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తద్విపరీతే వ్యవహారాతీతే నాస్తిత్వమ్ అపి ప్రతిపద్యతే। యథా ఘటాదిః వ్యవహారవిషయతయా ఉపపన్నః సన్, తద్విపరీతః అసన్ ఇతి ప్రసిద్ధమ్। ఏవం తత్సామాన్యాద్ ఇహ అపి స్యాద్ బ్రహ్మణో నాస్తిత్వం ప్రతి ఆశంకా। తస్మాద్ ఉచ్యతే అస్తి బ్రహ్మేతి చేద్వేద ఇతి॥

కిం పునః స్యాత్ తద్ అస్తి ఇతి విజానతః? తద్ ఆహ। సంతం విద్యమానబ్రహ్మస్వరూపేణ పరమార్థసదాత్మాపన్నమ్ ఏనమ్ ఏవంవిదం విదుః బ్రహ్మవిదః। తతః తస్మాద్ అస్తిత్వవేదనాత్ సః అన్యేషాం బ్రహ్మవద్ విజ్ఞేయో భవతి ఇతి అర్థః॥

అథవా యో న అస్తి బ్రహ్మ ఇతి మన్యతే సః

నందు ఉన్నది (సత్యము) అనే భావనతో కూడిన బుద్ధి, దానికి విరుద్ధమైన నామ రూపవ్యవహారమునకు అతీతమైనదాని (కుందేటి కొమ్ము వంటిదాని) విషయమై లేదు అని కూడ భావించును. ఉదాహరణకు నీటిని తెచ్చుట మొదలైన వ్యవహారమునకు విషయముగా తెలియబడే ఘటము మొదలైనది ఉన్నది, దానికి విపరీతమైనది (వ్యవహారగోచరము కాని కుందేటి కొమ్ము మొదలైనది) లేనిది అని లోకప్రసిద్ధి. ఈ ప్రకారముగా ఆ వ్యవహారగోచరము కాని (కుందేటి కొమ్మువంటి) దానితో సమానముగా ఈ బ్రహ్మ విషయములో కూడ లేదు అనే సందేహము కలుగును. కాబట్టి బ్రహ్మ ఉన్నది అని భావిస్తున్నచో అని చెప్పబడుచున్నది.

ఆ బ్రహ్మ ఉన్నది అని తెలుసుకున్నవానికైతే యేమగును? ఆ విషయమును శ్రుతి చెప్తోంది. ఉంటున్న బ్రహ్మయొక్క స్వరూపముతో పరమార్థమైన ఉనికియగు ఆత్మస్వరూపమును పొందిన వీనిని గురించి, ఈ ప్రకారముగా తెలుసుకున్నవాని గురించి, బ్రహ్మవేత్తలు ఇట్లు చెప్తున్నారు -- తతః - అట్టి బ్రహ్మయొక్క ఉనికిని తెలియుట వలన, ఆతడు ఇతరులకు బ్రహ్మవలెనే తెలియదగినవాడు అగుచున్నాడు అని అర్థము.

లేదా, బ్రహ్మ లేదు అని ఎవడైతే తల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సర్వస్య ఏవ సన్మార్గస్య వర్ణాశ్రమాదివ్యవస్థాలక్షణస్య అశ్రద్ధధానతయా నాస్తిత్వం ప్రతిపద్యతే, బ్రహ్మప్రతిపత్త్యర్థత్వాత్ తస్య। అతో నాస్తికః సః అసన్ అసాధుః ఉచ్యతే లోకే। తద్విపరీతః సన్ యః అస్తి బ్రహ్మ ఇతి చేద్ వేద సః తద్బ్రహ్మప్రతిపత్తిహేతుం సన్మార్గం వర్ణాశ్రమాదివ్యవస్థాలక్షణం శ్రద్ధధానతయా యథావత్ ప్రతిపద్యతే యస్మాత్ తతః తస్మాత్ సంతం సాధుమార్గస్థమ్ ఏనం విదుః సాధవః। తస్మాద్ అస్తి ఇత్యేవ బ్రహ్మ ప్రతిపత్తవ్యమ్ ఇతి వాక్యార్థః॥

తస్య పూర్వస్య విజ్ఞానమయస్య ఏషః ఏవ శరీరే విజ్ఞానమయే భవః శారీరః ఆత్మా। కః అసౌ? యః ఏషః ఆనందమయః। తం ప్రతి న అస్తి ఆశంకా నాస్తిత్వే। అపోఢసర్వవిశేషత్వాత్ తు బ్రహ్మణో నాస్తిత్వం ప్రతి ఆశంకా యుక్తా। సర్వసామా

పోస్తాడో, అట్టివాడు శ్రద్ధ లేనివాడగుటచే వర్ణములు-ఆశ్రమముల వ్యవస్థ రూపములోనుండే మంచి మార్గమును అంతనూ కూడా లేదని త్రోసిపుచ్చుతున్నాడు. ఎందుకంటే, ఆ సన్మార్గమునకు ప్రయోజనము బ్రహ్మను సాక్షాత్కరించుటయే. ఇందువలన, ఆ నాస్తికుడు లోకమునందు అసన్ అనగా సాధువు కానివాడు అని చెప్పబడును. ఆ నాస్తికత్వమునకు విపరీతుడై ఎవడైతే బ్రహ్మ ఉన్నది అని తెలుసుకుంటాడో, అట్టివాడు శ్రద్ధ గలవాడగుటచే ఆ బ్రహ్మను సాక్షాత్కరించుటకు కారణమైనట్టియు, వర్ణములు-ఆశ్రమముల వ్యవస్థ రూపములోనుండే మంచి మార్గమును యథాతథముగా పొందును. తతః - అందువలన, ఇట్టివానిని గురించి సాధుపురుషులు, సంతమ్ - మంచి మార్గమునందున్నవానినిగా, తెలియుదురు. అందువలన, బ్రహ్మ ఉన్నది అనియే తెలియదగును అని మొత్తం మంత్రానికి తాత్పర్యము.

ముందున్న ఆ విజ్ఞానమయమునకు విజ్ఞానమయమగు శరీరమునందున్న ఇదియే ఆత్మ (సారము). ఇది యేది? ఆనందమయము ఏది గలదో ఇదియే. దాని గురించి లేదు అనే విషయమై సందేహము లేదు. దీనికి భిన్నముగా, బ్రహ్మ తొలగిపోయిన సకలములైన తేడాలు గలది గనుక, లేకుండుటను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

న్యాత్ చ బ్రహ్మణః। యస్మాద్ ఏవమ్ అతః తస్మాత్, అథ అనంతరం శ్రోతుః శిష్యస్య అనుప్రశ్నాః ఆచార్యోక్తిమ్ అను ఏతే ప్రశ్నాః అనుప్రశ్నాః॥

సామాన్యం హి బ్రహ్మ ఆకాశాదికారణత్వాద్ విదుషః అవిదుషః చ। తస్మాద్ అవిదుషః అపి బ్రహ్మప్రాప్తిః ఆశంక్యతే। ఉత అపి అవిద్వాన్ అముం లోకం పరమాత్మానమ్ ఇతః ప్రేత్య కశ్చన। చనశబ్దః అప్యర్థే। అవిద్వాన్ అపి గచ్ఛతి ప్రాప్నోతి? కింవా న గచ్ఛతి? ఇతి ద్వితీయః అపి ప్రశ్నః ద్రష్టవ్యః అనుప్రశ్నాః ఇతి బహువచనాత్॥

విద్వాంసం ప్రతి అన్యౌ ప్రశ్నౌ। యది అవిద్వాన్ సామాన్యం కారణమ్ అపి బ్రహ్మ న గచ్ఛతి తతో విదుషః అపి బ్రహ్మగమనమ్ ఆశంక్యతే। అతః తం ప్రతి

గురించి సందేహము యుక్తమే. పైగా బ్రహ్మ సర్వమునకు సమానము గనుక శంక యుక్తమే[1]. ఈ ప్రకారముగా బ్రహ్మ సర్వప్రాణిసాధారణము (ఆత్మ) (సర్వవిశేషరహితము) గనుక, తరువాత వింటున్న శిష్యునకు ఆచార్యుని మాటను అనుసరించి ఈ ప్రశ్నలు గలవు.

ఆకాశము-వాయువు మొదలైనవాటికి కారణమగు బ్రహ్మ జ్ఞానికి, అజ్ఞానికి కూడా సమానమే. అందువలన అజ్ఞాని కూడా బ్రహ్మను పొందుననే సందేహము లేవనెత్తబడుచున్నది. ఉత - అపి, ప్రశ్నార్థకము, చన - అపి, కూడా. అజ్ఞాని ఎవడైనా ఈ శరీరమునుండి నిష్క్రమించి ఈ లోక (చైతన్య) మును, అంటే పరమాత్మను, పొందునా? ప్రశ్నాః అని బహువచనమును బట్టి, లేక పొందడా? అనే రెండవ ప్రశ్నను కూడ చూచుకోవాలి.

బ్రహ్మజ్ఞాని గురించి ఇంకో రెండు ప్రశ్నలు గలవు. సర్వప్రాణులకు సమానముగా కారణమైనప్పటికీ అజ్ఞాని బ్రహ్మను పొందనిచో, అప్పుడు జ్ఞాని కూడా బ్రహ్మను పొందకపోవచ్చును అని శంకించబడుచున్నది. ఇందువలన, ఆ జ్ఞాని గురించి, ఆహో విద్వాన్ --

[1] ఆనందమయము ప్రియాదివిశేషములు గలది, అనుభవసిద్ధము. కావున, శంకకు తావు లేదు. బ్రహ్మయందైతే ఏ విశేషములు లేవు గనుక అవ్యవహార్యము. కావున, బ్రహ్మ విషయమై శంకకు తావు గలదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రశ్నః ఆహో విద్వాన్ ఇతి। ఉకారం చ వక్ష్యమాణమ్ అధస్తాద్ అపకృష్య తకారం చ పూర్వస్మాద్ ఉతశబ్దాద్ వ్యాసజ్య ఆహో ఇత్యేతస్మాత్ పూర్వమ్ ఉతశబ్దం సంయోజ్య పృచ్ఛతి ఉత ఆహో విద్వాన్ ఇతి। విద్వాన్ బ్రహ్మవిద్ అపి కశ్చిద్ ఇతః ప్రేత్య అముం లోకం సమశ్నుతే ప్రాప్నోతి? సమశ్నుతే ఉ ఇత్యేవం స్థితే అయాదేశే యలోపే చ కృతే అకారస్య ప్లుతిః సమశ్నుతా౩ ఉ ఇతి। విద్వాన్ సమశ్నుతే అముం లోకమ్? కింవా యథా అవిద్వాన్ ఏవం విద్వాన్ అపి న సమశ్నుతే? ఇతి అపరః ప్రశ్నః।।

ద్వౌ ఏవ వా ప్రశ్నౌ విద్వదవిద్వద్విషయౌ। బహువచనం తు సామర్థ్యప్రాప్తప్రశ్నాంతరాపేక్షయా ఘటతే। అసద్బ్రహ్మేతి వేద చేత్, అస్తి బ్రహ్మేతి చేద్వేద ఇతి శ్రవణాద్ అస్తి నాస్తి ఇతి సంశయః। తతః అర్థప్రాప్తః

అంటూ ప్రశ్న ఉదయిస్తోంది. ప్రశ్నవాక్యమునకు ఆఖరున ఉన్న ఉకారమును వెనుకకు లాగి, గడచిన ప్రశ్నలోని ఉతశబ్దముయొక్క తకారమును దానితో కలిపి, ఆ ఉతశబ్దమును ఆహో అనే పదమునకు ముందు కలిపి ఉతాహో విద్వాన్ అంటూ శిష్యుడు ప్రశ్నిస్తున్నాడు. బ్రహ్మజ్ఞాని ఎవడైననూ ఈ లోకమును వీడి పరమాత్మను పొందునా? సమశ్నుతే ఉ అని ఉండగా, సంధి చేయగా, సమశ్నుతయ్ ఉ అని కాగా, యకారము లోపించగా, సమశ్నుత ఉ అని కాగా, తకారముపై అకారమునకు ప్లుతము[1] వచ్చి సమశ్నుతా౩ ఉ అని సిద్ధించినది. జ్ఞాని ఈ పరమాత్మను పొందునా? లేకా అజ్ఞానివలెనే జ్ఞాని కూడా పొందడా? అని మరియొక ప్రశ్న.

లేదా జ్ఞాని గురించి ఒకటి, అజ్ఞాని గురించి రెండవది, వెరసి రెండే ప్రశ్నలు. కాని, అంతకు ముందు చెప్పిన మంత్రవచనముయొక్క సామర్థ్యమును బట్టి ఇంకో ప్రశ్న సంప్రాప్తమగును. దాని దృష్ట్యా ప్రశ్నాః అని బహువచనము సరిపడును. బ్రహ్మ లేదు అని తలపోసినట్లైతే, బ్రహ్మ ఉన్నది అని

[1] ప్లుతము సందేహమును సూచించును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కిమ్ అస్తి నాస్తి? ఇతి ప్రథమః అనుప్రశ్నః। బ్రహ్మణః అపక్షపాతిత్వాద్ అవిద్వాన్ గచ్ఛతి న గచ్ఛతి? ఇతి ద్వితీయః। బ్రహ్మణః సమత్వే అపి అవిదుషః ఇవ విదుషః అపి అగమనమ్ ఆశంక్యతే కిం విద్వాన్ సమశ్నుతే న సమశ్నుతే? ఇతి తృతీయః అనుప్రశ్నః।।

తెలుసుకున్నట్లైతే అని శ్రుతి చెప్పుటను బట్టి ఉందా? లేదా? అని సంశయము కలుగును. అందువలన, ఉందా? లేదా? అనే ప్రశ్న పై మంత్రముయొక్క అర్థమునుండియే సంప్రాప్తమైనది. అది మొదటి అనుప్రశ్న. బ్రహ్మకు పక్షపాతము ఉండదు గనుక, అజ్ఞాని బ్రహ్మను పొందుతాడా? పొందడా? అని రెండవ ప్రశ్న. బ్రహ్మ సమమే అయినప్పటికీ, అజ్ఞాని వలెనే జ్ఞాని కూడా బ్రహ్మను పొందునా? పొందడా? అని మూడవ అను (శిష్యుని) ప్రశ్న.

ఏతేషాం ప్రతివచనార్థమ్ ఉత్తరో గ్రంథః ఆరభ్యతే। తత్ర అస్తిత్వమ్ ఏవ తావద్ ఉచ్యతే। యత్ చ ఉక్తమ్, సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ (1) ఇతి తత్ చ కథం సత్యత్వమ్ ఇత్యేతద్ వక్తవ్యమ్ ఇతి ఇదమ్ ఉచ్యతే। సత్త్వోక్త్యా ఏవ సత్యత్వమ్ ఉచ్యతే। ఉక్తం హి సదేవ సత్యమ్ (ఛాందోగ్యోపనిషత్, 6-8-7) ఇతి। తస్మాత్ సత్త్వోక్త్యా ఏవ సత్యత్వమ్ ఉచ్యతే।।

ఈ ప్రశ్నలకు ప్రత్యుత్తరమునిచ్చుట కొరకై తరువాతి గ్రంథము ఆరంభించబడుచున్నది. వాటియందు ముందుగా ఉనికియే చెప్పబడుచున్నది. బ్రహ్మ సత్యము, జ్ఞానము, అనంతము అని యేదైతే చెప్పబడినదో, వాటియందు సత్యత్వము ఎట్లు? అనే ఈ విషయమును చెప్పవలసియున్నది. కావుననే, ఈ మాట చెప్పబడుచున్నది. ఉన్నది అని చెప్పుట చేతనే సత్యత్వము చెప్పబడుచున్నది. ఏలయనగా, ఉనికియే సత్యము అని చెప్పబడినది. కావున ఉనికిని చెప్పుటచే సత్యత్వము చెప్పబడుచున్నది.

<u>ప్రశ్న:</u> కథమ్ ఏవమర్థతా

ఈ గ్రంథభాగమునకు (సత్ యే సత్యము అనే) ఇట్టి అర్థము అని యెట్లు తెలియుచున్నది?

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అవగమ్యతే అస్య గ్రంథస్య?

ఉత్తరము: (సంగ్రహ) శబ్దానుగమాత్। (వివరణ) అనేన ఏవ హి అర్థేన అన్వితాని ఉత్తరాణి వాక్యాని, తత్సత్యమిత్యాచక్షతే (బ్రహ్మవల్లీ, 6), యదేష ఆకాశ ఆనందో న స్యాత్ (7) ఇత్యాదీని।।

పూర్వపక్షము: తత్ర అసద్ ఏవ బ్రహ్మ ఇతి ఆశంక్యతే। కస్మాత్? యద్ అస్తి తద్ విశేషతో గృహ్యతే యథా ఘటాది। యత్ న అస్తి తత్ న ఉపలభ్యతే యథా శశవిషాణాది। తథా న ఉపలభ్యతే బ్రహ్మ। తస్మాద్ విశేషతః అగ్రహణాత్ న అస్తి ఇతి। తత్ న।।

సిద్ధాంతము: ఆకాశాదికారణత్వాద్ బ్రహ్మణః। న నాస్తి బ్రహ్మ। కస్మాత్? ఆకాశాది హి సర్వం కార్యం బ్రహ్మణో జాతం గృహ్యతే। యస్మాత్ చ జాయతే కించిత్ తద్ అస్తి ఇతి దృష్టం లోకే,

శబ్దముల అభిప్రాయమును బట్టి అట్లు తెలియుచున్నది. రాబోయే వాక్యములు ఈ సత్ యే సత్యము అనే అర్థముతోనే కూడియున్నవి. అది సత్యము అని చెప్తున్నారు; హృదయాకాశమునందు ఈ ఆనందము లేకుండినట్లైతే -- మొదలైనవి అట్టి వాక్యములు.

అది యట్లుండ, బ్రహ్మ లేనే లేదు అని శంకించబడుచున్నది. ఎందువలన? ఘటము-పటము మొదలైనది ఏది ఉన్నదియో, అది విశిష్టముగా (ప్రత్యేకముగా, వ్యవహారగోచరముగా) తెలియవచ్చుచున్నది. కుందేటి కొమ్ము, వంధ్యాపుత్రుడు మొదలైనది ఏది లేదో, అది తెలియవచ్చుట లేదు. అదే ప్రకారముగా బ్రహ్మ తెలియవచ్చుట లేదు. కావున, ప్రత్యేకముగా తెలియవచ్చుట లేదు గనుక, బ్రహ్మ లేదు అని శంక. అది సరిగాదు.

ఏలయనగా ఆకాశము-వాయువు మొదలగువాటికి బ్రహ్మ కారణము. బ్రహ్మ లేకుండుట లేదు. ఎందువలన? ఏలయనగా, ఆకాశము-వాయువు మొదలైనది బ్రహ్మనుండి పుట్టేది సర్వము అనుభవమునకు వస్తోంది (శ్రుతిని బట్టి తెలుస్తోంది). లోకమునందు ఏదైననూ దేని నుండి పుట్టుచున్నదో, అది ఉన్నది అని అనుభవములోనున్నది. ఉదాహరణకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యథా ఘటాంకురాది కారణం మృద్బీజాది। తస్మాద్ ఆకాశాదికారణత్వాద్ అస్తి బ్రహ్మ।।

న చ అసతో జాతం కించిద్ గృహ్యతే లోకే కార్యమ్। అసతః చేత్ నామరూపాది కార్యం నిరాత్మకత్వాత్ న ఉపలభ్యేత। ఉపలభ్యతే తు। తస్మాద్ అస్తి బ్రహ్మ। అసతః చేత్ కార్యం గృహ్యమాణమ్ అపి అసదన్వితమ్ ఏవ తత్ స్యాత్। న చ ఏవమ్। తస్మాద్ అస్తి బ్రహ్మ। తత్ర కథమసతస్సజ్జాయేత (ఛాందోగ్యోపనిషత్, 6-2-2) ఇతి శ్రుత్యంతరమ్ అసతః సజ్జన్మాసంభవమ్ అన్వాచష్టే న్యాయతః। తస్మాత్ సద్ ఏవ బ్రహ్మ ఇతి యుక్తమ్।।

కుండ దేనినుండి పుట్టునో, ఆ మట్టి ఉన్నది; అంకురము దేనినుండి పుట్టునో, ఆ విత్తు ఉన్నది, ఇత్యాది. కావున, ఆకాశము-వాయువు మొదలగువాటికి కారణము అగుట వలన బ్రహ్మ ఉన్నది.

లోకమునందు కార్యము (పుట్టేది) ఏదైననూ లేనిదానినుండి పుట్టినట్లుగా అనుభవము లేదు. నామరూపములు, వ్యవహార యోగ్యత మొదలైన కార్యము, లేనిదానినుండి పుట్టినట్లైతే, ఆ కార్యము ఆత్మ (సారము, ఉనికి) లేనిది అగును గనుక తెలియబడకూడదు (ఉన్నది అనే జ్ఞానమునందు విషయము కాకూడదు). కాని తెలియబడుతోంది. కాబట్టి బ్రహ్మ ఉన్నది. తెలియబడే కార్యము లేనిదానినుండి పుట్టేదైతే, ఆ కార్యము లేమిచే వ్యాప్తమై ఉండాలి (లేనిదిగా బుద్ధివిషయము కావాలి). అనుభవము ఈ ప్రకారముగా లేదు (ఉన్నది అనే బుద్ధిలో విషయము అగుటయే అనుభవము). కావున బ్రహ్మ ఉన్నది. ఆ విషయమై, లేనిదానినుండి ఉన్నది ఏ ప్రకారముగా పుట్టును? (ఏ ప్రకారముగానైననూ పుట్టదు) అని శ్రుతి, లేనిదానినుండి ఉన్నదాని పుట్టుక అసంభవము అని యుక్తితో త్రోసిపుచ్చినది. కావున, ఉనికియే బ్రహ్మ అని చెప్పుట యుక్తముగానుండును.

<u>పూర్వపక్షము:</u> తద్ యది మృద్బీజాదివత్ కారణం

ఆ బ్రహ్మ మట్టి-విత్తు మొదలైనది వలె

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్యాద్ అచేతనం తర్హి। న।।

సిద్ధాంతము: (సంగ్రహము) కామయితృత్వాత్।

(వివరణము) న హి కామయితృ అచేతనమ్ అస్తి లోకే। సర్వజ్ఞం హి బ్రహ్మ ఇతి అవోచామ। అతః కామయితృత్వోపపత్తిః।।

పూర్వపక్షము: కామయితృత్వాద్ అస్మదాదివద్ అనాప్తకామమ్ ఇతి చేత్, న।।

సిద్ధాంతము: (సంగ్రహము) స్వాతంత్ర్యాత్।

(వివరణము) యథా అన్యాన్ పరవశీకృత్య కామాదిదోషాః ప్రవర్తయంతి న తథా బ్రహ్మణః ప్రవర్తకాః కామాః। కథం తర్హి? సత్యజ్ఞానలక్షణాః స్వాత్మభూతత్వాద్ విశుద్ధాః। న తైః బ్రహ్మ ప్రవర్త్యతే। తేషాం తు తత్ప్రవర్తకం బ్రహ్మ ప్రాణికర్మాపేక్షయా। తస్మాత్ స్వాతంత్ర్యం కామేషు బ్రహ్మణః। అతో న అనాప్తకామం బ్రహ్మ।।

(సంగ్రహము)

ఉపాదానకారణమైనచో, అప్పుడు అచేతనము అగును అన్నచో, సరిగాదు.

ఏలయనగా, బ్రహ్మ కామనను చేసెను. ఎందుకంటే, లోకమునందు చేతనము కానిది (జడము) కోరికను కోరుట లేదు. బ్రహ్మ నిశ్చయముగా సర్వము దెలిసినది అని చెప్పియున్నాము. ఇందువలన, బ్రహ్మ కోరికను కోరుట సంభవమగుచున్నది.

బ్రహ్మ కోరికలను కోరేది అయితే, మనవంటిది వలెనే కోరికలు తీరనిది కూడా అగును అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, బ్రహ్మ స్వతంత్రము. కామక్రోధాది దోషములు ఏ విధముగానైతే ఇతరులను (జీవులను) పరవశము చేసి త్రిప్పుతాయో, ఆ ప్రకారముగా కామనలు బ్రహ్మను త్రిప్పజాలవు. అట్లైనచో, ఆ కామనలు యెట్టివి? సత్యము-జ్ఞానము స్వరూపముగా గల ఆ కామనలు బ్రహ్మకు స్వరూపమే అయి ఉండుట వలన చాల శుద్ధమైనవి. బ్రహ్మ వాటిచే త్రిప్పబడడు. పైగా, బ్రహ్మయే ప్రాణుల కర్మలకు తగ్గట్లుగా ఆ కామనలను ప్రవర్తిల్లజేయును. కావున, బ్రహ్మకు కామనల విషయమై స్వాతంత్ర్యము గలదు. ఇందువలన, బ్రహ్మ తీరని కోరికలు గలది కాదు.

బ్రహ్మ కోరికలు తీరనిది కాదు అను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సాధనాంతరానపేక్షత్వాత్ చ। (వివరణము) కించ యథా అన్యేషామ్ అనాత్మభూతాః ధర్మాదినిమిత్తాపేక్షాః కామాః స్వాత్మవ్యతిరిక్తకార్యకరణ సాధనాంతరాపేక్షాః చ న తథా బ్రహ్మణో నిమిత్తాంతరాద్యపేక్షత్వమ్। కిం తర్హి? స్వాత్మనః అనన్యాః। తద్ ఏతద్ ఆహ ---

టకు ఇంకో హేతువు ఏమనగా, ఇతరసాధనముల అపేక్ష లేదు. ఇంకా యేమంటే, ఏ ప్రకారముగానైతే ఇతరజీవులకు కామనలు ఆత్మకంటె వ్యతిరిక్తములు, ధర్మ-అధర్మములు మొదలైన నిమిత్తములను అపేక్షించేవి, మరియు జీవునికంటె వ్యతిరిక్తమైన దేహము-ఇంద్రియములు అనే ఇతరసాధనముల అపేక్ష గలవియో, అదే ప్రకారముగా బ్రహ్మకు ఇతరనిమిత్తములు మొదలగువాటి అపేక్ష లేదు. మరి యేమి? ఆ కామనలు బ్రహ్మకు తన స్వరూపముకంటె ఇతరములు కావు. అట్టి ఈ విషయమును శ్రుతి చెప్తోంది ---

సోఽకామయత । బహు స్యాం ప్రజాయేయేతి । స తపోఽతప్యత।
స తపస్తప్త్వా । ఇదగ్ం సర్వమసృజత । యదిదం కించ ।
తత్సృష్ట్వా । తదేవాను ప్రావిశత్ । తదను ప్రవిశ్య ॥

ఆ పరమాత్మ, నేను అనేకము అగుదును గాక! నేను పుట్టెదను గాక! అని కోరుకొనెను. ఆ పరమాత్మ తపస్సును అనుష్ఠించెను. ఆ పరమాత్మ తపస్సును అనుష్ఠించి, ఇది యేది గలదో, ఈ సర్వమును సృష్టించెను. ఆ జగత్తును సృష్టించి, సృష్టించిన పిదప ఆ జగత్తునే ప్రవేశించెను. ఆ జగత్తును సృష్టించిన పిదప ప్రవేశించి ---

సోఽకామయత। సః ఆత్మా యస్మాద్ ఆకాశః సంభూతః **అకామయత** కామితవాన్। కథమ్? బహు

సోఽకామయత అని వాక్యము. సః - ఆ ఆత్మ, ఏ ఆత్మనుండియైతే ఆకాశము పుట్టెనో. అకామయత - కోరుకొనెను. ఎట్లు కోరుకొనెను? అనేకము అగుదును గాక! ఇంకో (స్వతంత్రమైన ఉనికి గల) పదార్థ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్యామ్, బహు ప్రభూతం స్యాం భవేయమ్। కథమ్ ఏకస్య అర్థాంతరాననుప్ర వేశే బహుత్వం స్యాత్? ఇతి ఉచ్యతే। ప్రజాయేయ ఉత్పద్యేయ। న హి పుత్రో త్పత్త్యా ఇవ అర్థాంతరవి షయం బహుభవనమ్। కథం తర్హి? ఆత్మస్థానభివ్య క్తనామరూపాభివ్య క్త్యా। యదా ఆత్మస్థే అనభివ్య క్తే నామరూపే వ్యాక్రియేతే తదా నామరూపే ఆత్మస్వరూపాపరిత్యాగేన ఏవ బ్రహ్మణా అప్రవిభక్తదేశకాలే సర్వావస్థాసు వ్యాక్రియేతే తదా తన్నామరూపవ్యాకరణం బ్రహ్మణో బహుభవనమ్। న అన్యథా నిరవయవస్య బ్రహ్మణో బహుత్వాపత్తిః ఉపపద్యతే అల్పత్వం వా। యథా ఆకాశస్య అల్పత్వం బహుత్వం చ వస్త్వంతరకృతమ్ ఏవ। అతః తద్ద్వారేణ ఏవ ఆత్మా

మునందు ప్రవేశించకుండా[1] ఒకే ఒకటి అనేకము అగుట యెట్లు? అన్నచో, ఉత్తర మీయబడుచున్నది. నేను పుట్టెదను గాక! కాని పుత్రుని పుట్టుకచే ఒకడు ఇద్దరు అయినట్లుగా, ఇక్కడ ఇంకో వస్తువునకు చెందిన (ఇంకో వస్తువును కలుపుకుని) అనేకము అగుట కాదు. మరి యెట్లు? తన యందు ప్రకటము కాకుండా ఉన్న నామ రూపములను ప్రకటము చేయుట ద్వారా (అనేకము అగును). ఎప్పుడైతే తనయం దున్న ప్రకటము కాని నామరూపములు వ్యాకరణము (ఒకటి అనేకముగా ప్రకటమ గుట) చేయబడతాయో, అప్పుడు నామరూపములు తమ స్వరూపము అగు బ్రహ్మను విడిచిపెట్టకుండానే, (కారణాంత ర్గతములైన) అన్ని (వికార) అవస్థల యందు బ్రహ్మతో విడిపోని దేశకాల ములు కలవిగనే, వ్యాకరణము చేయబడ తాయి. అట్టి నామరూపవ్యాకరణమే (నామరూపములకు అధిష్ఠానమై ఉండు టయే) బ్రహ్మ అనేకము అగుట. అట్లు గాకున్నచో, అవయవములు లేని బ్రహ్మ అనేకము అగుట గాని, చిన్నది యగుట గాని పొసగదు. ఏ ప్రకారముగానైతే ఆకా శము చిన్నది యగుట, అనేకము అగుట కూడా మరియొక వస్తువు (ఘటాది ఉపాధి) చే చేయబడినదో (అదే

[1] ఘటము, ఇతరఘటములతో కలిపి లెక్కించకుండా, అనేకము అగుట అసంభవము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బహు భవతి||

ప్రకారముగా బ్రహ్మ ఉపాధులను బట్టి అల్పము, అనేకము గా భాసిస్తోంది). ఇందువలన, అట్టి నామరూపవ్యాకరణము ద్వారా మాత్రమే ఆత్మ అనేకము[1] అగుచున్నది.

న హి ఆత్మనః అన్యద్ అనాత్మభూతం తత్ప్రవిభక్తదేశకాలం సూక్ష్మం వ్యవహితం విప్రకృష్టం భూతం భవిష్యద్ వా వస్తు విద్యతే। అతో నామరూపే సర్వావస్థే బ్రహ్మణా ఏవ ఆత్మవతీ, న బ్రహ్మ తదాత్మకమ్। తే తత్ప్రత్యాఖ్యానే న స్తః ఏవ ఇతి తదాత్మకే ఉచ్యేతే। తాభ్యాం చ ఉపాధిభ్యాం జ్ఞాతృజ్ఞేయజ్ఞానశబ్దార్థాది సర్వసంవ్యవహారభాగ్ బ్రహ్మ||

ఆత్మకంటె ఇతరము అనాత్మ యైనది, సూక్ష్మము గాని, విడివడి ఉన్నది గాని, దూరముగానున్నది గాని, గతమునకు చెందినది గాని, భవిష్యత్తునకు చెందబోయేది గాని వస్తువు ఆ ఆత్మనుండి విడిపోయిన దేశము-కాలము గలదిగా లేదు. ఇందువలన, (కారణ-కార్య-అవాంతరము లనే) అన్ని అవస్థలకు చెందిన నామరూపములకు ఆత్మ (సారతత్త్వము) బ్రహ్మయే. కాని బ్రహ్మకు అవి ఆత్మ కావు. ఆ బ్రహ్మను కాదని (బ్రహ్మయొక్క ఉనికి లేకుండా) అవి మననే లేవు గనుక వాటి ఆత్మ బ్రహ్మయేనని చెప్పబడుచున్నది. మరియు ఆ నామరూపముల ఉపాధులచే (స్వతహాగా కాదు) జ్ఞాత (తెలుసుకునే వాడు), జ్ఞేయము (తెలియబడేది), జ్ఞానము (తెలుసుకునే కరణము), శబ్దము, వస్తువు, కర్మ మొదలైన వ్యవహారమును బ్రహ్మయే పొందుచున్నది[2].

సః ఆత్మా ఏవంకామః సన్ తపః అతప్యత। తపః

[1] ఆత్మ పరిణమించి అనేకము అగుట లేదు; తనయందు అధ్యస్తములైన నామరూపముల ద్వారా అనేకము అగుచున్నది.

[2] బ్రహ్మకే బుద్ధి-ఉపాధిచే జ్ఞాత, బుద్ధివృత్తి-ఉపాధిచే జ్ఞానము, విషయ-ఉపాధిచే జ్ఞేయము, శ్రోత్ర-ఉపాధిచే శబ్దము, జడ-ఉపాధిచే అర్థము అని వ్యవహారము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి జ్ఞానమ్ ఉచ్యతే। యస్య జ్ఞానమయం తపః (ముండకోపనిషత్, 1-1-8) ఇతి శ్రుత్యంతరాత్। ఆప్తకామత్వాత్ చ ఇతరస్య అసంభవః ఏవ తపసః। తత్ తపః అతప్యత తప్తవాన్। సృజ్యమానజగద్రచనాఽఽది విషయామ్ ఆలోచనామ్ అకరోద్ ఆత్మా ఇతి అర్థః॥

సః ఏవమ్ ఆలోచ్య తపః తప్త్వా ప్రాణికర్మాదినిమిత్తాను రూపం ఇదం సర్వం జగద్ దేశతః కాలతః నామ్నా రూపేణ చ యథాఽనుభవం సర్వైః ప్రాణిభిః సర్వావస్థైః అనుభూయమానమ్ అసృజత సృష్టవాన్। యద్ ఇదం కిం చ యత్ కిం చ ఇదమ్ అవిశిష్టమ్। తద్ ఇదం జగత్ సృష్ట్వా కిమ్ అకరోత్? ఇతి ఉచ్యతే తద్ ఏవ సృష్టం జగత్

అట్టి ఆత్మ ఈ ప్రకారముగా కోరిక గలదియై తపస్సును అనుష్ఠించెను. తపస్సు అని జ్ఞానమే చెప్పబడుచున్నది. ఏలయనగా, ఎవని తపస్సు జ్ఞానము రూపముగా నున్నదో అని ఇంకో శ్రుతి చెప్తోంది. పరమాత్మ పొందబడిన కోరికలు గలది (అంటే కోరికలు లేనిది) గనుక ఇతరమైన (అంటే శారీరకశ్రమ ఇత్యాది) తపస్సు సంభవము కాదు. అట్టి (జ్ఞానరూపమైన) తపస్సును అనుష్ఠించెను. సృష్టించబడుచున్న జగత్తుయొక్క నిర్మాణము, రక్షణ మొదలైనవాటికి చెందిన ఆలోచనను పరమాత్మ చేసెను అని యర్థము.

ఆ పరమాత్మ ఈ ప్రకారముగా తపస్సును అనుష్ఠించి, అంటే ఆలోచించి, ప్రాణుల కర్మలు-ఉపాసనలు మొదలగు జన్మనిమిత్తములకు తగ్గట్లుగా ఈ సకలజగత్తును, దేశమును బట్టి, కాలమును బట్టి, నామముతో మరియు రూపముతో, దేశకాలాదుల అనుభవమునకు తగ్గట్లుగా సకలములైన (పశుపక్ష్యాది) అవస్థలయందుండే సకలములైన ప్రాణులచే అనుభవింపబడుతూ ఉన్న జగత్తును, సృష్టించెను. యద్ ఇదం కిం చ - యత్ కిం చ ఇదమ్ - ఇది ఏదైతే ఉన్నదో, అనగా తేడాలు ఏమీ లేకుండా ఈ సర్వమును (సృష్టించెను). అట్టి ఈ జగత్తును సృష్టించి ఏమి చేసెను? అన్నచో,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనుప్రావిశద్ ఇతి॥

తత్ర ఏతత్ చింత్యం కథమ్ అను ప్రావిశద్? ఇతి। కిం యః స్రష్టా సః తేన ఏవ ఆత్మనా అను ప్రావిశత్? ఉత అన్యేన? ఇతి। కిం తావద్ యుక్తమ్? క్త్వాప్రత్యయశ్రవణాద్ యః స్రష్టా సః ఏవ అను ప్రావిశద్ ఇతి॥

సృష్టించబడిన ఆ జగత్తునే తరువాత ప్రవేశించెను అని చెప్పబడుచున్నది.

అది యట్లుండగా, సృష్టించిన పిదప ఏ ప్రకారముగా ప్రవేశించెను? అనే ఈ విషయమును గురించి విచారించవలెను. ఏ పరమాత్మ యైతే సృష్టిని చేసినదో, ఆ పరమాత్మ తనదైన ఆ స్వరూపముతోనే సృష్టించిన పిదప ప్రవేశించెనా? లేక ఇంకో రూపముతో ప్రవేశించెనా? అని విచారించవలెను. సరే, ఎట్లు ప్రవేశించెనన్నచో యుక్తియుక్తముగా నుండును? క్త్వా (సృష్ట్వా - సృష్టించి) అనే ప్రత్యయము వినవస్తోంది గనుక, ఎవడు సృష్టించెనో అట్టి ఆత్మయే ప్రవేశించెను (ఒకే కర్త ముందు ఒక పనిని చేసి తరువాత రెండవ పనిని చేయుట) అనుట యుక్తము.

<u>పూర్వపక్షము:</u> (సంగ్రహము) నను న యుక్తం మృద్వత్ చేత్ కారణం బ్రహ్మ తదాత్మకత్వాత్ కార్యస్య। (వివరణము) కారణమ్ ఏవ హి కార్యాత్మనా పరిణతమ్ ఇత్యతః అప్రవిష్టః ఇవ కార్యోత్పత్తేః ఊర్ధ్వం పృథక్ కారణస్య పునః ప్రవేశః అనుపపన్నః। న హి ఘటపరిణామవ్యతిరేకేణ

కుండకు మట్టి వలె బ్రహ్మ జగత్తునకు కారణము అన్నట్లైతే, కుండవలె కార్యమగు జగత్తు కూడా బ్రహ్మయే స్వరూపముగా గలది అగును గనుక, బ్రహ్మ ప్రవేశించెనుట పొసగదు. ఎందుకంటే, కారణమే కార్యము రూపముగా పరిణామము (మార్పు) ను చెందును. ఇందువలన, కారణము ఇదివరలో (కార్యము పుట్టుటకు ముందు) ప్రవేశించలేదా యన్నట్లుగా కార్యము పుట్టిన తరువాత వేరుగా మరల ప్రవేశించుట పొసగదు. ఏలయనగా, మట్టి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మృదో ఘటే ప్రవేశః అస్తి। యథా ఘటే చూర్ణాత్మనా మృదః అనుప్రవేశః ఏవమ్ అన్యేన ఆత్మనా నామరూపకార్యే అనుప్రవేశః ఆత్మనః ఇతి చేత్। శ్రుత్యంతరాత్ చ, అనేన జీవేనాత్మనాऽనుప్రవిశ్య (ఛాందోగ్యోపనిషత్, 6-3-2) ఇతి। న ఏవం యుక్తమ్।।

కుండ రూపముగా మార్పు చెందుటకంటె వేరుగా కుండయందు ప్రవేశించుట లేదు. ఏ ప్రకారముగానైతే మట్టి కుండను సృష్టించిన పిదప కుండయందు చూర్ణము (పొడి) రూపముగా ప్రవేశించునో, ఇదే ప్రకారముగా బ్రహ్మాత్మ నామ రూపములు అనే కార్యజగత్తునందు, సృష్టించిన పిదప, మరియొక స్వరూపముతో ప్రవేశించెనని చెప్పవచ్చును. ఏలయనగా, ఇంకో శ్రుతి కూడ, ఈ జీవుడు అనే స్వరూపముతో, సృష్టించిన పిదప, ప్రవేశించి అని అటులనే చెప్పుచున్నది అని ఈ ప్రకారముగా నిర్ధారించుట యుక్తియుక్తము కాదు.

<u>సిద్ధాంతము:</u> (సంగ్రహము) ఏకత్వాద్ బ్రహ్మణః। (వివరణము) మృదాత్మనః తు అనేకత్వాత్ సావయవత్వాత్ చ యుక్తో ఘటే మృదః చూర్ణాత్మనా అనుప్రవేశః। మృదః చూర్ణస్య అప్రవిష్టదేశవత్త్వాత్ చ। న తు ఆత్మనః ఏకత్వే సతి నిరవయవత్వాద్ అప్రవిష్టదేశాభావాత్ చ ప్రవేశః ఉపపద్యతే।।

ఏలయనగా, బ్రహ్మ ఒక్కటి. మట్టి రూపములోనుండే కారణమైతే అనేకము మరియు అవయవములు గలది గనుక, మట్టి ఘటమునందు సృష్టించిన పిదప చూర్ణము రూపముగా ప్రవేశించుట తగియున్నది. ఏలయనగా, మట్టియొక్క చూర్ణము ప్రవేశించని దేశములు ఘటమునందు గలవు. కాని బ్రహ్మాత్మ ఒక్కటియే అయి ఉండగా, పైగా అవయవములు లేనిది (దేశమే లేనిది) అగుట వలన, బ్రహ్మాత్మ ప్రవేశించని దేశమే లేదు గనుక, బ్రహ్మాత్మ ప్రవేశించుట పొసగదు.

<u>ప్రశ్న:</u> కథం తర్హి ప్రవేశః

అట్లైనచో, ప్రవేశము ఏ ప్రకారముగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్యాత్? యుక్తః చ ప్రవేశః శ్రుతత్వాత్

తదేవానుప్రావిశద్ ఇతి||

పూర్వపక్షము: సావయవమ్ ఏవ అస్తు తర్హి। సావయవత్వాత్ ముఖే హస్తప్రవేశవత్ నామరూపకార్యే జీవాత్మనా అనుప్రవేశః యుక్తః ఏవ ఇతి చేత్ న||

సిద్ధాంతము: (సంగ్రహము)

అశూన్యదేశత్వాత్।

(వివరణము) న హి కార్యాత్మనా పరిణతస్య నామరూపకార్యదేశవ్యతిరే కేణ ఆత్మశూన్యః ప్రదేశః అస్తి యం ప్రవిశేద్ జీవాత్మనా। కారణమ్ ఏవ చేత్ ప్రవిశేద్ జీవాత్మత్వం జహ్యాద్ యథా ఘటో మృత్ప్రవేశే ఘటత్వం

ఘటిల్లును? సృష్టించిన పిదప ఆ బ్రహ్మయే ప్రవేశించెను అని శ్రుతి వచనము వినవస్తోంది గనుక ప్రవేశమైతే పొసగవలెను.

అట్లైనచో (ప్రవేశమును కుదుర్చుటకై) ఆత్మ అవయవములు గలదియే అగుగాక! అవయవములు గలదియగుట వలన నోటియందు చేతియొక్క ప్రవేశము వలె, నామరూపాత్మకమగు కార్యము (పుట్టేది) అగు జగత్తునందు పరమాత్మ సృష్టించిన పిదప జీవరూపముగా ప్రవేశించుట యుక్తియుక్తముగానే ఉన్నది అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, ఆత్మచే శూన్యమైన (ఆత్మ లేని) దేశము (ప్రవేశించదగ్గది) లేదు. ఎందుకంటే, ఆత్మ నామరూపాత్మకమైన కార్యజగత్తుగా పరిణమించినది. ఆ కార్యజగత్తుయొక్క దేశముకంటె భిన్నముగా ఆత్మ లేని దేశము ఉన్నట్లైతే దానియందు ఆత్మ జీవరూపముగా ప్రవేశించి ఉండేది. కాని, అట్టి దేశమే లేదు (కార్యమే దేశము, దానియందు కారణము ఉండనే ఉన్నది). కుండ మట్టిని ప్రవేశించినది అన్నట్లైతే అది కుండ రూపమును విడిచిపెట్టి ఉండేది. అదే విధముగా, కారణమైన బ్రహ్మనే (జీవుడు) ప్రవేశించును అన్నట్లైతే జీవరూపమును విడిచిపెట్టవలెను. ఏ ప్రకారముగానైతే మట్టిని ప్రవేశిం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జహాతి। తదేవానుప్రావిశద్ ఇతి చ శ్రుతేః న కారణానుప్రవేశో యుక్తః॥

పూర్వపక్షము: (సంగ్రహము) కార్యాంతరమ్ ఏవ స్యాద్ ఇతి చేత్। (వివరణము) తదేవానుప్రావిశద్ ఇతి జీవాత్మరూపం కార్యం నామరూపపరిణతం కార్యాంతరమ్ ఏవ ఆపద్యతే ఇతి చేత్, న॥

సిద్ధాంతము: (సంగ్రహము) విరోధాత్। (వివరణము) న హి ఘటో ఘటాంతరమ్ ఆపద్యతే। (సంగ్రహము) వ్యతిరేకశ్రుతివిరోధాత్ చ। (వివరణము) జీవస్య నామ రూపకార్యవ్యతిరేకానువా

చిన కుండ కుండ రూపమును విడిచిపెట్టునో అట్లు. ఆ జగత్తును సృష్టించిన పిదప ప్రవేశించెను అని శ్రుతి చెప్పుట వలన సృష్టించిన పిదప కారణమును కార్యము ప్రవేశించుట యుక్తము కాదు.

ప్రవేశించే బ్రహ్మ (తనకంటె భిన్నమైన) జీవాత్మయై దేహము మొదలైన మరియొక కార్యముగా అగును అన్నచో. సృష్టించిన పిదప దానినే ప్రవేశించెను అన్నప్పుడు బ్రహ్మ (తనకంటె భిన్నమైన) జీవాత్మ (అహమ్) అనే కార్యముగా అయి, నామరూపములుగా పరిణామమును చెందిన దేహము మొదలైన మరియొక కార్యముగా అగు (ప్రవేశించుచున్నది అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, ఒక కార్యము (జీవుడు) మరియొక కార్యము (నామరూపాత్మకమగు దేహము) గా పరిణమించుట విరుద్ధము. ఎందుకంటే, ఒక కుండ మరియొక కుండగా అవదు. మరియు ఈ జీవుడు దేహాదులకంటె విలక్షణుడు అని చెప్పే శ్రుతికి విరుద్ధము అగును. నామరూపాత్మకమైన దేహముకంటె జీవుడు విలక్షణుడు అని బోధించే (విజ్ఞానాత్మా సహ దేవైశ్చ, అనేన జీవేనాత్మనా ఇత్యాది[1]) శ్రుతులకు విరోధము కలుగును. జీవుడు (యథార్థముగా) దేహము మొదలైన మరియొక

[1] ప్రశ్నోపనిషత్, 4-11; ఛాందోగ్యోపనిషత్, 6-3-2.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దిన్యః శ్రుతయో విరుధ్యే రన్। (సంగ్రహము) తదా పత్తౌ మోక్షాసంభవాత్ చ। (వివరణము) న హి యతో ముచ్యమానః తద్ ఏవ ఆప ద్యతే। న హి శృంఖలాపత్తిః బద్ధస్య తస్కరాదేః॥

పూర్వపక్షము: (సంగ్రహము) బాహ్యాంతర్భేదేన పరిణతమ్ ఇతి చేత్। (వివరణము) తద్ ఏవ కారణం బ్రహ్మ శరీరాద్యాధారత్వేన తదంతః జీవాత్మనా ఆధేయత్వేన చ పరిణతమ్ ఇతి చేత్, న॥

సిద్ధాంతము: (సంగ్రహము) బహిఃష్ఠస్య ప్రవేశోపపత్తేః। (వివరణము) న హి యో యస్య అంతఃస్థః సః ఏవ తత్ప్రవిష్టః ఇతి ఉచ్యతే। బహిఃష్ఠస్య అనుప్రవేశః స్యాత్ ప్రవేశశబ్దార్థస్య ఏవం దృష్టత్వాత్। యథా గృహం కృత్వా ప్రావిశద్ ఇతి॥

పూర్వపక్షము:

కార్యముగా అయినట్లైతే మోక్షము సంభవము కాకుండును. ఏలయనగా, దేని (సంసారము) నుండి (జీవుడు) మోక్షమును పొందవలెనో, దానినే ప్రవేశించదు, అది అయిపోదు. ఎందుకంటే, బంధించబడిన చోరుడు, నేరగాడు మొదలైనవాడు సంకెళ్లను పొందుట మోక్షము కాదు గదా! (దేహాభిమానమే బంధము).

బ్రహ్మ బయట మరియు లోపల వేర్వేరుగా పరిణామమును చెందును అన్నచో. జగత్కారణమగు అదే బ్రహ్మ (బయట) దేహము-ఇంద్రియములు మొదలైన ఆధారముగను, ఆ ఆధారము లోపల ఆధేయము (ఆధారముచే నిలబెట్టబడేది) అగు జీవాత్మగను కూడా పరిణమించినది (కొబ్బరి కాయయందు నీరు వలె జీవాత్మ దేహమునందు ప్రవేశించును) అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, బయట ఉన్నది మాత్రమే (లోపల) ప్రవేశించుట సంభవమగును. ఎందుకంటే, ఏది దేనికి లోపల ఉండునో అదే దానిని ప్రవేశించినది అని చెప్పుట పొసగదు. బయటి ఉండేది సృష్టించిన పిదప ప్రవేశించుట సంభవమగును. ప్రవేశించుట అనే పదమునకు అర్థము ఆ విధముగానే అనుభవములోనున్నది. ఉదాహరణకు, ఇల్లు కట్టి ప్రవేశించెను అన్నట్లు.

నీటియందు సూర్యుడు-చంద్రుడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జలసూర్యకాదిప్రతిబింబవత్ ప్రవేశః స్యాద్ ఇతి చేత్, న।।

మొదలైనవి ప్రతిబింబరూపముగా ప్రవేశించునట్లుగా బ్రహ్మ కార్యజగత్తునందు ప్రవేశించెను అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము) అపరిచ్ఛిన్నత్వాద్ అమూర్తత్వాత్ చ। పరిచ్ఛిన్నస్య మూర్తస్య అన్యస్య అన్యత్ర ప్రసాదస్వభావకే జలాదౌ సూర్యకాదిప్రతిబింబోదయః స్యాత్। న తు ఆత్మనః। అమూర్తత్వాద్ ఆకాశాదికారణస్య ఆత్మనో వ్యాపకత్వాత్। తద్విప్రకృష్టదేశప్రతిబింబాధారవస్త్వంతరాభావాత్ చ ప్రతిబింబవత్ ప్రవేశో న యుక్తః।।

ఏలయనగా బ్రహ్మ పరిచ్ఛిన్నము (సీమితము) కాదు, మరియు రూపము గలది కాదు. పరిచ్ఛిన్నమై రూపము గల ఇతరము ఇతరమునందు (ఒకటి మరియొకదానియందు) ప్రతిఫలించును. ఉదాహరణకు తేటగా ఉన్న స్వచ్ఛమైన నీరు, అద్దము మొదలగుదానియందు సూర్యుడు-చంద్రుడు మొదలగువాటి ప్రతిబింబము ఏర్పడును. కాని ఆత్మకు అట్టి ప్రతిబింబము ఏర్పడదు. ఎందుకంటే, ఆకాశము-వాయువు మొదలగువాటికి కారణమైన ఆత్మ రూపము లేనిది, సర్వమును వ్యాపించి యున్నది. ఆ ఆత్మనుండి దూరముగానున్న చోటు మరియు ప్రతిబింబమునకు ఆధారము కాదగిన మరియొక వస్తువు లేనందువలన కూడా ప్రతిబింబము వలె ఆత్మ ప్రవేశించుట పొసగదు.

పూర్వపక్షము: ఏవం తర్హి న ఏవ అస్తి ప్రవేశః। న చ గత్యంతరమ్ ఉపలభామహే తదేవానుప్రావిశత్ ఇతి శ్రుతేః। శ్రుతిః చ నః అతీంద్రియవిషయే విజ్ఞానోత్పత్తౌ నిమిత్తమ్। న చ అస్మాద్ వాక్యాద్ యత్నవతామ్ అపి విజ్ఞానమ్ ఉత్పద్యతే।

ఇట్లైనచో ప్రవేశించుట లేనే లేదు. సృష్టించిన పిదప దానినే ప్రవేశించెను అనే శ్రుతివాక్యమునకు మరియొక గతి (వ్యాఖ్య) ని కానరాకున్నాము. మనకు ఇంద్రియములకు గోచరము కాని విజ్ఞానము ఉదయించుటయందు శ్రుతి కారణము. ఈ వాక్యము వలన ప్రయత్నము చేయువారలకు కూడా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హంత తర్హి అనర్థకత్వాద్ అపోహ్యామ్ ఏతద్ వాక్యమ్, తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్ ఇతి। న।।

విజ్ఞానము పుట్టదు. అయ్యో! అట్లైనచో, ఆ జగత్తును సృష్టించి పిదప దానినే ప్రవేశించెను అనే ఈ వాక్యము అర్థము లేనిది గనుక దానిని త్రోసిపుచ్చదగును అన్నచో, అది సరిగాదు.

<u>సిద్ధాంతము:</u> (సంగ్రహము) అన్యార్థత్వాత్। (వివరణము) కిమర్థమ్ అస్థానే చర్చా? ప్రకృతో హి అన్యో వివక్షితః అస్య వాక్యస్య అర్థః అస్తి। సః స్మర్తవ్యః। బ్రహ్మవిదాప్నోతి పరమ్, సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ, యో వేద నిహితం గుహాయామ్ (బ్రహ్మవల్లీ, 1) ఇతి తద్విజ్ఞానం చ వివక్షితమ్। ప్రకృతం చ తత్। బ్రహ్మస్వరూపానుగమాయ చ ఆకాశాద్యన్నమయాంతం కార్యం ప్రదర్శితం బ్రహ్మానుగమః చ ఆరబ్ధః। తత్ర అన్నమయాద్ ఆత్మనః అన్యః అంతరః ఆత్మా ప్రాణమయః తదంతః మనోమయః విజ్ఞానమయః ఇతి విజ్ఞానగుహాయాం ప్రవేశితః। తత్ర చ ఆనందమయో విశిష్టః

ఏలయనగా, ఈ వాక్యమునకు అర్థము వేరే. అయోగ్యమైన చర్చ దేనికొరకు? (వ్యర్థము). ఏలయనగా, ఈ వాక్యమునకు శ్రుతి చెప్పగోరే ప్రకృతము (చెప్పున్న విషయము) నకు చెందిన అర్థము వేరే గలదు. దానిని గుర్తు చేసుకోవాలి. బ్రహ్మను తెలుసుకున్నవాడు పరమును, అనగా సర్వోత్కృష్టమైనదానిని (బ్రహ్మను, మోక్షమును), పొందును; బ్రహ్మ సత్యము, ఎరుకయే స్వరూపముగా గలది, పరిచ్ఛేదములు లేనిది; ఎవడైతే సర్వాతిశాయియగు హృదయాకాశము (అవ్యాకృతము) నందలి బుద్ధి అనే గుహయందు (సాక్షిరూపముగా) నిక్షిప్తమైన బ్రహ్మను తెలియునో, లేదా గుహ యనదగిన పరమాకాశము (అవ్యాకృతము) నందు నిక్షిప్తమైన బ్రహ్మను తెలియునో అంటూ ఆ బ్రహ్మయొక్క విజ్ఞానమును కూడ శ్రుతి చెప్పగోరుచున్నది. పైగా ప్రకృతములో చర్చించబడుచున్న విషయము ఆ విజ్ఞానమే. ఆకాశముతో మొదలిడి అన్నమయము అంతము వరకు కార్యజగత్తు బ్రహ్మయొక్క స్వరూపమును పొందుట (తెలియుట) కొరకై

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆత్మా ప్రదర్శితః॥

అతః పరమ్ ఆనందమయలింగాధిగమ ద్వారేణ ఆనందవివృద్ధ్యవసానః ఆత్మా బ్రహ్మ పుచ్ఛం ప్రతిష్ఠా సర్వవికల్పాస్పదో నిర్వికల్పః అస్యామ్ ఏవ గుహాయామ్ అధిగంతవ్యః ఇతి తత్ప్రవేశః ప్రకల్ప్యతే। న హి అన్యత్ర ఉపలభ్యతే బ్రహ్మ నిర్విశేషత్వాత్। విశేషసంబంధో హి ఉపలబ్ధిహేతుః

నిరూపించబడినది. తరువాత బ్రహ్మసాక్షాత్కార (నిరూపణ) ము కూడ ఆరంభించబడినది. ఆ సందర్భమునందు అన్నమయ-ఆత్మకంటె ప్రాణమయ-ఆత్మ లోపలిది, దానికంటె లోపలిది మనోమయము, దానికంటె లోపలిది విజ్ఞానమయము అని చెప్పి శ్రుతి శ్రోతను విజ్ఞానగుహయందు ప్రవేశపెట్టినది. దానియందు కూడా ఆనందమయము అనే ఉపాధితో కూడియున్న ఆత్మ నిరూపించబడినది.

ఈ పైన (ఆనందమయము తరువాత), ఆనందముయొక్క గొప్ప పెరుగుదలకు అవధి (ఆనందవిశేషములన్నింటికి ఆస్పదము) యగు ఆత్మ -- ఆనందమయము అనే లింగము (చిద్ఘనమగు ఆత్మను సూచనగా చూపించేది) ను తెలియుట ద్వారా -- ఈ హృదయగుహయందే తెలియబడవలెను. ఆనందమయమునకు పుచ్ఛము, అనగా నిలబెట్టేది, అగు బ్రహ్మయే ఆత్మ. సకలములైన వివిధకల్పనలకు అధిష్ఠానమగు ఆత్మయందు కల్పనలేవియూ లేవు. అట్టి ఆత్మ ఈ బుద్ధి (ఆనందమయ) గుహయందు తెలియబడవలెను అనే కారణముగా ఆత్మ దానియందు ప్రవేశించినట్లుగా కల్పించబడుచున్నది. ఏలయనగా బ్రహ్మ విశేషములేవియు లేనిది గనుక బుద్ధిగుహను తప్పించి మరియొక స్థానమునందు తెలియబడదు. ఎందుకంటే, ఒక తత్త్వము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దృష్టః, యథా రాహోః చంద్రార్కవిశిష్టసంబంధః। ఏవం అంతఃకరణగుహాఽఽత్మసంబంధో బ్రహ్మణః ఉపలబ్ధిహేతుః। సన్నికర్షాద్ అవభాసాత్మకత్వాత్ చ అంతఃకరణస్య॥

తెలియబడుటకు ఒకానొక సంబంధము నిమిత్తము అగును. ఉదాహరణకు చంద్ర సూర్యులతోడి ఒకానొక సంబంధము కారణముగా రాహువు (నీడ) తెలియబడుచున్నది. ఈ ప్రకారముగా (శుద్ధసత్త్వరూపమగు) బుద్ధి అనెడి గుహకు ఆత్మతో (ప్రతిఫలన) సంబంధమే బ్రహ్మ (బుద్ధిగుహయందు) తెలియబడుటకు హేతువు అగుచున్నది. ఎందుకంటే, బుద్ధి బ్రహ్మాత్మకు చాల దగ్గరగా (ఉపాధియై) ఉన్నది మరియు బుద్ధి సర్వమును ప్రకాశింపజేసే స్వభావము గలది.

యథా చ ఆలోకవిశిష్టా ఘటాద్యుపలబ్ధిః ఏవం బుద్ధిప్రత్యయాలోకవిశిష్టా ఆత్మోపలబ్ధిః స్యాత్। తస్మాద్ ఉపలబ్ధిహేతౌ గుహాయాం నిహితమ్ ఇతి ప్రకృతమ్ ఏవ। తద్వృత్తిస్థానీయే తు ఇహ పునః తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్, ఇతి ఉచ్యతే॥

ఏ ప్రకారముగానైతే ఘటపటాదులు (విషయము) వెలుగు (విషయి) తో కూడియే తెలియబడునో, ఇదే ప్రకారముగా ఆత్మ బుద్ధియొక్క వృత్తి (విషయము) యొక్క ప్రకాశము (విషయి) తో కూడినదిగనే తెలియబడుచున్నది. అందువలన ఆత్మ తెలియబడుటకు కారణమగు బుద్ధిగుహయందు ఆత్మ నిక్షిప్తమై ఉన్నది అనేది ప్రకృతములో చర్చించబడుచున్న విషయమే. కానైతే, సూత్రప్రాయముగా చెప్పబడిన అదే విషయము వ్యాఖ్యానరూపమగు ఈ అనువాకమునందు మరల, దానిని సృష్టించి పిదప దానినే ప్రవేశించెను, అని చెప్పబడుచున్నది.

తద్ ఏవమ్

ఆకాశము-వాయువు మొదలగు జగత్తునకు ఉపాదానమగు ఆ బ్రహ్మ ఈ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆకాశాదికారణం కార్యం సృష్ట్వా తద్ అనుప్రవిష్టమ్ ఇవ అంతః గుహాయాం బుద్ధౌ ద్రష్టృ శ్రోతృ మంతృ విజ్ఞాతృ ఇత్యేవం విశేషవద్ ఉపలభ్యతే। సః ఏవ తస్య ప్రవేశః। తస్మాద్ అస్తి తత్కారణం బ్రహ్మ। అతః అస్తిత్వాద్ అస్తి ఇత్యేవ ఉపలబ్ధవ్యం తత్॥

ప్రకారముగా కార్యజగత్తును సృష్టించి పిదప దానిని ప్రవేశించినదా యన్నట్లుగా లోపల బుద్ధి అనే గుహయందు చూచేది, వినేది, సంకల్పించేది, తెలుసుకునేది అనే ఈ ప్రకారముగా విశిష్టమైన రూపము గలదియై తెలియవచ్చుచున్నది. అట్టి విశిష్టముగా తెలియవచ్చుటయే ఆ బ్రహ్మకు (కార్యజగత్తునందు) ప్రవేశము. అందువలన ఆ బ్రహ్మ కారణము. ఇందువలన, (సర్వమునకు) అస్తిత్వము (ఉనికి) అగుట వలన ఆ బ్రహ్మ ఉన్నది అనియే తెలుసుకోవాలి.

<u>అవతారిక:</u> తత్ కార్యమ్ అనుప్రవిశ్య కిమ్?

(బ్రహ్మ) ఆ కార్యజగత్తును సృష్టించిన పిదప ప్రవేశించి ఏమి చేసెను?

సచ్చ త్యచ్చాభవత్ । నిరుక్తం చానిరుక్తం చ । నిలయనం చానిలయనం చ । విజ్ఞానం చావిజ్ఞానం చ । సత్యం చానృతం చ సత్యమభవత్ । యదిదం కించ । తత్సత్త్యమిత్యాచక్షతే ॥

రూపము గలది మరియు రూపము లేనిది కూడా ఆయెను. నిర్వచించబడేది మరియు నిర్వచించబడనిది కూడా ఆయెను. ఆశ్రయము (గలది) మరియు ఆశ్రయము కానిది ఆయెను. చేతనము మరియు జడము కూడా ఆయెను. సత్యము మరియు అసత్యము కూడా ఆయెను. పరమార్థసత్యమగు బ్రహ్మ ఇయ్యది ఏదైతే గలదో అది ఆయెను. ఆ బ్రహ్మ సత్త్యము అని మహాత్ములు చెప్పున్నారు.

సత్ చ మూర్తం త్యత్ చ అమూర్తమ్ అభవత్। మూర్తామూర్తే హి అవ్యాకృతనామరూపే

సత్ - మూర్తము, కంటికి కనబడేది (పృథివి, జలములు, అగ్ని), గను; త్యత్ - అమూర్తము, కనబడనిది (వాయువు, ఆకాశము), గను కూడా ఆయెను. ఏలయనగా,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆత్మన్యేవ స్థితే అంతర్గతేన ఆత్మనా వ్యాక్రియేతే। వ్యాకృతే మూర్తామూర్తశబ్దవాచ్యే। తే ఆత్మనా తు అప్రవిభక్తదేశకాలే ఇతి కృత్వా ఆత్మా తే అభవద్ ఇతి ఉచ్యతే॥

మూర్త-అమూర్తములు వివిధనామరూపములుగా వ్యాకరణము చెందనివిగా ఆత్మయందు ఉన్నవియే. (వ్యాకృతములై) మూర్త-అమూర్తశబ్దములచే నిర్దేశించబడే పదార్థములు వాటి లోపల ఉన్న ఆత్మచే వ్యాకరణము చేయబడినవి. వాటి దేశకాలములు ఆత్మయొక్క దేశకాలములకంటె విడిపోయి (అంటే ఆత్మకంటె భిన్నముగా) లేవు. కావుననే, ఆత్మ అవిగా ఆయెను అని చెప్పబడుచున్నది.

కించ నిరుక్తం చ అనిరుక్తం చ। నిరుక్తం నామ నిష్కృష్య సమానాసమానజాతీయేభ్యో దేశకాలవిశిష్టతయా ఇదం తద్ ఇతి ఉక్తమ్। అనిరుక్తం తద్విపరీతమ్। నిరుక్తానిరుక్తే అపి మూర్తామూర్తయోః ఏవ విశేషణే। యథా సత్ చ త్యత్ చ ప్రత్యక్షపరోక్షే, తథా నిలయనం చ అనిలయనం చ। నిలయనం నీడమ్ ఆశ్రయో మూర్తస్య ఏవ ధర్మః। అనిలయనం తద్విపరీతమ్ అమూర్తస్య ఏవ ధర్మః॥

ఇంతే గాక, నిరుక్తముగను మరియు అనిరుక్తముగను కూడ ఆయెను. నిరుక్తము అనగా ఒకదానిని తనతో సమానమైన మరియు సమానము కాని జాతికి చెందినవాటినుండి విడదీసి ఫలానా దేశము-కాలములతో కూడినదిగా అది ఇదియే అని చెప్పబడేది. దానికి విరుద్ధమైనది అనిరుక్తము. నిరుక్త-అనిరుక్తములు క్రమముగా మూర్త-అమూర్తములకే విశేషణములు. ఏ ప్రకారముగానైతే సత్ అంటే ప్రత్యక్షమో మరియు త్యత్ అంటే పరోక్షమో, అదే ప్రకారముగా నిలయనమును, అనిలయనమును కూడ అర్థము చేసుకోవాలి. నిలయనము అంటే గూడు, అంటే ఆశ్రయము (ఇల్లు వంటిది). అది మూర్తముయొక్క ధర్మమే. దానికి విరుద్ధమైనది (దేనికీ ఆశ్రయము కానిది) అనిలయనము అమూర్తముయొక్క ధర్మమే.

త్యదనిరుక్తానిలయనాని అమూర్తధర్మత్వే అపి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యాకృతవిషయాణి ఏవ। సర్గోత్తరకాలభావశ్రవణాత్। త్యద్ ఇతి ప్రాణాది అనిరుక్తం తద్ ఏవ అనిలయనం చ। అతో విశేషణాని అమూర్తస్య వ్యాకృతవిషయాణి ఏవ ఏతాని॥

పరోక్షము, ఇదమిత్థముగా నిరూపించ శక్యము కానిది, ఆశ్రయము కానిది అనేవి అమూర్తముల ధర్మములే అయినప్పటికీ, నామరూపవ్యాకరణముయొక్క (కార్య)కోటికి చెందినవి మాత్రమే (కారణబ్రహ్మవిశేషణములు కావు). ఎందుకంటే, వీటిని శ్రుతి సృష్టి జరిగిన తరువాతి కాలమునందు ప్రస్తావిస్తోంది. త్యత్ అంటే పరోక్షము, అంటే వాయువు మరియు ఆకాశము. అవియే అనిరుక్తములు, అనిలయనములు కూడా. ఇందువలన, అమూర్తముయొక్క ఈ విశేషణములు వ్యాకరణము చెందిన కోటికి చెందినవి మాత్రమే.

విజ్ఞానం చేతనమ్ అవిజ్ఞానం తద్రహితమ్ అచేతనం పాషాణాది। సత్యం చ వ్యవహారవిషయమ్ అధికారాత్, న పరమార్థసత్యమ్। ఏకమ్ ఏవ హి పరమార్థసత్యం బ్రహ్మ। ఇహ పునః వ్యవహారవిషయమ్ ఆపేక్షికం సత్యమ్। మృగతృష్ణికాద్యనృతాపేక్షయా ఉదకాది సత్యమ్ ఉచ్యతే। అనృతం చ తద్విపరీతమ్। కిం పునః? ఏతత్ సర్వమ్ అభవత్।

విజ్ఞానము అంటే చేతనము (విజ్ఞానము గలది). అవిజ్ఞానము అంటే విజ్ఞానము లేని రాయి-రప్ప మొదలైన అచేతనము. ఇది జగత్-ప్రకరణము గనుక సత్యము అంటే వ్యవహారమునకు చెందిన యథార్థము; పరమార్థముగా సత్యము కాదు. ఏలయనగా, ఒకే ఒక పరమార్థసత్యము బ్రహ్మ. ఈ సందర్భమునందైతే వ్యావహారికపదార్థములకు చెందిన ఆపేక్షికమైన (కేవలము ఆ కాలమునందు భాసించే), అంటే అసత్యమునకు విరుద్ధమైన, సత్యము. ఎండమావి, సర్పము మొదలైన అసత్యముయొక్క అపేక్ష (పోల్చుట) చే నీరు, త్రాడు మొదలైనది సత్యము అనబడును. అనృతము అంటే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సత్యం పరమార్థసత్యమ్। కిం పునః తత్? బ్రహ్మ, సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ ఇతి ప్రకృతత్వాత్।।

సత్యమునకు విరుద్ధమైన అసత్యము. మరైతే యేమి? సత్యము, అనగా పరమార్థసత్యము, ఈ సర్వము ఆయెను. అదైతే యేది? సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ అని బ్రహ్మప్రకరణము ఆరంభమైనది గనుక, బ్రహ్మయే.

యస్మాత్ సత్త్యదాదికం మూర్తామూర్తధర్మజాతం యత్ కించ ఇదం సర్వమ్ అవిశిష్టం వికారజాతమ్ ఏకమ్ ఏవ సచ్ఛబ్దవాచ్యం బ్రహ్మ అభవత్ తద్వ్యతిరేకేణ అభావాత్ నామరూపవికారస్య, తస్మాత్ తద్ బ్రహ్మ సత్యమ్ ఇతి ఆచక్షతే బ్రహ్మవిదః।।

సత్ (ఉన్నది) అనే శబ్దముచే నిర్దేశించబడే బ్రహ్మయే మూర్త-అమూర్తములు, నిరుక్త-అనిరుక్తములు మొదలైన ధర్మసముదాయములతో కూడిన సత్ గను, త్యత్ గను కూడ అయినది. ఈ ఫలానాది అనే తేడా ఏమీ లేకుండా ఈ సర్వము ఏదైతే గలదో, అట్టి పరివర్తనశీలమగు జగత్తుగా ఆ అద్వయబ్రహ్మయే ఆయెను. అంటే నామరూపాత్మకమగు కార్యజగత్తు ఆ బ్రహ్మకంటె వేరుగా లేనే లేదు. కావుననే, ఆ బ్రహ్మ పరమార్థసత్యము అని బ్రహ్మవేత్తలు చెప్పున్నారు.

అస్తి నాస్తి ఇతి అనుప్రశ్నః ప్రకృతః। తస్య ప్రతివచనవిషయే ఏతద్ ఉక్తమ్, ఆత్మాఽకామయత బహు స్యామ్ ఇతి। సః యథాకామం చ ఆకాశాదికార్యం సత్త్యదాదిలక్షణం సృష్ట్వా తద్ అను ప్రవిశ్య పశ్యన్ శృణ్వన్ మన్వానో విజానన్ బహు అభవత్। తస్మాత్ తద్ ఏవ ఇదమ్

బ్రహ్మ ఉన్నదా? లేదా? అని అను (శిష్యుని) ప్రశ్న చర్చించబడుతోంది. దానికి ఉత్తరమునిచ్చే సందర్భములో, ఆత్మ నేను అనేకము అగుదును గాక! అని కోరెను అనే ఈ మాట చెప్పబడెను. ఆ ఆత్మ కోరికకు తగ్గట్లుగా ప్రత్యక్షము-పరోక్షము, నిరుక్తము-అనిరుక్తము మొదలైన ధర్మములు కలిగినట్టియు, ఆకాశముతో మొదలయ్యే కార్యజగత్తును సృష్టించి, పిదప దానిని ప్రవేశించి, చూస్తున్నదై

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆకాశాదికారణం కార్యస్థం పరమే వ్యోమన్ హృదయగుహాయాం నిహితం తత్ప్రత్యయావభాసవిశేషేణ ఉపలభ్యమానమ్ అస్తి ఇత్యేవం విజానీయాద్ ఇతి ఉక్తం భవతి||

వింటున్నదై సంకల్పిస్తున్నదై తెలియుచున్నదై అనేకము ఆయెను. అందువలన, ఆకాశము-వాయువు మొదలగువాటికి కారణమగు అట్టి ఈ బ్రహ్మయే కార్య జగత్తునందు ఉన్నదై, అనగా పరమాకాశమునందు, అంటే బుద్ధిగుహయందు, నిక్షిప్తమై, ఆ బుద్ధియొక్క ప్రత్యయము (కర్తృత్వాది సంకల్పము) లను ప్రకాశింపజేసే విశిష్టమైన జ్ఞానప్రకాశముగా అనుభవమునకు వస్తూ ఉన్నది అని తెలుసుకోవాలి అని చెప్పినట్లైనది.

తదప్యేష శ్లోకో భవతి || 6

ఆ విషయమునందు ఈ మంత్రము కూడ గలదు.

తద్ ఏతస్మిన్ అర్థే బ్రాహ్మణోక్తే ఏషః శ్లోకో మంత్రో భవతి। యథా పూర్వేషు అన్నమయాద్యాత్మప్రకాశకాః పంచసు అపి ఏవం సర్వాంతరతమాత్మాస్తిత్వప్రకాశకః అపి మంత్రః కార్యద్వారేణ భవతి|| 6

ఇతి షష్ఠోऽనువాకః||

అట్టి ఈ బ్రాహ్మణముచే చెప్పబడిన విషయమునందు ఈ శ్లోకము, అంటే మంత్రము, గలదు. ఏ ప్రకారముగానైతే గడచిన పర్యాయములు ఐదింటియందు కూడా అన్నమయ-ప్రాణమయ మొదలైన ఆత్మలను ప్రదర్శించే మంత్రములు గలవో, ఇదే ప్రకారముగా అన్ని కోశములయందు లోపల ఆత్మయొక్క ఉనికిని కార్యజగత్తు ద్వారా నిరూపించే మంత్రము కూడ గలదు.

ఆరవ అనువాకము ముగిసినది.

* * * * *

సప్తమోऽనువాకః

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అసద్వా ఇదమగ్ర ఆసీత్ । తతో వై సదజాయత । తదాత్మానగ్గం స్వయమకురుత । తస్మాత్తత్సుకృతముచ్యత ఇతి ॥

ముమ్మందు ఈ జగత్తు నిశ్చయముగా అసత్ (అవ్యాకృతము) అయి ఉండెను. ఆ అసత్ నుండి సత్ (నామరూపాత్మకమైన జగత్తు) పుట్టెను. ఆ అసత్ తనను తానే (జగద్రూపముగా) చేసెను. అందువలననే, ఆ బ్రహ్మ సుకృతము (చక్కగా అంటే స్వతంత్రముగా, స్వయముగా చేసేది; కృతమ్ అంటే కర్తృ, చేసేది అని అర్థము) అని చెప్పబడుచున్నది అని మంత్రము.

అసద్వా ఇదమగ్ర ఆసీత్। అసద్ ఇతి వ్యాకృతనామరూపవిశేషవిపరీతరూపమ్ అవ్యాకృతం బ్రహ్మ ఉచ్యతే। న పునః అత్యంతమ్ ఏవ అసత్। న హి అసతః సజ్జన్మ అస్తి। ఇదమ్ ఇతి నామరూపవిశేషవద్ వ్యాకృతం జగత్। అగ్రే పూర్వం ప్రాగ్ ఉత్పత్తేః బ్రహ్మ ఏవ అసచ్ఛబ్దవాచ్యమ్ ఆసీత్। తతః అసతో వై సత్ ప్రవిభక్తనామరూపవిశేషమ్ అజాయత ఉత్పన్నమ్॥

కిం తతః ప్రవిభక్తం కార్యమ్? ఇతి, పితుః ఇవ పుత్రః। న ఇతి ఆహా। తద్ అసచ్ఛబ్దవాచ్యం స్వయమ్ ఏవ ఆత్మానమ్ ఏవ అకురుత కృతవత్। యస్మాద్

అసద్వై -- అని మంత్రము. వ్యాకరణము (బహుభవనము) చెందియున్న వేర్వేరు నామరూపములు అనే స్థితికి విరుద్ధ (కారణ) మైన అవ్యాకృత (వ్యాకరణము కాని) బ్రహ్మ అసత్ అని నిర్దేశించబడుచున్నది. అంతేగాని, అసత్ అంటే సుతరాము లేనిదియే అని కాదు. ఎందుకంటే, సుతరాము లేనిదానినుండి ఉన్నదాని పుట్టుక సంభవము కాదు. ఇదమ్ - ఇది, అంటే వేర్వేరు నామరూపములు గల వ్యాకరణము చెందియున్న జగత్తు, అగ్రే - సృష్టికంటె పూర్వము, అసత్ అనే శబ్దముచే నిర్దేశించబడే బ్రహ్మాయే అయి ఉండెను. అట్టి (కారణమగు) అసత్ నుండియే సత్, అంటే వేర్వేరు నామరూపముల తేడా గల జగత్తు, పుట్టెను.

కార్యజగత్తు ఆ కారణబ్రహ్మానుండి, తండ్రినుండి కొడుకు వలె, వేరుపడి ఉన్నదా? లేదు అని శ్రుతి చెప్తోంది. అసత్ (అవ్యాకృతము) అని నిర్దేశించబడే ఆ బ్రహ్మ తానే తననే చేసెను. ఈ ప్రకార

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏవం తస్మాద్ బ్రహ్మ ఏవ సుకృతం స్వయంకర్తృ ఉచ్యతే। స్వయంకర్తృ బ్రహ్మ ఇతి ప్రసిద్ధం లోకే సర్వకారణత్వాత్।।

యస్మాద్ వా స్వయమ్ అకరోత్ సర్వం సర్వాత్మనా తస్మాత్ పుణ్యరూపేణ అపి తద్ ఏవ బ్రహ్మ కారణం సుకృతమ్ ఉచ్యతే। సర్వథా అపి తు ఫలసంబంధాదికారణం సుకృతశబ్దవాచ్యం ప్రసిద్ధం లోకే। యది పుణ్యం యది వా అన్యత్ సా ప్రసిద్ధిః నిత్యే చేతనవత్కారణే సతి ఉపపద్యతే। తస్మాద్ అస్తి తద్ బ్రహ్మ సుకృతప్రసిద్ధేః।।

అవతారిక: ఇతః చ అస్తి।

ముగా తానే చేయుట వలన బ్రహ్మయే సుకృతము, అనగా స్వయముగా (ఇతర-అపేక్ష లేకుండా) చేసేది, అని చెప్పబడుచున్నది. ఏలయనగా సర్వమునకు కారణము అగుట వలన, బ్రహ్మ స్వతంత్రముగా చేయునది అని లోకమునందు ప్రసిద్ధి గలదు.

సుకృతశబ్దమును మరోలా వ్యాఖ్యానించవచ్చును. బ్రహ్మ సర్వమునకు ఆత్మ యగుట ద్వారా సర్వమును చేసెను. అందువలననే, అదే బ్రహ్మ పుణ్యరూపముగా కూడ కారణమగుచున్నది గనుక, బ్రహ్మ సుకృతము (పుణ్యము) అని చెప్పబడుచున్నది. సుకృతశబ్దము పుణ్యమును నిర్దేశించినా, లేదా బ్రహ్మను చెప్పినా, అన్ని ప్రకారములుగా కూడా, సుకృతము (కర్తకు) ఫలము[1] (స్వర్గాది) యొక్క సంబంధము మొదలగువాటికి కారణమగుట లోకమునందు ప్రసిద్ధమైన విషయము. సుకృతము అంటే పుణ్యము అన్నా, లేదా ఈశ్వరుడు అన్నా, ఆ సుకృతశబ్దప్రసిద్ధి నిత్యము మరియు చేతనము అగు జగత్కారణము ఉన్నప్పుడు మాత్రమే సంభవమగును. అందువలన, సుకృతముయొక్క ప్రసిద్ధిని బట్టి అట్టి (కారణమగు) బ్రహ్మ ఉన్నది.

[1] కర్తకు ఫలమునిచ్చేది పుణ్యమే అయినప్పటికీ, పుణ్యము ద్వారా ఫలమునిచ్చేది ఈశ్వరుడే.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కుతః? రసత్వాత్। కుతో రసత్వప్రసిద్ధిః బ్రహ్మణః? ఇత్యతః ఆహ --

ఈ కారణముచే కూడ బ్రహ్మ ఉన్నది. ఎందువలన? రసము అగుట వలన. బ్రహ్మ రసము అనే ప్రసిద్ధి ఎందువలన? అన్నచో, శ్రుతి చెప్తోంది.

యద్వై తత్సుకృతమ్। రసో వై సః। రసగ్గ్ం హ్యేవాయం
లబ్ధ్వాఽఽనందీ భవతి ॥

ఆ ప్రసిద్ధమగు సుకృతము (బ్రహ్మ) ఏదైతే గలదో, అది నిశ్చయముగా రసము (ఆనందము). ఈ మానవుడు రసమును పొంది మాత్రమే నిశ్చయముగా ఆనందము గలవాడు అగుచున్నాడు.

యద్వై తత్సుకృతమ్। రసో వై సః॥ రసో నామ తృప్తిహేతుః ఆనందకరో మధురామ్లాదిః ప్రసిద్ధో లోకే। రసమ్ ఏవ అయం లబ్ధ్వా ప్రాప్య ఆనందీ సుఖీ భవతి। న అసతః ఆనంద హేతుత్వం దృష్టం లోకే। బాహ్యానందసాధనరహితాః అపి అనీహాః నిరేషణాః బ్రాహ్మణాః బాహ్యరసలాభాద్ ఇవ సానందాః దృశ్యంతే విద్వాంసః। నూనం బ్రహ్మ ఏవ రసః తేషామ్। తస్మాద్ అస్తి తత్ తేషామ్ ఆనందకారణం రసవద్ బ్రహ్మ॥

యద్వై --. రసము అంటే తీపి, పులుపు, వగరు మొదలైన లోకప్రసిద్ధమైన రుచి, తృప్తికి కారణమయ్యేది, ఆనందమును కలిగించేది. ఈ మానవుడు రసమునే పొంది సుఖి అగుచున్నాడు. లోకములో శూన్యము ఆనందమునకు హేతువు అగుట అనుభవములో లేదు. బ్రహ్మనిష్ఠులైన జ్ఞానులు బయట ఉండే సుఖసాధనములు లేనివారైననూ, సుఖము కొరకై ఇంద్రియవ్యాపారములు లేనివారైననూ, కోర్కెలు లేనివారైననూ బయటనుండి (మధురాది) రసము లభించినదా యన్నట్లుగా ఆనందముతో కూడిన వారై కానవస్తున్నారు. వారికి నిశ్చితముగా బ్రహ్మయే రసము అగును. అందువలన వారి ఆనందమునకు కారణమైన రసము గల ఆ బ్రహ్మ ఉన్నది.

<u>అవతారిక:</u> ఇతః చ అస్తి।

ఈ కారణముచే కూడా బ్రహ్మ ఉన్నది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కుతః? ప్రాణనాదిక్రియాదర్శనాత్। అయమ్ అపి హి పిండో జీవతః ప్రాణేన ప్రాణితి అపానేన అపానితి। ఏవం వాయవీయాః ఐంద్రియకాః చ చేష్టాః సంహతైః కార్యకారణైః నిర్వర్త్యమానాః దృశ్యంతే। తత్ చ ఏకార్థవృత్తిత్వేన సంహననం న అంతరేణ చేతనమ్ అసంహతం సంభవతి। అన్యత్ర అదర్శనాత్। తద్ ఆహ ---

ఎందువలన? ఏలయనగా, శ్వాస, ఇంద్రియవ్యాపారములు మొదలైన క్రియలు అనుభవములోనున్నవి. ఎందుకంటే, జీవించియున్నవాని ఈ దేహము కూడా ప్రాణవాయువుచే నిశ్శ్వాసను, అపానముచే ఉచ్ఛ్వాసను చేస్తూ ఉన్నది. ఇదే ప్రకారముగా ప్రాణాపానాది వాయువులకు చెందిన మరియు కన్ను-చెవి మొదలైన ఇంద్రియములకు చెందిన చేష్టలు, ఒక గుంపుగా గుమిగూడిన దేహము-ఇంద్రియములచే నిర్వర్తించబడుచున్నవై అనుభవమునకు వస్తున్నాయి. ఒక ప్రయోజనము కొరకు పనిచేయుట ద్వారా అట్టి ఒక గుంపుగా గుమిగూడుట, గుంపులో జేరని చేతనతత్త్వము లేకుండా సంభవము కాదు. ఎందుకంటే, ఒక చేతనతత్త్వముయొక్క ప్రయోజనము కొరకు పనిచేయుట ద్వారా కాకుండా జడములు గుమిగూడుట మరెక్కడైననూ మనకు కానరాదు. ఆ విషయము (బ్రహ్మ కారణముగా ప్రాణాదులు పనిచేయుట)ను శ్రుతి చెప్తోంది ---

కో హ్యేవాన్యాత్కః ప్రాణ్యాత్ । యదేష ఆకాశ ఆనందో న స్యాత్। ఏష హ్యేవానందయాతి ॥

హృదయాకాశమునందు ఈ ఆనందము (ఆనందస్వరూపమగు బ్రహ్మ) లేనట్లైతే, ఎవ్వాడు ఉచ్ఛ్వాసను చేసేవాడు? ఎవ్వాడు నిశ్శ్వాసను చేసేవాడు? నిశ్చయముగా ఈ ఆత్మయే ఆనందమును కలిగిస్తున్నది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యద్ యది ఏషః ఆకాశే పరమే వ్యోమ్ని గుహాయాం నిహితః ఆనందో న స్యాత్ న భవేత్, కో హి ఏవ లోకే అన్యాద్ అపానచేష్టాం కుర్యాద్ ఇతి అర్థః। కః ప్రాణ్యాత్ ప్రాణనం వా కుర్యాత్? తస్మాద్ అస్తి తద్ బ్రహ్మ। యదర్థాః కార్యకరణప్రాణనాదిచేష్టాః తత్కృతః ఏవ చ ఆనందో లోకస్య।।

కుతః? ఏషః హి ఏవ పరః ఆత్మా ఆనందయాతి ఆనందయతి సుఖయతి లోకం ధర్మానురూపమ్। సః ఏవ ఆత్మా ఆనందరూపః అవిద్యయా పరిచ్ఛిన్నో విభావ్యతే ప్రాణిభిః ఇతి అర్థః।।

అవతారిక:

భయాభయహేతుత్వాద్ విద్వదవిదుషోః అస్తి తద్ బ్రహ్మ। సద్వస్త్వాశ్రయణేన హి అభయం భవతి। న అసద్వస్త్వాశ్రయణేన భయనివృత్తిః ఉపపద్యతే। కథమ్ అభయహేతుత్వమ్? ఇతి ఉచ్యతే ---

ఆకాశమునందు, అనగా పరమాకాశము అనబడిన బుద్ధిగుహయందు, ఆనందము నిక్షిప్తమై ఉండకపోతే, లోకమునందు ఎవ్వాడు గాలిని పీల్చుట అనే చేష్టను చేసి ఉండేవాడు? అని అర్థము. కాబట్టి బ్రహ్మ ఉన్నది. దేహము-ఇంద్రియములు-శ్వాస మొదలైనవాటి చేష్టలు ఏ బ్రహ్మ కొరకో, మనిషికి ఆనందము ఏ బ్రహ్మచే మాత్రమే కలిగించబడుచున్నదో, అట్టి బ్రహ్మ ఉన్నది.

ఎందువలన? ఏలయనగా, ఈ పరమైన (దేహేంద్రియాదులకు అతీతమైన) ఆత్మయే ప్రాణిని పుణ్యమునకు తగ్గట్లుగా ఆనందము కలిగిస్తోంది. ఆనందమే స్వరూపముగా గల ఆ ఆత్మయే అజ్ఞానముచే సీమితముగా చేయబడి ప్రాణులచే అనుభవించబడుచున్నది (సీమితమని భావించబడుచున్నది) అని యర్థము.

అజ్ఞానికి భయమునకు, జ్ఞానికి అభయమునకు కారణమగుట వలన ఆ బ్రహ్మ ఉన్నది. ఏలయనగా, ఉన్న వస్తువును ఆశ్రయించుటచే అభయము కలుగును. లేని వస్తువును ఆశ్రయించుటచే భయము తొలగుట సంభవము కాదు. బ్రహ్మ ఏ విధముగా ఆభయమునకు కారణమగుచున్నది? అన్నచో, చెప్పబడుచున్నది ---

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యదా హ్యేవైష
ఏతస్మిన్నదృశ్యేఽనాత్మ్యేఽనిరుక్తేఽనిలయనేఽభయం ప్రతిష్ఠాం
విందతే । అథ సోఽభయం గతో భవతి । యదా హ్యేవైష
ఏతస్మిన్నుదరమంతరం కురుతే । అథ తస్య భయం భవతి ।
తత్త్వేవ భయం విదుషోఽమన్వానస్య । తదప్యేష శ్లోకో భవతి॥7

ఏలయనగా, ఎప్పుడైతే ఈ మానవుడు కంటికి కానరాని, శరీరము కాని, నిర్వచించ శక్యము కాని, ఆశ్రయము కాని ఈ పరమాత్మయందు మాత్రమే నిశ్చయముగా నిలిచియుండుటను పొందునో, అప్పుడు ఆతడు అభయమును పొందినవాడు అగును. ఎప్పుడైతే ఈ మానవుడు ఈ పరమాత్మయందు కొంచెమైననూ భేదమును చేయునో, దానివలన వానికి భయము కలుగును. పండితుడే అయిననూ ఏకత్వమును తెలియనివానికి ఆ బ్రహ్మయే భయము అగుచున్నది. ఆ విషయమునందు ఈ మంత్రము కూడ గలదు.

యదా హి ఏవ యస్మాద్ ఏషః సాధకః ఏతస్మిన్ బ్రహ్మణి। కింవిశిష్టే? అదృశ్యే, దృశ్యం నామ ద్రష్టవ్యం వికారో దర్శనార్థత్వాద్ వికారస్య। న దృశ్యమ్ అదృశ్యమ్ అవికారః ఇతి అర్థః। ఏతస్మిన్ అదృశ్యే అవికారే అవిషయభూతే। అనాత్మ్యే అశరీరే। యస్మాద్ అదృశ్యం తస్మాద్

హి - ఏలయనగా, ఎప్పుడైతే ఈ సాధకుడు ఈ బ్రహ్మయందు. ఎటువంటి విశేషణములతో కూడిన బ్రహ్మయందు? అదృశ్యమైన బ్రహ్మయందు. దృశ్యము అంటే కనబడేది, వికారము (మార్పు వలన పుట్టేది). ఏలయనగా, వికారముయొక్క ప్రయోజనము కనబడుటయే[1]. ఈ అదృశ్యమునందు, అంటే వికారము కాని, అంటే జ్ఞానమునకు విషయము కాని బ్రహ్మయందు. అనాత్మ్యే అంటే శరీరము కాని (లేని) బ్రహ్మయందు. బ్రహ్మ దృశ్యము కాదు గనుక

[1] దృక్స్వరూపమగు ఆత్మ కనబడుట కొరకే నామరూపవ్యాకరణము చేసినది అని అభిప్రాయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనాత్మ్యమ్, యస్మాద్ అనాత్మ్యం తస్మాద్ అనిరుక్తమ్। విశేషో హి నిరుచ్యతే, విశేషః చ వికారః। అవికారం చ బ్రహ్మ। సర్వవికారహేతుత్వాత్। తస్మాద్ అనిరుక్తమ్।।

యతః ఏవం తస్మాద్ అనిలయనమ్। నిలయనం నీడః ఆశ్రయః, న నిలయనమ్ అనిలయనమ్ అనాధారమ్। తస్మిన్ ఏతస్మిన్ అదృశ్యే అనాత్మ్యే అనిరుక్తే అనిలయనే సర్వకార్యధర్మవిలక్షణే బ్రహ్మణి ఇతి వాక్యార్థః। అభయమ్ ఇతి క్రియావిశేషణమ్। అభయామ్ ఇతి వా లింగాంతరం పరిణమ్యతే। ప్రతిష్ఠాం స్థితిమ్ ఆత్మభావం విందతే లభతే। అథ తదా సః తస్మిన్ నానాత్వస్య భయహేతోః అవిద్యాకృతస్య అదర్శనాద్ అభయం గతో భవతి।।

శరీరము కాదు. శరీరము కాదు గనుక ఇదమిత్థముగా నిర్వచించబడేది కాదు. ఎందుకంటే, విశిష్టమైన రూపము గల పదార్థము నిర్వచించబడును. అట్టి పదార్థమైతే వికారము (పుట్టేది). బ్రహ్మమైతే వికారము కానిది. ఎందుకంటే, వికారములన్నింటికీ బ్రహ్మయే కారణము. కావున, బ్రహ్మ నిర్వచించబడేది కాదు.

వికారము కానందువలననే బ్రహ్మ అనిలయనము. నిలయనము అంటే ఆశ్రయము. బ్రహ్మ ఆశ్రయము, అనగా ఆధారము, కాదు (బ్రహ్మకు ఇంకో ఆశ్రయము లేదు). అట్టి ఈ కంటికి కానరాని, శరీరము కాని, నిర్వచించ శక్యము కాని, (క్రియాగుణాదులకు) ఆశ్రయము కాని, అనగా సకలమైన కార్యము (పుట్టేది) యొక్క ధర్మములకంటె విలక్షణమైన బ్రహ్మయందు అని వాక్యమునకు అర్థము. అభయమ్ - భయము లేకుండా అని విందతే - పొందును అనే క్రియకు విశేషణము. లేదా, అభయామ్ అని స్త్రీలింగముగా మార్చినచో, ప్రతిష్ఠామ్ కు విశేషణము (భయము లేని ప్రతిష్ఠను) అగును. ప్రతిష్ఠను, అంటే స్థితిని (నిలకడను), అనగా బ్రహ్మ తానే అనే సాక్షాత్కారమును, పొందునో. అథ - అప్పుడు, ఆతడు ఆ బ్రహ్మాత్మయందు అజ్ఞానముచే కల్పితమై భయమునకు కారణమయ్యే అనేకత్వముయొక్క

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్వరూపప్రతిష్ఠో హి అసౌ యదా భవతి తదా న అన్యత్ పశ్యతి న అన్యత్ శృణోతి న అన్యద్ విజానాతి। అన్యస్య హి అన్యతో భయం భవతి। న ఆత్మనః ఏవ ఆత్మనో భయం యుక్తమ్। తస్మాద్ ఆత్మా ఏవ ఆత్మనః అభయకారణమ్। సర్వతో హి నిర్భయాః బ్రాహ్మణాః దృశ్యంతే సత్సు భయహేతుషు। తత్ చ అయుక్తమ్ అసతి భయ త్రాణే బ్రహ్మణి। తస్మాత్ తేషామ్ అభయదర్శనాద్ అస్తి తదభయకారణం బ్రహ్మ ఇతి॥

కదా అసౌ అభయం గతో భవతి సాధకః? యదా న అన్యత్ పశ్యతి ఆత్మని చ అంతరం భేదం న కురుతే తదా అభయం గతో భవతి ఇతి అభిప్రాయః। యదా పునః అవిద్యాఽవస్థాయాం హి యస్మాద్ ఏషః అవిద్యావాన్ అవిద్యయా ప్రత్యుపస్థాపితం

అనుభవము లేదు గనుక అభయమును పొందినవాడు అగుచున్నాడు.

ఏలయనగా, ఈ మనిషి ఎప్పుడైతే స్వరూపమునందు గట్టిగా నిలిచియుండునో అప్పుడు ఇతరమును చూడడు, ఇతరమును వినడు, ఇతరమును తెలియడు (సర్వము ఆత్మయే అగును). నిశ్చయముగా ఇతరునకు ఇతరము వలన భయము కలుగును. తనకే తన వలన భయము కలుగుట పొసగదు. కాబట్టి ఆత్మయే ఆత్మకు అభయమునకు కారణము అగును. ఎందుకంటే, బ్రహ్మవేత్తలు భయమునకు కారణములు ఉన్నా, సర్వమునుండి (దేనినుండియైననూ) భయము లేనివారై కానవస్తున్నారు. భయమునుండి రక్షించే బ్రహ్మ లేనట్లైతే, అట్టి అభయము సంభవము కాదు. కాబట్టి వారికి భయము లేకుండుట కానవస్తున్నందువలన, ఆ అభయమునకు కారణమైన బ్రహ్మ ఉన్నది అని తెలుస్తోంది.

ఈ సాధకుడు ఎప్పుడు అభయమును పొందినవాడు అగును? ఎప్పుడైతే ఇతరమును చూడడో, స్వరూపమునందు కూడా భేదమును చేయడో, అప్పుడు అభయమును పొందినవాడు అగునని అభిప్రాయము. ఏలయనగా, ఎప్పుడైతే అజ్ఞానస్థితియందు అజ్ఞానియగు ఈతడు అజ్ఞానముచే ఎదుట చూపబడిన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వస్తు త్రైమిరికద్వితీయచంద్రవత్ పశ్యతి ఆత్మని చ ఏతస్మిన్ బ్రహ్మణి ఉద్ అపి అరమ్ అల్పమ్ అపి అంతరం ఛిద్రం భేదదర్శనం కురుతే। భేదదర్శనమ్ ఏవ హి భయకారణమ్। అల్పమ్ అపి భేదం పశ్యతి ఇతి అర్థః। అథ తస్మాద్ భేదదర్శనాద్ హేతోః అస్య భేదదర్శినః ఆత్మనో భయం భవతి। తస్మాద్ ఆత్మా ఏవ ఆత్మనో భయకారణమ్ అవిదుషః॥

తద్ ఏతద్ ఆహ। తద్ బ్రహ్మ తు ఏవ భయం భేద దర్శినో విదుషః। ఈశ్వరః అన్యో మత్తః అహమ్ అన్యః సంసారీ ఇతి ఏవం విదుషో భేదదృష్టమ్ ఈశ్వరాఖ్యం తద్ ఏవ బ్రహ్మ అల్పమ్ అపి అంతరం కుర్వతో భయం భవతి ఏకత్వేన అమన్వానస్య। తస్మాద్ విద్వాన్ అపి అవిద్వాన్ ఏవ అసౌ యః అయమ్ ఏకమ్ అభిన్నమ్ ఆత్మతత్త్వం న పశ్యతి॥

వస్తువును, నేత్రరోగము గలవాడు రెండవ చంద్రుని వలె, చూచునో, మరియు తన ఈ స్వరూపమునందు, అనగా బ్రహ్మ యందు, కొంచెమైననూ అంతరమును, అనగా చిల్లును, అనగా భేదదృష్టిని, చేయునో. ఎందుకంటే, భేదమును చూచుటయే భయమునకు కారణమగును. కొంచెమైననూ భేదమును చూచునో అని యర్థము. అథ - అట్టి భేదదర్శనము కారణముగా, భేదమును చూచే వీనికి ఆత్మవలన భయము కలుగును. కాబట్టి స్వరూపమైన బ్రహ్మయే అజ్ఞానికి తనకు భయమునకు కారణము అగును.

ఆ ఈ విషయమును శ్రుతి చెప్తోంది. భేదమును చూచేవాడు శాస్త్రపండితుడే అయినప్పటికీ ఆ బ్రహ్మయైతే నిశ్చయ ముగా భయకారణము అగును. ఈశ్వ రుడు నాకంటె వేరు, సంసారిని అగు నేను వేరు అంటూ ఈ ప్రకారముగా ఈశ్వరుడు అనే పేరుతో వేరుగా దర్శించబడే ఆ బ్రహ్మయే ఆ పండితునకు (జ్ఞాని కాదు) -- అభిన్నముగా తెలియకుండా కొంచెమై ననూ భేదమును చేసే ఆ మనిషికి -- భయము అగును. కాబట్టి ఏ ఈతడైతే ఒకే ఒక భేదములు లేని ఆత్మస్వరూపమును దర్శించడో, ఈతడు పండితుడే అయినా అజ్ఞానియే అగుచున్నాడు.

ఏలయనగా, నేను నశించేవాడను అని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉచ్ఛేదహేతుదర్శనాద్ హి ఉచ్ఛేద్యాభిమతస్య భయం భవతి। అనుచ్ఛేద్యో హి ఉచ్ఛేదహేతుః। తత్ర అసతి ఉచ్ఛేదహేతౌ ఉచ్ఛేద్యే న తద్దర్శన కార్యం భయం యుక్తమ్। సర్వం చ జగద్ భయవద్ దృశ్యతే। తస్మాద్ జగతో భయదర్శనాద్ గమ్యతే నూనం తద్ అస్తి భయకారణమ్ ఉచ్ఛేదహేతుః అనుచ్ఛేద్యాత్మకం యతో జగద్ బిభేతి ఇతి। తద్ ఏతస్మిన్ అపి అర్థే ఏషః శ్లోకో భవతి॥

ఇతి సప్తమోఽనువాకః॥

తలపోయువానికి, నాశమునకు కారణము వలన భయము కలుగును. ఎందుకంటే, నాశమునకు గల కారణము (బ్రహ్మ) నశించేది అవదు. అది అట్లుండగా, నశించుటకు కారణము లేనట్లైతే, నశించేవాని యందు అట్టి కారణమును దర్శించుట వలన పుట్టే భయము సంభవము కాదు. జగత్తైతే సకలము భయము కలదిగనే కన్పట్టుచున్నది. కాబట్టి జగత్తునకు భయము అనుభవములో ఉన్నది గనుక, అట్టి భయకారణము నిశ్చయముగా కలదు. అది నశింపజేసే కారణము అవుతూనే తాను నశించని స్వరూపము కలది. దాని (అట్టి బ్రహ్మ) వలననే జగత్తు భయపడుచున్నది అని స్పష్టమగుచున్నది. అట్టి ఈ విషయమునందు ఈ మంత్రము కూడ కలదు.

ఏడవ అనువాకము ముగిసినది.

* * * * *

అష్టమోఽనువాకః

భీషాఽస్మాద్వాతః పవతే । భీషోదేతి సూర్యః ।
భీషాఽస్మాదగ్నిశ్చేంద్రశ్చ । మృత్యుర్ధావతి పంచమ ఇతి ।
సైషాఽఽనందస్య మీమాగ్ంసా భవతి ॥

ఈ బ్రహ్మవలని భయముచే గాలి వీచుచున్నది. ఈ బ్రహ్మ వలని భయముచే సూర్యుడు ఉదయిస్తున్నాడు. ఈ బ్రహ్మవలని భయముచే అగ్ని మరియు ఇంద్రుడు పని చేస్తున్నారు, ఐదవదియగు మృత్యువు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(ఆయుష్షు ముగిసినవారి వద్దకు) పరుగులు తీస్తోంది అని మంత్రము. అట్టి ఈ ఆనందముయొక్క విచారము ఉన్నది.

భీషా భయేన అస్మాద్ వాతః పవతే। భీషా ఉదేతి సూర్యః। భీషా అస్మాద్ అగ్నిః చ ఇంద్రః చ। మృత్యుః ధావతి పంచమః ఇతి। వాతాదయో హి మహార్హాః స్వయమ్ ఈశ్వరాః సంతః పవనాదికార్యేషు ఆయాసబహులేషు నియతాః ప్రవర్తంతే। తద్ యుక్తం ప్రశాస్తరి సతి, యస్మాత్ నియమేన తేషాం ప్రవర్తనమ్। తస్మాద్ అస్తి భయకారణం తేషాం ప్రశాస్తృ బ్రహ్మ। యతః తే భృత్యాః ఇవ రాజ్ఞః అస్మాద్ బ్రహ్మణో భయేన ప్రవర్తంతే। తత్ చ భయకారణమ్ ఆనందం బ్రహ్మ॥

ఈ బ్రహ్మ వలని భయముచే గాలి వీచుచున్నది. సూర్యుడు భయముచే ఉదయిస్తున్నాడు. ఈ బ్రహ్మ వలని భయముచే అగ్ని మరియు ఇంద్రుడు కూడా (తమ పనులను చేస్తున్నారు). ఐదవదియగు మృత్యువు పరుగులు తీస్తోంది అని మంత్రము. వాయువు, సూర్యుడు మొదలగు దేవతలు గొప్పగా పూజించదగినవారు, స్వయముగా సర్వసమర్థులై ఉండి వీచుట, ఉదయించుట మొదలగు చాల శ్రమతో కూడిన పనులయందు త్రుటి లేకుండా ప్రవర్తిస్తున్నారు. గొప్పగా శాసించేవాడు ఉన్నప్పుడు అది సంభవమగును. ఎందుకంటే, వారు నియమముతో ప్రవర్తిల్లుచున్నారు. కాబట్టి వారి భయమునకు కారణమై వారిని శాసిస్తూ ఉండే బ్రహ్మ ఉన్నది. ఏలయనగా, వారు రాజుయొక్క సేవకులు వలె, ఈ బ్రహ్మ వలని భయముచే ప్రవర్తిల్లుచున్నారు. వారి భయమునకు కారణము ఆ ఆనందఘనమగు బ్రహ్మయే.

తస్య అస్య బ్రహ్మణః ఆనందస్య ఏషా మీమాంసా విచారణా భవతి। కిమ్ ఆనందస్య మీమాంస్యమ్ ఇతి ఉచ్యతే। కిమ్ ఆనందో విషయవిషయి

అట్టి ఈ బ్రహ్మయొక్క ఆనందముయొక్క విచారము కలదు. ఆనందము గురించి విచారణ చేయదగ్గది ఏమి గలదు? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది. ఆనందము అంటే లోకములో కలిగే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంబంధజనితో లౌకికానందవత్? ఆహోస్విత్ స్వాభావికః? ఇత్యేవమ్ ఏషా ఆనందస్య మీమాంసా॥

ఆనందము వలె తెలియువానికి తెలియబడేదానితో సంయోగము వలన కలిగేదియేనా? లేక ఆనందము మనిషి స్వరూపమా? అని ఈ ప్రకారముగా ఈ ఆనందముయొక్క విచారణ గలదు.

అవతారిక: తత్ర లౌకికః ఆనందో బాహ్యాధ్యాత్మిక సాధనసంపత్తినిమిత్తః ఉత్కృష్టః। సః యః ఏషః నిర్దిశ్యతే బ్రహ్మానందానుగ మార్థమ్। అనేన హి ప్రసిద్ధేన ఆనందేన వ్యావృత్తవిషయబుద్ధిగమ్యః ఆనందః అనుగంతుం శక్యతే॥

వాటియందు (ఆ మీమాంసయందు) లౌకికమైన ఆనందము గొప్పది. బయట ఉండే విషయములు, మనిషికి తన లోపల ఉండే దేహము-ఇంద్రియములు మొదలైనవి మిళితములై (లేదా సమృద్ధములై) ఆ ఆనందమునకు కారణమగును. అట్టి ఈ లౌకికానందమేది గలదో, అది బ్రహ్మానందముయొక్క జ్ఞానము కొరకు నిరూపించబడుచున్నది. ఏలయనగా, ఈ లోకప్రసిద్ధమైన ఆనందము ద్వారా విషయములనుండి వెనుదిరిగిన బుద్ధిచే పొందదగిన బ్రహ్మానందమును తెలియుట శక్యమగును.

లౌకికః అపి ఆనందో బ్రహ్మానందస్య ఏవ మాత్రా అవిద్యయా తిరస్క్రియమాణే విజ్ఞానే ఉత్కృష్యమాణాయాం చ అవిద్యాయాం బ్రహ్మాదిభిః కర్మవశాద్ యథావిజ్ఞానం విషయాదిసాధనసంబంధ వశాత్ చ విభావ్యమానః చ లోకే అనవస్థితో లౌకికః

లోకప్రసిద్ధమైన ఆనందము కూడా బ్రహ్మానందముయొక్క తునకయే. ఆత్మానాత్మవివేకము అజ్ఞానముచే కప్పివేయబడగా మరియు అజ్ఞానము బలపడుచుండగా, బ్రహ్మదేవుడు-దేవతలు మొదలగువారిచే కర్మపరాధీనత (దట్టన అగు) వలన, ఉపాసన (వివేకవిజ్ఞానము) కు తగ్గట్లుగా, మరియు విషయములు-ఇంద్రియములు మొదలైన సాధనములతోడి మేళనమునకు లోబడియుండుట వలన, లోకము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంపద్యతే। సః ఏవ అవిద్యాకామకర్మాపకర్షేణ మనుష్యగంధర్వాద్యుత్తరోత్తరభూమిషు అకామహతవిద్వచ్ఛ్రోత్రియ ప్రత్యక్షో విభావ్యతే శతగుణోత్తరోత్తరోత్కర్షేణ యావద్ హిరణ్యగర్భస్య బ్రహ్మణః ఆనందః ఇతి। నిరస్తే తు అవిద్యాకృతే విషయవిషయివిభాగే విద్యయా స్వాభావికః పరిపూర్ణః ఏకః ఆనందః అద్వైతో భవతి ఇత్యేవమర్థం విభావయిష్యన్ ఆహ ---

నందు నిలకడ లేని లౌకికానందము సంపన్నమగుచున్నది. అజ్ఞానము, (దానినుండి పుట్టే) కామన, (దానినుండి పుట్టే) కర్మ అనేవాటి ప్రభావము తగ్గుతూ ఉంటే, మనుష్యుడు, గంధర్వుడు, దేవత మొదలైన, ఒకదానిని మించి మరియొకటిగా ఉండే జన్మలయందు, వందేసి రెట్ల హెచ్చుదలతో ఆనందము అనుభవించబడును. ఈ హెచ్చుదల బ్రహ్మయొక్క, అంటే హిరణ్యగర్భుని, ఆనందము వరకు ఉండును. ఈ అన్ని స్థాయిల ఆనందము కామనలచే పరాజితుడు కాని జ్ఞాన (ఉపాసన, లేదా బ్రహ్మజ్ఞాన) సంపన్నుడగు విద్వాంసునకు అనుభవసిద్ధమే. అజ్ఞానముచే కల్పితమైన తెలియబడేది-తెలియువాడు అనే విభాగము జ్ఞానముచే త్రోసిపుచ్చబడగా, సహజసిద్ధము, పరిపూర్ణము, ఒక్కటి, రెండవది లేనిది అగు ఆనందము కలుగును అనే ఈ విషయమును తెలుపబోవుచున్నదై మంత్రము చెప్తోంది ---

యువా స్యాత్సాధుయువాఽధ్యాయకః । ఆశిష్ఠో దృఢిష్ఠో బలిష్ఠః ।
తస్యేయం పృథివీ సర్వా విత్తస్య పూర్ణా స్యాత్ । స ఏకో
మానుష ఆనందః ॥

మంచి యువకుడు, వేదాధ్యయనము చేసినవాడు, మిక్కిలి ఆశ గలవాడు, మిక్కిలి దృఢమైనవాడు, మిక్కిలి బలశాలి అగు యువకుడు గలడనుకొనుడు. సంపదతో నిండియున్న ఈ పృథివి అంతయు వానికి చెందుననుకొనుడు. అది ఒక మానుష (మనుష్యజాతికి చెందిన) ఆనందము అగును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యువా ప్రథమవయాః। సాధుయువా ఇతి సాధుః చ అసౌ యువా చ ఇతి యూనో విశేషణమ్। యువా అపి అసాధుః భవతి, సాధుః అపి అయువా। అతో విశేషణం యువా స్యాత్ సాధుయువా ఇతి। అధ్యాయకః అధీతవేదః। ఆశిష్ఠః ఆశాస్తృతమః। దృఢిష్ఠో దృఢతమః। బలిష్ఠో బలవత్తమః। ఏవమ్ ఆధ్యాత్మికసాధనసంపన్నః। తస్య ఇయం పృథివీ ఉర్వీ సర్వా విత్తస్య విత్తేన ఉపభోగసాధనేన దృష్టార్థేన అదృష్టార్థేన చ కర్మసాధనేన సంపన్నా పూర్ణా। రాజా పృథివీపతిః ఇతి అర్థః। తస్య చ యః ఆనందః సః ఏకో మానుషో మనుష్యాణాం ప్రకృష్టః ఏకః ఆనందః॥

యువకుడు అంటే పూర్వవయస్సునందు ఉన్నవాడు. సాధువైన యువకుడు. సాధువు అనేది యువకునకు విశేషణము. యువకుడే అయినా సజ్జనుడు కాకపోవచ్చును. సజ్జనుడే అయినప్పటికీ యువకుడు కాకపోవచ్చును. ఇందువలన, సజ్జనుడు మరియు యువకుడు అని యువకునకు విశేషణమీయబడినది. అట్టి యువకుడు ఉన్నాడనుకొనుడు. అధ్యాయకుడు, అంటే వేదాధ్యయనము చేసినవాడు. ఆశిష్ఠుడు, అంటే మిక్కిలి ఆశ గలవాడు (భోగ్యములయందు వేగముగా ప్రవర్తిల్లువాడు). దృఢిష్ఠుడు, మిక్కిలి మనోబలము గలవాడు. బలిష్ఠుడు, బలవంతులలో బలవంతుడు. ఈ ప్రకారముగా ఆధ్యాత్మిక (దేహేంద్రియముల) సాధనములు నిండా గలవాడు. ఇంద్రియభోగములకు సాధనమైన ఐహికఫలమునిచ్చే విత్తముతో నిండిన ఈ భూమి, మరియు ఆముష్మిక ఫలములనిచ్చే కర్మల సాధనములతో నిండియున్న పృథివి, అంతా వానికి చెందుననుకొనుడు. అంటే ఆతడు పృథివికి ప్రభువగు రాజు. వానికైతే ఏ ఆనందము ఉండునో, అది ఒక మానుష, అంటే మనుజులలో ఉత్కృష్టమైన, ఆనందము.

తే యే శతం మానుషా ఆనందాః । స ఏకో మనుష్యగంధర్వాణామానందః । శ్రోత్రియస్య చాకామహతస్య ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వంద మానుష-ఆనందములు ఏవైతే గలవో, అది ఒక మనుష్యగంధర్వుల ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు.

తే యే శతం మానుషాః ఆనందాః। సః ఏకో మనుష్యగంధర్వాణామ్ ఆనందః। మానుషానందాత్ శతగుణేన ఉత్కృష్టో మనుష్యగంధర్వాణామ్ ఆనందో భవతి। మనుష్యాః సంతః కర్మవిద్యావిశేషాద్ గంధర్వత్వం ప్రాప్తాః మనుష్యగంధర్వాః। తే హి అంతర్ధానశక్తిసంపన్నాః సూక్ష్మకార్యకరణాః। తస్మాత్ ప్రతిఘాతాల్పత్వం తేషాం ద్వంద్వప్రతిఘాతశక్తి సాధనసంపత్తిః చ। తతః అప్రతిహన్యమానస్య ప్రతీకారవతో మనుష్యగంధర్వస్య స్యాత్ చిత్తప్రసాదః। తత్ప్రసాదవిశేషాత్ సుఖవిశేషాభివ్యక్తిః। ఏవం పూర్వస్యాః పూర్వస్యాః భూమేః ఉత్తరస్యామ్ ఉత్తరస్యాం భూమౌ ప్రసాదవిశేషతః శతగుణేన ఆనందోత్కర్షః ఉపపద్యతే॥

తే యే శతం -- అని మంత్రము. మనుష్యానందముకంటె మనుష్యగంధర్వుల ఆనందము వంద రెట్లచే గొప్పది అగుచున్నది. మనుష్యులై ఉండగా విశిష్టమైన కర్మను మరియు ఉపాసనను అనుష్ఠించి గంధర్వత్వమును పొందినవారు మనుష్యగంధర్వులనబడుదురు. వారు సూక్ష్మమైన దేహము-ఇంద్రియములు గలవారు గనుక నిశ్చయముగా కనబడకుండా ఉండే శక్తితో సంపన్నులు. అందువలన వారికి ఆటంకములు తక్కువగా ఉండును. మరియు సుఖదుఃఖాదిద్వంద్వములను తొలగించుకునే శక్తి మరియు సాధనములతో వారు సంపన్నులై ఉందురు. అందువలన ద్వంద్వములచే బాధించబడనట్టియు, ద్వంద్వములను ఎదుర్కొనే శక్తి గల మనుష్యగంధర్వునకు చిత్తము యొక్క ప్రసన్నత (తేటదనము, విక్షేపము లేకుండుట) ఉండును. అట్టి విశిష్టమైన ప్రసన్నత కారణముగా వానికి విశిష్టమగు సుఖము ప్రకటమగును. ఈ ప్రకారముగా ముందటి ముందటి స్థాయి (అవస్థ) కంటె తరువాతి తరువాతి స్థాయియందు విశిష్టమైన ప్రసన్నత కారణముగా వంద రెట్లతో ఆనందముయొక్క హెచ్చుదల సంభవమగుచున్నది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రథమం తు అకామహతాగ్రహణం మనుష్యవిషయభోగకామానభిహతస్య శ్రోత్రియస్య మనుష్యానందాత్ శతగుణేన ఆనందోత్కర్షో మనుష్యగంధర్వేణ తుల్యో వక్తవ్యః ఇత్యేవమర్థమ్। సాధుయువాఽధ్యాయకః ఇతి శ్రోత్రియత్వావృజినత్వే గృహ్యేతే। తే హి అవిశిష్టే సర్వత్ర। అకామహతత్వం తు విషయోత్కర్షాపకర్షతః సుఖోత్కర్షాపకర్షాయ విశేష్యతే। అతః అకామహతగ్రహణమ్ తద్విశేషతః శతగుణసుఖోత్కర్షోపలబ్ధేః అకామహతత్వస్య పరమానందప్రాప్తిసాధనత్వవిధానార్థమ్॥

మానవులకు ఉండే విషయభోగముల యందలి కామనలచే తిరస్కృతుడు కాని విద్వాంసుని ఆనందము మానుష-ఆనందము కంటె వంద రెట్లచే హెచ్చు, మనుష్యగంధర్వునితో సమానమైనది అని బోధించవలెను. దాని కొరకై మొదటి (మానుష) పర్యాయమునందైతే కామహతుడు కాని శ్రోత్రియునకు కూడా ఈ ఆనందము ఉండును అనే మాటను శ్రుతి చెప్పలేదు. వేదాధ్యయనము చేసిన మంచి యువకుడు అనే వచనముచే శ్రోత్రియుడు (వేదవేత్త) అగుట, కపటము లేకుండుట అనే లక్షణములను గ్రహించవలెను. ఆ రెండు లక్షణములు పర్యాయములన్నింటియందు నిశ్చయముగా సమానమే. కాని, కామనలచే తిరస్కృతుడు కాకుండుట అనే లక్షణము పర్యాయముల యందు మారుతూ ఉంటుంది. ఎందుకంటే, విషయభోగముల హెచ్చు-తగ్గులను బట్టి ఆనందము కూడ హెచ్చు-తగ్గులను కలిగియుండును. ఇందువలన, కామనలచే తిరస్కృతుడు కాకుండుటలో ఉండే విశేషము (హెచ్చుదల) ను బట్టి వంద రెట్లచే హెచ్చు అగు ఆనందము లభిస్తోంది గనుక, అట్లు తిరస్కృతుడు కాకుండుట బ్రహ్మానందమును పొందే సాధనమని శ్రుతి విధిస్తోంది. ఇట్లు విధించుట కొరకే శ్రుతి ఆ మాటను ప్రతి పర్యాయమునందు చెప్తోంది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తే యే శతం మనుష్యగంధర్వాణామానందాః । స ఏకో దేవగంధర్వాణామానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతం దేవగంధర్వాణామానందాః । స ఏకః పితౄణాం చిరలోకలోకానామానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతం పితౄణాం చిరలోకలోకానామానందాః । స ఏక ఆజానజానాం దేవానామానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతమాజానజానాం దేవానామానందాః । స ఏకః కర్మదేవానాం దేవానామానందః । యే కర్మణా దేవానపియంతి । శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతం కర్మదేవానాం దేవానామానందాః । స ఏకో దేవానామానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతం దేవానామానందాః । స ఏక ఇంద్రస్యానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతమింద్రస్యానందాః । స ఏకో బృహస్పతేరానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతం బృహస్పతేరానందాః । స ఏకః ప్రజాపతేరానందః । శ్రోత్రియస్య చాకామహతస్య । తే యే శతం ప్రజాపతేరానందాః । స ఏకో బ్రహ్మణ ఆనందః । శ్రోత్రియస్య చాకామహతస్య ॥

వంద మనుష్యగంధర్వుల ఆనందములు ఏవైతే గలవో, అది ఒక దేవగంధర్వుల ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు. వంద దేవగంధర్వుల ఆనందములు ఏవైతే గలవో, అది చిరకాలము స్థిరముగా ఉండే లోకము గల పితృదేవతల ఒక ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు. చిరకాలము స్థిరముగా ఉండే లోకము గల పితృదేవతల వంద ఆనందములు ఏవైతే గలవో, అది దేవలోకమునందు జన్మించిన దేవతల ఒక ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు. దేవలోకమునందు జన్మించిన దేవతల వంద ఆనందములు ఏవైతే గలవో, అది ఏ దేవతలైతే కర్మచే దేవభావమును పొందినారో, కర్మలచే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

దేవలోకమును పొందిన అట్టి కర్మదేవతల ఒక ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు. కర్మలచే దేవలోకమును పొందిన కర్మదేవతల వంద ఆనందములు ఏవైతే గలవో, అది దేవతల ఒక ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు. దేవతల వంద ఆనందములు ఏవైతే గలవో, అది ఇంద్రుని ఒక ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు. ఇంద్రుని వంద ఆనందములు ఏవైతే గలవో, అది బృహస్పతికి ఒక ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు. బృహస్పతియొక్క వంద ఆనందములు ఏవైతే గలవో, అది ప్రజాపతి (విరాట్) కి ఒక ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు. ప్రజాపతియొక్క వంద ఆనందములు ఏవైతే గలవో, అది హిరణ్యగర్భుని (బ్రహ్మదేవుని) ఒక ఆనందము అగును. ఆ ఆనందము కామనలచే పరాజితుడు కాని విద్వాంసునకు కూడ గలదు.

వ్యాఖ్యాతమన్యత్। దేవగంధర్వాః జాతితః ఏవ। చిరలోకలోకానామ్ ఇతి పితౄణాం విశేషణమ్। చిరకాలస్థాయీ లోకో యేషాం పితౄణాం తే చిరలోకలోకాః ఇతి। ఆజానః ఇతి దేవలోకః। తస్మిన్ ఆజానే జాతాః ఇతి ఆజానజాః దేవాః స్మార్తకర్మవిశేషతో దేవస్థానేషు జాతాః॥

మిగిలిన వాక్యభాగము పైన వివరించబడినది. పుట్టుకనుండియే గంధర్వులైనవారు దేవగంధర్వులు. చిరలోకలోకానామ్ అనేది పితౄణామ్ అనే పదమునకు విశేషణము. చిరకాలము స్థిరముగా ఉండే లోకము గలవారు చిరలోకలోకులు అనబడుదురు. అట్టి పితృదేవతలు అని యర్థము. ఆజానము అంటే దేవలోకము. ఆ దేవలోకమునందు పుట్టినవారు ఆజానజులు. స్మృతివిహితములైన విశిష్టమైన కర్మలచే ఇంద్రాది దేవతల స్థానములయందు పుట్టిన దేవతలు ఆజానజ దేవతలు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కర్మదేవాః యే వైదికేన కర్మణా అగ్నిహోత్రాదినా కేవలేన దేవాన్ అపియంతి। దేవాః ఇతి త్రయస్త్రింశద్ హవిర్భుజః। ఇంద్రః తేషాం స్వామీ। తస్య ఆచార్యో బృహస్పతిః। ప్రజాపతిః విరాట్ త్రైలోక్యశరీరః। బ్రహ్మ సమష్టివ్యష్టిరూపః సంసారమండలవ్యాపీ।।

ఎవరైతే వేదోక్తమైన అగ్నిహోత్రము-దర్శ మొదలైన కేవల (ఉపాసన లేని) కర్మచే దేవతలను (దేవభావమును, దేవలోకమును) పొందుచున్నారో. దేవతలు అనగా ముప్పది ముగ్గురు హవిర్భాగములను పొందువారు[1]. ఇంద్రుడు వారికి ప్రభువు. ఆ ఇంద్రుని ఆచార్యుడు బృహస్పతి. ప్రజాపతి అంటే ముల్లోకములే శరీరముగా గల విరాట్. బ్రహ్మ అనగా సమష్టి మరియు వ్యష్టి రూపముగా సంసారమండలమునంతనూ వ్యాపించి యున్న బ్రహ్మదేవుడు (హిరణ్యగర్భుడు).

యత్ర ఏతే ఆనందభేదాః ఏకతాం గచ్ఛంతి ధర్మః చ తన్నిమిత్తో జ్ఞానం చ తద్విషయమ్ అకామహతత్వం చ నిరతిశయం యత్ర సః ఏషః హిరణ్యగర్భో బ్రహ్మ। తస్య ఏషః ఆనందః శ్రోత్రియేణ అవృజినేన అకామహతేన చ సర్వతః ప్రత్యక్షమ్ ఉపలభ్యతే। తస్మాద్ ఏతాని త్రీణి సాధనాని ఇతి అవగమ్యతే। తత్ర శ్రోత్రియత్వావృజినత్వే నియతే। అకామహతత్వం

ఏ హిరణ్యగర్భునియందైతే ఈ (పైన చెప్పబడిన) వేర్వేరు ఆనందములు ఒక్కటిగా కలిసిపోవుచున్నవో; ఏ హిరణ్యగర్భునియందు ఆ ఆనందమునకు నిమిత్తమగు ధర్మము, ఆ ధర్మమునకు చెందిన జ్ఞానము, మరియు కామనలచే తిరస్కరించబడకుండుట ఇంతకంటె గొప్పది మరియొకటి లేదు అన్నట్లుగా ఉన్నవో; అట్టి హిరణ్యగర్భుడు, అంటే బ్రహ్మదేవుడు. ఆయనయొక్క ఈ ఆనందము అన్నింటియందు (దేనియందైననూ) కామనచే తిరస్కరించబడని మరియు కపటమునెరుగని విద్వాంసునిచే అంతటా ప్రత్యక్షముగా అనుభవించబడుచున్నది. అందువలన ఇవి మూడు సాధనములు అని స్పష్టమ

[1] వసువులు 8, రుద్రులు 11, ఆదిత్యులు 12, ఇంద్రుడు, ప్రజాపతి, వెరసి 33.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తు ఉత్కృష్యతే ఇతి ప్రకృష్టసాధనతా అవగమ్యతే।।

తస్య అకామహతత్వప్రకర్షతః చ ఉపలభ్యమానః శ్రోత్రియప్రత్యక్షో బ్రహ్మణః ఆనందో యస్య పరమానందస్య మాత్రా ఏకదేశః। ఏతస్యైవానందస్యాన్యాని భూతాని మాత్రాముపజీవంతి (బృహదారణ్యకోపనిషత్, 4-3-32) ఇతి శ్రుత్యంతరాత్। సః ఏషః ఆనందో యస్య మాత్రాః సముద్రాంభసః ఇవ విప్రుషః ప్రవిభక్తాః యత్ర ఏకతాం గతాః సః ఏషః పరమానందః స్వాభావికః అద్వైతత్వాద్ ఆనందానందినోః చ అవిభాగః అత్ర।।

అవతారిక: తద్ ఏతత్ మీమాంసాఫలమ్ ఉపసంహ్రియతే। యో గుహాయాం నిహితః పరమే

గుచున్నది. వాటియందు, విద్వాంసుడై ఉండుట, కపటమునెరుగకుండుట తప్పని సరి. కామనలచే తిరస్కరించబడకుండుట యైతే హెచ్చు అగుచుండును. కాబట్టి, అది సాధనలలోకెల్లా గొప్పది అని స్పష్టమగుచున్నది.

కోర్కెలచే తిరస్కరించబడుట అనే లక్షణము హెచ్చు అగుచుండుట వలన విద్వాంసునకు ఆ బ్రహ్మదేవుని ఆనందము ప్రత్యక్షమగును. ఆ ఆనందము (కూడా) సర్వోత్తమమైన బ్రహ్మానందము యొక్క తునక. ఏలయనగా, ఈ బ్రహ్మానందముయొక్క తునకనే ఇతరప్రాణులు ఆశ్రయించుచున్నవి అని వేరే శ్రుతి చెప్తోంది. అట్టి ఈ ఆనందము -- సముద్ర జలములయందు తుంపరలు వలె -- విడివిడిగా ఉన్న ఈ ఆనందపు తునకలు ఏ ఆనందమునందు విలీనమై ఏకమగునో -- అట్టి ఈ ఆనందమే సర్వోత్తమమైన ఆనందము, ఆత్మకు సహజసిద్ధము. ఈ ఆనందము రెండవది లేనిది గనుక, దీనియందు ఆనందము-ఆనందించేది అనే తేడా లేదు.

అట్టి ఈ విచారముయొక్క ప్రయోజనము ఉపసంహరించబడుచున్నది. ఏ బ్రహ్మయైతే సర్వోత్కృష్టమైన చిదాకాశమునందలి బుద్ధిగుహయందు నిక్షిప్తమై ఉన్నదో, ఆకాశముతో మొదలిడి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వ్యోమ్ని ఆకాశాదికార్యం సృష్ట్వా అన్నమయాంతం తద్ ఏవ అను ప్రవిష్టః ---

అన్నవికారమగు మానవశరీరము వరకు ఉండే కార్యజగత్తును సృష్టించి పిదప దానినే ప్రవేశించినదో ---

స యశ్చాయం పురుషే । యశ్చాసావాదిత్యే । స ఏకః ॥

పురుషునియందు ఏ ఈ ఆనందము గలదో అది, మరియు ఆదిత్యునియందు ఏది గలదో అది, ఒక్కటియే.

సః యః ఇతి నిర్దిశ్యతే। కః అసౌ? అయం పురుషే, యః చ అసౌ ఆదిత్యే యః పరమానందః శ్రోత్రియప్రత్యక్షో నిర్దిష్టో యస్య ఏకదేశం బ్రహ్మాఽఽదీని భూతాని సుఖార్హాణి ఉపజీవంతి సః యః చ అసౌ ఆదిత్యే ఇతి నిర్దిశ్యతే। సః ఏకో భిన్నప్రదేశస్థఘటాకాశైకత్వవత్।।

ఏ ఆత్మ గలదో ఆ ఆత్మ అని నిర్దేశించబడుచున్నది. ఈ ఆత్మ ఎయ్యది? శరీరమునందలి ఇయ్యది. మరియు విద్వాంసునకు ప్రత్యక్షానుభవముగా ఏ బ్రహ్మానందము చెప్పబడినదో అట్టి ఈ ఆనందము పురుషునియందు మరియు ఆదిత్యునియందు గలదు. బ్రహ్మదేవునితో మొదలిడి సుఖమునకు అర్హులైన ప్రాణులు ఏ బ్రహ్మానందముయొక్క ఒక తునకను ఆశ్రయిస్తున్నవో, అట్టి ఆనందమును శ్రుతి, అట్టి ఎయ్యది ఆదిత్యునియందు గలదో ఇయ్యది అని నిర్దేశిస్తోంది. వేర్వేరు స్థానములయందు గల కుండలలో ఆకాశము ఒక్కటియే అగునట్లుగా, (పురుష-ఆదిత్యులయందు) ఆ ఆత్మ ఒక్కటియే.

<u>పూర్వపక్షము:</u> నను తన్నిర్దేశే స యశ్చాయం పురుషే ఇతి అవిశేషతః అధ్యాత్మం న యుక్తో నిర్దేశః। యశ్చాయం దక్షిణేఽక్షన్

ఆ ఆనందమును నిర్దేశించే సందర్భమునందు, పురుషునియందు (శరీరమునందు) ఏ ఈ ఆనందము గలదో అది అని అధ్యాత్మమునందు ప్రత్యేకించి (ఫలానా అని) చెప్పకుండా (శరీరమునందు అని) సామాన్యముగా చెప్పుట సరిగాదు. ఈ కుడి కంటియందు ఏ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(బృహదారణ్యకోపనిషత్, 5-5-2) ఇతి తు యుక్తః, ప్రసిద్ధత్వాత్। న॥

సిద్ధాంతము: (సంగ్రహము) పరాధికారాత్। (వివరణము) పరో హి ఆత్మా అత్ర అధికృతః అదృశ్యేఽనాత్మ్యే, భీషాఽస్మాద్వాతః పవతే, సైషాఽఽనందస్య మీమాంసా ఇతి। న హి అకస్మాద్ అప్రకృతో యుక్తో నిర్దేష్టుమ్। పరమాత్మవిజ్ఞానం చ వివక్షితమ్। తస్మాత్ పరః ఏవ నిర్దిశ్యతే స ఏకః ఇతి॥

ప్రశ్న: నను ఆనందస్య మీమాంసా ప్రకృతా। తస్యాః అపి ఫలమ్ ఉపసంహర్తవ్యమ్। అభిన్నః స్వాభావికః ఆనందః పరమాత్మా ఏవ న విషయవిషయిసంబంధ జనితః ఇతి॥

ఉత్తరము: నను తదనురూపః

ఇయ్యది గలదో అని చెప్పినట్లైతే బాగుండేది. ఎందుకంటే, కుడి కంటియందు ఆత్మ ఉపలభ్యమగుట ప్రసిద్ధమైన విషయము, అన్నచో అది సరిగాదు.

ఏలయనగా, ఇది (నిరుపాధిక) పరమాత్మప్రకరణము. ఎందుకంటే, ఈ ప్రకరణమునందు పరమాత్మ ప్రకృతము. కంటికి కానరానట్టియు, శరీరము కానట్టియు; దీనివలని భయముచే గాలి వీచుచున్నది; అట్టి ఈ ఆనందము యొక్క విచారము ఉన్నది అనియు పరమాత్మ ప్రస్తావించబడుతోంది. ఎందుకంటే, కారణము లేకుండా (హఠాత్తుగా) ప్రకృతము కాని కుడి కంటియందు ఉపాసనను నిర్దేశించుట పొసగదు. పరమాత్మయొక్క జ్ఞానమును శ్రుతి (ఇక్కడ) చెప్పగోరుతోంది. కాబట్టి పరమాత్మయే, ఆ ఆనందము ఒక్కటే అని, నిర్దేశించబడుతోంది.

ఆనందముయొక్క విచారము ప్రకృతము గదా! భిన్నము కానిది, స్వరూపభూతము అగు ఆనందమే పరమాత్మ. అది తెలియబడేదానికి తెలియువానితో సంబంధము వలన పుట్టేది కాదు అని చెప్పి ఆ మీమాంసయొక్క ఫలమును కూడ చెప్పి ప్రకరణమును ఉపసంహరించవలసి యున్నది.

అయ్యా! పురుషునియందు ఏ ఈ ఆనందము గలదో అది, మరియు ఆది

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏవ అయం నిర్దేశః, స యశ్చాయం పురుషే, యశ్చాసావాదిత్యే, స ఏకః ఇతి భిన్నాధికరణస్థవిశేషోపమర్దేన॥

పూర్వపక్షము: నను ఏవమ్ అపి ఆదిత్యవిశేషగ్రహణమ్ అనర్థకమ్। న॥

సిద్ధాంతము: న అనర్థకమ్। (సంగ్రహము) ఉత్కర్షాపకర్షాపోహార్థత్వాత్। (వివరణము) ద్వైతస్య హి మూర్తామూర్తలక్షణస్య పరః ఉత్కర్షః సవిత్రభ్యంతర్గతః। సః చేత్ పురుషగతవిశేషాపమర్దేన పరమానందమ్ అపేక్ష్య సమో భవతి, న కశ్చిద్ ఉత్కర్షః అపకర్షో వా తాం గతిం గతస్య ఇతి అభయం ప్రతిష్ఠాం విందతే ఇతి ఉపపన్నమ్॥

అవతారిక: అస్తి న అస్తి ఇతి

త్యునియందు ఏది గలదో అది, ఒక్కటియే అనే ఈ నిర్దేశము ఆ మీమాంసాఫలోపసంహారమునకు అనురూపముగానే ఉన్నది గదా! ఈ నిర్దేశము వేర్వేరు (జీవ-ఈశ్వర) ఆశ్రయములలోని తేడాలను త్రోసిపుచ్చుట ద్వారా ఆనందముయొక్క ఏకత్వమునే ఉపసంహరిస్తోంది.

ఈ ప్రకారముగా (జీవేశ్వరనిర్దేశము ఆవశ్యకమే) అయినప్పటికీ ప్రత్యేకించి ఆదిత్యమండలమును ఉటంకించుట వ్యర్థము అన్నచో, అది సరిగాదు.

వ్యర్థము కాదు. ఎందుకంటే, గొప్ప-తక్కువలను త్రోసిపుచ్చుట ఆ నిర్దేశమునకు ప్రయోజనము. ఎందుకంటే, రూపము గలవి మరియు రూపము లేనివి అనే రూపములో ఉండే ద్వైతప్రపంచమునకు గొప్ప ఉత్కర్ష (హిరణ్యగర్భుడు) సూర్యమండలమునందు గలదు. బ్రహ్మానందము దృష్టికోణములో మనిషియందలి పరిచ్ఛేదమనే తేడాను త్రోసిపుచ్చుట ద్వారా ఆ ఆనందము హిరణ్యగర్భుని ఆనందముతో సమానము అయినట్లైతే, ఆ బ్రహ్మసాక్షాత్కారమును పొందినవానికి హెచ్చుదల గాని, తగ్గుదల గాని ఏమీ ఉండదు గనుక, అట్టివాడు భయము లేకుండా బ్రహ్మయందు ప్రతిష్ఠితుడగును అనే వచనము యుక్తముగానుండును.

(బ్రహ్మ) ఉన్నదా? లేదా? అనే అను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనుప్రశ్నో వ్యాఖ్యాతః। కార్యరసలాభప్రాణనాభయ ప్రతిష్ఠాభయదర్శనోప పత్తిభ్యః అస్తి ఏవ తద్ ఆకాశాదికారణం బ్రహ్మ ఇతి అపాకృతః అనుప్రశ్నః ఏకః। ద్వౌ అన్యౌ అనుప్రశ్నౌ విద్వదవిదుషోః బ్రహ్మప్రాప్త్యప్రాప్తివిషయౌ। తత్ర విద్వాన్ సమశ్నుతే న సమశ్నుతే ఇతి అనుప్రశ్నః అంత్యః। తదపాకరణాయ ఉచ్యతే। మధ్యమః అనుప్రశ్నః అంత్యాపాకరణాద్ ఏవ అపాకృతః ఇతి తదపాకరణాయ న యత్యతే॥

(ఆచార్యుని ఉపదేశము తరువాత శిష్యుని) ప్రశ్న వివరించబడినది. కార్యజగత్తు అనుభవమునకు వచ్చుట, ప్రాణులకు రసము (ఆనందము) లభించుట, ప్రాణులు చేష్టలను కలిగియుండుట, జ్ఞాని బ్రహ్మయందు ప్రతిష్ఠితుడై అభయమును పొందుట, సూర్యాదులు భయపడుట అనే యుక్తులను బట్టి, ఆకాశము-వాయువు మొదలగువాటికి కారణమగు ఆ బ్రహ్మ నిశ్చయముగా ఉన్నది అని (చెప్పి) ఒక అనుప్రశ్న ప్రక్కన పెట్టబడినది. ఇంకో రెండు అనుప్రశ్నలు విద్వాంసుడు-అజ్ఞాని బ్రహ్మను పొందుట-పొందకపోవుటకు చెందినవి గలవు. వాటిలో జ్ఞాని పొందునా? పొందడా? అనేది ఆఖరి అనుప్రశ్న. దానిని ప్రక్కన పెట్టుట కొరకై (ఈ క్రింది విధముగా) చెప్పబడుచున్నది. ఆఖరి ప్రశ్నను (ఉత్తరమిచ్చి) ప్రక్కన పెట్టుట వలన మధ్యలో ఉండే అనుప్రశ్న (అజ్ఞానికి చెందినది) ను కూడా ప్రక్కన పెట్టినట్లు అగును. కావున, ఆ ఆఖరి ప్రశ్నను ప్రక్కన పెట్టుట కొరకై ప్రయత్నము చేయబడుట లేదు.

స య ఏవంవిత్ । అస్మాల్లోకాత్ప్రేత్య । ఏతమన్నమయమాత్మా
నముపసంక్రామతి । ఏతం ప్రాణమయమాత్మానముపసంక్రామతి।
ఏతం మనోమయమాత్మానముపసంక్రామతి । ఏతం విజ్ఞానమయ
మాత్మానముపసంక్రామతి । ఏతమానందమయమాత్మాన
ముపసంక్రామతి । తదప్యేష శ్లోకో భవతి ॥ 8

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఎవడైతే ఈ ప్రకారముగా తెలుసుకుంటాడో, అట్టివాడు ఈ లోకమునుండి నివృత్తుడై ఈ అన్నవికారమైన ఆత్మను పొందును, ఈ ప్రాణమయ-ఆత్మను పొందును, ఈ మనోమయ-ఆత్మను పొందును, ఈ విజ్ఞానమయ-ఆత్మను పొందును, ఈ ఆనందమయ-ఆత్మను పొందును. ఆ విషయమునందు ఈ మంత్రము కూడ గలదు.

సః యః కశ్చిద్ ఏవం యథోక్తం బ్రహ్మ ఉత్సృజ్య ఉత్కర్షాపకర్షమ్ అద్వైతం సత్యం జ్ఞానమ్ అనంతమ్ అస్మి ఇత్యేవం వేత్తి ఇతి ఏవంవిత్। ఏవంశబ్దస్య ప్రకృతపరామర్శార్థత్వాత్। సః కిమ్? అస్మాత్ లోకాత్ ప్రేత్య। దృష్టాదృష్టేష్టవిషయ సముదాయో హి అయం లోకః। తస్మాత్ లోకాత్ ప్రేత్య ప్రత్యావృత్త్య నిరపేక్షో భూత్వా ఏతం యథావ్యాఖ్యాతమ్ అన్నమయమ్ ఆత్మానమ్ ఉపసంక్రామతి। విషయజాతమ్ అన్నమయాత్ పిండాత్మనో వ్యతిరిక్తం న పశ్యతి। సర్వం స్థూలభూతమ్ అన్నమయమ్ ఆత్మానం పశ్యతి ఇతి అర్థః॥

అతడు, అంటే ఏ ఒక్కడైననూ. ఏవం విత్ - ఈ ప్రకారముగా అంటే పైన చెప్ప బడిన బ్రహ్మ, గొప్ప-తక్కువలను విడ నాడి రెండవది లేని సత్య-జ్ఞాన-అనంత బ్రహ్మ నేను అగుచున్నాను అని ఈ విధ ముగా తెలియునో, అతడు. ఏలయనగా, ఏవమ్ - ఈ ప్రకారముగా అనే పదము ప్రకృతము (ఆదిత్యపురుషులలోని ఆనందములో హెచ్చుతగ్గులు లేవు) ను నిర్దేశించుటకు ఉద్దేశించబడినది. ఆతడు ఏమి? ఈ లోకమునుండి మరణించి. ఈ లోకము అంటే కానవచ్చే (ఇహ) మరియు కానరాని (పర) అభీష్టములైన విషయభోగముల సముదాయమే. అట్టి లోకమునుండి మరణించి, అంటే వెనుది రిగి, అంటే అపేక్ష లేనివాడుగా అయి. ఈ, అంటే పైన వివరించబడిన, అన్నమయ మగు ఆత్మను పొందును. అనగా విషయముల సముదాయము (విరాట్) ను అన్నవికారమగు దేహము అనే ఆత్మకంటె వేరుగా చూడడు. సకలమైన స్థూలభౌతిక ప్రపంచము (విరాట్) ను అన్నవికారమగు దేహాత్మగా చూచును అని యర్థము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తతః అభ్యంతరమ్ ఏతం ప్రాణమయం సర్వాన్నమయాత్మస్థమ్ అవిభక్తమ్। అథ ఏతం మనోమయం విజ్ఞానమయమ్ ఆనందమయమ్ ఆత్మానమ్ ఉపసంక్రామతి। అథ అదృశ్యే అనాత్మ్యే అనిరుక్తే అనిలయనే అభయం ప్రతిష్ఠాం విందతే।।

తత్ర ఏతత్ చింత్యమ్। కః అయమ్ ఏవంవిత్? కథం వా సంక్రామతి? ఇతి। కిం పరస్మాద్ ఆత్మనః అన్యః సంక్రమణకర్తా ప్రవిభక్తః? ఉత సః ఏవ? ఇతి।।

<u>పూర్వపక్షము:</u> కిం తతః?

<u>సిద్ధాంతము:</u> యది అన్యః స్యాత్ శ్రుతివిరోధః। తత్సృష్ట్వా, తదేవానుప్రావిశత్ (బ్రహ్మవల్లీ, 6); అన్యోఽసావన్యోఽహమస్మీతి

విరాడ్రూపమైన ఆ అన్నమయము కంటె లోపలిది, సకలములైన అన్నవికారములగు దేహాత్మలయందు తేడా లేకుండా సమానముగా ఉండేది అగు ఈ ప్రాణమయము (సూత్రాత్మ) ను పొందును. తరువాత ఈ మనోమయ-ఆత్మను, విజ్ఞానమయ-ఆత్మను, ఆనందమయ-ఆత్మను పొందును. (జ్ఞానమును పొందిన) తరువాత కంటికి కానరాని, శరీరము కాని, నిర్వచించ శక్యము కాని, ఆశ్రయము కాని, అభయస్వరూపమగు పరమాత్మయందు నిశ్చయముగా నిలిచియుండుటను పొందును.

ఆ విషయమునందు ఈ విచారమును చేయాలి. ఈ ప్రకారముగా తెలియు ఈ జ్ఞాని యెవరు? ఏ విధముగా (విరాడ్రూపము ఇత్యాదిని) పొందును? అనే ఈ విషయమును విచారించవలెను. సంక్రమణము (పొందుట) ను చేసేది పరమాత్మ కంటె విడివడి ఉన్న ఇతరుడా (జీవుడా)? లేక ఆ పరమాత్మయేనా? అని విచారించవలెను.

అట్టి విచారము వలన యేమగును?

సంక్రమణము చేసే జీవుడు పరమాత్మకంటె వేరు అన్నచో శ్రుతులతో విరోధము కలుగును. దానిని సృష్టించి పిదప దానినే ప్రవేశించెను; ఈ దేవత నాకంటె భిన్నముగా నున్నది, నేను దేవతకంటె

In Public domain. Digitization Muthulakshmi Research Academy

న స వేద (బృహదారణ్యకోపనిషత్, 1-4-10); ఏకమేవాద్వితీయమ్ (ఛాందోగ్యోపనిషత్, 6-2-1); తత్త్వమసి (6-8-16) ఇతి। అథ సః ఏవ, ఆనందమయమాత్మానముప సంక్రామతి ఇతి కర్మకర్తృత్వానుపపత్తిః। పరస్య ఏవ చ సంసారిత్వం పరాభావో వా॥

పూర్వపక్షము: యది ఉభయథా ప్రాప్తో దోషో న పరిహర్తుం శక్యతే ఇతి వ్యర్థా చింతా। అథ అన్యతరస్మిన్ పక్షే దోషప్రాప్తిః తృతీయే వా పక్షే అదుష్టే సః ఏవ శాస్త్రార్థః ఇతి వ్యర్థా ఏవ చింతా। న॥

సిద్ధాంతము: (సంగ్రహము) తన్నిర్ధారణార్థత్వాత్। (వివరణము) సత్యం ప్రాప్తో దోషో న శక్యః పరిహర్తుమ్ అన్యతరస్మిన్ తృతీయే వా

భిన్నముగా నున్నాను, అని ఎవడైతే తన కంటె భిన్నముగా దేవతను ఆరాధిస్తాడో, అట్టివాడు సత్యమును తెలిసినవాడు కాదు; ఆ సత్ ఒక్కటి, ఒక్కటి మాత్రమే, రెండవది లేనిది; అది నీవే అగుచున్నావు అని శ్రుతి చెప్తోంది. అట్లు కాకుండా, సంక్రమణము చేసేది ఆ పరమాత్మయే అయితే, పరమాత్మ ఆనందమయ-ఆత్మను పొందును అన్నప్పుడు, కర్తయే కర్మయగుట పొసగదు. పైగా పరమాత్మయే సంసారి (జీవుడు) అగును, లేదా (జీవుడు అయినాడు గనుక) పరమాత్మ లేడు అని తేలును.

రెండు ప్రకారములుగా (పరమాత్మ కంటె జీవుడు వేరు అన్నా, ఒకటే అన్నా) వచ్చి పడే దోషమును పరిహరించుట శక్యము కాకున్నది గనుక, విచారము వ్యర్థము. లేదా రెండింటిలో ఒక పక్షము నందు దోషము లేదు అన్నచో, లేదా దోషము లేని మూడవ పక్షము (భేదాభేదము) గలదు అన్నచో, ఆ దోషము లేనిదియే శాస్త్రము యొక్క తాత్పర్యము అగును గనుక, విచారము వ్యర్థమే అన్నచో, సరిగాదు.

ఏలయనగా, ఆ మూడింటిలో సరియైన పక్షమును నిర్ధారించుట అనే ప్రయోజనము గలదు. రెండు పక్షముల యందు వచ్చి పడే దోషములను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పక్షే అదుష్టే అవధృతే వ్యర్థా చింతా స్యాత్। న తు సః అవధృతః ఇతి తదవధారణార్థత్వాద్ అర్థవతీ ఏవ ఏషా చింతా॥

పరిహరించుట శక్యము కాని సందర్భమునందు, లేదా దోషము లేని మూడవ పక్షము నిర్ధారితమైనప్పుడు, విచారము వ్యర్థము అగుననుట సత్యమే. కాని ఆ విషయమైతే నిర్ధారితము కాలేదు గనుక, దానిని నిర్ధారించుట అనే ప్రయోజనము కలదు గనుక, ఈ విచారము సార్థకమే.

పూర్వపక్షము: సత్యమ్, అర్థవతీ చింతా। శాస్త్రార్థావధారణార్థత్వాత్। చింతయసి చ త్వమ్। న తు నిర్ణేష్యసి॥

యథార్థము. విచారము సార్థకమే. ఏలయనగా, విచారమునకు శాస్త్రముయొక్క తాత్పర్యమును నిర్ధారించుట అనే ప్రయోజనము గలదు. నీవైతే విచారమును చేస్తున్నావు. కానైతే నిర్ధారించుట లేదు (చేత కాదు).

సిద్ధాంతము: కిం న నిర్ణేతవ్యమ్ ఇతి వేదవచనమ్?

నిర్ధారించకూడదు అని వేదముయొక్క వచనమా యేమి?

పూర్వపక్షము: న॥

కాదు.

సిద్ధాంతము: కథం తర్హి?

అట్లైనచో, విచారము వ్యర్థము ఎట్లు?

పూర్వపక్షము: (సంగ్రహము) బహుప్రతిపక్షత్వాత్। (వివరణము) ఏకత్వవాదీ త్వమ్, వేదార్థపరత్వాత్। బహవో హి నానాత్వవాదినో వేదబాహ్యాః త్వత్ప్రతిపక్షాః। అతో మమ ఆశంకా న నిర్ణేష్యసి ఇతి॥

ఏలయనగా, నీకు విరుద్ధముగా వాదించేవారు చాలామంది ఉన్నారు. నీవు వేదతాత్పర్యమును పట్టుకున్నవాడవు గనుక, సత్యము ఒక్కటి అని వాదిస్తావు. వేదముతో సంబంధము లేనివారై సత్యము అనేకము అని వాదించే నీ ప్రతిపక్షులు నిశ్చయముగా చాలమంది ఉన్నారు. ఇందువలన, నీవు నిర్ణయించ బోవు (లేవు) అని నా ఆశంక.

సిద్ధాంతము: ఏతద్ ఏవ మే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్వస్త్యయనం యత్ మామ్ ఏకయోగినమ్
అనేకయోగిబహుప్రతిపక్షమ్ ఆత్థ। అతో జేష్యామి సర్వాన్। ఆరభే చ చింతామ్।।

సత్యము ఒక్కటి అని చెప్పే నాకు సత్యము అనేకము అని చెప్పే ప్రతిపక్షులు చాలమంది గలరు అని నీవు ఏద్రైతే చెప్తున్నావో, ఇదియే నాకు మంగళకరము. ఇందువలన, (భేదవాదులను) అందరినీ జయించగలను. విచారమునైతే ప్రారంభిస్తున్నాను.

(సంగ్రహము) సః ఏవ తు స్యాత్ తద్భావస్య వివక్షితత్వాత్। (వివరణము) తద్విజ్ఞానేన పరమాత్మభావో హి అత్ర వివక్షితో బ్రహ్మవిదాప్నోతి పరమ్ (బ్రహ్మవల్లీ, 1) ఇతి। న హి అన్యస్య అన్యభావాపత్తిః ఉపపద్యతే।।

సంక్రమణము చేసేది (స్వతహాగా) పరమాత్మయే అగును. ఎందుకంటే, జీవుడు పరమాత్మయే అయి ఉన్నాడు అని శ్రుతి చెప్పగోరినది. ఏలయనగా, బ్రహ్మను తెలియువాడు పరమును పొందును అని శ్రుతి ఈ ప్రకరణమునందు ఆ బ్రహ్మయొక్క విజ్ఞానముచే జీవుడు పరమాత్మ అగునని చెప్పగోరినది. ఎందుకంటే, ఒకటి మరియొకటిగా అగుట సంభవము కాదు (కావున, జీవుడు బ్రహ్మయే).

<u>పూర్వపక్షము:</u> నను తస్య అపి తద్భావాపత్తిః అనుపపన్నా ఏవ। న।।

అది (జీవాత్మ) కూడా అది (పరమాత్మ) యే (అదే అదియే) అగుట సంభవము కానే కాదు అన్నచో, సరిగాదు.

<u>సిద్ధాంతము:</u> (సంగ్రహము) అవిద్యాకృతతాదాత్మ్యాపోహార్థత్వాత్। (వివరణము) యా హి బ్రహ్మవిద్యయా స్వాత్మప్రాప్తిః ఉపదిశ్యతే సా అవిద్యాకృతస్య అన్నాదివిశేషాత్మనః

ఏలయనగా, బ్రహ్మను తెలియువాడు పరమును పొందును అనే వాక్యమునకు తాత్పర్యము, అజ్ఞానముచే కల్పించబడిన (అనాత్మతోడి) తాదాత్మ్యమును త్రోసిపుచ్చుటయే. ఎందుకంటే, బ్రహ్మజ్ఞానముచే జీవుడు తన స్వరూపము (బ్రహ్మత్వము) ను పొందునని శ్రుతి ఉపదేశిస్తోంది. అన్న

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆత్మత్వేన అధ్యారోపితస్య ఆత్మనః అపోహార్థా||

పూర్వపక్షము: కథమ్ ఏవమర్థతా అవగమ్యతే?

సిద్ధాంతము: (సంగ్రహము) విద్యామాత్రోపదేశాత్| (వివరణము) విద్యాయాః చ దృష్టం కార్యమ్ అవిద్యానివృత్తిః| తత్ చ ఇహ విద్యామాత్రమ్ ఆత్మప్రాప్తౌ సాధనమ్ ఉపదిశ్యతే||

పూర్వపక్షము: (సంగ్రహము) మార్గవిజ్ఞానోపదేశవద్ ఇతి చేత్| (వివరణము) తదాత్మత్వే విద్యామాత్రసాధనోపదేశః అహేతుః| కస్మాత్? దేశాంతరప్రాప్తౌ మార్గవిజ్ఞానోపదేశదర్శనాత్| న హి గ్రామః ఏవ గంతా ఇతి చేత్, న||

సిద్ధాంతము: (సంగ్రహము)

మయము, ప్రాణమయము మొదలైన పరిచ్ఛిన్న-ఆత్మ అజ్ఞానముచే తన స్వరూపమే అని కల్పించబడుతోంది. ఆత్మకు ఆ విధమైన అధ్యారోపమును తొలగించుటయే ఆ ఉపదేశమునకు ఫలము.

ఆ వాక్యమునకు తాత్పర్యము ఇట్టిది అని ఎట్లు తెలియుచున్నది?

ఏలయనగా, కేవలము జ్ఞానమును మాత్రమే శ్రుతి ఉపదేశిస్తోంది. జ్ఞానమునకైతే ప్రయోజనము అజ్ఞానమును తొలగించుట అనేది అనుభవములోనున్నది. ఈ ప్రకరణమునందు అట్టి జ్ఞానము మాత్రమే ఆత్మను పొందుటయందు సాధనముగా ఉపదేశించబడుచున్నది.

బ్రహ్మోపదేశము మార్గముయొక్క జ్ఞానమును ఉపదేశించుటవంటిది అయితే? శ్రుతి జ్ఞానమును మాత్రమే సాధనముగా ఉపదేశించుట, జీవుని స్వరూపము బ్రహ్మయే అని చెప్పుటకు హేతువు కాలేదు. ఎందువలన? ఎందుకంటే, మరియొక స్థానమునకు వెళ్లే సందర్భమునందు మార్గముయొక్క విజ్ఞానమును ఉపదేశించుట అనుభవములోనున్నది. వెళ్లువాడు (వెళ్లవలసిన) గ్రామమే కాడు[1] గదా! అన్నచో, అది సరిగాదు.

[1] బ్రహ్మను ఉపాసించి భవిష్యత్తులో బ్రహ్మభావమును పొందవచ్చునే గాని, స్వరూపమే బ్రహ్మ కాదు అని అభిప్రాయము. నీవే గ్రామము అని ఉపదేశము కాదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వైధర్మ్యాత్। (వివరణము) తత్ర హి గ్రామవిషయం విజ్ఞానం న ఉపదిశ్యతే। తత్ప్రాప్తిమార్గవిషయమ్ ఏవ ఉపదిశ్యతే విజ్ఞానమ్। న తథా ఇహ బ్రహ్మవిజ్ఞానవ్యతిరేకేణ సాధనాంతరవిషయం విజ్ఞానమ్ ఉపదిశ్యతే॥

పూర్వపక్షము:
ఉక్తకర్మాదిసాధనాపేక్షం బ్రహ్మవిజ్ఞానం పరప్రాప్తి సాధనమ్ ఉపదిశ్యతే ఇతి చేత్, న॥

సిద్ధాంతము: నిత్యత్వాత్ మోక్షస్య ఇత్యాదినా ప్రత్యుక్తత్వాత్ (8 వ పేజీ)। శ్రుతిః చ తత్సృష్ట్వా, తదేవానుప్రావిశద్ (బ్రహ్మవల్లీ, 6) ఇతి కార్యస్థస్య తదాత్మత్వం దర్శయతి। (సంగ్రహము) అభయప్రతిష్ఠోపపత్తేః చ। (వివరణము) యది హి విద్వాన్ స్వాత్మనః అన్యత్ న పశ్యతి తతః అభయం ప్రతిష్ఠాం విందతే (7) ఇతి స్యాద్ భయహేతోః

ఎలయనగా, దృష్టాంతదార్ష్టాంతికముల ధర్మములు వేరుగానున్నవి. ఎందుకంటే, ఆ దృష్టాంతమునందు గ్రామమునకు చెందిన విజ్ఞానము ఉపదేశించబడుట లేదు. ఆ గ్రామమును పొందే మార్గమునకు చెందిన విజ్ఞానము మాత్రమే ఉపదేశించబడుచున్నది. ఇక్కడ ఆ ప్రకారముగా బ్రహ్మజ్ఞానముకంటె భిన్నముగా మరియొక సాధనమునకు చెందిన విజ్ఞానము ఉపదేశించబడుటలేదు.

ఇదివరలో చెప్పబడిన కర్మ, ఉపాసన అనే సాధనల అపేక్ష గల బ్రహ్మజ్ఞానము పరబ్రహ్మను పొందుటయందు సాధనముగా ఉపదేశించబడుచున్నది (కావున జీవుడు బ్రహ్మకంటె భిన్నుడు) అన్నచో, అది సరిగాదు.

ఎలయనగా, మోక్షము నిత్యము గనుక ఇత్యాదిగా చెప్పి ఈ ఆశంక (సముచ్చయపక్షము) కు ఉత్తరమీయబడినది. దానిని సృష్టించి, పిదప దానినే ప్రవేశించెను అని చెప్పే శ్రుతి కూడా దేహాదులయందు ఉన్న సాక్షి చైతన్యము ఆ పరమాత్మయేనని నిరూపిస్తోంది. మరియు అభయము, ప్రతిష్ఠ అనేవి ఆత్మ బ్రహ్మ ఐనప్పుడు మాత్రమే పొసగును. ఎలయనగా, జ్ఞానము గలవాడు తన స్వరూపముకంటె ఇతరమును చూడనట్లైతే, భయమునకు కారణమయ్యే గొప్పవాడు (ఈశ్వరుడు)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పరస్య అన్యస్య అభావాత్। అన్యస్య చ అవిద్యాకృతత్వే విద్యయా అవస్తుత్వదర్శనో పపత్తిః। తద్ హి ద్వితీయస్య చంద్రస్య అసత్త్వం యద్ అతైమిరికేణ చక్షుష్మతా న గృహ్యతే॥

పూర్వపక్షము: న ఏవం న గృహ్యతే ఇతి చేత్ న॥

సిద్ధాంతము:

సుషుప్తసమాహితయోః

అగ్రహణాత్॥

పూర్వపక్షము: సుషుప్తే అగ్రహణమ్ అన్యాసక్తవద్ ఇతి చేత్, న॥

సిద్ధాంతము:

సర్వాగ్రహణాత్॥

పూర్వపక్షము:

జాగ్రత్స్వప్నయోః అన్యస్య గ్రహణాత్ సత్త్వమ్ ఏవ

వేరుగా లేదు గనుక, అట్టి అభేదదర్శనము వలన అభయమును, ప్రతిష్ఠను పొందుచున్నాడు. అజ్ఞానముచే ఇతరుడు కల్పించబడగా, జ్ఞానముచే ఇతరుడు వేరుగా లేడని తెలియుట పొసగును. ఏలయనగా, ఏ రెండవ చంద్రుడైతే నేత్రరోగము లేని, మంచి కళ్లు గలవానిచే చూడబడుట లేదో, అట్టి రెండవ చంద్రునకు ఉనికి ఉండదు.

ఈ ప్రకారముగా ఇతరము (ద్వైతము) గ్రహించబడుట లేదు అనేది లేదు (ద్వైతము తెలుస్తూనే ఉంది) అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా గాఢనిద్రయందు, మనస్సు నిశ్చలముగానున్నప్పుడు ద్వైతము గ్రహించబడుట లేదు.

నిద్రయందు ద్వైతము గ్రహించబడక పోవుట మరియొకదానిపై ధ్యాస గల వాడు ఎదురుగా ఉన్నదానిని గ్రహించక పోవుట వంటిది (అంటే ద్వైతము ఉన్నా తెలియబడలేదు) అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, గాఢనిద్రయందు, మనస్సు నిశ్చలముగానున్నప్పుడు సర్వము (ఏదీ) గ్రహించబడుట లేదు (మరియొకదానిపై ధ్యాస గలవాడు దేనినీ తెలియకపోవుట అనేది లేదు).

జాగ్రత్తునందు, స్వప్నమునందు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి చేత్ న||

ఇతరము తెలియబడుతోంది గనుక ఇతరము ఉన్నది అన్నచో, సరిగాదు.

సిద్ధాంతము:
అవిద్యాకృతత్వాద్ జాగ్రత్స్వప్నయోః। యద్ అన్యగ్రహణం జాగ్రత్స్వప్నయోః తద్ అవిద్యాకృతమ్, అవిద్యాఽభావే అభావాత్||

ఏలయనగా, జాగ్రత్తు, స్వప్నము అజ్ఞానముచే నిర్మితమైనవి. జాగ్రత్తు, స్వప్నములయందు ఏ ఇతరముయొక్క తెలియుట గలదో, అది అజ్ఞానముచే కల్పించబడినది. ఎందుకంటే, అజ్ఞానము లేనప్పుడు అట్టి ఇతరముయొక్క గ్రహణము లేనే లేదు.

పూర్వపక్షము: సుషుప్తే అగ్రహణమ్ అపి అవిద్యా కృతమ్ ఇతి చేత్, న||

గాఢనిద్రయందు తెలియకుండుట కూడా అజ్ఞానముచే కల్పితమే (భేదము లేకుండుట కాదు) అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము) స్వాభావికత్వాత్।
(వివరణము) ద్రవ్యస్య హి తత్త్వమ్ అవిక్రియా పరానపేక్షత్వాత్। విక్రియా న తత్త్వం పరాపేక్షత్వాత్। న హి కారకాపేక్షం వస్తునః తత్త్వమ్। సతో విశేషః కారకాపేక్షః। విశేషః చ విక్రియా।
జాగ్రత్స్వప్నయోః చ గ్రహణం విశేషః। యద్ హి యస్య న అన్యాపేక్షం స్వరూపం తత్ తస్య తత్త్వమ్। యద్

ఏలయనగా, గాఢనిద్రయందు ఇతరము లేకుండుట స్వరూపము అగును. ఎందుకంటే, పదార్థముయొక్క స్వరూపము వికారమును పొందకుండుటయే. ఏలయనగా, వికారము లేకుండా ఉండుటకు ఇతరము (మనస్సు) యొక్క అపేక్ష ఉండదు. వికారము (జాగ్రత్స్వప్నముల యందు ఇతరమును తెలియుట) ఇతరముయొక్క అపేక్ష గలది గనుక స్వరూపము కాజాలదు. ఏలయనగా, వస్తువు యొక్క స్వరూపము కర్త మొదలైన కారకములను అపేక్షించదు. ఉన్నదాని విశేషము (ఇతరమునుండి తేడా) కారకములను అపేక్షించును. విశేషమైతే వికారమే (ఇతరమునుండి తేడా మార్పు వలన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అన్యాపేక్షం న తత్ తత్త్వమ్, అన్యాభావే అభావాత్। తస్మాత్ స్వాభావికత్వాద్ జాగ్రత్స్వప్నవత్ న సుషుప్తే విశేషః॥

కలుగును). జాగ్రత్తు-స్వప్నములయందు ఇతరమును తెలియుట విశేషము (సుషుప్తికంటె తేడా). ఎందుకంటే, దేనికి ఏది ఇతరము యొక్క అపేక్ష లేనిదో, అది దాని తత్త్వము, అంటే స్వరూపము. ఏదైతే ఇతరముయొక్క అపేక్ష గలదియో అది స్వరూపము కాదు. ఎందుకంటే, ఆ ఇతరము లేనప్పుడు ఆ విశేషము కూడా ఉండదు. కాబట్టి (తేడాలు లేని) సుషుప్తి స్వరూపము గనుక, దానియందు జాగ్రత్తు -స్వప్నములయందు వలె, విశేషము (వికారము వలన కలిగే తేడా) ఉండదు[1].

యేషాం పునః ఈశ్వరః అన్యః ఆత్మనః కార్యం చ అన్యత్ తేషాం భయానివృత్తిః, భయస్య అన్యనిమిత్తత్వాత్। సతః చ అన్యస్య ఆత్మహానానుపపత్తిః। న చ అసతః ఆత్మలాభః॥

ఎవరైతే ఈశ్వరుడు ఆత్మకంటె వేర నియు, కార్యజగత్తు కూడ వేరనియు వాది స్తారో, వారికి భయము తొలగదు. ఏలయ నగా, భయమునకు కారణము ఇతరము. సత్యము అగు ఇతరమునకు స్వరూపము నష్టమగుట సంభవము కాదు (అంటే భయము ఉండి తీరును). లేనిదానికి కూడా ఉనికి అనే స్వరూపమును పొందుట సంభవము కాదు.

<u>పూర్వపక్షము:</u> సాపేక్షస్య అన్యస్య భయహేతుత్వమ్ ఇతి చేత్, న॥

ఇతరము (ఇతరుడగు ఈశ్వరుడు) ధర్మాధర్మములు మొదలైనవాటి అపేక్ష గలదియై భయమును కలిగించును (స్వతహాగా భయహేతువు కాదు) అన్నచో, అది సరిగాదు.

<u>సిద్ధాంతము:</u> తస్య అపి

---

[1]గాఢనిద్ర ఇతరమును తెలియుట లేని, వికారము లేని స్వరూపావస్థ.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తుల్యత్వాత్। యద్ ధర్మాది అన్యత్ సహాయభూతం నిత్యమ్ అనిత్యం వా నిమిత్తమ్ అపేక్ష్య అన్యద్ భయకారణం స్యాత్, తస్య అపి తథాభూతస్య ఆత్మహానాభావాద్ భయానివృత్తిః। ఆత్మహానే వా సదసతోః ఇతరేతరాపత్తౌ సర్వత్ర అనాశ్వాసః ఏవ॥

ఏకత్వపక్షే పునః సనిమిత్తస్య సంసారస్య అవిద్యాకల్పితత్వాద్ అదోషః। తైమిరికదృష్టస్య హి ద్వితీయచంద్రస్య న ఆత్మలాభో నాశో వా అస్తి॥

<u>పూర్వపక్షము:</u> విద్యాఽవి

అది కూడా అటువంటిదే[1]. ఇతరము అగు ధర్మము, అధర్మము -- అవి నిత్యము (సాంఖ్యులు) గాని, అనిత్యము (కర్మ) గాని -- సహకారులు కాగా వాటిని అపేక్షించి ఇతరము అగు బ్రహ్మ భయమునకు హేతువు అగును అనే వాదము ఏది గలదో అది కూడా పైన చెప్పిన వాదము వంటిదియే. ఆ ప్రకారముగా ఇతరమై భయమును కలిగించే ఆ హేతువు (అధర్మాది) తన స్వరూపమును కోల్పోవుట సంభవము కాదు గనుక, భయము తొలగనే తొలగదు. ఒకచో ఆ హేతువు (అధర్మాది) స్వరూపనాశమును పొందుననన్నచో, ఉన్నది లేకుండా పోవుట (నిత్యము అనిత్యమగుట), లేనిది ఉనికిని పొందుట (అనిత్యము నిత్యమగుట) అయ్యే పక్షమునందు, దేనియందైననూ (ఆత్మ విషయములో కూడ) (స్థిరముగా ఉండుననే) ఆశ లేకుండా పోవును.

జీవేశ్వరుల ఐక్యము అనే పక్షమునందైతే కామన-కర్మలు నిమిత్తముగా గల సంసారము అజ్ఞానముచే కల్పితము గనుక (కల్పితమైన భయము తొలగుట యుక్తమే) దోషము లేదు. ఎందుకంటే, నేత్రరోగము గలవానిచే చూడబడే రెండవ చంద్రునకు స్వరూప (ఉనికి) లాభమూ

[1] ఇతరాపేక్షచే గాని, లేక ఇతరాపేక్ష లేకుండా గాని, ఇతరుడైన ఈశ్వరుడు భయహేతువు అగుట సమానమే. రాయి ఏదైనా తల పగులుట సమానమే.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ద్యయోః తద్ధర్మత్వమ్ ఇతి చేత్, న||

సిద్ధాంతము: (సంగ్రహము) ప్రత్యక్షత్వాత్। (వివరణము) వివేకావివేకౌ రూపాదివత్ ప్రత్యక్షౌ ఉపలభ్యేతే అంతఃకరణస్థౌ। న హి రూపస్య ప్రత్యక్షస్య సతో ద్రష్టృధర్మత్వమ్। అవిద్యా చ స్వానుభవేన రూప్యతే మూఢః అహమ్ అవివిక్తం మమ విజ్ఞానమ్ ఇతి||

తథా విద్యావివేకః అనుభూయతే। ఉపదిశంతి చ అన్యేభ్యః ఆత్మనో విద్యామ్। తథా చ అన్యే అవధారయంతి। తస్మాత్ నామరూపపక్షస్య ఏవ విద్యాఽవిద్యే। నామరూపే చ న ఆత్మధర్మౌ। నామరూపయోర్నిర్వహితా తే యదంతరా తద్బ్రహ్మ (ఛాందోగ్యోపనిషత్, 8-14-1) ఇతి శ్రుత్యంతరాత్। తే చ పునః

లేదు, నాశమూ లేదు.

జ్ఞానము, అజ్ఞానము ఆ ఆత్మయొక్క ధర్మములు[1] అగును అన్నచో, సరిగాదు.

ఏలయనగా, జ్ఞాన-అజ్ఞానములు (సాక్షికి) ప్రత్యక్షములు (కావున, ఆత్మధర్మములు కావు). రూపము, శబ్దము మొదలగునవి వలె అంతఃకరణమునందలి వివేకము, అవివేకము ప్రత్యక్షములై అనుభవమునకు వస్తున్నాయి. ఎందుకంటే, ప్రత్యక్షమై ఉండే రూపము చూచే ఆత్మయొక్క ధర్మము కాజాలదు. అజ్ఞానము వ్యక్తికి, నేను మోహమును పొందితిని, నా విజ్ఞానము వివేకము గలది కాదు అని తన అనుభవముచే తెలియబడుచున్నది.

అదే ప్రకారముగా విద్య వలని వివేకము అనుభవమునకు వస్తోంది. మానవులు ఆత్మయొక్క జ్ఞానమును ఇతరులకు ఉపదేశిస్తున్నారు. అదే ప్రకారముగా ఇతరులు కూడా తెలుసుకుంటున్నారు. కాబట్టి జ్ఞాన-అజ్ఞానములు నామరూపముల కోవకు చెందినవి మాత్రమే. నామరూపములైతే ఆత్మయొక్క ధర్మములు కావు. ఏలయనగా, ఏదైతే నామరూపములను నిర్వహిస్తోందో (వ్యాకరణము చేస్తోందో), దేనియందు లోపల నామరూ

[1] అజ్ఞానముచే కల్పించబడే భయము జ్ఞానముచే తొలగును అన్నచో, జ్ఞాన-అజ్ఞానములు ఆత్మధర్మములు అగును. అనగా ఆత్మ వికారి, వినాశి అగును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నామరూపే సవితరి అహోరాత్రే ఇవ కల్పితే న పరమార్థతో విద్యమానే॥

పమములు గలవో (అవి దేనికంటె భిన్నములో), అది బ్రహ్మ అని శ్రుతి చెప్తోంది. ఆ నామరూపములైతే, సూర్యునియందు రాత్రింబవళ్లు వలె, కల్పించబడినవే గాని యథార్థముగా ఉంటున్నవి కావు.

పూర్వపక్షము: అభేదే, ఏతమానందమయమాత్మానముపసంక్రామతి ఇతి కర్మకర్తృత్వానుపపత్తిః ఇతి చేత్, న॥

జీవేశ్వరులకు భేదము లేనప్పుడు, ఈ ఆనందమయ (పుచ్ఛబ్రహ్మ) ఆత్మను పొందును (గట్టిగా పట్టుకొనును) అని కర్మయే కర్త అగుట పొసగదు అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము) విజ్ఞానమాత్రత్వాత్ సంక్రమణస్య। (వివరణము) న జలూకాదివత్ సంక్రమణమ్ ఇహ ఉపదిశ్యతే। కిం తర్హి? విజ్ఞానమాత్రం సంక్రమణశ్రుతేః అర్థః॥

ఏలయన, సంక్రమణము (పొందుట) అనగా కేవలము తెలియుట మాత్రమే. జలగ ఒక గడ్డిపోచనుండి మరియొక పోచ మీదకు ప్రాకునట్లుగా ఇక్కడ సంక్రమణము ఉపదేశించబడుట లేదు. మరియేమి? సంక్రమణమును చెప్పే శ్రుతికి అర్థము కేవలము తెలియుట మాత్రమే.

పూర్వపక్షము: నను ముఖ్యమ్ ఏవ సంక్రమణం శ్రూయతే ఉపసంక్రామతి ఇతి చేత్, న॥

ఉపసంక్రామతి (ఒకదానిని విడిచి మరియొకదానిని పట్టుకుంటున్నాడు) అని శ్రుతి చెప్తోంది గనుక సంక్రమణశబ్దమునకు ముఖ్యార్థమును చెప్పవలెను (తెలియును అనే లక్షణ కాదు) అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము) అన్నమయే అదర్శనాత్। (వివరణము) న హి అన్నమయమ్ ఉపసంక్రామతో బాహ్యాద్ అస్మాత్ లోకాద్ జలూకావత్ సంక్రమణం దృశ్యతే అన్యథా వా॥

ఏలయనగా, అన్నమయపర్యాయమునందు ముఖ్యార్థము పొసగదు. ఎందుకంటే, బయట ఉండే ఈ లోకమునుండి జలగవలె అన్నమయమును చేరుట అనుభవములో లేదు. ఇంకో విధముగానైననూ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షము: మనోమయస్య బహిః నిర్గతస్య విజ్ఞానమయస్య వా పునః ప్రత్యావృత్త్యా ఆత్మసంక్రమణమ్ ఇతి చేత్, న||

సిద్ధాంతము: (సంగ్రహము) స్వాత్మని క్రియావిరోధాత్। (వివరణము) అన్నమయమ్ అన్యమ్ ఉపసంక్రామతి ఇతి ప్రకృత్య మనోమయో విజ్ఞానమయో వా స్వాత్మానమ్ ఏవ ఉపసంక్రామతి ఇతి విరోధః స్యాత్। తథా న ఆనందమయస్య ఆత్మసంక్రమణమ్ ఉపపద్యతే। తస్మాత్ న ప్రాప్తిః సంక్రమణం న అపి అన్నమయాదీనామ్ అన్యతమకర్తృకమ్। పారిశేష్యాద్ అన్నమయాద్యానందమయాంతాత్మవ్యతిరిక్తకర్తృకం జ్ఞానమాత్రం చ సంక్రమణమ్ ఉపపద్యతే||

జ్ఞానమాత్రత్వే చ ఆనందమయాంతఃస్థస్య ఏవ సర్వాంతరస్య ఆకాశాద్యన్నమయాంతం కార్యం సృష్ట్వా (పక్షి గూడులో ప్రవేశించినట్లు) ముఖ్యమైన సంక్రమణము సంభవము కాదు.

మనోమయము గాని, విజ్ఞానమయము గాని బయటకు (విషయము వద్దకు) వెళ్లినదై వెనుకకు మరలి వచ్చుట అనేది సంక్రమణము (ఆనందమయము కూడ అటులనే) అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, తనయందు తాను ప్రవేశించుట అనే క్రియను చేయుట విరుద్ధము. ఏవంవిత్ (ఈ విధముగా తెలుసుకున్న పురుషుడు) తనకంటె ఇతరమగు అన్నమయమును పొందుచున్నాడు అని ప్రస్తావనను మొదలిడి, మనోమయము లేక విజ్ఞానమయము తాను తననే పొందును అని చెప్పుట విరోధము అగును. అదే ప్రకారముగా ఆనందమయము తనను తానే పొందుట పొసగదు. కాబట్టి సంక్రమణము అనగా ఒకటి మరియొకదానిని పొందుట కాదు, అన్నమయ-ప్రాణమయాదులలో ఏదో ఒకటి ఆనందమయమును చేరుట కాదు. ఇక మిగిలినది (చిన్మయ ఆత్మయే ఏవంవిత్) ఒక్కటే. అన్నమయముతో మొదలిడి ఆనందమయముతో అంతమయ్యే ఐదింటికంటె విలక్షణమైన ఆత్మచే చేయబడే జ్ఞానము (భ్రాంతినాశకము) మాత్రమే సంక్రమణము అగుట యుక్తియుక్తము.

సంక్రమణము తెలియుట (భ్రమ తొల

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అనుప్రవిష్టస్య హృదయగుహాఽభిసంబంధాద్ అన్నమయాదిషు అనాత్మసు ఆత్మవిభ్రమః సంక్రమణేన ఆత్మవిజ్ఞానోత్పత్త్యా వినశ్యతి। తద్ ఏతస్మిన్ అవిద్యావిభ్రమనాశే సంక్రమణశబ్దః ఉపచర్యతే। న హి అన్యథా సర్వగతస్య ఆత్మనః సంక్రమణమ్ ఉపపద్యతే॥

(సంగ్రహము) వస్త్వంతరాభావాత్ చ। (వివరణము) న చ స్వాత్మనః ఏవ సంక్రమణమ్। న హి జలూకా ఆత్మానమ్ ఏవ సంక్రామతి। తస్మాత్ సత్యం జ్ఞానమ్ అనంతం బ్రహ్మ ఇతి యథోక్తలక్షణాత్మప్రతిపత్త్యర్థమ్ ఏవ బహుభవనసర్గప్రవేశరసలాభాభయసంక్రమణాది పరికల్ప్యతే బ్రహ్మణి

గుట) మాత్రమే అయినప్పుడు సంక్రమణము అనే ఆత్మానాత్మవివేకజ్ఞానము పుట్టుటచే అన్నమయ-ప్రాణమయాది అనాత్మలయందు ఆత్మ అనే భ్రమ తొలగిపోవును. సర్వమునకు లోపల ఉండే ఆత్మయే ఆనందమయమునకు లోపల ఉన్నది. ఆ ఆత్మ ఆకాశముతో మొదలిడి అన్నమయముతో అంతమయ్యే కార్యజగత్తును సృష్టించి పిదప (దానినే) ప్రవేశించి బుద్ధి అనే గుహతోడి దగ్గర సంబంధము వలన అన్నమయాది అనాత్మలయందు ఆత్మ అనే భ్రమ కలిగినది. అది ఇప్పుడు తొలగినది. అట్టి ఈ అజ్ఞానము వలన కలిగిన భ్రమ తొలగిపోవుట అనే అర్థమునందు సంక్రమణశబ్దము ఉపచారము (అది కాకున్నా అది అని చెప్పుట) గా ప్రయోగించబడినది. ఎందుకంటే, అట్లు గానిచో (సంక్రమణము ముఖ్యము అన్నచో), సర్వవ్యాపకమైన ఆత్మకు సంక్రమణము పొసగదు.

సంక్రమణము ఉపచారమేననుటకు మరియొక హేతువు ఆత్మకంటె వేరుగా రెండవ వస్తువు లేకుండుటయే. ఆత్మకు తనను తానే సంక్రమణము చేయుట ఉండదు. ఎందుకంటే, జలగ తనను తానే ప్రాకి చేరుకోదు (కర్మకర్తృవిరోధము). కావున, సత్యము, జ్ఞానము, అనంతము అగు బ్రహ్మ అని పైన చెప్పబడిన లక్షణ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సర్వవ్యవహారవిషయే। న తు పరమార్థతో నిర్వికల్పే బ్రహ్మణి కశ్చిద్ అపి వికల్పః ఉపపద్యతే।।

తమ్ ఏతం నిర్వికల్పమ్ ఆత్మానమ్ ఏవంక్రమేణ ఉపసంక్రమ్య విదిత్వా న బిభేతి కుతశ్చన అభయం ప్రతిష్ఠాం విందతే ఇత్యేతస్మిన్ అర్థే అపి ఏషః శ్లోకో భవతి। సర్వస్య ఏవ అస్య ప్రకరణస్య ఆనందవల్ల్యర్థస్య సంక్షేపతః ప్రకాశనాయ ఏషః మంత్రో భవతి।।

ఇతి అష్టమోఽనువాకః।।

ములు గల ఆత్మను తెలియుట కొరకై, అనేకము అగుట, సృష్టించుట, ప్రవేశించుట, రసమును పొందుట, అభయము, సంక్రమించుట, ప్రతిష్ఠ మొదలైనవి సకల వ్యవహారములకు ఆశ్రయము (కల్పితమునకు అధిష్ఠానము) అగు బ్రహ్మయందు కల్పించబడుచున్నవి. కానైతే వివిధకల్పనలు లేని బ్రహ్మయందు యథార్థముగా ఏ వికల్పమైననూ సంభవము కాదు.

అట్టి ఈ వివిధకల్పనలు లేని ఆత్మ (స్వరూపము) ను ఈ ప్రకారమైన క్రమము (కోశముల సంక్రమణము, అనగా భ్రమనివృత్తి) ద్వారా సంక్రమణము చేసి, అంటే తెలుసుకుని, దేనివలనైననూ భయపడుట లేదు. అనగా భయము లేని విధముగా స్వరూపమునందు నిలకడను పొందుచున్నాడు అనే ఈ విషయమునందు కూడా ఈ శ్లోకము గలదు. ఆనందవల్లి అనే ఈ ప్రకరణమునకు అంతకూ తాత్పర్యమును సంగ్రహముగా నిరూపించుట కొరకై ఈ మంత్రము గలదు.

ఎనిమిదవ అనువాకము ముగిసినది.

* * * * *

నవమోఽనువాకః

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యతో వాచో నివర్తంతే । అప్రాప్య మనసా సహ । ఆనందం బ్రహ్మణో విద్వాన్ । న బిభేతి కుతశ్చనేతి ॥

ఏ (మనోమయ) బ్రహ్మ (హిరణ్యగర్భుడు) నుండియైతే వాక్కులు మనస్సుతో సహా చేరుకోలేక వెనుదిరిగినవో, అట్టి బ్రహ్మయొక్క ఆనందమును తెలుసుకున్నవాడు దేనివలనైననూ (సంసారము వలన) భయపడడు అని మంత్రము.

యతో యస్మాత్ నిర్వికల్పాద్ యథోక్తలక్షణాద్ అద్వయాద్ ఆనందాత్మనో వాచః అభిధానాని ద్రవ్యాదిసవికల్పవస్తువిషయాణి వస్తుసామాన్యాత్ నిర్వికల్పే అద్వయే అపి బ్రహ్మణి ప్రయోక్తృభిః ప్రకాశనాయ ప్రయుజ్యమానాని అప్రాప్య అప్రకాశ్య ఏవ నివర్తంతే స్వసామర్థ్యాద్ హీయంతే॥

ఏ బ్రహ్మనుండి; వివిధకల్పనలు లేనట్టియు, పైన చెప్పబడిన లక్షణములు కలిగినట్టియు, రెండవది లేనట్టియు, ఆనందమే స్వరూపముగా గల ఏ బ్రహ్మనుండి; వాక్కులు, అంటే నిర్దేశించే పదములు, ద్రవ్యము-గుణములు మొదలైన భేదములతో గూడిన పదార్థములకు చెందినవి. శబ్దములను ప్రయోగించువారు బ్రహ్మ ఇతరపదార్థములతో సమానముగా పదార్థము అని బ్రహ్మను తెలుపుటకై పేర్లను ప్రయోగిస్తారు. అవి బ్రహ్మను చేరకుండానే వెనుదిరుగుతాయి, అంటే పదార్థములను ప్రకాశింపజేసే తమ శక్తినుండి వంచించబడుచున్నవి.

మనః ఇతి ప్రత్యయో విజ్ఞానమ్। తత్ చ యత్ర అభిధానం ప్రవృత్తమ్ అతీంద్రియే అపి అర్థే తదర్థే చ ప్రవర్తతే ప్రకాశనాయ। యత్ర చ విజ్ఞానం తత్ర వాచః ప్రవృత్తిః। తస్మాత్ సహ

మనస్సు అంటే మనోవృత్తి, (మనస్సు చేసే పని) విశిష్టమైన జ్ఞానము. విషయము ఇంద్రియగోచరము కాకున్ననూ, దేనియందు నిర్దేశించే పదము ప్రవర్తిల్లునో (దేనిని పదము నిర్దేశించునో), ఆ విషయమునందు (దానిని) ప్రకాశింపజేయుటకై ఆ మనస్సు కూడ ప్రవర్తిల్లును. ఎక్కడనైతే విశిష్టమైన జ్ఞానము ఉండునో,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఏవ వాఙ్మనసయోః అభిధానప్రత్యయయోః ప్రవృత్తిః సర్వత్ర।।

తస్మాద్ బ్రహ్మప్రకాశనాయ సర్వథా ప్రయోక్తృభిః ప్రయుజ్యమానాః అపి వాచో యస్మాద్ అప్రత్యయవిషయాద్ అనభిధేయాద్ అదృశ్యాదివిశేషణాత్ సహ ఏవ మనసా విజ్ఞానేన సర్వప్రకాశనసమర్థేన నివర్తంతే, తం బ్రహ్మణః ఆనందం శ్రోత్రియస్య అవృజినస్య అకామహతస్య సర్వైషణావినిర్ముక్తస్య ఆత్మభూతం విషయవిషయిసంబంధ వినిర్ముక్తం స్వాభావికం నిత్యమ్ అవిభక్తం పరమానందం బ్రహ్మణో విద్వాన్ యథోక్తేన విధినా న బిభేతి కుతశ్చన నిమిత్తాభావాత్।।

న హి తస్మాద్ విదుషః అన్యద్ వస్త్వంతరమ్ అస్తి

అక్కడ నిర్దేశించే పదము కూడ ప్రవర్తి ల్లును. కావున, వాక్కు-మనస్సు, అంటే నిర్దేశించే పేరు మరియు మనోవృత్తి, అంతటా కలిసియే ప్రవర్తిల్లుచున్నవి.

అందువలన శబ్దములను ప్రయోగించు వారు అన్ని ప్రకారములుగా బ్రహ్మను తెలుపుడు జేయుటకై శబ్దములను ప్రయో గిస్తున్నప్పటికీ, అవి మనస్సుతో సహా, అంటే విశిష్టజ్ఞానమును కలిగించే మనోవృ త్తితో సహా, వెనుదిరుగుచున్నవి. మనస్సు సర్వమును తెలిపే శక్తి కలదియే అగుగాక! ఎందుకంటే, బ్రహ్మ మనోవృత్తికి విష యము కాదు. కనబడేది కాదు, తెలియబ డేది కాదు మొదలైన విశేషణములతో కూడిన బ్రహ్మను శబ్దము నిర్దేశించలేదు. అట్టి బ్రహ్మయొక్క ఆనందము కపటము నెరుగని, కామనలచే పరాభూతుడు కాని, సకలములైన కోరికలచే విడువబడిన జ్ఞానికి స్వరూపమే అగుచున్నది. నిత్యము (కాలసంబంధము లేనిది), (స్వపర) విభాగము లేనిది, సర్వోత్కృష్టము, సహజసిద్ధము (ఆగంతుకము కాదు) అగు ఆ బ్రహ్మయొక్క ఆనందమునకు, శబ్దాది విషయములతో వాటిని తెలుసుకునే విష యికి (ఇంద్రియములకు) గల సంయోగ ముతో పని లేదు. పైన చెప్పబడిన విధాన ముతో ఆ ఆనందమును తెలుసుకున్న జ్ఞాని, భయహేతువు లేనందువలన, దేనివలనైననూ భయమును పొందడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

భిన్నం యతో బిభేతి। అవిద్యయా యదా ఉదరమంతరం కురుతే, అథ తస్య భయం భవతి ఇతి హి ఉక్తమ్ (7)। విదుషః చ అవిద్యాకార్యస్య తైమిరికదృష్టద్వితీయచంద్ర వత్ నాశాద్ భయనిమిత్తస్య న బిభేతి కుతశ్చన ఇతి యుజ్యతే।।

ఏలయనగా ఆ జ్ఞానికంటె భిన్నముగా ఇతరము అగు ఇంకో వస్తువు లేదు. కావుననే, అతడు భయపడడు. ఏలయనగా, ఎప్పుడైతే ఈ మానవుడు అజ్ఞానముచే ఈ పరమాత్మయందు కొంచెమైననూ భేదమును చేయునో, దానివలన వానికి భయము కలుగును అని చెప్పబడెను. అజ్ఞానముచే కల్పితమైన భయహేతువు, నేత్రరోగము గలవానిచే చూడబడే రెండవ చంద్రుడు వలె, తొలగిపోవుట వలన, జ్ఞాని దేనివలనైననూ భయపడడు అనే మాట యుక్తముగానున్నది.

మనోమయే చ (4) ఉదాహృతో మంత్రో మనసో బ్రహ్మవిజ్ఞానసాధనత్వాత్। తత్ర బ్రహ్మత్వమ్ అధ్యారోప్య తత్‌స్తుత్యర్థం న బిభేతి కదాచన ఇతి భయమాత్రం ప్రతిషిద్ధమ్। ఇహ అద్వైతవిషయే న బిభేతి కుతశ్చన ఇతి భయనిమిత్తమ్ ఏవ ప్రతిషిధ్యతే।।

బ్రహ్మజ్ఞానమునకు మనస్సు సాధనము అగుట వలన, ఈ మంత్రము మనోమయపర్యాయమునందు కూడా చెప్పబడినది. అక్కడ మనస్సుపై బ్రహ్మభావమును ఆరోపించి, ఆ ఉపాసనను స్తుతించుట కొరకై, ఎప్పుడైననూ భయపడడు అంటూ భయము మాత్రమే నిషేధించబడినది. ఇక్కడ విషయము రెండవది లేకుండుట. దేనివలనైననూ భయపడడు అని భయమునకు నిమిత్తమే ఇక్కడ త్రోసిపుచ్చబడుచున్నది.

<u>అవతారిక - పూర్వపక్షము:</u> నను అస్తి భయనిమిత్తం సాధ్వకరణం పాపక్రియా చ। న ఏవమ్।।

కాని మంచి పనిని చేయకుండుట, పాపమును చేయుట అనేవి భయమునకు కారణములు ఉన్నవి గదా! అన్నచో, ఇది సరిగాదు.

<u>సిద్ధాంతము:</u> కథమ్? ఇతి

అది యెట్లు? అన్నచో,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉచ్యతే ---

ఉత్తరమీయబడుచున్నది ---

ఏతగ్ం హ వావ న తపతి । కిమహగ్ం సాధు నాకరవమ్ ।
కిమహం పాపమకరవమితి ॥

ఈ జ్ఞానిని, నేను ఏల మంచి పనిని చేయకుంటిని? నేను ఏల పాపమును చేసితిని? అనేది నిశ్చయముగా తాపమును కలిగించదు.

ఏతం యథోక్తమ్ ఏవంవిదమ్। హ వావ ఇతి అవధారణార్థౌ। న తపతి న ఉద్వేజయతి, న సంతాపయతి। కథం పునః సాధ్వకరణం పాపక్రియా చ న తపతి? ఇతి ఉచ్యతే। కిం కస్మాత్ సాధు శోభనం కర్మ న అకరవం న కృతవాన్ అస్మి ఇతి పశ్చాత్ సంతాపో భవతి ఆసన్నే మరణకాలే। తథా కిం కస్మాత్ పాపం ప్రతిషిద్ధం కర్మ అకరవం కృతవాన్ అస్మి ఇతి చ నరకపతనాదిదుఃఖభయాత్ తాపో భవతి। తే ఏతే సాధ్వకరణపాపక్రియే ఏవమ్ ఏనం న తపతో యథా అవిద్వాంసం తపతః॥

ఈతనిని, అనగా పైన చెప్పబడిన, ఈ ప్రకారముగా తెలుసుకున్నవానిని. హ వావ అనే అవ్యయములకు నిశ్చితముగా అని అర్థము. తపింపజేయదు, అంటే ఉద్వేగమును కలిగించదు, సంతాపమును కలిగించదు. అయితే, మంచి పనిని చేయకుండుట, మరియు పాపమును చేయుట అనేవి తపింప చేయకుండుట యెట్లు? అన్నచో ఉత్తరమీయబడుచున్నది. మరణించే సమయము సమీపించినప్పుడు, మంచి పనిని ఏల చేయకపోతిని? అని పశ్చాత్తాపము కలుగును. అదే ప్రకారముగా ఏల నిషిద్ధమైన పనిని చేసితిని? అని కూడా, నరకమునందు పడుట, యాతనలను అనుభవించుట ఇత్యాది దుఃఖము వలని భయము వలన సంతాపము కలుగును. అట్టి ఈ రెండు, మంచి పనిని చేయకుండుట మరియు నిషిద్ధకర్మను చేసియుండుట అనేవి, ఏ ప్రకారముగా అజ్ఞానిని తపింపజేస్తాయో, ఈ ప్రకారముగా ఈ జ్ఞానిని

<u>అవతారిక:</u> కస్మాత్ పునః విద్వాంసం న తపతః? ఇతి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉచ్యతే ---

తపింపజేయవు.

ఏల జ్ఞానిని తపింపజేయవు? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

స య ఏవం విద్వానేతే ఆత్మానగ్గ్ం స్పృణుతే । ఉభే హ్యేవైష ఏతే ఆత్మానగ్గ్ం స్పృణుతే । య ఏవం వేద । ఇత్యుపనిషత్।।9

ఏ జ్ఞానియైతే ఈ పుణ్యపాపములను ఈ ప్రకారముగా తెలియునో, ఆతడు ఆత్మను ప్రీతియుక్తముగా చేయును, లేదా బలపరచును. ఈ జ్ఞాని ఈ రెండింటినీ ఈ ప్రకారముగా తెలియువాడై తన స్వరూపమును ప్రీతియుక్తముగా చేయును, లేదా బలపరచును. ఎవడైతే ఈ ప్రకారముగా తెలియునో. ఈ ప్రకారముగా ఈ ఉపనిషత్తు (రహస్యమగు జ్ఞానము) నిరూపించబడినది.

సః యః ఏవం విద్వాన్ ఏతే సాధ్వసాధునీ తాపహేతూ ఇతి ఆత్మానం స్పృణుతే ప్రీణయతి బలయతి వా పరమాత్మభావేన ఉభే పశ్యతి ఇతి అర్థః। ఉభే పుణ్యపాపే హి యస్మాద్ ఏవమ్ ఏషః విద్వాన్ ఏతే ఆత్మానమ్ ఆత్మరూపేణ ఏవ పుణ్యపాపే స్వేన విశేషరూపేణ శూన్యే కృత్వా ఆత్మానం స్పృణుతే ఏవ। కః? యః ఏవం వేద యథోక్తమ్ అద్వైతమ్ ఆనందం బ్రహ్మ వేద। తస్య ఆత్మభావేన దృష్టే

ఎవడైతే ఈ ప్రకారముగా ఈ మంచి-చెడులను (అజ్ఞానికి) దుఃఖహేతువులుగా (తనకు ఆత్మరూపములుగా) తెలియునో, ఆతడు తనను ప్రీతియుక్తునిగా చేయును, లేదా బలము గలవానినిగా చేయును. ఆ రెండింటినీ పరమాత్మభావముతో చూచును అని యర్థము. ఏలయనగా, ఈ జ్ఞాని ఈ పుణ్యపాపములను రెండింటినీ ఈ ప్రకారముగా ఆత్మనుగా మాత్రమే, అంటే ఆత్మరూపముగా మాత్రమే చూచును. పుణ్యపాపములను వాటి వాటి విశిష్ట (సుఖదుఃఖహేతు) రూపముతో లేనివాటినిగా చేసి (అట్లు అనుసంధానము చేసి) తన స్వరూపమును ప్రీతియుక్తముగా మాత్రమే చేయును. ఎవ్వాడు? ఎవడైతే ఈ ప్రకారముగా పైన చెప్పబడిన రెండవది లేని ఆనందఘనమగు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పుణ్యపాపే నిర్వీర్యే అతాపకే జన్మాంతరారంభకే న భవతః॥

ఇతి ఇయమ్ ఏవం యథోక్తా అస్యాం వల్ల్యాం బ్రహ్మవిద్యా ఉపనిషత్ సర్వాభ్యో విద్యాభ్యః పరమరహస్యం దర్శితం ఇతి అర్థః। పరం శ్రేయః అస్యాం నిషణ్ణమ్ ఇతి॥

ఇతి నవమోऽనువాకః॥

బ్రహ్మను తెలియునో. ఆత్మరూపముగా దర్శించబడిన పుణ్యపాపములు తమ శక్తిని కోల్పోయి, తపింపజేయనివై, ఆయనకు మరియొక జన్మను కలిగించేవి కావు.

ఇతి - ఈ ప్రకారముగా ఈ వల్లి యందు పైన చెప్పబడిన ఈ, ఉపనిషత్ - బ్రహ్మవిద్య నిరూపించబడినది అని యర్థము. విద్యలన్నింటికంటె సర్వోత్కృష్టమైన రహస్యము బ్రహ్మవిద్య. ఏలయనగా, దీనియందు సర్వోత్తమమైన శ్రేయస్సు (మోక్షము) నిహితమై ఉన్నది (ఇది ఉపనిషత్ శబ్దమునకు వ్యుత్పత్తి).

॥ ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్య శ్రీమద్గోవిందభగవత్పూజ్యపాదశిష్య శ్రీశంకరభగవతః కృతౌ తైత్తిరీయోపనిషద్భాష్యే బ్రహ్మవల్లీ సమాప్తా ॥

తైత్తిరీయోపనిషత్తునందు బ్రహ్మవల్లికి మరియు శ్రీశంకరాచార్యుల భాష్యమునకు స్వామి తత్త్వవిదానంద సరస్వతి రచించిన తత్త్వప్రకాశికా అనే తెలుగు టీక ముగిసినది.

* * * * *

In Public domain. Digitization Muthulakshmi Research Academy

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రీగణేశాయ నమః

శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య రచిత భాష్య సమేతా

తైత్తిరీయోపనిషత్

తత్త్వప్రకాశికా తెలుగు టీకా సంవలితా

భృగు వల్లీ

శ్రీశంకరభగవత్పాదుల ఉపక్రమము: సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ (2-1) ఆకాశాదికార్యమ్ అన్నమయాంతం సృష్ట్వా తద్ ఏవ అనుప్రవిష్టం విశేషవద్ ఇవ ఉపలభ్యమానం యస్మాత్ తస్మాత్ సర్వకార్యవిలక్షణమ్ అదృశ్యత్వాదిధర్మకం ఏవ ఆనందం తద్ ఏవ అహమ్ ఇతి విజానీయాత్, అనుప్రవేశస్య తదర్థత్వాత్। తస్య ఏవం విజానతః శుభాశుభే కర్మణీ జన్మాంతరారంభకే న భవతః ఇత్యేవమ్ ఆనందవల్ల్యాం వివక్షితః అర్థః। పరిసమాప్తా చ బ్రహ్మవిద్యా। అతః పరం బ్రహ్మవిద్యాసాధనం తపో

సత్యము, జ్ఞానము, అనంతము అగు బ్రహ్మ ఆకాశముతో మొదలిడి అన్నవికారమైన శరీరము వరకు గల కార్యజగత్తును సృష్టించి పిదప ఆ జగత్తునే ప్రవేశించినదై, విశేషములు గలది (కర్త ఇత్యాదిగా) వలె అనుభవమునకు వస్తోంది. కావుననే, సకలములైన కార్యములకంటె విలక్షణమైనది, కంటికి కానరాకుండుట, తెలియబడకుండుట మొదలైన ధర్మములు గలది అగు బ్రహ్మయే ఆనందము. అదియే నేను అని తెలియవలెను. ఎందుకంటే, బ్రహ్మ సృష్టించిన పిదప ప్రవేశించెనని చెప్పె వాక్యమునకు ప్రయోజనము జీవుని బ్రహ్మరూపముగా తెలియుటయే. ఈ ప్రకారముగా తెలుసుకున్న అట్టివానికి మరియొక జన్మను కలిగించే పుణ్యపాపకర్మలు ఉండవు అని ఈ ప్రకారమైన సందేశమును శ్రుతి ఆనంద (బ్రహ్మ) వల్లియందు చెప్పగోరినది. బ్రహ్మవిద్యయైతే పూర్తి అయినది. ఈ పైన బ్రహ్మవిద్యకు సాధనమగు తపస్సును చెప్పవలసియు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వక్తవ్యమ్। అన్నాదివిషయాణి చ ఉపాసనాని అనుక్తాని ఇత్యతః ఇదమ్ ఆరభ్యతే -

న్నది. అన్నము, ప్రాణము మొదలగువాటికి చెందిన ఉపాసనలు కూడా చెప్పబడలేదు (వాటిని చెప్పవలెను). ఇందువలన ఈ వల్లి ఆరంభించబడుచున్నది ---

భృగుర్వై వారుణిః । వరుణం పితరముపససార । అధీహి భగవో బ్రహ్మేతి । తస్మా ఏతత్ప్రోవాచ । అన్నం ప్రాణం చక్షుః శ్రోత్రం మనో వాచమితి । తగ్ం హోవాచ ।।

భృగువు అని ప్రసిద్ధి చెందిన వరుణుని పుత్రుడు తండ్రియగు వరుణుని వద్దకు, ఓ పూజనీయా! బ్రహ్మను బోధించుడు, అని వెళ్లెను. ఆతని కొరకు అన్నము, ప్రాణము, చూపు, వినికిడి, మనస్సు, వాక్కు అనే ఈ విషయమును (వరుణుడు) చెప్పెను. ఆ భృగువును ఉద్దేశించి వరుణుడు (ఇట్లు) చెప్పెనట.

ఆఖ్యాయికా విద్యాస్తుతయే ప్రియాయ పుత్రాయ పిత్రా ఉక్తా ఇతి। భృగుర్వై వారుణిః। వైశబ్దః ప్రసిద్ధానుస్మారకః। భృగుః ఇత్యేవంనామా ప్రసిద్ధః అనుస్మార్యతే। వారుణిః వరుణస్య అపత్యమ్। వారుణిః వరుణం పితరం బ్రహ్మ విజిజ్ఞాసుః ఉపససార ఉపగతవాన్ అధీహి భగవో బ్రహ్మ ఇతి అనేన మంత్రేణ। అధీహి అధ్యాపయ కథయ।।

ప్రీతిపాత్రుడగు కొడుకు కొరకు తండ్రిచే ఉపదేశించబడినది అని చెప్పి విద్యను కొనియాడుట కొరకై గాథ చెప్పబడుచున్నది. భృగుర్వై -- అని వాక్యము. ప్రసిద్ధమైనదానిని తరువాతి కాలమునందు గుర్తు చేసే సందర్భమునందు వై అనే పదము ప్రయోగించబడును. భృగువు అనే ఇట్టి పేరు గల ప్రసిద్ధుడైన వ్యక్తి తరువాతి కాలమునందు గుర్తు చేయబడుచున్నాడు. వారుణి అంటే వరుణుని సంతానము. వరుణుని పుత్రుడగు భృగువు బ్రహ్మను తెలియగోరువాడై తండ్రియగు వరుణుని, ఓ పూజనీయా! బ్రహ్మను బోధించుడు అనే మంత్రముతో, సమీపించెను. అధీహి - చదివించుడు, చెప్పుడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సః చ పితా విధివద్ ఉపసన్నాయ తస్మై పుత్రాయ ఏతద్ వచనం ప్రోవాచ। అన్నం ప్రాణం చక్షుశ్శ్రోత్రం మనో వాచమితి। అన్నం శరీరమ్। తదభ్యంతరం చ ప్రాణమ్ అత్తారమ్। ఉపలబ్ధిసాధనాని చక్షుః శ్రోత్రం మనో వాచమ్ ఇతి ఏతాని బ్రహ్మోపలబ్ధౌ ద్వారాణి ఉక్తవాన్। ఉక్త్వా చ ద్వారభూతాని ఏతాని అన్నాదీని తం భృగుం హ ఉవాచ బ్రహ్మణో లక్షణమ్।

ఆ తండ్రి కూడా యథావిధిగా సమీపించిన ఆ పుత్రుని కొరకు ఈ మాటను చెప్పెను. అన్నం ప్రాణం --- అని వాక్యము. అన్నము అంటే శరీరమును. దానిలోపల ఉండే భోక్తయగు ప్రాణమును కూడా. విషయములను తెలుసుకునే సాధనములైన చూపును, వినికిడిని, మనస్సును, వాగింద్రియమును, అనేఈ కరణములను బ్రహ్మను తెలియుట యందు ద్వారములనుగా చెప్పెను. బ్రహ్మ ప్రకటమయ్యే ద్వారములైన ఈ శరీరము-ప్రాణము మొదలగువాటిని చెప్పి, ఆ భృగువును ఉద్దేశించి బ్రహ్మయొక్క లక్షణమును చెప్పెనట.

అవతారిక: కిం తత్?

అది యేమి?

యతో వా ఇమాని భూతాని జాయంతే । యేన జాతాని జీవంతి ।
యత్ప్రయంత్యభిసంవిశంతి । తద్విజిజ్ఞాసస్వ । తద్బ్రహ్మేతి।
స తపోఽతప్యత । స తపస్తప్త్వా ॥ 1

దేనినుండియైతే నిశ్చయముగా ఈ ప్రాణులు పుట్టుచున్నవో, పుట్టినవై దేనిచే జీవించుచున్నవో, దేనిని ఉద్దేశించి వెళ్లుచున్నవో, దేనిని అభిముఖముగా విలీనమగుచున్నవో, దానిని తెలియగోరుము. అది బ్రహ్మ అని చెప్పెను. ఆతడు తపస్సును అనుష్ఠించెను. ఆతడు తపస్సును అనుష్ఠించి ---

యతో యస్మాద్ వై ఇమాని బ్రహ్మాదీని స్తంబపర్యంతాని భూతాని జాయంతే। యేన జాతాని

ఏ బ్రహ్మనుండియైతే ఈ బ్రహ్మదేవునితో మొదలిడి గడ్డిపోచవరకు గల ప్రాణులు పుట్టుచున్నవో. ఏ బ్రహ్మచే పుట్టిన ప్రాణులు ప్రాణములను ధరిస్తు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జీవంతి ప్రాణాన్ ధారయంతి వర్ధంతే। వినాశకాలే చ యత్ ప్రయంతి యద్ బ్రహ్మ ప్రతి గచ్ఛంతి, అభిసంవిశంతి తాదాత్మ్యమ్ ఏవ ప్రతిపద్యంతే। ఉత్పత్తిస్థితిలయకాలేషు యదాత్మతాం న జహతి భూతాని తద్ ఏతద్ బ్రహ్మణో లక్షణమ్॥

తద్ బ్రహ్మ విజిజ్ఞాసస్వ విశేషేణ జ్ఞాతుమ్ ఇచ్ఛస్వ। యద్ ఏవంలక్షణం బ్రహ్మ తద్ అన్నాది ద్వారేణ ప్రతిపద్యస్వ ఇతి అర్థః। శ్రుత్యంతరం చ, ప్రాణస్య ప్రాణముత చక్షుషశ్చక్షురుత శ్రోత్రస్య శ్రోత్రం మనసో యే మనో విదుస్తే నిచిక్యుర్బ్రహ్మ పురాణమగ్ర్యమ్ (బృహదారణ్యకోపనిషత్, 4-4-18) ఇతి బ్రహ్మోపలబ్ధౌ ద్వారాణి ఏతాని ఇతి దర్శయతి॥

సః భృగుః బ్రహ్మోపలబ్ధిద్వారాణి బ్రహ్మలక్షణం చ శ్రుత్వా

న్నవో, వర్ధిల్లుచున్నవో. మరణసమయము నందు కూడా ఏ బ్రహ్మ గురించి పయనిస్తున్నవో, అనగా ఏ బ్రహ్మకు మాత్రమే అభిముఖముగా విలీనమగుచున్నవో. సృష్టిస్థితిలయకాలములయందు ప్రాణులు ఏ బ్రహ్మయే స్వరూపముగా గలవి అనే స్థితిని విడిచిపెట్టుట లేదో, అట్టి ఇయ్యది (ప్రాణులు సర్వదా బ్రహ్మస్వరూపులై ఉండుట) బ్రహ్మయొక్క లక్షణము.

ఆ బ్రహ్మను విశేషముగా (అపరోక్షముగా) తెలియాలని కోరుకొనుము. ఈ ప్రకారమైన లక్షణము గల బ్రహ్మ ఏది గలదో, దానిని అన్నము, ప్రాణము మొదలగుదానిని ద్వారముగా చేసుకొని తెలుసుకొనుము అని యర్థము. మరియొక శ్రుతి కూడా, ప్రాణమునకు ప్రాణము, మరియు చూపునకు చూపు, మరియు వినికిడికి వినికిడి, మనస్సునకు మనస్సు అని ఎవరైతే తెలుసుకుంటారో, వారు ప్రాచీనమైనట్టియు (కాలాతీతము), సృష్టికి పూర్వమునందున్న (సర్వశ్రేష్ఠమైన) బ్రహ్మను నిర్ధారించుకున్నారు అని చెప్తూ, ఇవి బ్రహ్మను తెలియుటయందు ద్వారములు అని నిరూపిస్తోంది.

ఆ భృగువు తండ్రినుండి బ్రహ్మను తెలుసుకునే ద్వారములను, బ్రహ్మయొక్క లక్షణమును కూడ విని బ్రహ్మయొక్క సాక్షాత్కారమునకు సాధనముగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పితుః తపో బ్రహ్మోపలబ్ధిసాధనత్వేన అతప్యత తప్తవాన్। కుతః పునః అనుపదిష్టస్య ఏవ తపసః సాధనత్వప్రతిపత్తిః భృగోః? సావశేషోక్తేః। అన్నాది బ్రహ్మణః ప్రతిపత్తౌ ద్వారం లక్షణం చ యతో వా ఇమాని ఇత్యాది ఉక్తవాన్। సావశేషం హి తత్ సాక్షాద్ బ్రహ్మణః అనిర్దేశాత్।।

అన్యథా హి స్వరూపేణ ఏవ బ్రహ్మ నిర్దేష్టవ్యం జిజ్ఞాసవే పుత్రాయ ఇదమ్ ఇత్థంరూపం బ్రహ్మ ఇతి। న చ ఏవం నిరదిశత్। కిం తర్హి? సావశేషమ్ ఏవ ఉక్తవాన్। అతః అవగమ్యతే నూనం సాధనాంతరమ్ అపి అపేక్షతే పితా బ్రహ్మవిజ్ఞానం ప్రతి ఇతి। తపోవిశేషప్రతిపత్తిః తు సర్వసాధకతమత్వాత్। సర్వేషాం హి నియతసాధ్యవిషయాణాం సాధనానాం తపః ఏవ

తపస్సును అనుష్ఠించెను. తండ్రి ఉపదేశించకుండానే తపస్సు సాధనము అనే జ్ఞానమైతే భృగువునకు ఎక్కడిది? ఏలయనగా, తండ్రి చేసిన ఉపదేశము ఇంకా పూర్తి కాలేదు. అన్నము, ప్రాణము మొదలైనవి బ్రహ్మను తెలియుటయందు ద్వారములనియు, యతో వా ఇమాని -- అని బ్రహ్మయొక్క లక్షణమును, తండ్రి చెప్పెను. తండ్రి బ్రహ్మను సాక్షాత్తుగా (నీ స్వరూపము అని) నిర్దేశించి చెప్పలేదు గనుక, ఇంకా చెప్పవలసిన ఆ జ్ఞానము నిశ్చయముగా మిగిలియున్నది.

ఏలయనగా, అట్లు గాకున్నచో (సగం సగం మాత్రమే చెప్పియుండనిచో), తెలియగోరే పుత్రుని కొరకు ఇది బ్రహ్మ, ఇట్టి రూపము గలది అని నిర్దేశించవలసి ఉండెను. ఈ ప్రకారముగానైతే ఆయన నిర్దేశించలేదు. మరి యెట్లు నిర్దేశించెను? కొంత మిగిలి ఉన్న విధముగానే చెప్పెను. ఇందువలన, నిశ్చయముగా బ్రహ్మజ్ఞానమును గురించి మరియొక సాధనముయొక్క అపేక్ష గలదు అని తండ్రి అభిప్రాయము స్పష్టమగుచున్నది. తపస్సు సాధ్యములను సాధించుపెట్టేవా టిలో ఉత్తమమైనది గనుక ఆ సాధనము ప్రత్యేకించి తపస్సే అనే అవగాహన కలిగి నది. ఎందుకంటే, ఫలానా సాధ్యమునకు ఫలానా సాధనము అనే విధముగా తప్పకుండా ఫలమునిచ్చే సాధనములలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సాధకతమం సాధనమ్ ఇతి హి ప్రసిద్ధం లోకే॥

తపస్సు మాత్రమే తప్పక సాధ్యమును సంపాదించి పెట్టే ఉత్తమమైన సాధనము అని లోకమునందు గట్టి ప్రసిద్ధి గలదు.

తస్మాత్ పిత్రా అనుపదిష్టమ్ అపి బ్రహ్మవిజ్ఞానసాధనత్వేన తపః ప్రతిపేదే భృగుః। తత్ చ తపో బాహ్యాంతఃకరణసమాధానం తద్ద్వారకత్వాద్ బ్రహ్మప్రతిపత్తేః। మనసశ్చేంద్రియాణాం చ హ్యైకాగ్ర్యం పరమం తపః। తజ్జ్యాయస్సర్వధర్మేభ్యస్స ధర్మః పర ఉచ్యతే॥ (మహాభారత శాంతిపర్వము, 250-4) ఇతి స్మృతేః। సః చ తపః తప్త్వా॥1

అందువలన తండ్రిచే ఉపదేశించబడక పోయినప్పటికీ భృగువు తపస్సును బ్రహ్మజ్ఞానమునకు సాధనముగా తెలుసుకొనెను. బ్రహ్మజ్ఞానమునకు చిత్తము యొక్క సమాధానము (సహజనిశ్చల స్థితి) ద్వారము గనుక, ఆ తపస్సు బయటి (కన్ను మొదలైనవి) మరియు లోపలి (మనస్సు) ఇంద్రియముల సమాధానమే. ఏలయనగా, మనస్సుయొక్క మరియు ఇంద్రియముల ఏకాగ్రతయే గొప్ప తపస్సు; అది ధర్మములన్నింటికంటె గొప్పది; అది సర్వోత్తమమైన ధర్మము అని చెప్పబడుచున్నది అని స్మృతి చెప్తోంది. ఆ భృగువైతే తపస్సును అనుష్ఠించి ---

ఇతి ప్రథమోఽనువాకః॥

మొదటి అనువాకము ముగిసినది.

* * * * *

ద్వితీయోఽనువాకః

అన్నం బ్రహ్మేతి వ్యజానాత్ । అన్నాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే । అన్నేన జాతాని జీవంతి । అన్నం ప్రయంత్యభిసంవిశంతీతి । తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితరముపససార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ ।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి । స తపోఽతప్యత ।
స తపస్తప్త్వా।। 2

(ఆతడు) అన్నము బ్రహ్మ అని తెలుసుకొనెను. ఈ ప్రాణులు నిశ్చయముగా అన్నమునుండియే పుట్టుచున్నవి. పుట్టినవి అన్నముచే జీవిస్తున్నవి. అన్నమును ఉద్దేశించి వెళ్లుచున్నవి, (అన్నమును) అభిముఖముగా విలీనమగుచున్నవి. ఆ విషయమును తెలుసుకుని, మరల తండ్రి వరుణుని, ఓ పూజనీయా! బ్రహ్మను బోధించుడు అంటూ సమీపించెను. ఆయన ఆతనిని ఉద్దేశించి -- తపస్సుచే బ్రహ్మను తెలియ గోరుము. తపస్సే బ్రహ్మ -- అని చెప్పెను. ఆతడు తపస్సును అనుష్ఠించెను. ఆతడు తపస్సును అనుష్ఠించి ---

అన్నం బ్రహ్మ ఇతి వ్యజానాత్ విజ్ఞాతవాన్। తద్ హి యథోక్తలక్షణోపేతమ్। కథమ్? అన్నాద్ హి ఏవ ఖలు ఇమాని భూతాని జాయంతే, అన్నేన జాతాని జీవంతి, అన్నం ప్రయంతి అభిసంవిశంతి ఇతి। తస్మాద్ యుక్తమ్ అన్నస్య బ్రహ్మత్వమ్ ఇతి అభిప్రాయః।।

స‌ః ఏవం తపః తప్త్వా అన్నం బ్రహ్మ ఇతి విజ్ఞాయ అన్నలక్షణేన ఉపపత్త్యా చ పునః ఏవ సంశయమ్ ఆపన్నో వరుణం పితరమ్ ఉపససార అధీహి భగవో బ్రహ్మ ఇతి। కః పునః

అన్నము బ్రహ్మ అని తెలుసుకొనెను. ఏలయనగా, ఆ అన్నము పైన చెప్పబడిన బ్రహ్మలక్షణములతో కూడియున్నది. అది యెట్లు? ఏలయనగా, ఈ ప్రాణులు నిశ్చయముగా అన్నమునుండియే పుట్టుచున్నవి, పుట్టినవై అన్నముచే జీవిస్తున్నవి, అన్నము (పృథివి) ను గురించి వెళ్లుచున్నవి, అన్నమును అభిముఖముగా విలీనమగుచున్నవి. కాబట్టి అన్నము బ్రహ్మ అగుట యుక్తముగానున్నది అని అభిప్రాయము.

ఆతడు ఈ ప్రకారముగా తపస్సును అనుష్ఠించి, అన్నముయొక్క (జీవనాధారము మొదలైన) లక్షణముచే మరియు యుక్తిచే అన్నమే బ్రహ్మ అని తెలుసుకుని, మరల సందేహమును పొందినవాడై, ఓ పూజనీయా! బ్రహ్మను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంశయహేతుః అస్య? ఇతి ఉచ్యతే||

అన్నస్య ఉత్పత్తిదర్శనాత్। తపసః పునః పునః ఉపదేశః సాధనాతిశయత్వావధారణార్థః। యావద్ బ్రహ్మణో లక్షణం నిరతిశయం న భవతి యావత్ చ జిజ్ఞాసా న నివర్తతే తావత్ తపః ఏవ తే సాధనమ్। తపసా ఏవ బ్రహ్మ విజిజ్ఞాసస్వ ఇతి అర్థః। ఋజు అన్యత్||

ఇతి ద్వితీయోऽనువాకః||

బోధించుడు అంటూ తండ్రియగు వరుణుని సమీపించెను. ఈ భృగువుయొక్క సంశయమునకు కారణమేమి? అన్నచో చెప్పబడుచున్నది.

ఏలయనగా, అన్నము ఉత్పన్నమగుట అనుభవములోనున్నది (పుట్టేది బ్రహ్మ కాజాలదు). తపస్సును మరల మరల ఉపదేశించుటకు ప్రయోజనము తపస్సు సాధనములలో చాల గొప్పది అని నిర్ధారించుటయే. ఎంతవరకైతే బ్రహ్మయొక్క లక్షణము ఇంతకంటె గొప్పది లేదు అనే (పూర్ణ)స్థితిని చేరదో, ఎంతవరకైతే బ్రహ్మను తెలియవలెననే ఆకాంక్ష తొలగిపోదో, అంతవరకు నీకు తపస్సే సాధనము. తపస్సుచే మాత్రమే బ్రహ్మను తెలియగోరుము అని యర్థము. మిగిలిన వాక్యములకు అర్థము సరళము.

రెండవ అనువాకము ముగిసినది.

* * * * *

తృతీయోऽనువాకః

ప్రాణో బ్రహ్మేతి వ్యజానాత్ । ప్రాణాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే । ప్రాణేన జాతాని జీవంతి । ప్రాణం ప్రయంత్యభిసంవిశంతీతి । తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితరముపససార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి । స తపోऽతప్యత । స తపస్తప్త్వా|| 3

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి తృతీయోఽనువాకః ॥

(ఆతడు) ప్రాణము బ్రహ్మ అని తెలుసుకొనెను. ఈ ప్రాణులు నిశ్చయముగా ప్రాణమునుండియే పుట్టుచున్నవి. పుట్టినవి ప్రాణముచే జీవిస్తున్నవి. ప్రాణమును ఉద్దేశించి వెళ్లుచున్నవి, (ప్రాణమును) అభిముఖముగా విలీనమగుచున్నవి. ఆ విషయమును తెలుసుకుని, మరల తండ్రి వరుణుని, ఓ పూజనీయా! బ్రహ్మను బోధించుడు అంటూ సమీపించెను. ఆయన ఆతనిని ఉద్దేశించి -- తపస్సుచే బ్రహ్మను తెలియ గోరుము. తపస్సే బ్రహ్మ -- అని చెప్పెను. ఆతడు తపస్సును అనుష్ఠించెను. ఆతడు తపస్సును అనుష్ఠించి ---

మూడవ అనువాకము ముగిసినది.

* * * * *

చతుర్థోఽనువాకః

మనో బ్రహ్మేతి వ్యజానాత్ । మనసో హ్యేవ ఖల్విమాని భూతాని
జాయంతే । మనసా జాతాని జీవంతి । మనః
ప్రయంత్యభిసంవిశంతీతి । తద్విజ్ఞాయ । పునరేవ వరుణం
పితరముపససార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ ।
తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి । స తపోఽతప్యత ।
స తపస్తప్త్వా॥ 4

ఇతి చతుర్థోఽనువాకః ॥

(ఆతడు) మనస్సు బ్రహ్మ అని తెలుసుకొనెను. ఈ ప్రాణులు నిశ్చయముగా మనస్సునుండియే పుట్టుచున్నవి. పుట్టినవి మనస్సుచే జీవిస్తున్నవి. మనస్సును ఉద్దేశించి వెళ్లుచున్నవి, (మనస్సును) అభిముఖముగా విలీనమగుచున్నవి. ఆ విషయమును తెలుసుకుని, మరల తండ్రి వరుణుని, ఓ పూజనీయా! బ్రహ్మను బోధించుడు అంటూ సమీపించెను. ఆయన ఆతనిని ఉద్దేశించి -- తపస్సుచే బ్రహ్మను తెలియ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గోరుము. తపస్సే బ్రహ్మ -- అని చెప్పెను. ఆతడు తపస్సును అనుష్ఠించెను. ఆతడు తపస్సును అనుష్ఠించి ---

నాల్గవ అనువాకము ముగిసినది.

* * * * *

పంచమోऽనువాకః

విజ్ఞానం బ్రహ్మేతి వ్యజానాత్ । విజ్ఞానాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే । విజ్ఞానేన జాతాని జీవంతి । విజ్ఞానం ప్రయంత్యభిసంవిశంతీతి । తద్విజ్ఞాయ । పునరేవ వరుణం పితరముపససార । అధీహి భగవో బ్రహ్మేతి । తగ్ం హోవాచ । తపసా బ్రహ్మ విజిజ్ఞాసస్వ । తపో బ్రహ్మేతి । స తపోऽతప్యత । స తపస్తప్త్వా।। 5

ఇతి పంచమోऽనువాకః ।।

(ఆతడు) విజ్ఞానము బ్రహ్మ అని తెలుసుకొనెను. ఈ ప్రాణులు నిశ్చయముగా విజ్ఞానమునుండియే పుట్టుచున్నవి. పుట్టినవి విజ్ఞానముచే జీవిస్తున్నవి. విజ్ఞానమును ఉద్దేశించి వెళ్లుచున్నవి, (విజ్ఞానమును) అభిముఖముగా విలీనమగుచున్నవి. ఆ విషయమును తెలుసుకుని, మరల తండ్రి వరుణుని, ఓ పూజనీయా! బ్రహ్మను బోధించుడు అంటూ సమీపించెను. ఆయన ఆతనిని ఉద్దేశించి -- తపస్సుచే బ్రహ్మను తెలియ గోరుము. తపస్సే బ్రహ్మ -- అని చెప్పెను. ఆతడు తపస్సును అనుష్ఠించెను. ఆతడు తపస్సును అనుష్ఠించి ---

ఐదవ అనువాకము ముగిసినది.

* * * * *

షష్ఠోऽనువాకః

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆనందో బ్రహ్మేతి వ్యజానాత్ । ఆనందాద్ధ్యేవ ఖల్విమాని భూతాని జాయంతే । ఆనందేన జాతాని జీవంతి । ఆనందం ప్రయంత్యభిసంవిశంతీతి ।।

(ఆతడు) ఆనందము బ్రహ్మ అని తెలుసుకొనెను. ఈ ప్రాణులు నిశ్చయముగా ఆనందమునుండియే పుట్టుచున్నవి. పుట్టినవి ఆనందముచే జీవిస్తున్నవి. ఆనందమును ఉద్దేశించి వెళ్లుచున్నవి, (ఆనందమును) అభిముఖముగా విలీనమగుచున్నవి (గనుక ఆనందమే బ్రహ్మ).

ఏవం తపసా విశుద్ధాత్మా ప్రాణాదిషు సాకల్యేన బ్రహ్మలక్షణమ్ అపశ్యన్ శనైః శనైః అంతః అనుప్రవిశ్య ఆంతరతమమ్ ఆనందం బ్రహ్మ విజ్ఞాతవాన్ తపసా ఏవ సాధనేన భృగుః। తస్మాద్ బ్రహ్మ విజిజ్ఞాసునా బాహ్యాంతఃకరణసమాధాన లక్షణం పరమం తపః సాధనమ్ అనుష్ఠేయమ్ ఇతి ప్రకరణార్థః।।

ఈ ప్రకారముగా తపస్సుచే విశుద్ధమైన అంతఃకరణము గలవాడై ప్రాణము-మనస్సు మొదలగువాటియందు పూర్ణముగా బ్రహ్మయొక్క లక్షణమును కనని వాడై, భృగువు తండ్రి ఉపదేశమునను సరించి మెల్లమెల్లగా లోపల ప్రవేశించి, తపస్సు అనే సాధనముచేతనే మిక్కిలి లోపలిదియగు ఆనందమును బ్రహ్మగా తెలుసుకొనెను. కాబట్టి బ్రహ్మను తెలియ గోరువానిచే (కన్ను మొదలైన) బయటి మరియు లోపలి ఇంద్రియము (మనస్సు) ల ఏకాగ్రత అనే రూపములో నుండే సర్వోత్తమమైన తపస్సు (విచారము) అనే సాధనము అనుష్ఠించదగినది అని ప్రకరణముయొక్క తాత్పర్యము.

<u>అవతారిక:</u> అధునా ఆఖ్యాయికాతః అపసృత్య శ్రుతిః స్వేన వచనేన ఆఖ్యాయికా నిర్వర్త్యమ్ అర్థమ్ ఆచష్టే-

ఇప్పుడు శ్రుతి కథనుండి వెనుదిరిగి (కథారూపమును వీడి) కథచే నిరూపించబడే విషయమును తన మాటగా చెప్తోంది ---

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సైషా భార్గవీ వారుణీ విద్యా । పరమే వ్యోమన్ ప్రతిష్ఠితా । య ఏవం వేద ప్రతితిష్ఠతి ॥

అట్టి ఇయ్యది భృగువు తెలుసుకున్న, వరుణుడు ఉపదేశించిన జ్ఞానము సర్వోత్తమమైన ఆకాశమునందు స్థిరముగా నిలిచియున్నది. ఎవ డైతే ఈ ప్రకారముగా తెలుసుకొనునో, అట్టివాడు (బ్రహ్మయందు) గట్టిగా నిలిచియుండువాడు అగును.

సా ఏషా భార్గవీ భృగుణా విదితా వరుణేన ప్రోక్తా వారుణీ విద్యా పరమే వ్యోమన్ హృదయాకాశగుహాయాం పరమే ఆనందే అద్వైతే ప్రతిష్ఠితా పరిసమాప్తా అన్నమయాద్ ఆత్మనః అధిప్రవృత్తా। యః ఏవమ్ అన్యః అపి తపసా ఏవ సాధనేన అనేనైవ క్రమేణ అనుప్రవిశ్య ఆనందం బ్రహ్మ వేద సః ఏవం విద్యాప్రతిష్ఠానాత్ ప్రతితిష్ఠతి ఆనందే పరమే బ్రహ్మణి। బ్రహ్మ ఏవ భవతి ఇతి అర్థః॥

అట్టి ఈ విద్య, భృగువుచే తెలియబడినది, వరుణునిచే ఉపదేశించబడినది, అన్నమయ-ఆత్మనుండి అతీతముగా ప్రవర్తిల్లినది, పరమాకాశమునందు, అనగా హృదయాకాశము అనే గుహయందు, పరమానంద-అద్వయ-ఆత్మయందు ప్రతిష్ఠను పొందినదై పరిసమాప్తమైనది. ఎవడైననూ మరియొకడు కూడా ఈ ప్రకారముగా తపస్సు అనే సాధనముచేతనే ఇదే వరుసతో, ఉపదేశముననుసరించి ప్రవేశించి, ఆనందఘనమగు బ్రహ్మను తెలియునో, అట్టివాడు ఈ ప్రకారముగా విద్య ప్రతిష్ఠితమగుట వలన, ఆనందఘనమగు పరబ్రహ్మయందు ప్రతిష్ఠను పొందును; బ్రహ్మయే అగును అని యర్థము.

<u>అవతారిక</u>: దృష్టం చ ఫలం తస్య ఉచ్యతే ---

వానికి ఈ లోకమునందు లభించే ఫలము కూడ చెప్పబడుచున్నది ---

అన్నవానన్నాదో భవతి । మహాన్ భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన । మహాన్ కీర్త్యా ॥ 6

ఇతి షష్ఠోఽనువాకః ॥

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆతడు (అధికమగు) అన్నము (ఆహారము) గలవాడు, ఆహారమును అరిగించుకొనువాడు అగును. సంతానముతో, పశువులతో, బ్రహ్మవర్చస్సుతో గొప్పవాడు అగును. కీర్తితో గొప్పవాడు అగును.

అన్నవాన్ ప్రభూతమ్ అన్నమ్ అస్య విద్యతే ఇతి అన్నవాన్। సత్తామాత్రేణ తు సర్వో హి అన్నవాన్ ఇతి విద్యాయాః విశేషో న స్యాత్। ఏవమ్ అన్నమ్ అత్తి ఇతి అన్నాదో దీప్తాగ్నిః భవతి ఇతి అర్థః। మహాన్ భవతి। కేన మహత్త్వమ్? ఇత్యతః ఆహ। ప్రజయా పుత్రాదినా పశుభిః గవాశ్వాదిభిః బ్రహ్మవర్చసేన శమదమజ్ఞానాదినిమిత్తేన తేజసా। మహాన్ భవతి కీర్త్యా ఖ్యాత్యా శుభప్రచారనిమిత్తయా।। 6

ఇతి షష్ఠోఽనువాకః।।

అన్నము గలవాడు, అంటే సమృద్ధమైన ఆహారము గలవాడు. కొద్ది ఆహారము ఉన్నవాడైతే కూడా అన్నవంతుడే అయితే విద్యయొక్క విశేషము ఉండదు. కాబట్టి అధికమైన అన్నము గలవాడు అగును. ఇదే ప్రకారముగా అన్నమును తినువాడు అన్నాదుడు. అంటే గొప్పగా పని చేసే జఠరాగ్ని గలవాడు అని యర్థము. గొప్పవాడు అగును. దేనిచే గొప్పదనము? అన్నచో, శ్రుతి చెప్తోంది. పుత్రుడు-పుత్రిక మొదలగువారిచే; గోవులు-గుర్రములు-గేదెలు మొదలైన పశువులచే; బ్రహ్మవర్చసముచే అంటే అంతరింద్రియనిగ్రహము, బాహ్యేంద్రియనిగ్రహము, జ్ఞానము, ప్రేమ మొదలైనవి కారణముగా గల తేజస్సుచే. పవిత్రమైన నడవడిచే లోకములో కలిగే ఖ్యాతిచే గొప్పవాడు అగును.

ఆరవ అనువాకము ముగిసినది.

* * * * *

సప్తమోఽనువాకః

అవతారిక: కిం చ ---

ఇంకా యేమంటే ---

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అన్నం న నింద్యాత్ । తద్వ్రతమ్ । ప్రాణో వా అన్నమ్ । శరీర మన్నాదమ్ । ప్రాణే శరీరం ప్రతిష్ఠితమ్ । శరీరే ప్రాణః ప్రతిష్ఠితః। తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ । స య ఏతదన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవానన్నాదో భవతి । మహాన్ భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన । మహాన్ కీర్త్యా ॥ 7

ఇతి సప్తమోఽనువాకః ॥

ఆహారమును నిందించరాదు. అది వ్రతము. ప్రాణము నిశ్చయముగా అన్నము. శరీరము అన్నమును తినేది. ప్రాణమునందు శరీరము నిలిచియున్నది. శరీరమునందు ప్రాణము నిలిచియున్నది. అట్టి ఈ అన్నము అన్నమునందు నిలిచియున్నది. ఎవడైతే ఈ అన్నమునందు నిలిచియున్న అన్నమును ఉపాసిస్తాడో, అట్టివాడు నిలకడ గలవాడు అగును. ఆతడు (అధికమగు) అన్నము (ఆహారము) గలవాడు, ఆహారమును అరిగించుకొనువాడు అగును. సంతానముతో, పశువులతో, బ్రహ్మవర్చస్సుతో గొప్పవాడు అగును. కీర్తితో గొప్పవాడు అగును.

అన్నేన ద్వారభూతేన బ్రహ్మ విజ్ఞాతం యస్మాత్ తస్మాద్ గురుమ్ ఇవ అన్నం న నింద్యాత్। తద్ అస్య ఏవం బ్రహ్మవిదో వ్రతమ్ ఉపదిశ్యతే। వ్రతోపదేశః అన్నస్తుతయే। స్తుతిభాక్త్వం చ అన్నస్య బ్రహ్మోపలబ్ధ్యుపాయత్వాత్।

ప్రాణో వా అన్నమ్, శరీరాంతర్భావాత్ ప్రాణస్య। యద్ యస్య అంతః ప్రతిష్ఠితం భవతి తత్ తస్య

బ్రహ్మను తెలియుటకు ద్వారము అయ్యే అన్నము (అన్నమయము) చే బ్రహ్మ తెలియబడును. కాబట్టి అన్నమును, గురువును వలె, నిందించరాదు. ఈ ప్రకారముగా అట్టి వ్రతము (గట్టి నియమము) బ్రహ్మవేత్తకు ఉపదేశించబడుచున్నది. అన్నమును స్తుతించుట కొరకై వ్రతము ఉపదేశించబడుచున్నది. అన్నమయము బ్రహ్మను తెలియుటకు ఉపాయము అగుట వలన స్తుతికి భాజనమగుచున్నది.

ప్రాణము శరీరము లోపల ఉండుట వలన, ప్రాణమే నిశ్చయముగా అన్నము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అన్నం భవతి ఇతి। శరీరే చ ప్రాణః ప్రతిష్ఠితః। తస్మాత్ ప్రాణః అన్నం శరీరమ్ అన్నాదమ్। తథా శరీరమ్ అపి అన్నం ప్రాణః అన్నాదః। కస్మాత్? ప్రాణే శరీరం ప్రతిష్ఠితమ్। తన్నిమిత్తత్వాత్ శరీరస్థితేః। తస్మాత్ తద్ ఏతద్ ఉభయం శరీరం ప్రాణః చ అన్నమ్ అన్నాదః చ। యేన అన్యోన్యస్మిన్ ప్రతిష్ఠితం తేన అన్నమ్। యేన అన్యోన్యస్య ప్రతిష్ఠా తేన అన్నాదః। తస్మాత్ ప్రాణః శరీరం చ ఉభయమ్ అన్నమ్ అన్నాదం చ।।

ఏలయనగా, ఏది దేనికి లోపల నిలిచి ఉంటుందో, అది దానికి అన్నము అగును. శరీరమునందైతే ప్రాణము గట్టిగా నిలిచి ఉన్నది. కాబట్టి ప్రాణము అన్నము, శరీరము అన్నాదము (అన్నమును తినేది). అదే ప్రకారముగా శరీరము కూడా అన్నము, ప్రాణము అన్నాదము. ఎందువలన? ప్రాణమునందు శరీరము నిలిచి ఉన్నది. ఎందుకంటే, శరీరము నిలబడుటకు ప్రాణమే కారణము. కావున, అట్టి ఈ రెండు, శరీరము మరియు ప్రాణము, అన్నము మరియు అన్నాదము కూడ అగుచున్నవి. ఒకటి మరియొకదాని యందు నిలిచియున్నది గనుక, దానిచే అది అన్నము. ఒకటి మరియొకదానికి నిలిచియుండుటకు ఆధారము గనుక, దానిచే అది అన్నాదము. కావున, ప్రాణము మరియు శరీరము రెండూ అన్నము మరియు అన్నాదము అగుచున్నవి.

సః యః ఏవమ్ ఏతద్ అన్నమ్ అన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి అన్నాన్నాదాత్మనా ఏవ। కిం చ అన్నవానన్నాదో భవతి ఇత్యాది పూర్వవత్।। 7

ఎవడైతే ఈ ప్రకారముగా ఈ అన్నము నందు ప్రతిష్ఠితమై ఉన్న అన్నమును ఉపాసించునో, అట్టివాడు అన్న-అన్నాద రూపముగా, అంటే శరీరప్రాణరూపముగా, నిలిచియుండును (చిరకాలము జీవించును). ఇంతేగాక, (అధికమగు) అన్నము (ఆహారము) గలవాడు, ఆహారమును అరిగించుకొనువాడు అగును అనే వాక్యము ఇదివరలో వలెనే.

ఇతి సప్తమోఽనువాకః।।

In Public domain. Digitization Muthulakshmi Research Academy

| ఏడవ అనువాకము ముగిసినది.

* * * * *

అష్టమోఽనువాకః

అన్నం న పరిచక్షీత । తద్వ్రతమ్ । ఆపో వా అన్నమ్ । జ్యోతిర న్నాదమ్ । అప్సు జ్యోతిః ప్రతిష్ఠితమ్ । జ్యోతిష్యాపః ప్రతిష్ఠితాః। తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ । స య ఏతదన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవానన్నాదో భవతి । మహాన్ భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన । మహాన్ కీర్త్యా ।। 8

ఇతి అష్టమోఽనువాకః ।।

ఆహరమును పారవేయరాదు. అది వ్రతము. జలములు నిశ్చయముగా అన్నము. అన్నమును తినేది అగ్ని. జలములయందు అగ్ని నిలిచియున్నది. అగ్నియందు జలములు నిలిచియున్నవి. అట్టి ఈ అన్నము అన్నమునందు నిలిచియున్నది. ఎవడైతే ఈ అన్నమునందు నిలిచియున్న అన్నమును ఉపాసిస్తాడో, అట్టివాడు నిలకడ గలవాడు అగును. ఆతడు (అధికమగు) అన్నము (ఆహారము) గలవాడు, ఆహారమును అరిగించుకొనువాడు అగును. సంతానముతో, పశువులతో, బ్రహ్మవర్చస్సుతో గొప్పవాడు అగును. కీర్తితో గొప్పవాడు అగును.

అన్నం న పరిచక్షీత న పరిహరేత్। తద్ వ్రతం పూర్వవత్ స్తుత్యర్థమ్। తద్ ఏవం శుభాశుభకల్పనయా అపరిహ్రియమాణం స్తుతం మహీకృతమ్ అన్నం

ఆహారమును పారవేయరాదు. ఇదివరలో వలెనే స్తుతించుట కొరకై అది వ్రతము అని చెప్పబడుచున్నది. ఈ ప్రకారముగా మంచి, చెడు అని కల్పించుట ద్వారా ఆ అన్నము పారవేయబడనిదై[1] (ఆ విధముగా) స్తుతించబడినదై గొప్ప

[1] ఈ అన్నము శుభము అని స్వీకరించి, ఇది అశుభము అని పేరు పెట్టి జనులు ఆహారమును పారవేయుట తగదు అని అభిప్రాయము. ఆహారము సర్వము బ్రహ్మయే.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్యాత్। ఏవం యథోక్తమ్ ఉత్తరేషు అపి ఆపో వా అన్నమ్ ఇత్యాదిషు యోజయేత్।। 8

ఇతి అష్టమోऽనువాకః।।

చేయబడినది అగును. పైన చెప్పిన విధముగా ఈ ప్రకారముగా జలములే నిశ్చయముగా అన్నము ఇత్యాది తరువాతి వాక్యములయందు కూడ అన్వయించుకొనవలెను.

ఎనిమిదవ అనువాకము ముగిసినది.

*****

నవమోऽనువాకః

అన్నం బహు కుర్వీత । తద్వ్రతమ్ । పృథివీ వా అన్నమ్ ।
ఆకాశోऽన్నాదః । పృథివ్యామాకాశః ప్రతిష్ఠితః । ఆకాశే పృథివీ
ప్రతిష్ఠితా । తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ । స య
ఏతదన్నమన్నే ప్రతిష్ఠితం వేద ప్రతితిష్ఠతి । అన్నవానన్నాదో
భవతి । మహాన్ భవతి ప్రజయా పశుభిర్బ్రహ్మవర్చసేన ।
మహాన్ కీర్త్యా ।। 9

ఇతి నవమోऽనువాకః ।।

ఆహారమును అధికముగా సంపాదించవలెను (గొప్పదిగా చూడవలెను). అది వ్రతము. పృథివియే నిశ్చయముగా అన్నము. అన్నమును తినేది ఆకాశము. పృథివియందు ఆకాశము నిలిచియున్నది. ఆకాశమునందు పృథివి నిలిచియున్నది. అట్టి ఈ అన్నము అన్నమునందు నిలిచియున్నది. ఎవడైతే ఈ అన్నమునందు నిలిచియున్న అన్నమును ఉపాసిస్తాడో, అట్టివాడు నిలకడ గలవాడు అగును. ఆతడు (అధికమగు) అన్నము (ఆహారము) గలవాడు, ఆహారమును అరిగించుకొనువాడు అగును. సంతానముతో, పశువులతో, బ్రహ్మవర్చస్సుతో గొప్పవాడు అగును. కీర్తితో గొప్పవాడు అగును.

అప్సు జ్యోతిః ఇతి అబ్జ్యోతిషోః అన్నాన్నాద

జలములయందు అగ్ని ఇత్యాదిగా జలములు-అగ్నులను అన్నము-అన్నాదము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గుణత్వేన ఉపాసకస్య అన్నస్య బహుకరణం వ్రతమ్।। 9

ఇతి నవమోఽనువాకః।।

(అన్నమును తినేది) అనే గుణములు గల విగా ఉపాసించువానికి (8వ అనువాకము) ఎక్కువ ఆహారమును సంపాదించుట (ఆహారమును గొప్పదిగా చూచుట) వ్రతము.

తొమ్మిదవ అనువాకము ముగిసినది.

* * * * *

దశమోఽనువాకః

న కంచన వసతౌ ప్రత్యాచక్షీత । తద్వ్రతమ్ । తస్మాద్యయా కయా చ విధయా బహ్వన్నం ప్రాప్నుయాత్ । అరాధ్యస్మా అన్నమిత్యాచక్షతే ।।

ఇంటియందు ఎవనినైననూ తిరస్కరించరాదు. అది వ్రతము. కాబట్టి ఏ ఒక్క ప్రకారముగానైననూ అధికమగు ఆహారమును సంపాదించవలెను. వీని కొరకు ఆహారము తయారు చేయబడినది అని వారు (ఉపాసకులైన గృహస్థులు) చెప్పెదరు.

తథా పృథివ్యాకాశోపాసకస్య వసతౌ వసతినిమిత్తం కంచన కంచిద్ అపి న ప్రత్యాచక్షీత వసత్యర్థమ్ ఆగతం న నివారయేద్ ఇతి అర్థః। వాసే చ దత్తే అవశ్యం హి అశనం దాతవ్యమ్। తస్మాద్ యయా కయా చ విధయా యేన కేన చ ప్రకారేణ బహు అన్నం ప్రాప్నుయాద్ బహు అన్న సంగ్రహం కుర్యాద్ ఇతి

ఆ ప్రకారముగా పృథివి-ఆకాశములను ఉపాసించేవానికి, నివాసము నిమిత్తముగా ఎవనినైననూ (అతిథిని), ఒక పూట ఉండి వెళ్లుటకు వచ్చినవానిని, తిరస్కరించ రాదు, అంటే కాదనరాదు అని యర్థము. నివాసమును ఈయగా నిశ్చయముగా భోజనమును కూడ ఈయవలెను. కాబట్టి ఏదో ఒక ప్రకారముగా అధికమగు ఆహారమును పొందవలెను, అనగా ఎక్కువ భోజనవసతిని చేసుకుని ఉండవలెను అని యర్థము. ఏలయనగా, అధికమైన ఆహారపు ఏర్పాట్లు చేసుకున్న ఉపాసకులు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అర్థః। యస్మాద్ అన్నవంతో విద్వాంసః అభ్యాగతాయ అన్నార్థినే అరాధి సంసిద్ధమ్ అస్మై అన్నమ్ ఇతి ఆచక్షతే, న న అస్తి ఇతి ప్రత్యాఖ్యానం కుర్వంతి। తస్మాత్ చ హేతోః బహు అన్నం ప్రాప్నుయాద్ ఇతి పూర్వేణ సంబంధః॥

భోజనమును కోరి ఇంటికి వచ్చిన వ్యక్తి (అభ్యాగతుడు) కొరకు, ఈయన కొరకు భోజనము సిద్ధము చేయబడినది అని చెప్పెదరు. భోజనము లేదు అని తిరస్కారమును చేయరు. ఆ కారణము వలన కూడా అధికమగు ఆహారమును పొందవలెను, అంటే అధికమగు భోజనవ్యవస్థను చేసుకోవలెను అని పైన చెప్పిన వాక్యముతో దీనిని అన్వయించుకోవాలి.

అవతారిక: అపి చ అన్నదానస్య మాహాత్మ్యమ్ ఉచ్యతే। యథా యత్ కాలం ప్రయచ్ఛతి అన్నం తథా తత్ కాలమ్ ఏవ ప్రత్యుపనమతే। కథమ్? ఇతి తద్ ఏతద్ ఆహ ---

ఇంతే కాకుండా ఆహారమును ఇచ్చుట యొక్క మహిమ చెప్పబడుచున్నది. ఏ కాలమునందు ఏ ప్రకారముగా (గృహస్థుడైన ఉపాసకుడు) ఆహారమును ఇచ్చునో, అదే కాలమునందు అదే ప్రకారముగా ఆహారము ఉపాసకుని సేవించును (ఉపాసకుడు ఆహారమును పొందును). అది యెట్లు? అన్నచో, ఆ ఈ విషయమును శ్రుతి చెప్తోంది ---

ఏతద్వై ముఖతోऽన్నగ్ం రాద్ధమ్ । ముఖతోऽస్మా అన్నగ్ం
రాధ్యతే । ఏతద్వై మధ్యతోऽన్నగ్ం రాద్ధమ్ । మధ్యతోऽస్మా
అన్నగ్ం రాధ్యతే । ఏతద్వా అంతతోऽన్నగ్ం రాద్ధమ్ ।
అంతతోऽస్మా అన్నగ్ం రాధ్యతే । య ఏవం వేద ॥

ఈ ఆహారము నిశ్చయముగా ప్రముఖముగా (శ్రద్ధగా, జీవితపు ఆరంభమునందు) సిద్ధము చేయబడి సమర్పించబడినది. (కావున) వీనికొరకు ఆహారము ప్రముఖముగా (శ్రద్ధగా, జీవితపు ఆరంభమునందు) సిద్ధము చేయబడి సమర్పించబడును. ఈ ఆహారము నిశ్చయముగా మధ్యమముగా (ఒక మోస్తరు శ్రద్ధతో, జీవితపు మధ్యభాగమునందు) సిద్ధము చేయబడి సమర్పించబడినది. (కావున) వీనికొరకు ఆహారము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మధ్యమముగా (ఒక మోస్తరు శ్రద్ధతో, జీవితపు మధ్యభాగమునందు) సిద్ధము చేయబడి సమర్పించబడును. (కావున) ఈ ఆహారము నిశ్చయముగా అధమముగా (శ్రద్ధ లేకుండా, జీవితపు అంతమునందు) సిద్ధము చేయబడి సమర్పించబడినది. వీనికొరకు ఆహారము అధమముగా (శ్రద్ధ లేకుండా, జీవితపు అంతమునందు) సిద్ధము చేయబడి సమర్పించబడును. ఎవడైతే ఈ ప్రకారముగా ఉపాసించునో (వానికి ఆయా ఫలము సంప్రాప్తమగును).

ఏతద్ వై అన్నం ముఖతో ముఖ్యే ప్రథమే వయసి ముఖ్యయా వా వృత్త్యా పూజాపురస్సరమ్ అభ్యాగతాయ అన్నార్థినే రాద్ధం సంసిద్ధం ప్రయచ్ఛతి ఇతి వాక్యశేషః। తస్య కిం ఫలం స్యాత్? ఇతి ఉచ్యతే। ముఖతః పూర్వే వయసి ముఖ్యయా వా వృత్త్యా అస్మై అన్నాదాయ అన్నం రాధ్యతే యథాదత్తమ్ ఉపతిష్ఠతే ఇతి అర్థః।।

ఈ ఆహారము నిశ్చయముగా ముఖ్యమైన, అనగా మొదటి వయస్సునందు, లేదా ముఖ్యవృత్తిచే, అనగా అన్నమును కోరి వచ్చిన వ్యక్తిని ముందుగా పూజించి, ఆతని కొరకు చక్కగా సిద్ధము చేయబడిన అన్నమును సమర్పించును. సమర్పించును అనే క్రియను చేర్చి వాక్యమును పూర్తి చేయవలెను. ఆ సమర్పించినవానికి ఏమి ఫలము కలుగును? అన్నచో, ఇట్లు చెప్పబడుచున్నది. ముఖతః - మొదటి వయస్సునందు, లేదా ముఖ్యవృత్తిచే (పూజాపురస్సరముగా), అన్నమును సమర్పించిన వీనికొరకు అన్నము సిద్ధము చేయబడును, అనగా ఏ ప్రకారముగా ఈయబడినదో, అదే ప్రకారముగా సంప్రాప్తమగును అని యర్థము.

ఏవం మధ్యతో మధ్యమే వయసి మధ్యమేన చ ఉపచారేణ। తథా అంతతః అంతే వయసి జఘన్యేన చ

ఇదే ప్రకారముగా మధ్యవయస్సునందు మరియు మధ్యమ (ఒక మోస్తరు) ఉపచారము (సేవ) చే. అదే ప్రకారముగా ఆఖరి వయస్సునందు మరియు నిందించదగిన ఉపచారముచే, అనగా అవమాన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఉపచారేణ పరిభవేన తథా ఏవ అస్మై రాధ్యతే సంసిధ్యతి అన్నమ్। యః ఏవం వేద యః ఏవమ్ అన్నస్య యథోక్తం మాహాత్మ్యం వేద తద్దానస్య చ ఫలమ్, తస్య యథోక్తం ఫలమ్ ఉపనమతే॥

ముచే (ఆహారము ఈయబడునో), అదే ప్రకారముగా వీని కొరకు ఆహారము సంప్రాప్తమగును. ఎవడైతే ఈ ప్రకారముగా పైన చెప్పిన విధముగా ఆహారము యొక్క మాహాత్మ్యమును ఉపాసించునో, ఆ ఆహారమును ఇచ్చుటయొక్క ఫలమును కూడ తెలియునో, వానికి పైన చెప్పబడిన ఫలము సంప్రాప్తమగును.

అవతా: ఇదానీం బ్రహ్మణః ఉపాసనాప్రకారః ఉచ్యతే --

ఇప్పుడు బ్రహ్మను ఉపాసించే ప్రకారము చెప్పబడుచున్నది.

క్షేమ ఇతి వాచి । యోగక్షేమ ఇతి ప్రాణాపానయోః । కర్మేతి హస్తయోః । గతిరితి పాదయోః । విముక్తిరితి పాయౌ । ఇతి మానుషీస్సమాజ్ఞాః । అథ దైవీః । తృప్తిరితి వృష్టౌ । బలమితి విద్యుతి । యశ ఇతి పశుషు । జ్యోతిరితి నక్షత్రేషు । ప్రజాతిరమృతమానంద ఇత్యుపస్థే । సర్వమిత్యాకాశే । తత్ప్రతిష్ఠేత్యుపాసీత । ప్రతిష్ఠావాన్ భవతి । తన్మహ ఇత్యుపాసీత । మహాన్ భవతి । తన్మన ఇత్యుపాసీత । మానవాన్ భవతి । తన్నమ ఇత్యుపాసీత । నమ్యంతేఽస్మై కామాః । తద్బ్రహ్మేత్యుపాసీత । బ్రహ్మవాన్ భవతి । తద్బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత । పర్యేణం మ్రియంతే ద్విషంతస్సపత్నాః। పరియేఽప్రియా భ్రాతృవ్యాః ॥

బ్రహ్మ వాగింద్రియమునందు క్షేమము రూపముగా నిలిచియున్నది అని ఉపాసించవలెను. ప్రాణ (నిశ్వాస) - అపాన (ఉచ్ఛ్వాస) ములయందు యోగము (లేనిదానిని పొందుట) మరియు క్షేమము (ఉన్నదానిని కాపాడుకొనుట) రూపముగా, చేతులయందు పని రూపముగా, కాళ్లయందు నడక రూపముగా, విసర్జనేంద్రియమునందు విడిచిపెట్టుట రూపముగా బ్రహ్మను ఉపాసించవలెను. ఇవి మనుష్యులకు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చెందిన ఉపాసనలు. తరువాత దేవతలకు చెందిన ఉపాసనలు (చెప్పబడుచున్నవి). వర్షమునందు తృప్తిరూపముగా, మెరుపునందు బలము రూపముగా, పశువులయందు కీర్తి అని, నక్షత్రములయందు వెలుగు అని, జననేంద్రియమునందు సంతానము, అమృతత్వము మరియు ఆనందము అనియు, ఆకాశమునందు సర్వము అనియు బ్రహ్మను ఉపాసించవలెను. ఆ బ్రహ్మ ప్రతిష్ఠ (ఆశ్రయము) అని ఉపాసించవలెను. ఉపాసకుడు ప్రతిష్ఠ గలవాడు అగును. ఆ బ్రహ్మ మహః (వ్యాహృతి, లేదా తేజస్సు) అని ఉపాసించవలెను. ఉపాసకుడు గొప్పవాడు అగును. ఆ బ్రహ్మ మనస్సు అని ఉపాసించవలెను. ఉపాసకుడు మననశీలుడు అగును. ఆ బ్రహ్మ నమనము (వినయముతో నమస్కరించుట) అని ఉపాసించవలెను. భోగ్యములు ఉపాసకునకు విధేయములు అగును. ఆ బ్రహ్మ సర్వముకంటె పెద్దది అని ఉపాసించవలెను. ఉపాసకుడు అందరికంటె గొప్పదనము గలవాడు అగును. ఆ బ్రహ్మను బ్రహ్మయొక్క పరిమరము (మృత్యుస్థానము) అని ఉపాసించవలెను. ఈ ఉపాసకుని ద్వేషించే శత్రువులు మరణించెదరు. ఎవరైతే ప్రీతిపాత్రులు కాని శత్రువులో (వారు) మరణించెదరు.

క్షేమ ఇతి వాచి। క్షేమో నామ ఉపాత్తపరిరక్షణమ్। బ్రహ్మ వాచి క్షేమరూపేణ ప్రతిష్ఠితమ్ ఇతి ఉపాస్యమ్। యోగక్షేమ ఇతి। యోగః అనుపాత్తస్య ఉపాదానమ్। తౌ హి యోగక్షేమౌ ప్రాణాపానయోః సతోః భవతః యద్యపి తథాపి న ప్రాణాపాననిమిత్తౌ ఏవ। కిం తర్హి? బ్రహ్మనిమిత్తౌ। తస్మాద్ బ్రహ్మ యోగక్షేమాత్మనా

క్షేమ ఇతి వాచి అని వాక్యము. క్షేమము అనగా సంపాదించినదానిని రక్షించుకొనుట. బ్రహ్మ వాగింద్రియము నందు క్షేమము రూపముగా నిలిచి ఉన్నది అని ఉపాసించవలెను. యోగ క్షేమ ఇతి -- అని వాక్యము. యోగము అనగా (ఇంతవరకు) పొందబడనిదానిని పొందుట. ఆ యోగక్షేమములు నిశ్చయ ముగా ప్రాణ-అపానములు ఉన్నప్పుడు మాత్రమే ఘటిల్లుచున్నవి. అయినప్పటికీ, వాటికి ప్రాణాపానములు మాత్రమే నిమిత్తములు కావు. మరి యేమి? బ్రహ్మ కూడ నిమిత్తమే. అందువలన, బ్రహ్మ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాణాపానయోః ప్రతిష్ఠితమ్ ఇతి ఉపాస్యమ్॥

ఏవమ్ ఉత్తరేషు అన్యేషు తేన తేన ఆత్మనా బ్రహ్మ ఏవ ఉపాస్యమ్। కర్మణో బ్రహ్మనిర్వర్త్య త్వాద్ హస్తయోః కర్మ-ఆత్మనా బ్రహ్మ ప్రతిష్ఠితమ్ ఇతి ఉపాస్యమ్। గతిః ఇతి పాదయోః। విముక్తిః ఇతి పాయౌ। ఇతి ఏతాః మానుషీః మనుష్యేషు భవాః మానుష్యః సమాజ్ఞాః। ఆధ్యాత్మిక్యః సమాజ్ఞాః జ్ఞానాని విజ్ఞానాని ఉపాసనాని ఇతి అర్థః॥

అథ అనంతరం దైవీః దైవ్యః దేవేషు భవాః సమాజ్ఞాః ఉచ్యంతే। తృప్తిః ఇతి వృష్టౌ। వృష్టేః అన్నాదిద్వారేణ తృప్తిహేతుత్వాద్ బ్రహ్మ ఏవ తృప్త్యాత్మనా వృష్టౌ వ్యవస్థితమ్ ఇతి ఉపాస్యమ్। తథా అన్యేషు తేన తేన ఆత్మనా బ్రహ్మ ఏవ ఉపాస్యమ్। తథా బలరూపేణ విద్యుతి।

ప్రాణ-అపానములయందు యోగక్షేమముల రూపముగా నిలిచి ఉన్నది అని ఉపాసించవలెను.

ఇదే ప్రకారముగా తరువాతి ఇతర-ఆశ్రయములయందు ఆయా రూపముగా ఉపాసించబడేది బ్రహ్మయే. పనిని నిర్వర్తించేది బ్రహ్మయే గనుక చేతులు రెండింటియందు కర్మరూపముగా బ్రహ్మ నిలిచి ఉన్నది అని ఉపాసించవలెను. పాదములయందు నడక, విసర్జనేంద్రియమునందు విసర్జనము అనే రూపములలో బ్రహ్మయే గలదు. మానుషీః అనే ద్వితీయను ప్రథమావిభక్తి (మానుష్యః) గా మార్చుకోవాలి. ఇంతవరకు మనుష్యులయందు ఉండే (మానవులకు చెందిన) ఉపాసనలు అని యర్థము. అంటే దేహేంద్రియసముదాయమునందలి ఉపాసనలు అని యర్థము.

దైవీః అనే ద్వితీయను దైవ్యః అని ప్రథమావిభక్తిగా మార్చుకోవాలి. తరువాత దేవతలయందు ఉండే (దేవతలకు, అనగా ప్రకృతిశక్తులకు చెందిన) ఉపాసనలు చెప్పబడుచున్నవి. వర్షమునందు తృప్తి అని. వర్షము ఆహార ధాన్యములు, త్రాగు నీరు మొదలగువాటి ద్వారా తృప్తికి కారణమగుచున్నది గాన బ్రహ్మయే తృప్తిరూపముగా వర్షమునందు నిలిచి ఉన్నది అని ఉపాసించవలెను. అదే ప్రకారముగా ఇతరదేవతలయందు కూడా ఆయా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యశోరూపేణ పశుషు। జ్యోతిః-రూపేణ నక్షత్రేషు। ప్రజాతిః అమృతమ్ అమృతత్వప్రాప్తిః పుత్రేణ ఋణవిమోక్షద్వారేణ ఆనందః సుఖమ్ ఇతి ఏతత్ సర్వమ్ ఉపస్థనిమిత్తమ్। బ్రహ్మ ఏవ అనేన ఆత్మనా ఉపస్థే ప్రతిష్ఠితమ్ ఇతి ఉపాస్యమ్॥

సర్వం హి ఆకాశే ప్రతిష్ఠితమ్। అతో యత్ సర్వమ్ ఆకాశే తద్ బ్రహ్మ ఏవ ఇతి ఉపాస్యమ్। తత్ చ ఆకాశం బ్రహ్మ ఏవ। తస్మాత్ తత్ సర్వస్య ప్రతిష్ఠా ఇతి ఉపాసీత। ప్రతిష్ఠాగుణోపాసనాత్ ప్రతిష్ఠావాన్ భవతి। ఏవం పూర్వేషు అపి యద్ యత్ర అధిగతం ఫలం తద్ బ్రహ్మ ఏవ। తదుపాసనాత్ తద్వాన్ భవతి ఇతి ద్రష్టవ్యమ్। శ్రుత్యంతరాత్ చ, తం యథా యథోపాసతే తదేవ భవతి (శతపథబ్రాహ్మణమ్, 10-5-2-20) ఇతి॥

రూపముగా బ్రహ్మనే ఉపాసించవలెను. అదే ప్రకారముగా మెరుపునందు బలము రూపముగా, పశువులయందు కీర్తి రూపముగా, నక్షత్రములయందు వెలుగు రూపముగా బ్రహ్మను ఉపాసించవలెను. ప్రజాతి అంటే సంతానము. పుత్రుని ద్వారా (తండ్రికి) పితృ-ఋణమునుండి విముక్తి కలుగుట ద్వారా అమృతము, అంటే అమరణభావము, కలుగును. ఆనందము అంటే సుఖము, అనే ఇవి అన్నీ జననేంద్రియము నిమిత్తముగా కలుగును. బ్రహ్మయే ఈ రూపముగా జననేంద్రియమునందు నిలిచి ఉన్నది అని ఉపాసించవలెను (ఈ ఉపాసన ఆధ్యాత్మికము).

సర్వము నిశ్చితముగా ఆకాశమునందు నిలిచియున్నది. ఇందువలన, ఆకాశమునందుండే ఏ సర్వము గలదో అది బ్రహ్మయేనని ఉపాసించవలెను. ఆ ఆకాశము కూడా బ్రహ్మయే. అందువలన, ఆ బ్రహ్మ సర్వమునకు నిలిచి ఉండే ఆశ్రయము అని ఉపాసించవలెను. బ్రహ్మ యొక్క ప్రతిష్ఠ (ఆశ్రయము) అనే గుణము ఉపాసించుట వలన, ఉపాసకుడు ప్రతిష్ఠ (ధనధాన్యాదుల విషయమై నిలకడ) గలవాడు అగును. ఈ ప్రకారముగా గడచిన పర్యాయములయందు కూడా ఏయే క్షేమము ఇత్యాది ఫలము వాక్కు మొదలగువాటియందు పొందబడినదో, అది కూడా బ్రహ్మయే. అట్టి బ్రహ్మను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తన్మహ ఇత్యుపాసీత। మహో మహత్త్వగుణవత్ తద్ ఉపాసీత। మహాన్ భవతి। తన్మన ఇత్యుపాసీత। మననం మనః। మానవాన్ భవతి మననసమర్థో భవతి। తన్నమ ఇత్యుపాసీత। నమనం నమో నమనగుణవద్ ఉపాసీత। నమ్యంతే ప్రహ్వీభవంతి అస్మై ఉపాసిత్రే కామాః, కామ్యంతే ఇతి భోగ్యాః విషయాః, ఇతి అర్థః॥

తద్బ్రహ్మేత్యుపాసీత। బ్రహ్మ పరివృఢతమమ్ ఇతి ఉపాసీత। బ్రహ్మవాన్ తద్గుణో భవతి। తద్బ్రహ్మణః పరిమర ఇత్యుపాసీత। బ్రహ్మణః పరిమరః, పరిమ్రియంతే అస్మిన్ పంచ దేవతాః విద్యుద్ వృష్టిః చంద్రమాః

ఉపాసించుట వలన ఉపాసకుడు ఆ ఫలము గలవాడు అగునని గమనించవలెను. ఏలయనగా, ఏయే ప్రకారముగా ఉపాసించునో, అదియే అగును (దానికి తగిన ఫలమునే పొందును) అని ఇంకో శ్రుతి కూడ చెప్తోంది.

తన్మహః --- మహః అంటే గొప్పదనము గలది. గొప్పదనము గలది బ్రహ్మ అని ఉపాసించవలెను. ఉపాసకుడు గొప్పవాడు అగును. తన్మనః -- మనః అంటే మననము, సావధానతతో పరిశీలించుట. అట్టి గుణము గలదిగా బ్రహ్మను ఉపాసించవలెను. ఉపాసకుడు మననమునందు సమర్థుడు అగును. తన్నమః -- నమః, అంటే నమనము, అంటే లొంగి ఉండుట. బ్రహ్మ అట్టి గుణము గలదిగా ఉపాసించవలెను. కోరబడేవి అనే వ్యుత్పత్తిచే కామాః అంటే భోగ్యములైన శబ్దాదివిషయములు. ఇట్టి ఉపాసకుని కొరకు అవి లొంగి ఉండును అని యర్థము.

అది (బ్రహ్మ) బ్రహ్మ (విరాట్) అని, అంటే అన్నింటికంటె మిక్కిలి పెద్దది (గొప్పది, సర్వసమర్థము) అని ఉపాసించవలెను. ఉపాసకుడు బ్రహ్మవంతుడు, అంటే గొప్పదనము (సమర్థత) అనే గుణము గలవాడు, అగును. ఆ బ్రహ్మను బ్రహ్మయొక్క పరిమరము అని ఉపాసించవలెను. ఏ దీనియందు మెరుపు, వాన,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆదిత్యః అగ్నిః ఇత్యేతాః। అతో వాయుః పరిమరః శ్రుత్యంతరప్రసిద్ధేః। సః ఏషః ఏవ అయం వాయుః ఆకాశేన అనన్యః ఇతి ఆకాశో బ్రహ్మణః పరిమరః। తమ్ ఆకాశం వాయ్వాత్మానం బ్రహ్మణః పరిమరః ఇతి ఉపాసీత।।

ఏనమ్ ఏవంవిదం ప్రతిస్పర్ధినో ద్విషంతః అద్విషంతః అపి సపత్నాః యతో భవంతి అతో విశేష్యంతే ద్విషంతః సపత్నాః ఇతి। ఏనం ద్విషంతః సపత్నాః తే పరిమ్రియంతే ప్రాణాన్ జహతి। కిం చ యే చ అప్రియాః అస్య భ్రాతృవ్యాః అద్విషంతః అపి తే చ పరిమ్రియంతే।।

చందమామ, సూరీడు, నిప్పు అనే ఐదు దేవతలు మరణిస్తూ (విలీనమౌతూ) ఉంటాయో ఇయ్యది బ్రహ్మయొక్క పరిమరము అగును. ఇందువలన, వేరే శ్రుతి (ఛాందోగ్యోపనిషత్తునందలి సంవర్గవిద్య, 4) యొక్క ప్రసిద్ధిని బట్టి వాయువే పరిమరము. అట్టి ఈ వాయువే అకాశముతో భేదము లేనిది (కార్యము కారణముకంటె అనన్యము) గనుక, ఆకాశమే బ్రహ్మయొక్క పరిమరము. వాయురూపమైన అట్టి ఆకాశమును బ్రహ్మయొక్క పరిమరము అని ఉపాసించవలెను.

ఈ విధముగా ఉపాసించువానిని ద్వేషించే శత్రువులు. శత్రువులు ద్వేషించేవారు కావచ్చును, కాకపోవచ్చును. కావుననే, ద్వేషిస్తున్న శత్రువులు అని విశేషణము ఈయబడినది. ఈతనిని ద్వేషిస్తున్న ఆ ప్రతిపక్షులు ప్రాణములను విడిచిపెట్టెదరు. ఇంతేగాక, ఇతనికి ప్రీతిపాత్రులు కాని శత్రువులు ద్వేషించువారు కాకున్ననూ, వారు కూడ మరణించెదరు.

<u>అవతారిక:</u> ప్రాణో వా అన్నమ్, శరీరమన్నాదమ్ ఇత్యారభ్య ఆకాశాంతస్య కార్యస్య ఏవ అన్నాన్నాదత్వమ్ ఉక్తమ్।।

ప్రాణము నిశ్చయముగా అన్నము, శరీరము అన్నమును తినేది అని మొదలుపెట్టి, ఆకాశముతో అంతమయ్యే కార్యమునకే[1] అన్నము అగుట, అన్నమును తినేది అగుట చెప్పబడెను.

[1] ప్రాణము-శరీరము, జలములు-అగ్ని, పృథివి-ఆకాశము అనేవి అన్న-అన్నాదములు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పూర్వపక్షము: ఉక్తం నామ। కిం తేన?

చెప్పబడితే చెప్పబడుగాక! దానిచే యేమైనది?

సిద్ధాంతము: తేన ఏతత్ సిద్ధం భవతి। కార్యవిషయః ఏవ భోగ్యభోక్తృత్వకృతః సంసారో న తు ఆత్మని ఇతి। ఆత్మని తు భ్రాంత్యా ఉపచర్యతే॥

దానిచే ఈ విషయము సిద్ధించును. భోగించబడేది, భోగించేది అనే విభాగముచే కలిగించబడే సంసారము కార్యము (పుట్టే పంచభూతములు మొదలైనవి)నకు చెందినది మాత్రమే గాని ఆత్మయందైతే లేదు అని సిద్ధించినది. కాని, భ్రాంతిచే ఆత్మయందు సంసారము లేకున్ననూ ఉన్నట్లుగా స్వీకరించబడుతోంది.

పూర్వపక్షము: నను ఆత్మా అపి పరమాత్మనః కార్యమ్। తతో యుక్తః తస్య సంసారః ఇతి। న॥

ఆత్మ కూడ పరమాత్మనుండి పుట్టేదియే గదా! కాబట్టి, ఆత్మకు సంసారము యుక్తియుక్తమే అగును అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: (సంగ్రహము) అసంసారిణః ఏవ ప్రవేశశ్రుతేః। (వివరణము) తత్సృష్ట్వా, తదేవాను ప్రావిశత్ (బ్రహ్మవల్లీ, 2-6) ఇతి ఆకాశాదికారణస్య హి అసంసారిణః ఏవ పరమాత్మనః కార్యేషు అనుప్రవేశః శ్రూయతే। తస్మాత్ కార్యానుప్రవిష్టో జీవః ఆత్మా పరః ఏవ అసంసారీ। సృష్ట్వా అను

ఏలయనగా, సంసారి కాని పరమాత్మయే తాను సృష్టించిన కార్యమునందు ప్రవేశించెను అని శ్రుతి చెప్తోంది. ఆ జగత్తును సృష్టించి, పిదప దానినే ప్రవేశించెను అని శ్రుతి, ఆకాశము-వాయువు మొదలైన జగత్తునకు కారణమైన పరమాత్మయే కార్యములగు దేహములయందు పిదప ప్రవేశించెను అని చెప్తోంది. కాబట్టి, కార్యజగత్తును సృష్టించిన పిదప ప్రవేశించిన జీవాత్మ సంసారి కాని పరమాత్మయే. పైగా, సృష్టించి పిదప ప్రవేశించెను అని సృష్టించుట, ప్రవేశించుట అనే రెండు క్రియలకు కర్త ఒక్కటియే అగుట యుక్తియుక్తము. సృష్టించుట,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రావిశద్ ఇతి సమానకర్తృకత్వోపపత్తేః చ। సర్గప్రవేశక్రియయోః చ ఏకః చేత్ కర్తా తతః క్త్వాప్రత్యయో యుక్తః॥

పూర్వపక్షము: ప్రవిష్టస్య తు భావాంతరాపత్తిః ఇతి చేత్, న॥

సిద్ధాంతము: ప్రవేశస్య అన్యార్థత్వేన ప్రత్యాఖ్యాతత్వాత్॥

పూర్వపక్షము: అనేన జీవేనాత్మనా (ఛాందోగ్యోపనిషత్, 6-3-2) ఇతి విశేషశ్రుతేః ధర్మాంతరేణ అనుప్రవేశః ఇతి చేత్, న॥

సిద్ధాంతము: తత్త్వమసి (ఛాందోగ్యోపనిషత్, 6-8-7) ఇతి పునః తద్భావోక్తేః॥

పూర్వపక్షము: భావాంతరాపన్నస్య ఏవ తదపోహార్థా సంపద్ ఇతి చేత్, న॥

ప్రవేశించుట అనే క్రియలు రెండింటికీ కర్త ఒకటియే అయినప్పుడు మాత్రమే క్త్వా (సృష్టించి) అనే ప్రత్యయము పొసగును (కర్త వేరైనచో, క్త్వాప్రత్యయము రాదు).

ప్రవేశించిన పరమాత్మ యైతే మరియొక (జీవ) భావమును పొందును అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, ప్రవేశమునకు అర్థము వేరేనని చెప్పి ఈ పక్షము త్రోసిపుచ్చబడినది (2-6 భాష్యము).

ఈ జీవుడు రూపముగా అని శ్రుతి ఈ జీవుడుగా అనే విశేషణముతో చెప్తోంది గనుక, సృష్టించిన పిదప పరమాత్మ మరియొక ధర్మము (సంసారియగుట) తో ప్రవేశించెను అన్నచో, అది సరిగాదు.

అది నీవు అగుచున్నావు అని శ్రుతి మరల జీవునకు పరమాత్మభావమును చెప్తోంది.

సంసారిగా మారి ఉన్న జీవునకు మాత్రమే ఆ జీవభావమును పోగొట్టుటకై, అది నీవే అని శ్రుతి సంపదుపాసన[1]ను చెప్తోంది అన్నచో, అది సరిగాదు.

ఏలయనగా, అదియే సత్యము (పరమార్థముగా ఉన్నది). అదియే ఆత్మ (స్వరూపము, అంతరతమమగు

[1] అల్పమైన ఇతరమునందు అధికమైన ఇతరమును భావన చేయుట.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సిద్ధాంతము: తత్సత్యం స ఆత్మా తత్త్వమసి (6-8-7) ఇతి సామానాధికరణ్యాత్||

తత్త్వము). అది నీవు అగుచున్నావు అని శ్రుతి తత్, త్వమ్ పదములను ఒకే ప్రథమావిభక్తితో నిర్దేశించినది[1].

పూర్వపక్షము: దృష్టం జీవస్య సంసారిత్వమ్ ఇతి చేత్, న||

జీవుడు సంసారి (సుఖి, దుఃఖి) యై ఉండుట అనుభవములోనున్నది అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: ఉపలబ్ధుః అనుపలభ్యత్వాత్||

ఏలయనగా, తెలియువాడు తెలియబడుట అనేది లేదు[2].

పూర్వపక్షము: సంసారధర్మవిశిష్టః ఆత్మా ఉపలభ్యతే ఇతి చేత్, న||

ఆత్మ సంసారధర్మములు (సుఖదుఃఖ ములు) కలదిగా తెలియబడుచున్నది అన్నచో, అది సరిగాదు.

సిద్ధాంతము: ధర్మాణాం ధర్మిణః అవ్యతిరేకాత్ కర్మత్వానుపపత్తేః। ఉష్ణప్రకాశయోః దాహ్యప్రకాశ్యత్వాను పపత్తివత్||

ఏలయనగా, ధర్మములు ధర్మి (ధర్మ ములు గలది) కంటె వేరు కాదు గనుక, తెలియుటలో ధర్మములు (కర్తృకోటిలో నివి అగునే గాని) కర్మయగుట (అంటే తెలియబడుట) పొసగదు. ఉదాహరణకు, వేడి తగులబెట్టబడుట, వెలుగు వెలిగించబడుట సంభవము కాదు.

పూర్వపక్షము: త్రాసాదిదర్శ నాద్ దుఃఖిత్వాది అనుమీ

భయము, కామన మొదలైనవి అనుభ వములోనున్నవి గనుక, ఆత్మ దుఃఖి-సుఖి ఇత్యాదిగా అనుమానము చేయబ డుచున్నది అన్నచో, అది సరిగాదు.

---

[1]ఒకే అధికరణము, అనగా అభిధేయము (వస్తువు), గల రెండు పదములు తత్ మరియు త్వమ్.

[2]సంసారధర్మములగు సుఖదుఃఖములు తెలియబడుచున్నవి గనుక తెలియువాని ధర్మములు కావు అని అభిప్రాయము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యతే ఇతి చేత్, న||

భయము, కోరిక మొదలైనవి మరియు దుఃఖము తెలియబడుచున్నవి గనుక తెలుసుకునే ఆత్మయొక్క ధర్మములు కాజాలవు.

సిద్ధాంతము: త్రాసాదేః దుఃఖస్య చ ఉపలభ్యమానత్వాత్ న ఉపలబ్ధృధర్మత్వమ్||

ఆత్మ అసంసారి అనే సిద్ధాంతము కపిలమహర్షిప్రోక్తమైన సాంఖ్యము, కణాదుడు బోధించిన వైశేషికము, యోగము మొదలగు సిద్ధాంతములకు విరుద్ధము (కావున ఆత్మ సంసారియే) అన్నచో, అది సరిగాదు.

పూర్వపక్షము: కాపిలకాణాదాదితర్కశాస్త్రవిరోధః ఇతి చేత్, న||

సిద్ధాంతము: తేషాం మూలాభావే వేదవిరోధే చ భ్రాంతత్వోపపత్తేః। శ్రుత్యుపపత్తిభ్యాం చ సిద్ధమ్ ఆత్మనః అసంసారిత్వమ్||

ఏలయనగా, వేదముతో విరోధించే ఆ సిద్ధాంతములకు ఆధారము లేదు గనుక అవి భ్రాంతినుండి పుట్టినవి అనుటయే యుక్తముగానుండును. శ్రుతిని బట్టి, యుక్తిని బట్టి కూడ ఆత్మ సంసారి కాదు అని సిద్ధించినది.

ఏకత్వాత్ చ। కథమ్ ఏకత్వమ్? ఇతి ఉచ్యతే ---

పైగా ఆత్మ ఒక్కటియే అగుట కూడా ఆత్మ అసంసారి అగుటకు కారణము. ఆత్మ ఒక్కటి యగుట యెట్లు? అన్నచో, శ్రుతి చెప్తోంది ---

స యశ్చాయం పురుషే । యశ్చాసావాదిత్యే । స ఏకః ||

పురుషునియందు ఏ ఈ ఆనందము గలదో అది, మరియు ఆదిత్యునియందు ఏది గలదో అది, ఒక్కటియే.

స యశ్చాయం పురుషే। యశ్చాసావాదిత్యే। స ఏకః|| ఇత్యేవమాది పూర్వవత్

పురుషునియందు ఏ ఈ ఆనందము గలదో అది, మరియు ఆదిత్యునియందు ఏది గలదో అది, ఒక్కటియే అనే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సర్వమ్॥

వాక్యము అంతా ఇదివరలో వివరించినట్లే (బ్రహ్మవల్లీ, 8).

స య ఏవంవిత్ । అస్మాల్లోకాత్ప్రేత్య । ఏతమన్నమయమాత్మా నముపసంక్రమ్య । ఏతం ప్రాణమయమాత్మానముపసంక్రమ్య । ఏతం మనోమయమాత్మానముపసంక్రమ్య । ఏతం విజ్ఞానమయ మాత్మానముపసంక్రమ్య । ఏతమానందమయమాత్మానముపసం క్రమ్య । ఇమాంల్లోకాన్ కామాన్నీ కామరూప్యనుసంచరన్ । ఏతత్సామ గాయన్నాస్తే । హా ३ వు హా ३ వు హా ३ వు ॥

ఎవడైతే ఈ ప్రకారముగా తెలుసుకుంటాడో, అట్టివాడు ఈ లోకమునుండి నివృత్తుడై ఈ అన్నవికారమైన ఆత్మను పొంది (అన్నమయమునందు ఆత్మభ్రాంతిని వీడి), ఈ ప్రాణమయ-ఆత్మను పొంది, ఈ మనోమయ-ఆత్మను పొంది, ఈ విజ్ఞానమయ-ఆత్మను పొంది, ఈ ఆనందమయ-ఆత్మను పొంది (ఆత్మభ్రాంతిని విడనాడి), ఇచ్ఛచే పొందబడే అన్నము గలవాడై, ఇచ్ఛచే పొందబడే రూపములు గలవాడై, ఈ లోకములను సంచరిస్తున్నవాడై, ఈ సామను గానము చేస్తూ ఉండును. హా ३ వు - అహో! ఆశ్చర్యము! హా ३ వు, హా ३ వు.

అన్నమయ-ఆదిక్రమేణ ఆనందమయమ్ ఆత్మానమ్ ఉపసంక్రమ్య ఏతత్ సామ గాయన్ ఆస్తే॥

అన్నమయముతో మొదలిడి వరుసగా ఆనందమయ-ఆత్మ (పుచ్ఛబ్రహ్మ) ను పొంది ఈ సామను గానము చేస్తూ ఉండును.

సత్యం జ్ఞానమ్ (బ్రహ్మ వల్లీ, 1) ఇత్యస్యాః ఋచః అర్థః వ్యాఖ్యాతో విస్తరేణ తద్వివరణభూతయా ఆనందవల్ల్యా। సో ऽశ్నుతే సర్వాన్ కామాన్ త్సహ, బ్రహ్మణా విపశ్చితా

సత్యం జ్ఞానమ్ -- అనే ఈ ఋక్కు (మంత్రము) యొక్క (మొదటి సగము నకు) అర్థము, దానికే వివరణ అగు బ్రహ్మానందవల్లిచే, విస్తారముగా వ్యాఖ్యా నించబడినది. అట్టివాడు సర్వజ్ఞమైన (సర్వసాక్షియైన) బ్రహ్మరూపముగా సకల కామనలను ఒకేసారి పొందును అంటూ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

(బ్రహ్మవల్లీ, 1) ఇతి తస్య ఫలవచనస్య అర్థవిస్తారో న ఉక్తః। కే తే? కింవిషయాః వా సర్వే కామాః? కథం వా బ్రహ్మణా సహ సమశ్నుతే? ఇత్యేతద్ వక్తవ్యమ్ ఇతి ఇదమ్ ఇదానీమ్ ఆరభ్యతే॥

ఆ జ్ఞానముయొక్క ఫలమును చెప్పే వచనముయొక్క అర్థము విస్తారముగా వివరించబడలేదు. ఆ కామనలు ఎయ్యవి? సకలకామనలు వేటికి చెందినవి? బ్రహ్మరూపముగా ఒకేసారి ఏ ప్రకారముగా పొందును? అనే ఈ విషయమును చెప్పవలసియున్నది. ఇందువలన ఇప్పుడు ఈ క్రింది వచనము ఆరంభించబడుతోంది.

తత్ర పితాపుత్రాఖ్యాయికాయాం పూర్వవిద్యాశేషభూతాయాం తపో బ్రహ్మవిద్యాసాధనమ్ ఉక్తమ్। ప్రాణాదేః ఆకాశాంతస్య చ కార్యస్య అన్నాన్నాదత్వేన వినియోగః చ ఉక్తః, బ్రహ్మవిషయోపాసనాని చ॥

అది యట్లుండ, పైన చెప్పబడిన బ్రహ్మవిద్యకు అంగమైయున్న తండ్రి-కొడుకుల గాథయందు బ్రహ్మవిద్యకు సాధనముగా తపస్సు చెప్పబడినది. ప్రాణముతో మొదలిడి ఆకాశముతో అంతమయ్యే కార్యజగత్తునకు అన్నము మరియు అన్నమును తినేది అనే రూపముగా వినియోగము (ఉపాసన) కూడ చెప్పబడినది. బ్రహ్మకు చెందిన ఉపాసనలు కూడ చెప్పబడినవి.

యే చ సర్వే కామాః ప్రతినియతానేకసాధనసాధ్యాః ఆకాశాదికార్యభేదవిషయాః ఏతే దర్శితాః। ఏకత్వే పునః కామకామిత్వానుపపత్తిః। భేదజాతస్య సర్వస్య ఆత్మభూతత్వాత్। తత్ర కథం యుగపద్

సకలములైన భోగ్యములేవైతే గలవో అవి, ఈ సాధనము (ఉపాసన) తో ఈ భోగమును పొందవచ్చును అని ఖచ్చితముగా నిర్ధారితములై ఉన్నవి. ఆకాశము, వాయువు మొదలైన కార్యము (పుట్టేది) ల వైవిధ్యము విషయముగా గల ఈ భోగ్యములు అనేకముగానున్నవి. దీనికి భిన్నముగా, ఆత్మతత్త్వము ఒక్కటియే అయినప్పుడు భోగ్యము-భోగించువాడు అనే భేదము సమసిపోవును. ఎందుకంటే, వివి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

బ్రహ్మస్వరూపేణ సర్వాన్ కామాన్ ఏవంవిత్ సమశ్నుతే? ఇతి ఉచ్యతే। సర్వాత్మత్వోపపత్తేః॥

కథం సర్వాత్మత్వోపపత్తిః? ఇతి ఆహ। పురుషాదిత్యస్థాత్మైకత్వ విజ్ఞానేన అపోహ్య ఉత్కర్షాపకర్షౌ అన్నమయాద్యాత్మనః అవిద్యాకల్పితాన్ క్రమేణ సంక్రమ్య ఆనందమయాంతాన్ సత్యం జ్ఞానమ్ అనంతం బ్రహ్మ అదృశ్యాదిధర్మకం స్వాభావికమ్ ఆనందమ్ అజమ్ అమృతమ్ అభయమ్ అద్వైతం ఫలభూతమ్ ఆపన్నః ఇమాన్ లోకాన్ భూరాదీన్ అనుసంచరన్ ఇతి వ్యవహితేన సంబంధః॥

ధపదార్థముల సముదాయము అంతయూ ఆత్మరూపముగానే ఉన్నది. అట్టి స్థితి యందు, ఈ ప్రకారముగా తెలుసుకున్న వాడు బ్రహ్మస్వరూపుడుగా సకలభోగ్య ములను ఒకేసారి పొందును అని ఎట్లు చెప్పదగును? అన్నచో, ఉత్తరమీయబడు చున్నది. ఏలయన జ్ఞాని సర్వాత్మభా వము (అంతా తానే అగుట) ను పొందును.

జ్ఞాని సర్వాత్మభావమును పొందుట యెట్లు? అన్నచో, శ్రుతి చెప్తోంది. శరీరమునందు, ఆదిత్యమండలమునందు ఉండే ఆత్మ ఒక్కటియే అనే జ్ఞానముచే గొప్ప (ఈశ్వరుడు)-తక్కువ (జీవుడు) లను త్రోసిపుచ్చి, అన్నమయముతో మొదలిడి ఆనందమయముతో అంత మయ్యే, అజ్ఞానముచే కల్పితములైన ఆత్మలను వరుసగా పొంది (ఆత్మ అనే భ్రమను పోనాడి), సత్యము, జ్ఞానము, అనంతము, కనబడేది కానిది, వినబడేది కానిది ఇత్యాది ధర్మములు గలది, స్వరూపమైనది, ఆనందము, పుట్టుక లేనిది, మరణము లేనిది, భయము లేనిది, రెండవది లేనిది, జ్ఞానమునకు ఫలమైనది అగు పరమాత్మను పొందును. ఇమాన్ లోకాన్ - భూః, భువః మొదలైన ఈ లోకములను, కొన్ని పదములను దాటి ఉన్న అనుసంచరన్ - సంచరిస్తున్నవాడై, అనే పదముతో కలిపి అన్వయించవలెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కథమ్ అనుసంచరన్? కామాన్నీ కామతః అన్నమ్ అస్య ఇతి కామాన్నీ। తథా కామతః రూపాణి అస్య ఇతి కామరూపీ। అనుసంచరన్ సర్వాత్మనా ఇమాన్ లోకాన్ ఆత్మత్వేన అనుభవన్। కిమ్? ఏతత్ సామ గాయన్ ఆస్తే॥

ఎట్లు సంచరిస్తున్నవాడై? కామాన్నీ, ఇచ్ఛచే వీనికి ఆహారము సమకూరును గనుక ఈతడు కామాన్నీ. అదే ప్రకారముగా ఇచ్ఛచే వీనికి రూపములు కలుగును గనుక కామరూపీ[1]. ఆతడు సర్వ మునకు ఆత్మగా ఈ లోకములను సంచరి స్తున్నవాడై, అనగా ఆత్మరూపముగా అనుభవిస్తున్నవాడై. ఏమి (చేస్తున్న వాడై)? ఈ సామను పాడుతూ ఉండును.

సమత్వాద్ బ్రహ్మ ఏవ సామ సర్వానన్యరూపమ్। గాయన్ శబ్దయన్ ఆత్మైకత్వం ప్రఖ్యాపయన్ లోకానుగ్రహార్థం తద్విజ్ఞానఫలం చ అతీవ కృతార్థత్వం గాయన్ ఆస్తే తిష్ఠతి। కథమ్? హా ౩ వు! హా ౩ వు! హా ౩ వు! అహో! ఇత్యేతస్మిన్ అర్థే అత్యంతవిస్మయఖ్యాపనార్థమ్॥

సకలప్రాణులయందు సమానముగా (ఆత్మరూపమై) ఉండుట వలన, సర్వము కంటె భిన్నము కాని స్వరూపము గల బ్రహ్మయే సామ. పాడుకుంటూ, అనగా జనులను అనుగ్రహించుట కొరకై ఆత్మ ఒక్కటియేనని ప్రకటిస్తున్నవాడై, ఆ బ్రహ్మయొక్క జ్ఞానముయొక్క ఫలము అగు అతిశయించిన కృతకృత్యతను పాడు కుంటున్నవాడై ఉండును. ఎట్లు పాడును? అహో! ఆశ్చర్యము! అనే అర్థమునందు అతిశయించిన ఆశ్చర్యమును ప్రకటించుటకై హా ౩ వు! (హావు నిపాత, ప్లుతము పాట) అని పాడును.

అవతారిక: కః పునః అసౌ విస్మయః? ఇతి ఉచ్యతే ---

ఈ ఆశ్చర్యమైతే ఎయ్యది? అన్నచో, ఉత్తరమీయబడుచున్నది ---

[1] తనకు నచ్చిన వస్త్రములను ధరించువాడు అని చెప్పవచ్చును.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అహమన్నమహమన్నమహమన్నమ్ । అహమన్నాదో ऽ ३ హమన్నాదో ऽ ३ హమన్నాదః । అహగ్గ్ం శ్లోకకృదహగ్గ్ం శ్లోకకృదహగ్గ్ం శ్లోకకృత్ । అహమస్మి ప్రథమజా ఋతా ३స్య । పూర్వం దేవేభ్యో అమృతస్య నా ३ భాయి । యో మా దదాతి స ఇదేవమా ३ వాః । అహమన్నమన్నమదంతమా ३ ద్మి ॥

అన్నము నేనే, అన్నము నేనే, అన్నము నేనే. నేను అన్నమును తిను వాడను, నేను అన్నమును తినువాడను, నేను అన్నమును తినువాడను. శ్లోకము (భోగ్యము-భోక్తల సముదాయము) ను చేసినది నేనే, శ్లోకమును చేసినది నేనే, శ్లోకమును చేసినది నేనే. మూర్త (పృథివి, జలములు, అగ్ని) -అమూర్త (వాయువు, ఆకాశము) ములగు ఈ జగత్తునకు మొట్టమొదట పుట్టినది నేనే. దేవతలకంటె ముందు ఉన్న నేనే అమృతత్వమునకు నాభి (మధ్యభాగము). ఎవడైతే అన్నరూపుడనగు నన్ను ఇస్తున్నాడో, ఆతడు ఈ ఇచ్చుట ద్వారా ఇట్టి అన్నమును రక్షిస్తున్నాడు (వర్ధిల్లజేస్తున్నాడు). ఎవడైతే అన్నమును ఇతరులకు పెట్టకుండా తానే తింటున్నాడో, అట్టివానిని అన్నరూపుడనగు నేను తినేస్తున్నాను.

అద్వైతః ఆత్మా నిరంజనః అపి సన్ అహమ్ ఏవ అన్నమ్ అన్నాదః చ। కిం చ అహమ్ ఏవ శ్లోకకృత్। శ్లోకో[1] నామ అన్నాన్నాదయోః సంఘాతః। తస్య కర్తా చేతనావాన్। అన్నస్య ఏవ వా పరార్థస్య అన్నాదార్థస్య సతః అనేకాత్మకస్య

నేను రాగద్వేషాదికాలుష్యము లేని, రెండవది లేని, ఆత్మయే అయి ఉన్నప్పటికీ నేనే అన్నము, అన్నాదుడను కూడా (భోక్తను). ఇంతేగాక, నేనే శ్లోకమును చేసినవాడను. శ్లోకము అంటే అన్నము-అన్నమును తినేది అనే రెండింటి సముదాయము. ఆ సముదాయమును సృష్టించిన చైతన్యస్వరూపుడను నేనే[2]. లేదా, అన్నము తనకంటె ఇతరము అగు అన్నాదుని కొరకు ఉన్నది. అన్నము

[1]శ్లోకృ సంఘాతే.
[2]దేహము, ప్రాణము చైతన్యమునకు అధీనములై ఉన్నవి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పారార్థ్యేన హేతునా సంఘాతకృత్। త్రిః ఉక్తిః విస్మయత్వఖ్యాపనార్థా। అహమ్ అస్మి భవామి। ప్రథమజాః ప్రథమజః ప్రథమోత్పన్నః। ఋతస్య సత్త్యస్య మూర్తామూర్తస్య అస్య జగతః। దేవేభ్యః చ పూర్వమ్ అమృతస్య నాభిః అమృతత్వస్య నాభిః మధ్యం మత్సంస్థమ్ అమృతత్వం ప్రాణినామ్ ఇతి అర్థః।।

(భోగ్యము) అనేకరూపములుగా నున్నది. సంఘాతము తనకంటె ఇతరమగు చేతనముయొక్క భోగము కొరకు అనే నియమమును బట్టి ఆ సంఘాతమునకు కర్త పరమాత్మయే. ఆశ్చర్యమును ప్రకటించుట కొరకై మూడు సార్లు అహమన్నమ్, అహమన్నాదః అని చెప్పబడెను. ప్రథమజాః ను ప్రథమజః అని ఏకవచనముగా మార్చుకోవాలి, ముందుగా పుట్టినవాడు (హిరణ్యగర్భుడు). ఋతము అనగా, సత్త్యము, అంటే కనబడే పృథివి-జలములు-అగ్నులు, కనబడని వాయు-ఆకాశములు. అట్టి సత్త్యమునకు, అనగా ఈ జగత్తునకు, ముందు పుట్టిన హిరణ్యగర్భుడను నేనే అగుచున్నాను. దేవతలకంటె ముందు ఉన్న హిరణ్యగర్భుడే అమృతమునకు, అనగా అమృతత్వమునకు, నాభి[1], అనగా మధ్యస్థానము. అనగా ప్రాణుల అమృతత్వము నాయందు ఉన్నదియేనని యర్థము.

యః కశ్చిత్ మామ్ అన్నమ్ అన్నార్థిభ్యో దదాతి ప్రయచ్ఛతి అన్నాత్మనా బ్రవీతి సః ఇద్ ఇత్థమ్ ఏవమ్ అవినష్టం యథాభూతమ్ ఆవాః అవతి ఇతి అర్థః। యః పునః అన్యో మామ్

ఉపాసకుడు తనను అన్నముగా భావించి చెప్తున్నాడు. ఏ ఒక్కడైననూ అన్నమును కోరువారి కొరకు అన్నమును ఇస్తున్నాడో, అట్టివాడు, ఇత్ - ఈ ప్రకారముగా (ఇచ్చుట ద్వారా), ఏవమ్ - ఇట్టి, అనగా వినాశము లేని, ఈయబడిన అన్నముయొక్క రూపము గల నన్ను రక్షిస్తు

[1]నా ३ భాయి అంటే నాభిః అని యర్థము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అదత్త్వా అర్థిభ్యః కాలే ప్రాప్తే అన్నమ్ అత్తి తమ్ అన్నమ్ అదంతం భక్షయంతం పురుషమ్ అహమ్ అన్నమ్ ఏవ సంప్రతి అద్మి భక్షయామి।।

న్నాడు[1] అని యర్థము. దీనికి భిన్నముగా ఇతరుడు ఎవడైతే అన్నరూపుడనగు నన్ను భోజనసమయమునందు వచ్చి భోజనమును కోరువారి కొరకు ఈయకుండా తానే భక్షించునో, అట్టి పురుషుని అన్నరూపుడనగు నేను ఇప్పుడే తినేస్తున్నాను.

శంక: అత్ర ఆహ ఏవం తర్హి బిభేమి సర్వాత్మత్వప్రాప్తేః మోక్షాత్। అస్తు సంసారః ఏవ। యతో ముక్తః అపి అహమ్ అన్నభూతః ఆద్యః స్యామ్ అన్నస్య।।

సాధకుడు ఇట్లు చెప్పవచ్చును: జ్ఞాని అన్న-అన్నాదరూపుడు అయ్యే పక్షంలో, నేను సర్వాత్మభావమును పొందుట అనే మోక్షము వలన భయపడుచున్నాను. సంసారమే కొనసాగుగాక! ఏలయనగా, ముక్తుడనైన పిదప కూడా నేను అన్నరూపుడనై అన్నమునకు (అన్నముచే) తినబడువాడను అవుతాను!

సమాధానము: ఏవం మా బైషీః। సంవ్యవహారవిషయత్వాత్ సర్వకామాశనస్య। అతీత్య అయం సంవ్యవహారవిషయమ్ అన్నాన్నాదాదిలక్షణమ్ అవిద్యాకృతం విద్యయా బ్రహ్మత్వమ్ ఆపన్నో విద్వాన్। తస్య న ఏవ ద్వితీయం వస్త్వంతరమ్ అస్తి యతో బిభేతి। అతో న భేతవ్యం మోక్షాత్।।

ఈ ప్రకారముగా భయపడకుము. ఏల యనగా, ఉపాసకుడు సర్వాత్మరూపుడై సకలకామనలను భోగించుట అనేది వ్యవహారగోచరము, అంటే కాల్పనికము, మాత్రమే. ఈ ఉపాసకుడు అజ్ఞానముచే కల్పితమై అన్నము-అన్నాదుడు మొదలైన రూపములో ఉండే వ్యవహారము యొక్క క్షేత్రమును జ్ఞానముచే అతిక్రమించి, బ్రహ్మభావమును పొందినవాడు. ఆయనకు రెండవ మరియొక వస్తువు, దేనివలన భయము ఉండేదో అట్టిది, లేనే లేదు. ఇందువలన,

[1]దాతకు అన్నము సమృద్ధిగా లభించునని యర్థము.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శంక: ఏవం తర్హి కిమ్ ఇదమ్ ఆహ, అహమ్ అన్నమ్ అహమ్ అన్నాదః ఇతి?

సమాధానము: ఉచ్యతే। యః అయమ్ అన్నాన్నాదిలక్షణః సంవ్యవహారః కార్యభూతః సః సంవ్యవహారమాత్రమ్ ఏవ న పరమార్థవస్తు। సః ఏవంభూతః అపి బ్రహ్మనిమిత్తో బ్రహ్మవ్యతిరేకేణ అసన్ ఇతి కృత్వా బ్రహ్మవిద్యాకార్యస్య బ్రహ్మభావస్య స్తుత్యర్థమ్ ఉచ్యతే అహమన్నమహమన్నమహమన్నమ్, అహమన్నాదోఽహమన్నాదోఽహమన్నాదః ఇత్యాది। అతో భయాదిదోషగంధః అపి అవిద్యానిమిత్తః అవిద్యోచ్ఛేదాద్ బ్రహ్మభూతస్య న అస్తి ఇతి॥

మోక్షము వలన భయపడుట తగదు.

ఇట్లైనచో నేను అన్నము, నేను అన్నమును తినువాడను అనే ఈ మాటను శ్రుతి యేల చెప్పుచున్నది?

ఉత్తరమీయబడుచున్నది. అన్నము-అన్నాదుడు రూపములోనున్నదై బ్రహ్మ నుండి ఆవిర్భవించిన ఈ వ్యావహారికజగత్తు యేది గలదో, అది కేవలము కాల్పనికవ్యవహారము మాత్రమే గాని, పరమార్థమగు సత్యవస్తువు కాదు. ఆ వ్యవహారము ఇటువంటిదే (కాల్పనికమే) అయినప్పటికీ బ్రహ్మయే కారణముగా గలది గనుక బ్రహ్మకంటె భిన్నముగా లేదు. ఈ కారణముచే బ్రహ్మజ్ఞానము నుండి కలిగే బ్రహ్మభావమును స్తుతించుట కొరకై -- అన్నము నేనే, అన్నము నేనే, అన్నము నేనే. నేను అన్నమును తినువాడను, నేను అన్నమును తినువాడను, నేను అన్నమును తినువాడను -- ఇత్యాదిగా చెప్పబడెను. ఇందువలన, బ్రహ్మభావమును పొందినవానికి అజ్ఞానము కారణముగా గల భయము-శోకము మొదలైన దోషములు, అజ్ఞానము పెరికి వేయబడుట వలన, అల్పముగానైననూ లేవు అని తెలియవలెను.

అహం విశ్వం భువనమభ్యభవామ్ । సువర్న జ్యోతీః ॥

నేను సకలమైన జగత్తును ఓడిస్తున్నాను (నాలో కలుపుకుంటున్నాను). (నా) ప్రకాశము సూర్యుని పోలియున్నది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అహం విశ్వం సమస్తం భువనం భూతైః సంభజనీయం బ్రహ్మాదిభిః, భవంతి ఇతి వా అస్మిన్ భూతాని ఇతి భువనమ్, అభ్యభవామ్ అభిభవామి పరేణ ఈశ్వరేణ స్వరూపేణ। సువర్న జ్యోతీః। సువః ఆదిత్యో నకార ఉపమార్థే। ఆదిత్యః ఇవ సకృద్ విభాతమ్ అస్మదీయం జ్యోతీః జ్యోతిః ప్రకాశః ఇతి అర్థః।।

భువనము. బ్రహ్మదేవుడు, దేవతలు మొదలైన ప్రాణులచే భోగించ యోగ్యమైనది గనుక భువనము. లేదా దీనియందు ప్రాణులు ఉన్నవి గనుక భువనము. నేను సకలమైన భువనమును, సర్వాతీతమైన ఈశ్వరస్వరూపముచే, తిరస్కరించితిని, అంటే తిరస్కరిస్తున్నాను. సువర్న --. సువః - సూర్యుడు, న శబ్దమునకు అర్థము పోలిక. జ్యోతీః - జ్యోతిః - ప్రకాశము. మాకు చెందిన ప్రకాశము సూర్యుడు వలె ఒకే సారి (నిరంతరముగా) ప్రకాశిస్తున్నది అని యర్థము.

య ఏవం వేద । ఇత్యుపనిషత్ ।। 10

ఎవడైతే ఈ విధముగా ఉపాసిస్తాడో (తెలుసుకుంటాడో). అని ఉపనిషత్తు (ముగిసినది).

ఇతి వల్లీద్వయవిహితా ఉపనిషత్ పరమాత్మజ్ఞానమ్। తామ్ ఏతాం యథోక్తామ్ ఉపనిషదం శాంతో దాంతః ఉపరతః తితిక్షుః సమాహితో భూత్వా భృగువత్ తపో మహద్ ఆస్థాయ యః ఏవం వేద తస్య ఇదం ఫలం యథోక్తమోక్షః ఇతి।। 10

ఈ విధముగా రెండు వల్లులయందు ఉపనిషత్తు, అనగా పరమాత్మయొక్క జ్ఞానము, ఉపదేశించబడినది. అట్టి ఈ పైన చెప్పబడిన ఉపనిషత్తును సాధకుడు ఈ ప్రకారముగా తెలియవలెను. సాధకుడు అంతరింద్రియనిగ్రహము, బాహ్యేంద్రియ నిగ్రహము, కామ్యకర్మలనుండి వెనుదిరుగుట, సుఖదుఃఖములను సహించుట, చిత్తైకాగ్రత గలవాడై, భృగువు వలె గొప్ప తపస్సు (విచారము) ను అనుష్ఠించి, ఈ జ్ఞానమును పొందవలెను. ఆ జ్ఞానమునకు పైన చెప్పబడిన విధముగా మోక్షము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇతి దశమోऽనువాకః ||

ఫలము అని తెలియవలెను.

పదవ అనువాకము ముగిసినది.

|| ఇతి శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్య శ్రీమద్గోవిందభగవత్పూజ్యపాదశిష్య శ్రీశంకరభగవతః కృతౌ తైత్తిరీయోపనిషద్భాష్యే భృగువల్లీ సమాప్తా ||

|| తైత్తిరీయోపనిషత్ సమాప్తా ||

తైత్తిరీయోపనిషత్తునందు భృగువల్లికి మరియు శ్రీశంకరాచార్యుల భాష్యమునకు స్వామి తత్త్వవిదానంద సరస్వతి రచించిన తత్త్వప్రకాశికా అనే తెలుగు టీక ముగిసినది.

తైత్తిరీయోపనిషత్తు ముగిసినది.

హరిః ఓమ్, తత్సత్, శ్రీకృష్ణార్పణమస్తు

* * * * *

స్వామి తత్త్వవిదానంద సరస్వతి ఇతర రచనలు

In Public domain: Digitization Muthulakshmi Research Academy

తత్త్వప్రకాశికా టీకతో ఆంగ్ల వ్యాఖ్యానములు

1. శ్రీ దక్షిణామూర్తి స్తోత్రమ్
2. ఆదిత్య హృదయమ్
3. గణపతి ఉపనిషత్
4. పంచీకరణమ్, వార్తికముతో సహా
5. వైదిక సూక్త మంజరీ
6. ప్రాతస్స్మరణ స్తోత్రమ్
7. ప్రార్థనా షట్పదీ
8. కైవల్యోపనిషత్
9. కాశీ పంచకమ్
10. మాయా పంచకమ్
11. అద్వైత మకరంద:
12. ధన్యాష్టకమ్
13. కౌపీన పంచకమ్

ఇతర ఆంగ్ల గ్రంథములు

1. Inner Growth through Devotion (Bhakti Yoga) 2nd Enlarged edition
2. The Vision of Karma Yoga

తెలుగు రచనలు

1. శ్రీ దక్షిణామూర్తి స్తోత్రము, తెలుగు టీక
2. ఛాందోగ్యోపనిషత్, శ్రీమచ్ఛాంకర భాష్యము, వివరణాత్మక అనువాదముతో సహా
3. బృహదారణ్యకోపనిషత్, శ్రీమచ్ఛాంకర భాష్యము, వివరణాత్మక అనువాదముతో సహా
4. ఈశోపనిషత్, శ్రీమచ్ఛాంకర భాష్యము, వివరణాత్మక అనువాదముతో సహా
5. కేనోపనిషత్, శ్రీమచ్ఛాంకర భాష్యము, వివరణాత్మక అనువాదముతో సహా
6. ప్రశ్నోపనిషత్, శ్రీమచ్ఛాంకర భాష్యము, వివరణాత్మక అనువాదముతో సహా
7. మాండూక్యోపనిషత్, శ్రీమచ్ఛాంకర భాష్యము, వివరణాత్మక అనువాదముతో సహా
8. శ్రీమద్భగవద్గీతా, శ్రీమచ్ఛాంకర భాష్యము, వివరణాత్మక అనువాదముతో సహా
9. తైత్తిరీయోపనిషత్, శ్రీమచ్ఛాంకర భాష్యము, వివరణాత్మక అనువాదముతో సహా
10. సూత సంహితా సార:,
11. ఉపదేశసార:
12. ఉపదేశ పంచకమ్
13. శ్రీమద్భాగవతము-1, తెలుగు వ్యాఖ్యానము, 1-4 స్కంధములు
14. శ్రీమద్భాగవతము-2, తెలుగు వ్యాఖ్యానము, 5-9 స్కంధములు
15. శ్రీమద్భాగవతము-3, తెలుగు వ్యాఖ్యానము, 10-12 స్కంధములు
16. భాగవత సప్తాహము
17. సాధనమాల
18. కౌపీన పంచకము మరియు ప్రాత: స్మరణ స్తోత్రము

తెలుగు అనువాదములు

1. బ్రహ్మానుభూతి
2. ధ్యానము

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్రీ స్వామి తత్త్వవిదానంద సరస్వతి గారు తమ తండ్రి గారు, వేదాంత శిరోమణి, రాష్ట్రపతి సమ్మాన గ్రహీత, కీర్తిశేషులు, మహామహో పాధ్యాయ బ్రహ్మశ్రీ రాణి నృసింహ శాస్త్రి గారి వద్ద వేదాంతశాస్త్రమును, అభినవ పాణిని, రాష్ట్రపతి సమ్మాన గ్రహీత బ్రహ్మశ్రీ కొంపెల్ల సుబ్బరాయ శాస్త్రిగారి వద్ద సాహిత్య వ్యాకరణములను, వేదమూర్తి బ్రహ్మశ్రీ కొంపెల్ల కామేశ్వర ఘనపాఠీ (పున్నాలు) గారివద్ద కృష్ణయజుర్వేదమును అధ్యయనము చేసిరి. వీరికి పరమ పూజ్య స్వామి దయానంద సరస్వతి మహారాజులవారు సన్న్యాసదీక్షను అనుగ్రహించినారు. వీరు పరివ్రాజకులుగా భారతదేశమునందు మాత్రమే గాక, పలు దేశాలలో వేదాంతమును బోధిస్తున్నారు. వీరి బోధలకు దేశవిదేశాలలో మంచి ఆదరణగలదు.